7-03Pg1exHMNWJQE:Layout 1 3/7/23 12:40 AM Page 1

హాబుల్ గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
7-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 35, పేజీలు : 10+6 వెల : 6.50

పాక్‌లో పోలీసు వాహనంపై దాడి, 16 మంది మృతి 13లో

రబ్రీదేవి ఇంటికి సిబిఐ అధికారులు

# వినూత్నంగా 'ఫ్యామిలీ డాక్టర్'


అవ్వాతాతలకు కంటి వెలుగు కార్యక్రమాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన సిఎం జగన్

- ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గం. వరకు అందుబాటులో ఫ్యామిలీ డాక్టర్
- మూడోవిడత కంటి పరీక్షలు ప్రారంభించిన సిఎం జగన్
- కంటి వెలుగు కోసం 376 టీమ్‌లు

**విజయవాడ,మార్చి6,పభాతవార్తప్రతినిధి:** దేశంలోనే వైద్యరంగంలో అత్యంత సంచలనాత్మకంగా కుటుంబ వైద్య వ్యవస్థ (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్)ను అమలులోకి తీసుకుని వచ్చిన ఘనత ఆంధ్ర ప్రదేశ్‌కు దక్కుతుందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వెల్లడించారు. ఉదయం 9గంటల నుంచి 4 గంటల వరకు ప్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారన్నారు.ఆయా కుటుంబాలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం ఫ్యామిలీ డాక్టర్ దగ్గర ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం కచ్చిమైన ప్రణాళికతో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారన్నారు. సోమవారం వైద్య ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమం నుంచే ఆయన వైఎస్ఆర్ కంటి వెలుగు మూడవ విడుత కంటి పరీక్షలు కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 35,41,151 మంది అవ్వ తాతలకు కంటి పరీక్షలనే చేసే కార్యక్రమానికి 376 టీములు శ్రీకారం చుట్టాయి. కంటి వెలుగు ద్వారా పేజ్-1లో 60,393 పాఠశాలల్లో 66,17,613 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 1,58,227 మంది విద్యార్థులకు కళ్ల అద్దాలు ఇచ్చారు.310మందికి ≫2

## ఏడు ఎమ్మెల్సీ సీట్లకు 23న పోలింగ్


ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి

నోటిఫికేషన్ జారీ

అదే రోజు ఓట్ల లెక్కింపు

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో ఈ నెల 29నాటికి ఖాళీ అవుతున్న ఏడు ఎంఎల్ఎ కోటా నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదలయ్యింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సంయుక్త కార్యదర్శి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి ఈ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసారు.శాసనమండలి సభ్యులు చల్లా భగీరద్‌రెడ్డి పదవీ కాలం గత నవంబరు2వ తేదితో పూర్తయింది.ప్రస్తుత సభ్యులు నారా లోకేష్, పోతుల సునీత,బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వర ప్రసాదరావు, వరాహ వెంకట సూర్యనారాయణ రాజు పెనుమత్స, గంగుల ప్రభాకర్‌రెడ్డి పదవీ కాలం ముగుస్తుంది.ఈ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖాళీల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 27వ తేదిన ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది.దీంతో ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రకటనను రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి నేడు జారీ చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ఎంఎల్ఏ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికకు సంబంధించి ఫారమ్-1 ద్వారా ఎన్నికల ప్రకటన చేసారు.ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు స్వయంగా,లేని పక్షంలో వారి ప్రతిపాదకుడి ద్వారా వెలగపూడిలోని రాష్ట్ర శాసనసభా భవనంలో రిటర్నింగ్ అధికారి వద్ద లేదా సహాయ రిటర్నింగ్ అధికారి,శాసనమండలి ఉప కార్యదర్శికి వారి నామినేషన్లు సమర్పించవచ్చుని సుబ్బారెడ్డి తెలిపారు. ఉదయం 11గంటల నుండి మద్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 14వ తేదిన ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ≫2


గోదావరి, కావేరి అనుసంధానంపై సోమవారం హైదరాబాద్‌లో జరిగిన ఆరురాష్ట్రాల అధికారుల సమావేశం దృశ్య

# గోదావరి-కావేరి లింక్‌కు ఓకే!

ఆరు రాష్ట్రాల సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకారం

తమ వాటా నీటికి ఇబ్బంది ఉండరాదని పేర్కొన్న ఎపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి6:** గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై హైదరాబాద్ జలసౌధలో జాతీయ జల అభివృద్ధి సంస్థ భేటీ జరిగింది. సోమవారంనాడు ఎన్‌డబ్ల్యుడిఏ సంస్థ చైర్మన్ భోపాల్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్‌తో పాటుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఉన్నతాధికారులు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం కేంద్ర జలవనరుల శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ సమావేశం వివరాలు వెల్లడించారు. ఈ భేటీలో రెండులో రెండు లింక్స్ గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఒకటి రాజస్తాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఉపయోగపడే...పర్వతీ-చంబల్ లింక్‌పై చర్చ జరిగిందని తెలిపారు. వీటిపై చర్చించి ఆయా రాష్ట్రాల అధికారులకు అభిప్రాయాలు పంపించినట్లు వెల్లడించారు.

ఇక రెండోది దక్షిణాది రాష్ట్రాలకు,ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడే ప్రాజెక్టు గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి లింక్ గురించి చర్చించినట్లు వివరించారు. డిపిఆర్‌పై ఇప్పటికే అన్ని రాష్ట్రాలు అభిప్రాయాలు తెలిపాయన్న వెదిరె శ్రీరామ్... సూత్రప్రాయంగా అన్ని రాష్ట్రాలు ఆమోదం తెలిపాయన్నారు. తమ ప్రాజెక్టులను ఆమోదించిన తర్వాత మిగులు జలాలను తీసుకుంటే ఇబ్బంది లేదని తెలంగాణ తెలిపిందని వెల్లడించారు. డిపీఆర్‌లను ఆమోదించాలని కోరారని తెలిపారు. మార్గదర్శకాలకు లోబడి డిపీఆర్‌లు ఆమోదిస్తామని చెప్పామని స్పష్టం ≫2

# వడివడిగా 'పోలవరం'



అయితే ఈ ఖరీఫ్ సీజన్‌లో పూర్తి చేయడం కష్టమే

పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ప్రాజెక్టు నిర్మాణం: జలవనరుల మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో పురోగతిని సాధిస్తుందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. పూర్తి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రాజెక్టును నిర్మిస్తున్నామన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయలేమని స్పష్టం చేసారు.పనులు నిర్విరామంగా జరుగుతుంటాయన్నారు. తెలుగు దేశం పార్టీ చేసిన తప్పిదాల కారణంగానే ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యమైందన్నారు.తమ ప్రభుత్వ హయంలో ప్రాజెక్టు నిర్మాణ శరవేగంతో జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతుందని తెలిపారు.

ప్రాజెక్టు నిర్మాణ పరిస్థితులు, ఇతరంశాలపై క్షేత్ర స్థాయిలో కేంద్ర, రాష్ట్ర నిపుణుల బృందంతో పరిశీలనను నిన్న చేసామన్నారు. ఈ విషయంలో అనేక అంశాలపై ఒక అవగాహనకు వచ్చామన్నారు. టిడిపి హయంలో ప్రాజెక్టును చూపించి ప్రచారం చేసుకున్నారన్నారు.నిధులు కూడా దుర్వినియోగం చేసారన్నారు.తమ ప్రభుత్వం ప్రాజెక్టును ఈ మూడున్నర ఏళ్లకుపైగా కాలంలో రివర్స్ టెండరింగ్ ద్వారా నిధుల దుర్వినియోగాన్ని నియంత్రించిందన్నారు. దాదాపు పూర్తయ్యే దిశకు ప్రాజెక్టును తీసుకుని వచ్చిందన్నారు.నిర్దిష్ట వ్యవధిని చెప్పలేముగాని ప్రాజెక్టును తమ ప్రభుత్వమే అనుహ్యాంగా ప్రారంభిస్తోందన్నారు. డయా ఫ్రం వాల్‌కు సంబంధించి సాంకేతిక నిపుణుల పరిశీలనానంతరం స్పష్టత వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు మరో డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న డయాఫ్రం వాల్ వరదలతో దెబ్బతిందన్నారు. రెండు వైపుల గుంతలు ఏర్పడ్డాయన్నారు. దెబ్బతిన్న వాల్‌కు మరమ్మత్తులకు ఎంత ఖర్చు అవుతుందో లెక్కించాల్సి వుందన్నారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ దగ్గరలో పడ్డ గుంతలు పూడ్చేందుకు రూ.2వేల కోట్ల వరకు ఖర్చవుతుందన్నారు. దెబ్బతిన్న వాల్ నిర్మాణ ఖర్చు అంచనాకు వచ్చిన తరువాత సంబంధిత పనులు వేగవంతం అవుతాయన్నారు.ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ఇవ్వాల్సిన నిధుల కోసం ఆలోచించకుండా ఇప్పటి వరకు రాష్ట్రమే మూడు వేల కోట్లు వ్యయం చేసిందన్నారు.కేంద్రం రూ.1800కోట్లు ఇవ్వడానికి అంగీకరించింది. రెండు వారాల కిందట రూ.366 కోట్లు విడుదల చేసిందన్నారు.ప్రస్తుతం గుంతలు పూడ్చేందుకు అయ్యే ఖర్చు రూ.రెండు వేలకోట్లు కేంద్రం ఇస్తుందని భావిస్తుందన్నారు.గత రెండు వారాలుగా జాతీయ జల విద్యుత్తు పరిశోధన సంస్థ డయాఫ్రం వాల్ సామర్థ్యాన్ని పరీక్షించి నివేదిక ఇచ్చిందన్నారు.మొత్తం నాలుగు చోట్లు డయాఫ్రం దెబ్బతిన్నట్లు గుర్తించిందన్నారు.చాలా పెద్ద పగుళ్లు, గుంతలున్నాయన్నారు.వీటిని శాస్త్రీయంగా ఇసుకతో వైబ్రోకంపాషన్ చేసేందుకు 48లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక కావాలన్నారు.ఇప్పటికే 20 లక్షల క్యూబిక్ మీటర్లు ఇసుక సేకరించామన్నారు. ఈ ఐదు నెలలు ప్రాజెక్టు నిర్మాణానికి కీలకంగా భావిస్తున్నామన్నారు.

నిర్మాణం పరిస్థితులను బట్టి తాము ఎప్పుడు ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో చెబుతామన్నారు. చంద్రబాబు 2018నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని ఎప్పటికప్పుడు డేట్లు ప్రకటించాడన్నారు. కనీసం నామ మాత్రంకూడా ప్రాజెక్టు పనులు చేయలేదన్నారు. డయాఫ్రమ్‌వాల్ చంద్రబాబు తప్పుడు నిర్ణయాలతో దెబ్బతిన్న తరువాత సమస్య పరిష్కారాలోచన చేసామన్నారు.ఈ పనులు తప్పించి అన్ని ఇతరపనులు జరుగుతున్నాయన్నారు. డయాఫ్రమ్ పనులు తొందరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు.తప్పులు చేయడం ఇతరులపై నెట్టడానికి ప్రయత్నించడం చంద్రబాబుకు పుట్టుకతో వచ్చిన బుద్ధిఅన్నారు,చంద్రబాబు అసమర్ధ, అవగాహనలేని తనం,అహంభావం కారణంగా కాపర్ డ్యామ్‌ల నిర్మాణం చేయకుండా డయాఫ్రం వాల్ నిర్మించారన్నారు.



## పోలవరం కాలువ తవ్వకాలపై స్టే

గ్రావెల్ అక్రమ తరలింపు ఆరోపణలపై హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం కాలువ తవ్వకాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే విధించింది. పోలవరం కాలువ అక్రమ మైనింగ్ జరుగుతుందంటూ పిల్లి సురేంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. పోలవరం కాలువ తవ్వకాలతో సుమారు రూ.850కోట్లు విలువ చేసే గ్రావెల్ అక్రమంగా తరలించినట్లు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ప విచారణ చేపట్టిన హైకోర్టు పోలవరం కాలువ అక్రమ తవ్వకాలపై అసహనం వ్యక్తంచేసింది. పోలవరం కాలువ తవ్వకాలపై స్టే విధించింది. ఈ వ్యవ హారంలో కౌంటర్ దాఖలు చేయాలని ఎపి ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో తదుపరి విచారణను రెండు వారాలకువాయిదా వేసింది.పోలవరం కాల్వ తవ్వకాల సందర్భంలో భారీగా అక్రమమైనింగ్ జరిగిందనేది పిటిషనర్ ఆరోపణ,ఆయా పరిస్థితులను పిటిషనర్ తరపు న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.ఈ అంశాలపై ప్రభుత్వ న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.ఈ వాదనల తదుపరే కాలవ తవ్వకాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టేను విధించింది.రెండు వారాల లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని (ఇరిగేషన్‌శాఖను) ఆదేశం చింది.హైకోర్టు స్టేపై ఇరిగేషన్‌శాఖ రివిజన్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.

## ముంబయిలో కిడ్నాపైన బాలుడు ఎపిలో..

నిందితురాలిని ప్రశ్నించడంతో వెలుగు చూసిన ఉదంతం

**విజయవాడ, మార్చి 6:** ముంబయిలో యేడాది క్రితం అపహరణకు గురైన ఆరేళ్ల బాలుడిని ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించారు. గతేడాది ఫిబ్రవరిలో ముంబయిలో ఆ బాలుడు కిడ్నాపయ్యాడు. ఆ బాలుడిని విజయవాడకు చెందిన ఓ మహిళ కిడ్నాప్‌చేసినట్లు ముంబయి పోలీసులు గుర్తించారు. అయితే, అప్పటికే ఆ మహిళ ఆ బాలుడిని జగ్గయ్యపేటకు చెందిన మరో మహిళకు రూ.2 లక్షలకు అమ్మేసింది.

బాలుడిని కొనుగోలు చేసిన మహిళ దేచుపాలెంలోని తన బంధువులకు రూ.3 లక్షలకు అమ్మేసింది. వారు ఆ బాలుడిని జగ్గయ్యపేటలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారు. ఆదివారం ఆ పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. అదే రోజు (ఈ నెల 5న) ముంబయి పోలీసులు, స్థానిక జగ్గయ్యపేట పోలీసులతో కలిసి ఆ పాఠశాలకు చేరుకున్నారు.

కిడ్నాపైన విషయం, ఇతర ఆధారాలను పెంచుకుంటున్న కుటుంబానికి చూపిన పోలీసులు ఆ బాలుడిని తమతో తీసుకెళ్లారు. ఈ ఘటనపై ముంబయి పోలీసులు వివరణ ఇచ్చారు. బాలుడిని శ్రావణి అనే మహిళ కిడ్నాప్ చేసిందని, ఆమెను అరెస్ట్ చేసి ప్రశ్నించగా..చేతులు మారిన విషయం తెలిసిందని ముంబయి పోలీసులు తెలిపారు. యేడాదిగా పెంచుకుంటున్న కుటుంబం మాత్రం బాలుడిని పోలీసులు తీసుకుపోవడంతో విలపిస్తోంది.


సోమవారం పాదయాత్రలో అన్నమయ్య జిల్లాలోకి ప్రవేశించిన లోకేష్

# అన్నమయ్య జిల్లాలోకి లోకేష్ పాదయాత్ర

ఘనంగా స్వాగతం పలికిన టిడిపి యువత, మహిళలు

**పీలేరు, మార్చి6 ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో భాగంగా మొట్టమొదటిసారిగా చిత్తూరు జిల్లా నుంచి గత రెండు రోజులుగా అన్నమయ్య జిల్లాలోకి ప్రవేశించిన నారాలోకేష్‌కు అడుగడుగునా పూలవర్షంతో బ్యాండు వాయిద్యాల మద్య నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి నీరాజనాలు పడుతున్న విషయం తెలిసిందే. అయితే రెండవరోజు సోమవారం పీలేరు నుంచి యువగళం పాదయాత్రలో భాగంగా పీలేరులో బిసిల సమావేశంతో పాటు అనేక రకాల ట్రేడ్ యూనియన్ల నాయకులతో సమావేశమై ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అరాచకపాలనను వివరిస్తూ యువత మహిళల మద్య రెండవ రోజు నల్లారి సొంత మండలం కలికిరి మండలం చేరుకున్నారు.

అయితే మండల శివారులలో కలికిరి, వాల్మీకి పురం, కలకడ, మహిళలు యువత టిడిపి నాయకులు ఘన స్వాగతం పలకడమే కాకుండా పలువురు వైఎస్సార్సీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోవడం పార్టీకి పూర్వ వైభవం పీలేరులో వస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో నల్లారి సోదరులు ప్రజల కోసం అనేక రకాల అభివద్ధి కార్యక్రమాలతో పాటు ఇంజినీరింగ్ కళాశాల, సైనిక్ స్కూల్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ వంటి దేశంలోని కళాశాలలు అతి ముఖ్యమైన మిలిటరీ ట్రైనింగ్ సెంటర్‌లను ప్రారంభించి పీలేరు ≫2

# పిల్లి పిల్లలు కాదు.. పులి పిల్లలే!

తల్లి వస్తే ఏమవుతుందోనని గ్రామస్థుల ఆందోళన

నంద్యాల జిల్లా పెద్దగుమ్మడాపురంలో ఘటన


గదిలో పులి పిల్లలు

**కొత్తపల్లి,మార్చి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దగుమ్మడాపురం గ్రామ సమీపంలో నాలుగు పులి పిల్లలు కనిపించడంతో పెద్ద కలకలం రేపింది. సోమవారం ఉదయం ఓ యువకుడు బహిర్భూమికి వెళుతుండగా సమీపంలో ముళ్ల పొదలలో పిల్లల శబ్దాలు రావండతో వెళ్లి చూడగా నాలుగు పులి పిల్లలు ఉండడాన్ని చూసి భయంతో పరుగులు తీసి గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. స్థానికులు అందరు వెంటనే అక్కడికి వెళ్లి తప్పి పోయిన పిల్లల కోసం తల్లి వస్తుందని కొంత సేపువేచి చూచి రాకపోవడంతో వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వెంటనే వాటిని ఓగదిలో వేశారు. ≫2

జయరాం హత్యకేసు

# రాకేష్ నేరస్తుడే

నాంపల్లి కోర్టు నిర్ధారణ

తొమ్మిదో తేదీన శిక్ష ఖరారు

ముగ్గురు పోలీసు అధికారులు సహా 11 మంది నిందితులపై అభియోగాలు కొట్టివేత

**హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలో సంచలనం రేపిన ఎన్ఆర్ఐ చిగురుపాటి జయరాం దారుణ హత్యోదంతంలో హైదరాబాద్‌కు చెందిన కరుడు గట్టిన నేరగాడు రాకేష్ రెడ్డి నేరం చేసినట్లు నాంపల్లి క్రిమినల్ కోర్టు నిర్ధారించింది. ఈ కేసులో మార్చి తొమ్మిదవ తేదీన రాకేష్ రెడ్డికి శిక్షను ఖరారు చేయనున్నట్లు సోమవారం సాయంత్రం నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రకటించింది. కాగా ఇదే కేసులో అభియోగాలు ఎదుర్కొన్న ముగ్గురు పోలీసు అధికారులతో పాటు 11 మంది సహ నిందితులను నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే రాకేష్ రెడ్డిని భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు.

తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఆర్ఐ చిగురుపాటి జయరాం హత్య ఎంత సంచలనం రేపిందో అందరికి తెలిసిందే. 2019 జనవరి 31వ తేదీన జయరాంను రాకేష్ రెడ్డితో పాటు మరో 11 మంది జూబ్లీహిల్స్‌లోని రాకేష్ రెడ్డి ఇంట్లో దారుణంగా హత్య చేయడం తెలిసిందే. ఇనుపరాడ్లతో కొట్టి, గొంతు నులమడం ద్వారా జయరాంను హత్య చేసిన దుండగులు ఆ తరువాత ఆయన శవాన్ని కారులో ఎపిలోని కృష్ణా జిల్లా నందిగామకు తీసుకువెళ్లి అక్కడ రోడ్డు పక్కన కారులో వుంచి, శవం ముఖంపై కొంత బీరు చల్లి, చేతిలో బీరు సీసాను వుంచి అక్కడి నుంచి పారిపోయారు. మరుసటి రోజున అంటే ఫిబ్రవరి ఒకటవ తేదీన జయరాం మృతదేహం కారులో రోడ్డు పక్కన వుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. చూసేవారికి ఇది మద్యం మత్తులో జరిగిన ప్రమాదంగా కనిపించినా పోలీసులు తమదైన శైలిలో విచారణ చేబట్టి జయరాంది హత్యగా నిర్ధారించారు. అనంతరం దీనిపై మరింతగా ఆరా తీస్తే జయరాంను హైదరాబాద్‌లో హత్య చేసి ఆయన శవాన్ని నందిగామకు తరలించినట్లు తేలింది. దీంతో ఈ కేసును ఎపి నుంచి హైదరాబాద్‌కు బదిలీ చేశారు. ≫2




సోమవారం న్యూఢిల్లీలో ఎన్‌డిఎంఎ మెంబర్ సెక్రటరీ కమల్ కిషోర్ మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

# తెలంగాణలో ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు 8న సెలవు

హైదరాబాద్, మార్చి 6, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణలో ఈ నెల 8వ తేదీన మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు ప్రకటిస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులందరికీ మహిళా దినోత్సవం నాడు సెలవు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ప్రైవేటు సంస్థల్లో పనిచేసే మహిళలందరికీ స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మహిళా ఉద్యోగులు అందరికీ తప్పనిసరిగా సెలవు ఇవ్వాలని వెల్లడించింది. కాగా ప్రతీ ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటిస్తోంది. అలాగే ఈ ఏడాది కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోపక్క మార్చి 8వ తేదీన హోలీ పండుగ కూడా ఉండటంతో విద్యా సంస్థలకు అదే రోజు సెలవు ప్రకటిస్తూ ఐటీఐల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ బిడి మిశ్రాతో భేటీ అయిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్

# వినూత్నంగా 'ఫ్యామిలీ డాక్టర్'

≫ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఫేజ్ మూడులో భాగంగా అవ్వతాతలకు కంటి వెలుగు కార్యక్రమాన్ని 60 ఏళ్లు దాటిన 24,65,300మందికి అమలుచేసారు. వారిలో 8లక్షల మందికి కళ్లద్దాలు అందించారు. మరో 4,70,034 మందికి కంటి శుక్లాలు తొలగించారు. ఇప్పుడు మిగిలిన వారికి కంటి వెలుగును అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం అనంతరం సమీక్ష సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ . ఇప్పటి వరకు ఈ పైలెట్ ప్రాజెక్టుపరంగా సాధించిన ప్రగతి నివేదికను అడిగి తీసుకున్నారు. 26జిల్లాల్లో నెలరోజుల్లో వ్యవధిలో 7166 విలేజీ క్లినిక్లలో రెండు సార్లు చొప్పున, 2866 విలేజీ క్లినిక్లలో ఒక సారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. నాడు, నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24రకాలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లలో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ పాయింట్లుగా ఉంటాయన్నారు. సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులునిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. 1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియామకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచారమన్నారు. మార్చి15నుంచి 10,032 విలేజ్‌క్లినిక్‌లు అమలులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. విలేజ్ క్లినిక్‌లలోనుండే మందులు పెంచామన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రతిక్లినిక్ ఒక ఎఎన్ఎం, వారితో పాటు సీహెచ్ఓ, మూడు నుంచి నలుగురు ఆశావర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు. విలేజ్ క్లినిక్‌లలో ఇప్పటి వరకు 67 రకాల మందులను ఇస్తున్నామని, వాటి సంఖ్యను 104కు పెంచామని తెలిపారు. ఈ పథకంతో పాటుగా మార్చి నుండే విద్యార్థులు గోరుముద్దలో భాగంగా రాగి మాల్ట్‌ను వారానికి మూడు సార్లు అందజేస్తామన్నారు. ఇప్పటికే ఉన్న టీచింగ్ ఆస్పత్రులతోసహా కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాస్పత్రుల్లో క్యాన్సర్ నివారణ పరికరాలు, చికిత్సలతో పాటుగా క్యాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తారు. మార్చి 15నుండి ప్రతి ఆస్పత్రిని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు అవుతుందన్నారు. పైలెట్ ప్రాజెక్టులో 45,90,086 మందికి ఆరోగ్యసేవలు అందించడమే జరిగిందన్నారు., గోరుముద్దలో రాగిమాల్ట్ ఇచ్చే అంశంపై ఎంఎల్, ఎంఎల్సీస్, ఇతర ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉద్దానంలో మూత్రపిండాల వ్యాధుల నియంత్రణకు చర్యలు పూర్తయ్యాయన్నారు. ఇందుకు రూ.700కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు. ఫలాస నిర్మిస్తున్న కిడ్నీ రిసెర్చ్ సెంటర్, 200 పడకల ఆస్పత్రికి అన్ని సదుపాయాలు ఉండాలన్నారు. పాలకొండ కుడా మరో కిడ్నీ సమస్యల పరిష్కారానికి రూ.265 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.
విలేజీ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు. విశాఖ, తిరుపతి, గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడాలేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాం. ఈ నెలాఖరు నాటికి 104 సంచార వైద్యవాహనాలు మరో260 అందుబాటులోకి వస్తాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సీఎం జగన్‌కు వెల్లడించారు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారిని 1,78,387 మందిని గుర్తించామన్నారు. 1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్థవంతంగా ఉండాలన్నారు. రాష్ట్ర, అసెంబ్లీ, మండల స్థాయిలో ఈ అధికార యంత్రాంగానికి సంబంధించి అధికారులుండాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు. ఆరోగ్యరంగంలో ఏలాంటి ఫిర్యాదైన 104 ద్వారా స్వీకరించాలన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ కింద పూర్తి వివరాలు, అవగాహన ప్రజలకు అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం ఎఎన్ఎం, ఆశా వర్కర్ల దగ్గర అందుబాటులో ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచికిత్స సంఖ్య 1059గా ఉండి. నవంబర్ 2020లో 2436కి వైద్యసేవలు పెంచారు. మే-జూన్ 2021లో 2446కు ఆరోగ్యశ్రీ చికిత్సలను పెంచారు. వీటిల్లో 10 కోవిడ్ ప్రోసీజర్లు చేర్చారు. 2022లో 3255కు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా 809 వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. కొత్త ప్రోసీజర్లుతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ ఉండే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.
సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. కొత్తగా 809 వైద్యచికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెల రూ.270 కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికేటాయించిన కిటెల్లో కచ్చితంగాఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు. సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు. ఆస్పత్రుల్లో జరిగే ఈ ప్రమాణాలపైనా తణిఖీ రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు. సహజ ప్రసవమైనా, సిజేరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు. రక్తహీనత సమస్య ఉన్న యువతులు, బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్లెట్లు ఇవ్వాలన్నారు. ఇక విలేజ్ క్లినిక్‌లో 14రకాల డయాగ్నోస్టిక్ కిట్లను అందుబాటులోకి తీసుకుని వచ్చామని అధికారులు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలుకోసం అందుబాటులో ఉన్న 607 సంచార వైద్యవాహనాలకు తోడుగా 234 వాహనాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. 910 మొత్తం సంచార వైద్యవాహనాలు కుటుంబ ఆరోగ్య వ్యవస్థకోసం అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సమీక్ష సమావేశానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టీ.కృష్ణబాబు, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకు జె.నివాస్, ఏపీవివిపి కమిషనర్ వినోద్ డి, మురళీధర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్ వైద్య ఆరోగ్య శాఖ డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ రవిశంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాకేష్ నేరస్తుడే

≫ దీని తరువాత జయరాం కేసును జూబ్లీహిల్స్ పోలీసులు విచారణ చేపట్టి అన్ని కోణాల్లో విచారించగా ఈ కేసులో మొదటి నిందితుడుగా కరుడు గట్టిన నేరగాడు రాకేష్ రెడ్డి వున్నట్లు తేలింది. అనంతరం అతన్ని అరెస్టు చేసి విచారించగా మరో 11 మంది పేర్లు కూడా వెలుగులోకి వచ్చాయి. వీరందరిని వరుసగా నెల రోజుల వ్యవధిలో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇదే సమయంలో ఈ కేసులో జయరాం మేనకోడలు త్రిషా చౌదరి పాత్రపైనా ఆరోణలు రావడంతో ఆమెను కూడా విచారించారు. అయితే ఆమె పాత్ర ఏమీలేదని తేలడంతో ఆమెను కేవలం సాక్షిగానే పరిగణించారు. కాగా ఈ కేసులో నిందితుల్లో జయరాం మినహా మిగతానిందితులు కొన్నినెలల తరువాత బెయిలు పై విడుదలయ్యారు. జయరాం మాత్రం అప్పటి నుంచి జైల్లోనే వున్నాడు. ఇదే సమయంలో ఈ కేసులో అప్పటి ఇబ్రహీంపట్నం ఎసిపి మల్లారెడ్డి, రాయదుర్గం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నల్లకుంట ఇన్స్పెక్టర్ రాంబాబులపైనా ఆరోపణలు వచ్చాయి. జయరాంను హత్య చేసిన తరువాత శవాన్ని రాకేష్ రెడ్డి కారులో వుంచుకుని నేరుగా నల్లకుంట పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌తో మంతనాలు జరిపినట్లు తేలింది. ఇదే సమయంలో జయరాం శవాన్ని ఏం చేయాలనే దానిపై రాకేష్ రెడ్డి ఎసిపి మల్లారెడ్డి, రాయదుర్గం ఇన్స్పెక్టర్ రాం బాబులతో మంతనాలు సాగించినట్లు విచారణలో తేలింది. దీంతో ఈ ముగ్గురు పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేశారు. ఈ కేసులో వారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. ఇదే సమయంలో ఈ కేసులో రాకేష్ రెడ్డి సహా నిందితులందరికి కఠిన శిక్షలు పడేలా చేసేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు పకడ్బందీగా కోర్టులో ఛార్జీషీటు దాఖలు చేశారు. ఈ కేసులో వాదించేందుకుగానూ ముగ్గురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను రంగంలో దింపారు. మరోవైపు ఈ కేసులో తనకు బెయిలు మంజూరు చేయాలని జయరాం సుప్రీం కోర్టునుఆశ్రయించాడు. ఇందులో ప్రతివాదులుగా అప్పటి పశ్చిమ మండల డీసీపీ ఏ.ఆర్ శ్రీనివాస్ సహా పలువురు పోలీసులను అతను చేర్చాడు. ఈ కేసుకు సంబంధించి నాంపల్లి క్రిమినల్ కోర్టు సోమవారం సాయంత్రం తీర్పును వెలువరించింది. ఈ కేసులో రాకేష్ రెడ్డిని దోషిగా నిర్థారించింది. ఐతనికి ఈ నెల తొమ్మిదవ తేదీన శిక్ష ఖరారు చేస్తామని కోర్టు ప్రకటించింది. ఇదే సమయంలో ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొన్న ముగ్గురు పోలీసు అధికారులను నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. దీంతో పాటు 11 మంది నిందితులపై మోపిన అభియోగాలకు రుజువు లేనందున వారిని కూడా నిర్దోషులుగా ప్రకటించింది. ఇదిలా వుండగా జయరాం హత్య కేసులో తీర్పు కాపీ ఇంకా తమకు అందలేదని, ఇది అందిన తరువాత దీనిపై హైకోర్టులో అప్పీలు చేస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. ఈ కేసులో రాకేష్ రెడ్డి అసలు హంతకుడని, ఇదే సమయంలో మిగతా 11 మంది నిర్దోషులని ఆయన తెలిపారు. నాంపల్లి కోర్టు తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేస్తామని ఆయన తెలిపారు.

# పోలింగ్

≫ భవనంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 16వ తేది మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణ గడువు ఉంటుందన్నారు. ఆ గడువులోగా ఎవరైనా అభ్యర్థులు వారి నామినేషన్ల ఉపసంహరించుకో వచ్చునన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈ నెల23వ తేది 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరుగుతుందని సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:06/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 628841
2nd Prize Rs.7000/- 65094
3rd Prize Rs.3500/-
12448 34806 36061 45749 48256
57064 66170 66920 70229 73067
4th Prize Rs.200/-
0693 1263 2136 3812 4032 5177 5676
6302 7318 7364
5th Prize Rs.100/-
2203 2989 3769 4317 4723 5939 6267
6620 7055 8410
6th Prize Rs.50/-
0253 1369 3143 4660 6412 7988 9043
0265 1596 3218 4705 6503 8073 9199
0412 1650 3246 4706 6515 8086 9344
0422 1845 3328 4789 6656 8155 9362
0592 1994 3443 4801 6661 8174 9527
0686 2054 3742 4854 6741 8191 9563
0697 2238 3923 4898 6758 8219 9569
0710 2383 3980 5046 6876 8252 9625
0716 2468 4077 5298 6936 8272 9633
0763 2620 4187 5373 7029 8667 9670
0797 2677 4293 5477 7482 8673
0894 2821 4344 5711 7610 8771
0897 2918 4542 5758 7775 8789
1019 3055 4556 6238 7866 8790
1199 3084 4621 6320 7959 8969

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 782965
2nd Prize Rs.7000/- 23973
3rd Prize Rs.3500/-
08197 38405 41215 53451 62249
66995 81856 89950 90014 91465
4th Prize Rs.200/-
1141 1928 2246 4103 5099 5565 5604
5846 6360 8600
5th Prize Rs.100/-
1078 1600 3090 3852 4575 4750 6081
6587 8652 9511
6th Prize Rs.50/-
0030 1716 3754 5130 6321 8159 9252
0085 1751 3770 5150 6378 8165 9313
0110 2042 4000 5302 6387 8184 9507
0241 2068 4151 5453 6727 8309 9568
0325 2081 4339 5515 6820 8327 9601
0603 2214 4519 5558 6884 8554 9648
0698 2489 4572 5590 6897 8564 9812
0701 2670 4654 5625 7180 8587 9898
0782 2882 4830 5677 7216 8611 9932
0966 2961 4867 5790 7429 8669 9988
1037 2992 4873 5804 7508 8778
1406 3195 4894 5844 7731 8837
1522 3512 5003 6093 7734 8922
1593 3596 5058 6107 7803 9036
1662 3702 5090 6113 8118 9129

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:06/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 194357
2nd Prize Rs.7000/- 59556
3rd Prize Rs.3500/-
01659 17485 25547 29026 41457
64222 64455 71482 75009 92643
4th Prize Rs.200/-
0935 1395 1785 2069 2456 3541 4738
4895 6029 8378
5th Prize Rs.100/-
0177 1931 2872 2895 3354 5684 7432
7966 8923 8971
6th Prize Rs.50/-
0115 1196 2672 4462 5658 7213 8682
0130 1253 2713 4538 5732 7649 8726
0182 1266 2747 4568 5886 7656 9174
0433 1608 2966 4624 5913 7726 9195
0463 1795 2997 4808 6075 7734 9452
0668 1821 3059 4914 6115 8323 9603
0688 1867 3120 4954 6194 8403 9913
0843 1879 3357 4984 6214 8425 9971
0881 1883 3563 4996 6261 8435 9982
0894 2070 3695 5061 6387 8539 9991
0975 2124 3714 5254 6568 8569
0984 2155 3926 5273 6795 8575
1039 2235 3927 5450 7045 8581
1084 2309 4031 5520 7123 8620
1150 2484 4070 5591 7132 8681

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 236389
2nd Prize Rs.7000/- 68581
3rd Prize Rs.3500/-
07621 10790 10860 15887 20409
50130 60075 79185 84219 97082
4th Prize Rs.200/-
0192 4100 4300 5191 6922 7109 7414
8072 9699 9735
5th Prize Rs.100/-
0762 1511 3755 3849 3851 4434 6732
8108 8708 9737
6th Prize Rs.50/-
0041 1741 3435 4478 5950 7070 8767
0536 1811 3544 4562 6009 7119 8797
0609 1831 3587 4594 6053 7360 9011
0671 1929 3594 4595 6078 7378 9149
0681 2049 3642 4903 6082 7568 9325
0685 2105 3812 4925 6243 7661 9754
0748 2242 3942 4929 6511 7681 9829
0992 2413 4004 5000 6521 7748 9944
1025 2497 4108 5070 6607 7898 9982
1116 2712 4186 5075 6664 8003 9990
1279 2774 4299 5221 6811 8161
1299 2830 4355 5400 6876 8324
1339 2893 4372 5478 7016 8391
1355 2969 4396 5538 7040 8541
1389 3016 4467 5668 7047 8572

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:06/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 425438
2nd Prize Rs.7000/- 65714
3rd Prize Rs.3500/-
02761 07253 08316 08609 54010
54299 54519 81360 84695 91316
4th Prize Rs.200/-
1172 1631 1676 3822 4645 5835 6249
8066 8459 9867
5th Prize Rs.100/-
1016 1967 1986 3110 3138 3358 4059
4642 4985 8423
6th Prize Rs.50/-
0068 1759 3736 5452 7059 7970 9071
0114 1909 3783 5641 7096 8013 9205
0527 1955 3900 5664 7135 8034 9434
0714 1989 4115 5899 7249 8077 9599
0844 2261 4415 6082 7361 8111 9672
0882 2337 4535 6142 7602 8262 9766
0903 2380 4557 6195 7658 8381 9808
1047 2431 4710 6373 7717 8481 9946
1075 2599 4749 6463 7739 8507 9956
1167 2603 5018 6501 7753 8532 9963
1182 2688 5122 6628 7799 8543
1203 2737 5207 6660 7826 8790
1275 2780 5296 6696 7831 8793
1672 3128 5343 6939 7832 8837
1681 3661 5424 7050 7915 8902

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 521372
2nd Prize Rs.7000/- 52104
3rd Prize Rs.3500/-
15229 18080 21580 24721 27536
33845 35385 56915 77090 90710
4th Prize Rs.200/-
0845 1646 2208 2351 2548 2907 4507
6648 9157 9960
5th Prize Rs.100/-
0326 3269 5269 5699 6854 6863 7511
8184 8396 9901
6th Prize Rs.50/-
0083 1156 2696 4391 6118 7518 9258
0312 1194 2710 4399 6136 7650 9316
0454 1450 2734 4662 6230 7771 9365
0533 1537 2974 4699 6241 7938 9412
0551 1648 3051 4800 6314 8002 9590
0593 1716 3426 4944 6325 8015 9658
0645 1904 3588 5059 6486 8292 9786
0662 1945 3616 5144 6530 8339 9814
0790 1971 3855 5191 6554 8596 9900
0801 2080 3950 5367 6663 8614 9969
0818 2315 3954 5539 7070 8636
0819 2359 4002 5689 7134 8661
0823 2448 4010 5811 7260 9035
0895 2451 4028 6007 7339 9071
1036 2690 4322 6095 7440 9155

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:06/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 419868
2nd Prize Rs.7000/- 55431
3rd Prize Rs.3500/-
12857 23368 24963 48605 50630
63184 68981 72534 80006 92616
4th Prize Rs.200/-
0815 1123 1459 2138 2352 2578 3746
4150 7189 9879
5th Prize Rs.100/-
0215 1564 2015 4524 4806 5057 6842
7615 7741 9896
6th Prize Rs.50/-
0364 2178 3763 4857 6403 7900 9154
0377 2300 3826 5072 6482 7971 9175
0432 2423 3886 5205 6566 8024 9219
0564 2475 3900 5452 6569 8030 9321
0568 2507 4004 5530 6664 8074 9486
0715 2550 4024 5536 6675 8098 9496
1131 2631 4166 5748 6772 8213 9497
1155 2676 4207 5756 6996 8374 9860
1496 2795 4260 5951 7028 8412 9915
1533 2972 4280 5957 7047 8616 9934
1607 3327 4345 6065 7291 8772
1766 3506 4439 6211 7410 8807
1856 3531 4555 6285 7766 8845
1912 3628 4777 6289 7839 8931
2089 3713 4840 6299 7878 9101

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 135890
2nd Prize Rs.7000/- 52682
3rd Prize Rs.3500/-
18080 20548 29523 67923 71513
80657 81994 83399 90320 92132
4th Prize Rs.200/-
0248 1234 1449 2688 4549 5209 5573
5773 6405 9577
5th Prize Rs.100/-
0807 1033 1488 4172 4614 4709 4846
6017 6328 8842
6th Prize Rs.50/-
0000 0857 1900 3767 4787 6557 8271
0023 0862 1954 3820 4799 6708 8423
0073 0987 2013 3843 4804 6756 9055
0235 0992 2273 3868 5015 6813 9143
0309 1020 2349 4044 5092 6976 9424
0417 1094 2434 4110 5171 6980 9443
0418 1198 2765 4131 5482 7203 9469
0572 1203 2797 4311 5515 7281 9534
0621 1305 2851 4404 5738 7421 9701
0622 1436 2990 4453 5987 7516 9748
0648 1480 3101 4460 6064 7748
0655 1581 3273 4466 6137 7815
0708 1599 3279 4469 6176 8126
0796 1696 3368 4619 6228 8160
0856 1759 3538 4708 6277 8224

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:06/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 364319
2nd Prize Rs.7000/- 54153
3rd Prize Rs.3500/-
00842 02311 17252 21869 54102
56277 66491 73243 87216 99613
4th Prize Rs.200/-
0153 0935 3133 3898 4020 5572 6537
7008 7241 9474
5th Prize Rs.100/-
0799 1862 3649 4044 4149 4635 5478
7691 9643 9660
6th Prize Rs.50/-
0081 1406 2917 4366 5944 6845 9000
0103 1614 2948 4382 5998 6918 9029
0116 1890 3112 4412 6058 6973 9073
0148 1921 3191 4463 6107 7149 9123
0231 1953 3192 4755 6169 8038 9534
0348 2028 3195 4989 6173 8042 9655
0415 2232 3196 5112 6227 8077 9688
0468 2389 3249 5260 6309 8164 9698
0811 2400 3452 5266 6313 8200 9951
0928 2484 3609 5335 6317 8214 9955
0942 2501 3780 5506 6328 8241
1077 2546 3999 5512 6361 8332
1180 2593 4217 5628 6435 8417
1359 2716 4285 5778 6797 8722
1383 2771 4359 5853 6837 8817

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 754889
2nd Prize Rs.7000/- 42406
3rd Prize Rs.3500/-
00706 06713 15459 30470 40686
46148 73425 88441 89382 94486
4th Prize Rs.200/-
0303 0531 5266 5406 6163 6472 6671
6866 8694 9582
5th Prize Rs.100/-
0313 0664 1164 2287 4466 5995 7054
7391 9880 9980
6th Prize Rs.50/-
0168 1523 3624 4815 6309 7404 9062
0217 1636 3665 4872 6538 7555 9145
0309 1707 3697 5006 6543 7840 9194
0401 1831 3733 5084 6613 7905 9371
0462 1988 3783 5131 6753 7931 9568
0522 1996 3821 5155 6934 8060 9601
0602 2270 3836 5383 6936 8331 9687
0751 2449 3961 5403 7220 8387 9712
0834 2607 3997 5408 7242 8401 9946
1019 2717 4044 5521 7253 8643 9951
1203 2807 4085 5523 7275 8784
1241 2865 4233 5641 7287 8790
1290 3146 4503 5701 7319 8823
1335 3445 4580 5832 7377 8987
1471 3611 4746 5996 7400 9001

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:06/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 468245
2nd Prize Rs.7000/- 79812
3rd Prize Rs.3500/-
13206 13976 24312 35506 46819
57442 68702 79132 81513 92631
4th Prize Rs.200/-
0369 1562 1567 4022 4689 4988 7900
8576 8684 9880
5th Prize Rs.100/-
0373 1636 1774 3188 4905 5366 5957
6193 6834 8433
6th Prize Rs.50/-
0047 2191 4231 5399 6479 8223 9645
0130 2237 4297 5410 6484 8269 9652
0160 2249 4311 5533 6502 8337 9669
0245 2284 4485 5827 6684 8353 9739
0368 2394 4726 6051 6697 8409 9842
0852 2581 4737 6069 6931 8639 9849
0868 2601 4928 6071 6939 8647 9856
0947 2648 4952 6081 6982 8821 9863
1018 3195 5023 6164 7123 8846 9893
1377 3384 5087 6169 7311 8859 9907
1381 3422 5208 6208 7371 8945
1441 3619 5231 6330 7452 9092
1478 3671 5285 6336 7646 9136
1664 3770 5307 6341 7705 9251
2117 4146 5312 6380 8112 9473

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 745880
2nd Prize Rs.7000/- 67148
3rd Prize Rs.3500/-
12263 12767 23577 34504 45783
56353 67413 78571 89773 91394
4th Prize Rs.200/-
0019 0139 2320 2885 3302 4522 4630
4973 7766 8298
5th Prize Rs.100/-
0841 1569 1858 2001 2468 3204 5623
6431 6897 9260
6th Prize Rs.50/-
0056 2337 3472 5072 6691 7882 9256
0089 2419 3639 5305 6833 7984 9304
0530 2650 3906 5428 6889 8023 9379
0692 2785 4201 5514 6959 8049 9441
0817 2791 4370 5570 6965 8159 9512
0825 2902 4416 5577 7070 8281 9514
1259 2923 4653 5826 7191 8315 9582
1283 2930 4698 6037 7222 8365 9691
1335 2977 4769 6178 7355 8371 9717
1345 3247 4782 6397 7416 8490 9893
1353 3274 4797 6478 7602 8572
1588 3276 4851 6534 7611 8776
2015 3297 4873 6546 7626 9051
2134 3359 4922 6606 7639 9098
2255 3425 4992 6636 7671 9246

# లింక్‌కు ఓకే!

≫ చేశారు. సాంకేతిక అంశాలను పరిశీలించి ఇచ్చంపల్లికి అటూ ఇటుగా ఆనకట్ట నిర్మిస్తామని చెప్పారు. తమ వాటాకు ఇబ్బంది ఉండరాదని ఎపి పేర్కొన్నట్లు చెప్పారు. ఎపి, తెలంగాణ కేటాయింపులు కాకుండా మిగిలిన జలాలనే తరలిస్తామని వెల్లడించారు. దీనిపై ఛత్తీస్‌గఢ్ ఆమోదం తీసుకున్న తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. తమకు వాటా పెంచాలని తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు కోరాయని తెలిపారు. 90:10 నిష్పత్తిలో నిధుల ఖర్చు జరిగిందన్నారు. అన్ని రాష్ట్రాలు ఒప్పించే ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. రెండు, మూడు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. చత్తీస్‌గఢ్‌లో విడిగా చర్చలు జరుపుతామన్న ఆయన... వాళ్ల మిగులు నీటి వినియోగం, పరిహారం అంశాలపై చర్చిస్తామని వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి స్థాయిలో చత్తీస్‌గఢ్‌తో చర్చ జరుగుతోందని, ఆరు నెలల్లో గోదావరి-కావేరి లింక్‌పై రాష్ట్రాలు ఏకాభిప్రాయం సాధిస్తామని తెలిపారు. జాతీయ నదుల అనుసంధాన సంస్థ-నీరా త్వరలో ఏర్పాటవుతుందని పేర్కొన్నారు. నదుల అనుసంధానంపై అన్ని రాష్ట్రాలు సానుకూలంగా స్పందించాయని తెలిపారు. గోదావరి-కావేరీ అనుసంధానంలో మొదటి దశలో 141 టిఎంసీల నీటిని తరలించాలని ప్రతిపాదన ఉందన్నారు. 43వేల కోట్లు వ్యయం అవుతుందని అంచనా ఉందని, గోదావరిలో మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం ఇప్పటికే తేల్చిందని, కానీ వరదల సమయంలో వేల టిఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని పేర్కొన్నారు.
ఇక ఎక్కువ భూమి పోతున్నందున గోదావరి-కావేరీ అనుసంధాన ప్రక్రియలో తరలించే నీటిలో సగం తెలంగాణకు ఇవ్వాలని కోరారని తెలిపారు. ఈ విజ్ఞప్తిని పరిశీలిస్తామని చెప్పారు. పోలవరం కాల్వలను ఉపయోగించుకోవాలని ఎపి ప్రతిపాదించిందని తెలిపారు. ఎన్‌డబ్ల్యూడిఏ సంస్థ చైర్మన్ భోపాల్ సింగ్ మాట్లాడుతూ... నదుల అనుసంధానంపై మంచి చర్చ జరిగిందని తెలిపారు. ఆయా రాష్ట్రాలు తమ అభిప్రాయాలు తెలిపాయని, ఏకాభిప్రాయంపై కసరత్తు కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడుతూ...చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయని తెలి పారు. రాష్ట్రాల అభ్యంతరాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ఆనకట్ట నిర్మించే ప్రాంతాన్ని ఖరారు చేస్తామన్నారు. అందరి అవసరాల కోసం సమ్మక్క ఆనకట్టను వినియోగించుకుంటే బాగుండేదని పేర్కొన్నారు.

# పిల్లి పిల్లలు కాదు.. పులి పిల్లలే!

≫ విషయం తెలుసుకున్న అటవిశాఖ అధికారులు అక్కడికి చేరుకొని పశు వైద్యుల పర్యవేక్షణలో ఆపిల్లల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి ఆరోగ్యంగా ఉండడంతో వెంటనే వాటిని తల్లి కోసం లభ్యమైన ప్రాంతంలో వదిలి కొంత సేపు వేచి చూచారు. అయితే ఎండ తీవ్రత పెరుగుతుండడంతో వాటి ఆరోగ్యాన్ని దష్టిలో పెట్టుకొని చల్లని ప్రదేశంలో ఉంచేందుకు వైద్యశాలకు తరలించినట్లుగా శ్రీశైలం ఆర్ఆర్ఓ. మోయాద్ హాయాద్ తెలిపారు. అవి ఆదివారం రాత్రి ప్రాంతానికి వచ్చి వుంటాయని ఇక్కడ కుక్కల అరుపులకు, జనాల శబ్దాలకు విని తల్లి పిల్లలు వేరు అయ్యాయన్నారు. వీలు అయినంత తొందరలో తల్లి వద్దకు పిల్లలను చేరుస్తామన్నారు. ఇంతకు తల్లి ఏమైందనే, ఎక్కడ ఆనారోగ్యంతో ఉందా మరి ఏదైనా జరిగిందా అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. నెలలోపు ఉన్న తన కూనలను వదిలి పులి ఉండలేదని కొన్ని గంటలు గడిచినా అది రాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుఉతున్నాయి. పులి పిల్లల కోసం ఎప్పుడు వస్తుందో వస్తే మా పరిస్థితి ఎలా ఉంటుందని అత్యంత సమీప గ్రామాలైన చిన్నగుమ్మడాపురం, ముసలిమడుగు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందోనని పులి పిల్లలను చూచిన స్థానికులు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారు. వన్య ప్రాణులను సంరక్షించాల్సి న అటవిశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని ఆత్మకూరు సి.ఐ.సుబ్రమణ్యం పరిశీలించారు.

# లోకేష్ పాదయాత్ర

≫ నియోజకవర్గ ప్రజల మనస్సులు దోచుకున్న విషయం అందరికి తెలిసిందే, అదేవిధంగా మహిళలు సైతం డ్వాక్రా రుణాలతో ఉపాధిహామీ కల్పించడంలో నల్లారి ఫ్యామిలీ ముందు ఉంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు. పీలేరు నియోజకవర్గంలో రూ.లక్షల కోట్లు వెచ్చించి అభివద్ధి కార్యక్రమాలను నల్లారి కుటుంబం ప్రారంభించడంతో ప్రజలు సైతం నల్లారి కుటుంబానికి విధేయులుగా ఉంటున్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా పీలేరు నియోజకవర్గంలో అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీటీసీలు, మాజీ సర్పంచిలు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లతో పాటు అత్యధికంగా టిడిపి తీర్థం పుచ్చుకోవడం శుభసూచకం అని, ఇప్పటికే వైఎస్సార్సీ నాయకులకు పీలేరు నియోజకవర్గంలో ఓటమి భయం పుట్టుకుందని టిడిపి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు.
జిల్లాలోనే మొట్టమొదటిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపికి వలసలు వస్తుండటంతో పీలేరు నియోజకవర్గంలో టిడిపి జెండా రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయం అని పలువురు జోష్యం తెలిపారు.

## వారం - వర్జ్యం

7-3-2023 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తె పూర్వాభాద్ర
పూర్ణిమ సా.05-40; పుబ్బ రా.02-06
వర్జ్యం ఉ.08-39 ల 10-23
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. సన్మాన యోగం. ఆరోగ్యం బాగుంటుంది.

**వృషభం:** విద్యార్థులకు విజయం. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన లాభం.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

**సింహం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**తుల:** ధన ప్రాప్తి సూచనలున్నాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**వృశ్చికం:** శుభ కార్యాలకు అనుకూలం. మిత్రులతో ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** రుణాలు తీరుస్తారు. మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

**మకరం:** ఆచి తూచి మాట్లాడటం మంచిది. సహనంతో వ్యవహరించండి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మీనం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

07-03Pg3exHMNWJQE:Layout 1 3/7/23 12:42 AM Page 1



# నకిలీ నేతి దీపాల అమ్మకాలపై మళ్లీ నిఘా!



శ్రీకాళహస్తీశ్వరాలయం సమీపంలో నేతిదీపాల విక్రయాల దృశ్యం

## భక్తుల మనోభావాలు దెబ్బతీయవద్దు!

**శ్రీకాళహస్తి,మార్చి 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో దేశ విదేశాల నుంచి వస్తున్న భక్తుల మనోభావాలను ఆలయ పరిసరాల్లోని కొందరు వ్యాపారులు దెబ్బతీస్తున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ శ్రీకాళహస్తి అర్బన్ సిఐ అంజూ యాదవ్ నిఘా వేసారు. మూడు రోజులుగా పరిసరాల్లో నకిలి నేతీ దీపాలు విక్రయించరాదని నిబంధనలు విధించారు. అతిక్రమిస్తున్న వ్యాపారులపై నిఘా పెట్టారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రోజుకు కనీసం 20వేల మంది వస్తున్నారు. బిక్షాలగాలిగోపురం, శివయ్య గోపురాల ద్వారా ప్రతి రోజూ కనీసం ఈ మార్గం గుండా 15వేలమంది ప్రవేశిస్తున్నారు. బిక్షాల గాలిగోపురం, శివయ్య గోపురం, మోక్షగోపురం నుంచి ప్రవేశించే భక్తులకు వ్యాపారులు దీపాలను అంటకట్టడం ఆనవాయితిగా మారింది,

**భక్తుల నిలువుదోపిడి:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి భావంతో వచ్చే భక్తులకు నకిలి నేతి దీపాలను అంటకట్టి దోచుకుంటున్నారు. పది రూపాయల విలువ లేని నకిలి (నూనె) దీపాలను భక్తులకు అంటకట్టి రూ.300 నుంచి 500లు వసూలు చేసుకుంటున్నారు.గత ఏడాది ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఈ దోపిడిపై దృష్టిపెట్టారు. దీపాల వెలిగింపును నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే అక్రమ వ్యాపారాలతో భక్తులను దోచుకుంటున్న వ్యాపారులు సుమారు రెండు నెలల పాటు గిలగిలలాడారు. వ్యాపారులు అందరూ కలసికట్టుగా వెళ్లి భోళాశంకరుడు, కోరిన వారికి కోరకనే వరాలిచ్చే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వద్దకు వెళ్లి మొరబెట్టుకున్నారు.ఆయన ధర్మకర్తల మండలి చైర్మెన్‌ను బుజ్జగించి చివరకు 'స్వచ్ఛమైన నేతి దీపాలను రూ.100లకుమాత్రమే విక్రయించేటట్లు' అవకాశం కల్పించారు. ఈ మేరకు నా రూటే సపరేటు అన్నట్లు విధులు నిర్వహిస్తున్న సిఐ అంజూ యాదవ్‌కు ఒప్పించారు. సమాచారం అందించారు. ఇక నియోజకవర్గ శాసనసభ్యుడు ఆదేశించిన తరువాత ఇష్టం ఉన్నా లేకున్నా ధర్మకర్తల మండలి,అధికారులు సర్దుకున్నారు.

**నెల రోజుల తరువాత . . . కార్తీక మాసంలో . . .**

శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వరంతో స్వచ్ఛమైన నేతి దీపాలను అమ్ముకొనుటకు అవకాశం కల్పిస్తే సరిగ్గా ఒక్క నెల మాత్రం వ్యాపారులు బ్రాండెడ్ నేతి దీపాలను విక్రయించారు. మళ్లీ మొదలెట్టారు. మాకు గిట్టు బాటు కాదని తరువాత ధరను రూ.150లకు పెంచుకొనుటకు ధర్మకర్తల మండలిని ఒప్పించారు. అయితేవెంటనే కార్తీక మాసం వచ్చింది. ఇక వ్యాపారులు ఎవరికి వారే అన్నట్లు మారారు. ఎంఎల్ఏ వరం ముసుగు కప్పుకున్న వారు వెంటనే మళ్లీ ఆరు రూపాలయల నేతి (నూనె) బాటిల్‌తో పూజా సామగ్రి అందిస్తూ తమ పబ్బం గడుపుకున్నారు. కార్తీక మాసం కాబట్టి వ్యాపారుల జోలికి పోలేదు.అయితే మళ్లీ కొందరు వ్యాపారులు రెచ్చిపోయి అక్రమ వ్యాపారాలకు తెరతీసారు. ఈ దోపిడి మళ్లీ చర్చనీయాంశంగా మారింది. దాంతో పోలీసు అధికారులు దృష్టి పెట్టారు. రెండు రోజులుగా బిక్షాల గాలిగోపురం నుంచి ఉన్న దుకాణాలను తొలగించారు.నేతి బీరకాయలో నెయ్యి ఎంత అన్నట్లు నేతి దీపాల్లో నెయ్యి ఎంత? అన్నట్లు మారింది.

స్వచ్ఛమైన నేతిని మాత్రమే వాడాలనే ధర్మకర్తల మండలి ఆదేశాలను అమలు చేయాల్సిన వ్యాపారులు బేఖాతరు చేయటంతో పరిస్థితి గందరగోళంగా మారింది.ఇక తేరువీధిలో ఓ వ్యాపారి నకిలి నెయ్యి (నూనె) పేరుతో సాగిస్తున్న వ్యాపారంపై దృష్టి సారించలేకపోయారు. ఆతని చర్యలతో దేవాలయం పరిసరాల్లో రూ.6లు విలువ చేసే ఓ ఆయిల్‌ను అందించటంతో ధర్మకర్తల మండలి నిర్ణయం నీరు గారింది. ఆ వ్యాపారిపై చర్యలు తీసుకోవటంలో దేవస్థానం ఎందుకు స్పందించలేక పోయిందనేది ముక్కంశునికే ఎరుక. అయితే ఏదీ ఏమైతే నేమి ప్రస్తుతం మళ్లీ నకిలి నేతి దీపాలపై దృష్టి సారించిన సిఐ అంజూయాదవ్‌ను జనం ప్రశంసిస్తున్నారు.



## వేడుకగా నాల్గవరోజు మలయప్ప జలవిహారం

**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై కోనేటిరాయుడికి వేడుకగా జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవ రోజు సోమవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేతుడై శ్రీమలయప్పస్వామివారు తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. సాలకట్ల తెప్పోత్సవాలు ఐదురోజులు జరుగుతాయి. మూడవరోజు నుంచి చివరి రోజు వరకు మలయప్పస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై విహరిస్తారు. సోమవారం సాయంత్రం ఆలయం లోపల నుంచి వెలుపలకు తీసుకువచ్చిన మలయప్ప ఉభయదేవేరులను భక్తితో వాహనసేవకులు తమ భుజాలపై మోసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరిస్తూ పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ స్వామివారిని తెప్పపై వేంచేపు చేసిన అర్చకులు కర్పూర హారతులిచ్చి ముందుకు కదిలించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో ప్రదక్షిణలు చేసిన తరువాత స్వామి వారిని ఆలయానికిచేర్చారు. ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

# మౌనిక రాజకీయాల్లోకి రావాలనుకుంటే మద్దతిస్తా!

## 12 యేళ్లుగా తనకు పరిచయం

### త్వరలోనే 'వాట్ ద ఫిష్' చిత్రం షూటింగ్

### తిరుమలలో నూతన దంపతులు మనోజ్, మౌనిక



**తిరుమల,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:**మౌనిక రాజకీయాల్లోకి రావాలనుకుంటే తన సహకారం, ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని సినీ నటుడు మంచు మనోజ్ వెల్లడించారు. ఇద్దరి అభిప్రాయాలు ఒక్కటేనన్నారు. 12ఏళ్ళుగా మౌనికతో తనకు పరిచయం ఉందని, నాలుగేళ్లుగా ఇద్దరం చాలా బాధలు పడ్డామని, ఎన్నో వ్యతిరేకతలు ఎదుర్కొన్నామని అన్నారు. తాము గట్టిగా నిలబడి నాలుగేళ్ళుగా అందరి దీవెనల కోసం ఎదురుచూశా మని, శివుడి ఆశీస్సులతో ఇద్దరం ఒక్కటయ్యామని తెలిపారు. కలసి వచ్చే కాలం వస్తే నడిచివచ్చే కొడుకు వస్తాడంటారు అనేది శివుడి ఆజ్ఞతోనే జరిగిందని మనోజ్ ఉద్వేగంతో తెలిపారు. జీవితంలో ఏది ఓడిపోయినా ప్రేమ ఓడిపోకూడదని, తమ ప్రేమ గెలిచిందని అన్నారు.తన తల్లిదండ్రుల ఆశీస్సులు, తన అక్క సపోర్టు,ఆశీర్వాదం, పైనుంచి మౌనిక తల్లిదండ్రుల ఆశీస్సులు ఉన్నంతవరకు తమకు ఏమీ కాదని చెప్పారు. త్వరలోనే తన చిత్రం 'వాట్ ద ఫిష్' షూటింగ్ ప్రారంభమవుతుందని మనోజ్ అభిమానులకు శుభవార్త తెలిపారు. ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడ నుంచే మొదలు పెడుతున్నానని, తనకు ప్రజలకు సేవ చేయాలని ఉందని, అయితే రాజకీయాల్లోకి రానని స్పష్టం చేశారు.

ఇటీవల మంచుమనోజ్, భూమా మౌనికరెడ్డి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. సోమవారం ఉదయం మనోజ్ నూతన దంపతులు, మంచు లక్ష్మి దంపతులు తిరుమలకు చేరుకున్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుల మండలి సభ్యుడిగా

# అర్షద్ అయున్‌ఖాన్

**విజయవాడ,మార్చి6,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ మైనార్టీ కమిషన్ సలహాదారుల మండలి సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎం. అర్షద్ అయున్‌ఖాన్‌ను నియమితులయ్యారు. ఆ మేరకు కేంద్రమైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి షరిక్ సయిద్ ఉత్తర్వులు జారీ చేసారు.కేంద్ర మైనార్టీ సంక్షేమశాఖ జాతీయ మైనార్టీ కమిషన్ అన్ని రాష్ట్రాలకు సలహాదారులను ఎంపిక చేసారు. ఇందులో ఏపి తరపున చిత్తూరు జిల్లాకు చెందిన ఎం,అర్షద్ అయున్‌ఖాన్ ఉన్నారు.ఎం,అర్షద్ అయున్‌ఖాన్ గతంలో పాత్రికేయునిగాను,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, (మైనార్టీ సంక్షేమ శాఖ)కు పీఆర్వోగా వ్యవహరించారు. తనకు బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి,కేంద్ర మైనార్టీ సంక్షేమ శాఖా స్మృతి ఇరానీకి,జాతీయ మైనార్టీ కమిషన్ చైర్మన్ ఈక్బల్ సింగ్ లాలాపురాకు,సభ్యురాలు సయ్యద్ షహజాదికి ఎం,అర్షద్ అయున్‌ఖాన్‌ను కృతజ్ఞతులు తెలిపారు. మైనార్టీల అభ్యుదయం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# తిరుమలలో గంజాయి మాట వినపడకూడదు



## పవిత్రతను కాపాడేలా విధులు

**తిరుపతి,మార్చి 6ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల ఆరాధ్యదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేలా విధులు నిర్వహించాలని, గంజా అనే మాట వినపడకుండా చూసే బాధ్యత అందరిపై ఉందని తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి ఉద్ఘాటించారు. ఇందుకోసం పోలీసుశాఖ నుంచి ఎంత సహకారం కావాలన్నా, ఎంతమంది సిబ్బంది, అధికారులను అయినా ఇస్తానని స్పష్టం చేశారు. గంజా అనే మాట వినపడకుండా, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రధమకర్తవ్యమన్నారు. ఇటీవల టిడిపి ఎమ్మెల్సీ, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ గంజాయిపై చేసిన వ్యాఖ్యలపై , కేంద్రానికి లేఖలు రాయడంపై పోలీసుశాఖ కూడా అందే రీతిలో తీవ్రంగా పరిగణించింది.

తిరుపతి, తిరుమలతో బాటు తిరుపతి జిల్లాలో గంజాయి అనే పదం రాకుండా, వినపడకుండా చేయాలని అన్నారు. సోమవారం తిరుపతి జిల్లా ఎస్ఇబి అధికారులు జెడి రాజేంద్ర, ఎక్సైజ్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వాతి,డిఎస్పీలు, సిఐలతో కలసి సమీక్షాసమావేశం నిర్వహించారు. తిరుమలపుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో అందరూ భాగస్వాములు కావాలని, సమన్వయంతో వ్యవహరించాలన్నారు. కేసులు నమోదు చేయడం కాదని, సమూలంగా మూలాలను కనుక్కొని నాశనం చేయాలన్నారు. గంజా పూర్తిగా నిషేధించడంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమాచార వ్యవస్థను మెరుగుపరచుకుని దాని కనుగుణంగా కార్యాచరణతో ముందుకు వెళ్ళాలని, ముఖ్యంగా విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల వద్ద అనుమానంగా తిరిగే వారిని, జులాయిగా తిరిగే వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. గంజా రహిత జిల్లాగా తిరుపతి జిల్లాను తీర్చిదిద్దే ప్రక్రియలో తనవంతు సహాయసహాకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి: నటుడు వేణు



**తిరుమల,మార్చి 6ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు నటుడు వేణు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'అమరావతి జెఎసి కార్యాచరణలో విఆర్వో సంఘం పాల్గొనదు'



మీడియా సమావేశంలో విఆర్వో అధ్యక్షుడు రవీంద్రరాజు

**విజయవాడ, మార్చి 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలపై తొమ్మిదవ తేదీన ఏపి జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇచ్చిన కార్యాచరణలో రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పాల్గొనడం లేదని రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడు తెలియచేశారు. రాష్ట్రంలో ఏ ఉద్యోగి, ఉద్యోగ సంఘ నాయకుల మీద నమ్మకం లేక చాలా అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఉద్యోగ కార్యాచరణ వల్ల ఉద్యోగులు ఎంతవరకు న్యాయం జరుగుతుందో ఆలోచిస్తున్నారన్నారు. గతంలో పిఆర్‌సి ఉద్యమంలో విజయవాడలోని ప్రతి ఉద్యోగి పాల్గొనడం జరిగింది కానీ ఉద్యోగ సంఘాల పేరుతో ఏ ఉద్యోగికి న్యాయం జరగలేదన్నారు. ఎన్నడూ లేని విధంగా 27% ఐఆర్ తీసుకుంటూ ఉంటే రివర్స్‌లో 23% ఫిట్‌మెంట్ ప్రభుత్వము ఇస్తే, అప్పుడు ప్రశ్నించకపోవడం ఎంతవరకు న్యాయం. ఉద్యోగులకు రావాల్సి బకాయిలు ఇవ్వకపోయినా సొంత ప్రయోజనాల కోసం కొన్ని ఉద్యోగ సంఘాలు ఉద్యోగులకు మోసం చేయడానికి ప్రయత్నిస్తూ, వీరిపై ఉన్న ఆరోపణలను మాఫీ చేసుకోడానికి పైకి ఉద్యమాల పేరుతో మీడియాలోను, పేపర్లలోను హడావుడి చేయడం, ఏపిజెఏసి అమరావతి ఇచ్చిన పిలుపులో లోపాయికారిగా ఉద్యమమే మొదలుపెట్టకుండా ప్రభుత్వ పెద్దలు లిఖితపూర్వక హామీ ఇస్తే ఉద్యమాన్ని ఆపేస్తాననడం ఎంతవరకు సమంజసమైన నమ్మకాన్ని కల్గిస్తోందన్నారు.

ఎన్నోసార్లు సిఎస్ సమక్షంలోను, మంత్రివర్గ ఉప సంఘంతోను చర్చలు జరిపినా, సమస్యలు ఏమైనా పరిష్కారం జరిగినాయా అని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ లిఖితపూర్వక హామీ అంటున్నారని, ఎవరు హామీలివ్వాలి.. ఎవరిస్తే హామీలు అమలవుతాయి? ఇప్పటికైనా ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలంటే, మళ్లీ ఉద్యోగ సంఘాలన్నీ ఒకే తాటిపైకి వచ్చి గతంలో జరిగిన పరిస్థితులకు భిన్నంగా అన్ని ఉద్యోగ సంఘాలు కలిపి విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ వారి సమక్షంలో అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యోగుల పక్షాన ఉంటామని, అప్పటి వరకు అవసరమైతే అన్ని జెఏసిల నాయకులు ఆమరణ నిరాహార దీక్షకైనా వెనుకాడమని ఉద్యోగుల సమస్యలే ముఖ్య ప్రయోజనంగా అమ్మవారి మీద ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు.

ఇటీవల కర్ణాటకలో ఉద్యోగులందరూ సమ్మెచేసి సమస్యలు పరిష్కరించుకోవడం జరిగిందని, ఆ రకమైన కార్యాచరణతో ముందుకు వెళ్తేనే గాని ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావన్నారు. దీనిపై అందరూ దృష్టి పెట్టితేనే ప్రతి సామాన్య ఉద్యోగికి న్యాయం జరుగుతుందని ఆశిస్తూ, అలా కార్యాచరణ ప్రకటించిన వారికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మద్దతు ఇవ్వడం జరుగుతుందని, అంతవరకు ఏపి జెఏసి అమరావతి ఇచ్చిన కార్యాచరణలో మా గ్రామ రెవెన్యూ అధికారులెవరూ పాల్గొనడం లేదన్నారు.

## వేటగాళ్ల ఉచ్చులో పడి వన్యప్రాణికి ప్రాణాపాయం

### వైద్యసేవలను అందించిన అటవీ సిబ్బంది

**రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త:** వేటగాళ్ల వైర్లు ఉచ్చులో పడి నడుమ ప్రాంతంలో తీవ్రంగా కోసుకుని పోయి నడవలేని స్థితిలో ఉన్న వన్యప్రాణి (దుప్పి)ని జెడ్డంగి పశువైద్యశాలకు అటవీసిబ్బంది తరలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల ఎదురుగా 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన తీవ్రగాయాలుతో నడవలేని స్థితిలో ఉన్న దుప్పిని సోమవారం మద్యాహ్నం స్థానికులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారని రాజవొమ్మంగి రేంజర్ అబ్బాయిదొర తెలిపారు. సెక్షన్ ఆఫీసరు బాలాజీ, ప్రొడక్షన్ సిబ్బంది జెడ్డంగి పశువైద్యశాలకు తరలించారు. జెడ్డంగి, చెరుకుంపాలెం సచివాలయాల వెటర్నరీ సహాయకులు జి. రమణ, పి.సుబ్బరాజు, సిబ్బంది చిన్న వైద్యసేవలను చేసి కట్టును వేసారు. నడుమ ప్రాంతంలో తీవ్రంగా వైరు కోసుకుని పోవడంతో దుర్వాసన వచ్చి వన్యప్రాణి విలవిలాడుతుంది.



వైద్యసేవలు అనంతరం అటవీ అధికారులు సంరక్షణలో ఉంచినట్లు రేంజర్ మడకం అబ్బాయి దొర తెలిపారు. వన్యప్రాణి దొరికిన ప్రాంతంలో పంచనామాను కూడా సెక్షన్ ఆఫీసరు బాలాజీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసరు బాలాజీ, ప్రొడక్షన్ సిబ్బంది చిట్టిబోయిన కుమార్, వీరంరెడ్డి కాశీ, మిరియాల శ్రీను, బోనెం కృష్ణ సహాయ సేవలను అందించారు.

# శివయ్య సన్నిధిలో పౌర్ణమి రద్దీ



ఆలయంలో భక్తుల రద్దీ క్యూలైన్లను పరిశీలిస్తున్న ఇఓ

## ఏర్పాట్లలో ఇఓ తలమునకలు

### క్యూలైన్లను పరిశీలించిన చైర్మన్

**శ్రీకాళహస్తి,మార్చి 6 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం పౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. అయితే సోమవారం పౌర్ణమికూడా రావటంతో ఇక చెప్పక్కర్లేదన్నట్లు మారింది.ఆదివారం రాత్రి నుంచి తరంగాల్లా జనం కదలి వచ్చారు.ఇక ముందుగానే అంచనా వేసిన ఇఓ వికె సాగర్‌బాబు వేకువ జామునుంచి ఆలయంలో తిష్టవేసారు. పలుమార్లు రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు లైన్లవద్ద అలాగే రాహుకేతు మండపాల్లో పరిశీలనలు జరిపారు.చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వచ్చిన భక్తులు క్యూలైన్లలో తిప్పలు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అని పరిశీలించారు. ఇక సోమవారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా కోట మండపంలో స్వామి అమ్మవార్లకు ఊంజల్‌సేవను నిర్వహించారు.

**పోటెత్తిన భక్త జనం: సామన్య భక్తుల తిప్పలు**

శ్రీకాళహస్తీశ్వరాయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కదలి వచ్చారు. సోమవారం పౌర్ణమి కావటంతో ఆదివారం రాత్రి నుంచి పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు.అయితే దర్శనాలకువచ్చిన సామాన్య జనం తిప్పలు వర్ణనాతీతంగా మారింది. పట్టణంలోని నాలుగుమాడ వీధుల్లోని అతిధి గృహాలునిండాయి. బస అవకాశం లేక ఇబ్బందులు పడ్డారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**ఇఓ వచ్చినపుడు పారదర్శకత:**

ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. శనివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతోపాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు. ఎంత కట్టుబాటు అంటే ఇఓ ఆలయంలో పర్యవేక్షించే సమయంలో మాత్రం తన సిబ్బంది ఇంత పారదర్శకతతో పని చేస్తున్నారా? అని ఆశ్చర్యపోయలా నటిస్తున్నారు.ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు.

**30వేల మంది దర్శనం**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు 4051 మంది జరిపించుకున్నట్లు ప్రకటించారు. ఇక అభిషేకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. అధికారులు అందించిన సమాచారం మేరకు 190 జరిగాయి.అలాగే సోమవారం సాయంత్రం నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 51 జరిగాయి ఉదయం నుంచి 30వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

## కేంద్రమంత్రి షెకావత్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి


**విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ జలశక్తి, తాగునీరు పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో దేశంలోని సంబంధిత అన్ని రాష్ట్రాల మంత్రుల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముత్యాలనాయుడు మాట్లాడుతూ సుస్థిర సమర్ధవంతమైన ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ పరిశుభ్రత ఏర్పాటుకై 4,729 గ్రామాలను ప్రకటించామని చెత్త నుంచి సంపద కేంద్రాలలో భాగంగా గ్రామాల్లో 10,499 షెడ్లు నుంచి 81.1 శాతం ఘనవ్యర్థాల నిర్వహణ చెత్త సేకరణ వాహనాల ద్వారా జరుగుతుందని అదేవిధంగా మరుగు నీటి శుద్ధికోసం తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అవలంభించడానికి గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని 607 ప్రాంతాల్లో మురుగు నీటి శుద్ధి యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం 83.62 కోట్లు మంజూరు చేయగా త్వరలోనే వావటి పనులు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి అన్నారు. ఏప్రిల్ 2022 నుంచి ఇప్పటివరకు ఎస్ఎన్ఏ ఖధాతా నుంచి 123.99 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా 83.34 కోట్లు బ్యాలెన్స్ అందుబాటులో ఉందని వెల్లడి చేశారు. గ్రామీణ పారిశుద్ధ్యం కోసం 15వ ఆర్థిక సంఘం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం 116.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయగా అందులో 80శాతం నిధులు వినియోగించామని స్పష్టం చేశారు. జిల్లా మండల పరిషత్, గ్రామపంచాయితీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తెరిచి వాటిని పిఎఫ్ఎమ్మెస్ విధానం ద్వారా నిధులు చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు.

> చెప్పవలసింది అంతా చెప్పడంలోనూ, అవసరానికి మించి ఏమీ చెప్పకుండా ఉండడంలోనే వాగ్ధాటి ఉంది.
> -రోష్ ఫోకాల్డ్

# అవినీతే అసలు సమస్య!

పెరిగిపోతున్న అవినీతికారణంగా సమన్యాయ హామీ తీరనికలగా మిగిలిపోతున్నదని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆవేదన వ్యక్తం చేసింది. అధిక సంపాదన మీద ఉన్న దురాశే అవినీతి పెరగడానికి కారణమవుతున్నది. అదొక కేన్సర్‌లా వృద్ధిచెందుతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. అవినీతిని న్యాయస్థానాలు ఏమాత్రం సహించకూడదని, దేశ పౌరుల తరపున బాధ్యతగా ఉంటూ అవినీతికి పాల్పడే వారికి న్యాయస్థానాలు అత్యంత కఠినంగా వ్యవహరించాలని స్పష్టంచేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై ఛత్తీస్‌గఢ్ మాజీ ప్రధాన కార్యదర్శి అమన్‌సింగ్,ఆయన సతీమణి యాస్మిన్‌సింగ్‌పై 2020లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. దీనిపై సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌కు గత శుక్రవారం జస్టిస్ ఎస్ రవీంద్రభట్, జస్టిస్ దీపాంకార్‌దత్తలతో కూడిన ధర్మాసనం హైకోర్టు తీర్పును పక్కన పెడుతూ కొన్ని కీలకవ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం ప్రకారం సంపద అందరికి సమానంగా పంచాలని, దీనికి అవినీతే ప్రధాన అవరోధంగా మారుతున్నందున కలగానే మిగిలిపోతున్నదని అభిప్రాయపడింది. అవినీతిపరులు కోర్టుల నుంచి కూడా తప్పించుకుంటే ఇక తప్పుచేస్తున్నామనే భయం కూడా వారికి ఉండదని, ప్రజాసేవలో ఉన్నవారిలో కొంతమంది వ్యక్తిగత ప్రయోజనాలకోసం వెంపర్లాడడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. వాస్తవంగా అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అక్కడే అవినీతి కూడా ఏదోఒక రూపంలో ఉంటుంది. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అవినీతి అసలు తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాగని సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలని, రహదారులు, పరిశ్రమలు, సాగునీటి, మంచినీటి ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు. అయితే ఇందులో ప్రజాధనం ఏమాత్రం పక్కదారిపట్టకుండా, దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత ఇటు పాలకులపైన, అటు అధికారగణంపైన ఉన్నది. కానీ ఇందులో అటు పాలకులు, ఇటు అధికారగణం విఫలమవుతున్నారని చెప్పకతప్పదు. చట్టాలు లేవని, అధికారాలు లేవని, చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవేమీ అవినీతిని అడ్డుకోలేకపోతున్నాయి. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని నియంత్రించలేకపోతున్నారు. 'పసరంబు దొంగదైనా పసరి కాపరి తప్పు, అధికారులు అవినీతిపరులైతే పాలకుల తప్పు అనే వాదనను తోసిపుచ్చలేం. కంచె చేను మేసినట్లు ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరుపాలకులే అవినీతి బకాసురుల అవతారం ఎత్తుతున్నారు. చిన్నస్థాయి నుండే కొందరు రాజకీయ నాయకులు అవినీతి విషయంలో బరితెగించిపోతున్నారు. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఒక సర్పంచ్ వెంచర్‌కు అనుమతించేందుకు ఏకంగా పదమూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఉన్నతస్థాయిలో కొందరి రాజకీయనాయకులపై ఆరోపణలు వస్తున్నా నిర్దిష్టమైన,పటిష్టమైన విచారణ జరగడంలేదనే చెప్పొచ్చు. ఉన్నతస్థాయిలో వేలాది కోట్ల రూపాయలు స్వాహా చేసిన అనేక కుంభకోణాలు బయటపడ్డాయి, పడుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించి ఆస్తులు, అక్రమ కేసులు ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె నెచ్చెలి శశికళ నాలుగేళ్ల పాటు జైలుశిక్ష అనుభవించింది. వాస్తవంగా జయలలితకు సంబంధించిన కేసులో ఆమె మరణాంతరం తీర్పు రావడంతో ఆమె పేరును తొలగించి శశికళతోపాటు మరో ఇద్దరిని చేర్చారు. ఒక్క తమిళనాడులోనే కాదు ముఖ్యమంత్రులుగా, కేంద్రమంత్రులుగా పనిచేసినవారు ఎందరో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యం, ప్రజాభిమానాన్ని కోల్పోయిన బీహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ ఇప్పటికీ ఆరోపణల నుంచి బయటపడలేకపోతున్నారు. హర్యానాలో రెండువేల ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు ఎదుర్కొన్న అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ అధినేత ఓంప్రకాశ్ చౌతాలా విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. రాజకీయ అవినీతిని కట్టడి చేయకుండా ఈ జాడ్యాన్ని పారద్రోలడం సాధ్యం కాకపోవచ్చు. అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లో లంచాల కేసులపై పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. హంగేరి, ఇటలీ, దక్షిణకొరియా లాంటి దేశాల్లో లంచగొండితనం నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. చైనాలో లంచగొండి నేతలకు, అధికారులకు భారీ జరిమానాలతోపాటు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష కూడా విధిస్తున్నారు. బ్రిటన్‌లో 2010 నుంచి అమలులోకి వచ్చిన చట్టం అవినీతిని నిరోధించేందుకు ప్రభుత్వానికి ఎంతో ఉపకరిస్తున్నది. మనదేశానికి సంబంధించి చట్టాలున్నా అమలులో జరుగుతున్న అవకతవకలు, లొసుగులతో అవినీతిపరుల్లో భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా, ఎన్నివేల లక్షల కోట్లు వెచ్చించినా అవినీతిని అదుపు చేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

> ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తేచాలు. దేశం ఆర్థికంగా ప్రగతిపథాన ఉంటుంది.



అరిస్టాటిల్

> ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### ప్రజాస్వామ్యం పరిపుష్టం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు పునాది. అటువంటి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించే ఎన్నికల సంఘాన్ని ప్రక్షాళించే దిశగా సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయనుంది. ఇప్పటిదాకా కేంద్రప్రధాన ఎన్నికల అధికారి, కమిషనర్ల నియామకం అధికారంలో ఉన్నప్రభుత్వం కనుసన్నల్లో జరిగేది. ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పి ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కమిటీ ఎంపిక మేరకు ఈ నియామకాలు ఉండాలని ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరించింది. నియామకం నుంచి నిర్వహణదాకా ప్రస్తుతవిధానం కార్యనిర్వాహక వర్గంలో చేతుల్లోనే ఉన్నందున కమిషనర్లు స్వతంత్రంగా వ్యవహరించ లేని పరిస్థితులుంటున్నాయని ప్రజాస్వామ్యవాదుల అభిప్రాయం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ర్యాగింగ్ భూతం

సరస్వతీ నిలయాలుగా పేరొందిన మనవిద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతం తిరిగి జడలు విప్పి విజృంభించడం దురదృష్టకరం. కొద్దిపాటి వినోదం కోసం ప్రారంభమై ఒక సాంప్రదాయంగా మారిన ర్యాగింగ్ వినోదపు హద్దుల్ని దాటి ప్రమాదకరస్థాయికి చేరడమే కాకుండా,ఇందులో కులం, మతం, వర్ణం, ప్రాంతీయ బేధాలు కూడా చొరబడడం అత్యంత దురదృష్టకరం. అడ్మిషన్ సమయంలోర్యాగింగుకు పాల్పడబోమంటూ విద్యార్థుల నుంచి తీసుకుంటున్న ప్రమాణ పత్రాలు,ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు ఎందుకూ పనికిరావడం లేదన్న విషయం ఇటీవల పెచ్చుపెరుగుతున్న షూటింగ్ ఉదంతాలను బట్టి తెలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పొరేట్ విద్యావిధానం, పెరుగుతున్న సరదాలు,విద్యాసంస్థల యాజమాన్య నిర్లక్ష్యం, సినిమాలు, క్లబ్బు,పబ్బు సంస్కృతి కలిసి ఎంతో విశాలంగా ఆలోచించాల్సిన యువతను చెడువైపునకు నెట్టేస్తున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### ఉచితాలు ఎందుకు?

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలకు అన్ని ఉచితంగా ఇస్తామంటున్నారు. ఇస్తున్నారు. ఇందువలన కొన్నిరోజులకు దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోతుంది. తాగునీరు, సాగునీరు ఇస్తేసరిపోతుంది. ప్రజలకు అన్నవస్త్రాలకు లోటులేకుండా చేస్తే సరిపోతుంది. కాని అన్ని రకాల ఉచితాలు వద్దు. ఇందువలన శ్రీలంక పరిస్థితి మనకు వచ్చే అవకాశం ఉంది. జనాభాకు తగ్గట్టు వనరులు పెంపొందింపచేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

### మౌలిక సదుపాయాలు ఏవి?

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అపారమైన వనరులు ఉన్నాయి. ఇందులో రెండు అభిప్రాయాలకు తావులేదు. అయితే పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవానికి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా చేసుకునే ఒప్పందాలు కార్యరూపం దాల్చడం అసాధ్యం. జిల్లాకో విమానాశ్రయం అని గత మూడుసంవత్సరాల నుంచి ఊదరగొడుతున్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రహదారుల పరిస్థితిదయనీయం.విద్యుత్‌కోతలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న అనేక పరిశ్రమల యాజమాన్యాలకు పాలకులువెన్నుదన్నుతో రాజకీయదళారుల బెదిరింపులు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. గతప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాల ద్వారా మన రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు గత నాలుగు సంవత్సరాలుగా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కోర్టు ఖర్చు మరింత భారం?

విశాఖ నుంచే పాలన అంటూ ముఖ్యమంత్రి విశాఖ వచ్చిన ప్రతి సందర్భంలోనూ ప్రకటిస్తున్నారు.గత మూడు సంవత్సరాలుగా ఇదే మాట చెబుతున్నారు. మరోవైపు కోర్టు కేసులు, కోర్టు ధిక్కరణ కేసులు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. పలు శాఖల అధికారులు తరుచూ కోర్టుకు రావాల్సిన పరిస్థితి. లోపభూయిష్ట పాలనతో ప్రతి ఒక్కరూ కోర్టుకు పోవాల్సిన దుస్థితి నెలకొంది. చివరకు కానిస్టేబుల్ రాత పరీక్షలో జరిగిన తప్పులకు కూడా కోర్టుకు పోయారంటే పాలన తీరు అర్థం చేసుకోవచ్చు.ఇకవిశాఖ నుంచి అధికారులు అమరావతి హైకోర్టుకు రావడానికి, పోవడానికి రాష్ట్ర బడ్జెట్ సరిపోతుందా లేక అందుకు కూడా బ్యాంకుల నుంచి రుణం తీసుకుంటారా?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### బస్ షెల్టర్లు నిర్మించాలి

హైదరాబాద్ నగరం దినదినాభివృద్ధి చెందుతూ విశ్వనగరంగా ప్రపంచ పటంలో పేరుగాంచుతుంది. అలాగే ప్రజలకు జనాభా తగ్గట్టుగా రవాణాసౌకర్యాలు మెరుగుపర్చేందుకుబస్, సబర్బన్ రైళ్లు, మెట్రో సౌకర్యాలు మెరుగుపడు తున్నవి. రహదారులను కూడావిస్తరించడంలో భాగంగా బస్ ప్రయాణీకుల బస్ షెల్టర్లు తొలగించి తరువాత రహదారులు వెడల్పు చేసిన తరువాత మరలషెల్టర్లు నిర్మించడంలో అధికారులు విస్మరిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, స్త్రీలు, రోడ్డుపై నిలబడి బస్సుల కొరకు ఎదురుచూడవలసిన పరిస్థితి నెలకొని ఉంది.

-ఎ. వేణు మాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న 'గుండెపోటు'!

**సంవత్సరానికి 20 శాతంపైనే యువతలో గుండెపోటు మరణాల రేటు పెరుగుతూపోతుంటే దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో పదేళ్లలో మనదేశ పరిస్థితి ఏమిటి? ఈ విషయాల గురించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే మన పాలకులకు తెలియదా? లేక తెలిసి కూడా మిన్నకుంటున్నారా? అనేది ప్రశ్నార్థకం. గుండెపోటు మూలంగా మనదేశ యువతను గణనీయంగా తగ్గించుకొని దేశ భవిష్యత్‌ను అంధకారంలోకి వెళ్లిపోయే పరిస్థితులు తలెత్తకముందే ఇకనైనా మన పాలకులు మొద్దునిద్రను వీడి గుండెపోటుకు గుర్రై చనిపోకుండా మనదేశ యువతను కాపాడుకోవడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ భారతదేశం రోగపీడితదేశంగా మారిపోయి ప్రపంచ దేశాల నడుమ చతికిల పడే అవకాశాలను కొట్టిపారేయలేమేమో.**



శ్రీనివాస్ గుండోజు

గుండెపోటు గతంలో 70 యేళ్లకు పైబడిన వృద్ధులు అత్యధికంగా ఈ వ్యాధిబారిన పడి క్షణాల్లో ప్రాణాలు వదిలేవారు. అంతటి వృద్ధులకు ఇలాంటి క్షణకాలంలో చనిపోయే వ్యాధి రావడం అదృష్టంగానే భావించాలి. ఎందుకంటే 70 ఏళ్ల వయసులో తమ కాలకృత్యాలు సైతం తాము తీర్చుకోలేని స్థితి ఎదురయ్యే అవకాశాలు ఉంటాయి. కుటుంబ సభ్యుల ఆదరణ, సేవలు సైతం దొరకని స్థితిలో కృశించిపోయి ఏళ్లతరబడి మంచానపడి చనిపోయే బదులు ఒక్క క్షణంలో చనిపోయే వ్యాధి వస్తే బాగుండు అని వృద్ధులు సైతం కోరుకుంటారు కాబట్టి. కానీ అదే వ్యాధి జీవితంపై ఎన్నో ఆశలు,ఆశయాలు పెట్టుకొని జీవించే 25 నుండి 45 ఏళ్ల మధ్య వయసుగలవారిని పొట్టనపెట్టుకుంటే పరిస్థితి మరోవిధంగా ఉంటుంది. 25 నుండి 45 ఏళ్ల మధ్య వయసుగల వ్యక్తులపైనే ప్రతి దేశ భవిష్యత్, అభివృద్ధి ఆధారపడి ఉంది. ఎందుకంటే క్షణకాలం తీరిక లేకుండా గంటల తరబడి శ్రమించగలిగే శక్తియుక్తులు ఆ వయసుగల వ్యక్తులేకాబట్టి. మరి అలాంటి శక్తివంతమైన వ్యక్తుల సంఖ్యను దేశంలో తగ్గిస్తూ వెళ్లే పరిస్థితులు ఎదురైతే ఆ దేశ పరిస్థితి ఏంటి? భారతదేశంలో గత నాలుగేళ్లలో గుండెపోటు కారణంగా మరణించిన వారి సంఖ్య స్థిరంగా 25వేల వరకు ఉందని, అలాగే గత మూడేళ్లలో 28 వేలకు పైగా ఉందని, గత సెప్టెంబర్ 29న జరిగిన వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఇండియాలో గుండెపోటుకు సంబంధించిన గణాంకాలు వెల్లడించడం జరిగింది. ముఖ్యంగా భారతదేశంలో యువకులు వీధుల్లో తిరుగుతూ జిమ్‌లో పనిచేస్తూ లేదా పెళ్లి వేదికపై సైతం గుండె ఆగిపోవడం వల్ల హఠాత్తుగా చనిపోయే సంఘటనలు జరుగుతున్నాయి. 2021లో గుండెపోటుల సంఖ్య 2019 కంటే 1.6 శాతం పెరిగిందని, 2017 నుండి 2021 వరకు, గుండెపోటు కారణంగా మరణించిన వారి సంఖ్య 22 శాతం పెరగగా, గత 10 సంవత్సరాలలో 2012 నుండి 2021 వరకు గుండెపోటు మరణాలు 54 శాతం పెరిగాయని వైద్యరంగ నిపుణులు గణాంకాల ద్వారా తెలియపరచడం జరిగింది. 2021 సంవత్సరంలో 70శాతం మంది గుండెపోటు మరణాలు 30-60 ఏళ్ల మధ్య వయస్కులేనని గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ గణాంకాల కొనసాగింపును 2022-23 సంవత్సరానికి ఎంత శాతం పెరగవచ్చునని ఊహిస్తేనే గుండెపోటు వచ్చేలా ఉంది. దేశంలో ప్రస్తుత పరిస్థితులను పోల్చిచూస్తే మరో పదేళ్లలో దేశంలోని 25-45 ఏళ్లమధ్య వయసుగల యువత సంఖ్య ఈ గుండెపోటు మరణాల మూలంగా ఎంత శాతానికి పడిపోనుందో? అనే విషయం గురించి ఆలోచిస్తే దేశ మనుగడ ఎలా ఉండబోతోందో ఒక్కసారి ఊహించుకోవచ్చు. కొవిడ్ 19 గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందని, ఈ వ్యాధి మొదటి సంవత్సరంలోనే ప్రాణాంతక



గుండెపోటులో 14 శాతం పెరుగుదలను నమోదు చేసిందని,రక్తం గడ్డకట్టడం సంబంధిత మరణాల్లో వేగంగా పెరుగుదల ద్వారా కొవిడ్ మహమ్మారి తన ప్రతాపాన్ని కొనసాగించిందని, ఒమిక్రాన్ వేవ్, తేలికపాటిగా పరిగణించబడినప్పటికీ దీనికి గుండెపోటు ప్రమాదాలు మినహాయింపు కాదని, అలాగే కొవిడ్ మహమ్మారి రెండవ సంవత్సరం నాటికి25-44 సంవత్సరాల మధ్య వయసు గలవారికి 29.9 శాతం ఎక్కువ ప్రాణాంతక గుండెపోటు వచ్చే అవకాశం ఉన్నట్లు, 65ఏళ్లు పైబడిన వారికి 13.7 శాతం గుండెపోటు వచ్చే అవకాశం ఉన్నట్లు, 25-44 వయస్సు గలవారు రక్తం గడ్డకట్టడం సంబంధిత మరణాలకు ఎక్కువగా లోనయ్యే అవకాశాలున్నట్లు సెడర్స్‌సినాయ్‌లోని స్మిడ్త్ హార్ట్ ఇన్స్టిట్యూట్ వారు వారి పరిశోధనల ద్వారా ఇటీవలే తెలుపడం జరిగింది. కొవిడ్ అనంతర రోగులలో గుండెపోటులు పెరుగుతున్నట్లు, ఈ ముప్పు కొవిడ్ ఇన్ఫెక్షన్ ఉన్నసమయంలో మాత్రమే కాకుండా కొవిడ్ తర్వాత ఒక సంవత్సరానికి కూడా ఉంటుందని, కోవిడ్ అనంతర టీకా ప్రారంభ దశలో సైతం గుండెపోటు సంభవం పెరుగుతోందని సాకేత్‌లోని మ్యాక్స్ సూపర్‌స్పెషలిటీ హాస్పిటల్స్ క్యాథ్‌లాబ్స్ ప్రిన్సిపల్ డైరెక్టర్ కం చీఫ్ డాక్టర్ ఒకరు ఓ ప్రముఖ భారతదేశ ఆంగ్ల పత్రిక ఇంటెలిజెన్స్ యూనిట్‌కు తెలిపారని సమాచారం. ఎమర్జెన్సీ మెడిసిన్ జర్నల్ ఎడిటర్ ఇన్ చీఫ్ ఒక ప్రముఖ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొవిడ్ తర్వాత ఒక సంవత్సరం వరకు గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందనడానికి చాలా నిరూపణలు ఉన్నాయని, యుఎస్‌వెటరన్స్ అడ్మినిస్ట్రేషన్ నుండి ఒక సంవత్సరం కొవిడ్ ఉన్న, లేని వారిని పోల్చిన ఒక అధ్యయనాన్ని నిర్వహించగా కొవిడ్ తర్వాత ఒక సంవత్సరం తర్వాత గుండెపోటు ప్రమాదం మరింత పెరిగిందని తెలిపారు. ఆహారంలో ఉపయోగించే సహజసిద్ధమైన మసాలా దినుసులు, సుగంధ ద్రవ్యాలు గుండెపోటును నియంత్రించగలిగేవే అయినప్పటికీ మన సంప్రదాయ ఆహారపు అలవాట్లలో వచ్చిన పెనుమార్పులు రీత్యా యువత జంక్ ఫుడ్స్‌కు, ఇతర వెస్ట్రన్ ఫుడ్ హాబీస్‌కు అలవాటుపడి లేని జబ్బులను కొని తెచ్చుకోవడం జరుగుతోందని భావించవచ్చు. ఏదిఏమైనా గుండెపోటు వ్యాధితో యువత మరణాలను కొవిడ్‌కు ముందు తర్వాత పోల్చి చూసినట్లయితే కొవిడ్ తరువాత ఈ మరణాలు యువతలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని పలువురు వైద్యరంగ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరి కొవిడ్ మూలంగా యువతలో పెరిగిన గుండెపోటు మరణాలను కట్టడి చేసేందుకు మన ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు? సంవత్సరానికి 20 శాతంపైనే యువతలో గుండెపోటు మరణాల రేటు పెరుగుతూ పోతుంటే దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే మరో పదేళ్లలో మనదేశ పరిస్థితి ఏమిటి? ఈ విషయాల గురించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే మన పాలకులకు తెలియదా? లేక తెలిసి కూడా మిన్నకుంటున్నారా? అనేది ప్రశ్నార్థకం. గుండెపోటు మూలంగా మనదేశ యువతను గణనీయంగా తగ్గించుకొని దేశ భవిష్యత్‌ను అంధకారంలోకి వెళ్లిపోయే పరిస్థితులు తలెత్తకముందే ఇకనైనా మన పాలకులు మొద్దునిద్రను వీడి గుండెపోటుకు గుర్రై చనిపోకుండా మనదేశ యువతను కాపాడుకోవడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ భారతదేశం రోగపీడితదేశంగా మారిపోయి ప్రపంచ దేశాల నడుమ చతికిల పడే అవకాశాలను కొట్టిపారేయలేమేమో. ●

# దేశంలో ఆకలికేకలను నియంత్రించలేరా?

మధుపాళీ

ప్రపంచ దేశాలన్నింటిలో ఆహార ఉత్పత్తిలో మన భారతదేశం రెండవస్థానంలో ఉండడం ఒకవైపు సంతోషాన్ని కలిగిస్తున్నప్పటికీ, పోషకాహారలోపం సూచీల్లో అగ్రస్థానంలో ఉంటూనే ఆకలికేకల్లో భారత్‌తొలి స్థానంలో నిలవడం ఆశ్చర్యంతోపాటు విచారాన్ని కలిగిస్తున్నది. పాలు, పప్పుధాన్యాల ఉత్పత్తిలో ఇండియా ప్రథమస్థానంలో ఉండగా బియ్యం, గోధుమలు, చక్కెర, పల్లికాయ, కూరగాయలు, పండ్లు, చేపల ఉత్పత్తిలో ద్వితీయస్థానంలో ఉన్నది. ఆహార ధాన్యాల ఉత్పత్తి క్రమేనా పెరిగినా, అదే క్రమంలో ఆకలికేకలు కూడా పెరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. గత అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో 10శాతం పోషకాహార లోపంతో, 30శాతం జనాభాకు తగిన ఆహారం దొరక్కపోవడం గమనించారు. కరోనా వైరస్ విజృంభణతో అదనంగా 11.8 కోట్ల ప్రజలు ఆకలి కోరలలో చిక్కుకున్నారు. 2022-2023లో 326 మిలియన్ టన్నులు, 2021-22లో 316 మిలియన్ టన్నుల రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగి (2020-21లో 311 మిలియన్ టన్నులు, 2019-20లో 298 మిలియన్ టన్నులు, 2018-19లో 285 మిలియన్ టన్నులు) భారతదేశం ఆహారధాన్యాల్లో స్వయం సమృద్ధి స్థాయికి చేరినా, పోషకాహారలోపం 2018లో 13.8 శాతం ఉండగా 2020లో 15.3 శాతం వరకు క్రమంగా పెరుగుతూనే ఉన్నది. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి అధికమై, మిగులుస్థాయికి చేరినప్పటికీ నిరుద్యోగం, పేదరికంతో కొనుగోలు సామర్థ్యం కొరవడిన కారణంగా పోషకాహారలోపం,ఆకలిచావులు పెరుగుతూనే ఉన్నాయి. ఇండియాలో దాదాపు 14శాతం (అనగా 190 మిలియన్లు) ప్రజలు పోషకాహారలోపంతో, 20శాతం ఐదేళ్లలోపు పిల్లలు తక్కువ బరువుతో, 35శాతంపిల్లలు స్టంటెడ్ గ్రోత్‌తో, 52 శాతం 15-49 ఏళ్లలోపు మహిళలు రక్తహీనతతో సతమతం అవుతున్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 వివరాల ప్రకారం 121దేశాల్లో ఆకలి సూచికలో భారతదేశ స్థానం అట్టడుగున 107వస్థానంలో ఉండడం విస్మయాన్ని కలిగిస్తు



న్నది. 2020లో ఇండియా స్థానం 94 ఉండగా, 2021లో 101 వరకుమరింత దిగజారడం గమనార్హం. 2022 వివరాల ప్రకారం దక్షిణ ఆసియాలోని పొరుగు దేశాలైన శ్రీలంక (64) బంగ్లాదేశ్(84), నేపాల్ (81), పాకిస్థాన్ (99) హంగర్‌సూచికల స్థానాలతో పోల్చితే భారత్ వెనుకబడి ఉండడం విచారకరంగా ఉంది. ఐరాస ఆహార వ్యవసాయ సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్, యఫ్ఏఓ) నిర్వచనం ప్రకారం ఆకలి సూచికలను గణించడానికి పోషకాహారలోపం (అండర్‌నురిష్‌మెంట్), చైల్డ్ వేస్టింగ్ (ఎత్తు కన్న తక్కువ బరువు ఉండడం), చైల్డ్ స్టంటింగ్ (వయసు కన్న తక్కువ ఎత్తు ఉండడం) చైల్డ్ మోర్టాలిటీ (పిల్లల మరణాల రేటు) అనబడే నాలుగు అంశాలు పరిగణనలోకి తీసుకొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత కార్యక్రమం 1975లో ఇండియా సమగ్ర బాలల అభివృద్ధి సేవలను ప్రారంభించింది. భారతప్రభుత్వం చేపట్టిన పోషన్ అభియాన్, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, మధ్యాహ్నభోజన పథకం లాంటి పథకాలతో స్టంటింగ్, వేస్టింగ్, రక్తహీనత, తక్కువ బరువుగల శిశు జననాలను తగ్గించడానికి కృషి జరుగుతోంది. ఆహార భద్రత పథకంలో భాగంగా గర్భిణులు, పిల్లల తల్లులు, బాలలకు పోషకాహారం అందించే ప్రయత్నాలు ముమ్మరంగా చేపడుతున్నారు. పేదల కనీసఅవసరాలు తీర్చడానికి ఆయుష్మాన్ భారత్, అంత్యోదయ, పియం కిసాన్, స్వచ్ఛభారత్, ఉజ్వల 100 రోజుల పనికి ఆహార పథకం లాంటివి కూడా ప్రజారోగ్య కల్పనకు దోహదపడుతున్నాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి గరిష్ట స్థాయికి చేరినప్పటికీ, మిగులు నిల్వలు ఉన్నాయని సగర్వంగా చెప్పుకున్నప్పటికీ, పేదల కడుపుల్లో ఆకలి కేకలు వినపడడం ఆశ్చర్యాన్ని ఆవేదనని కలిగిస్తున్నది. ఆహార నిల్వలు గోదాముల్లో పందికొక్కుల పాలుకావడంతోపాటు మురికివాడల్లో గ్రామీణ నిరుపేదల కుటుంబాల కడుపుల్లో ఎలుకలు పరుగెడుతున్నాయి. మనదేశం స్థూలకాయం ఓవైపు, బక్కచిక్కిన అస్థిపంజర అభాగ్య భారతీయ పేదలు మరోవైపు పెద్ద సమస్యగా నిలుస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు సామర్థ్యం పెంచడానికి ఉద్యోగ, ఉపాధుల కల్పన, ప్రజారోగ్య పరిరోణ చర్యలు, విద్యావసతుల కల్పన, లింగ సమానత్వ చర్యలు, జనాభా నియంత్రణ లాంటివి జరిగినప్పుడు అసమానతలు తొలగిపోయి అందరికీ పోషకాహారం అందుబాటులోకి వస్తుంది. ●

# ఇది కదా.. మహిళా సాధికారత!



డా.సంగని మల్లేశ్వర్

డెబ్భైఐదేళ్ల అమృత మహోత్సవ కాలంలో పరంపరాభివృద్ధికి పురుషుడే కారకుడని, హెన్రి మెయిన్, డ్యాగిట్ అనే తత్వవేత్తలు చెప్పి నట్లు కుటుంబంలోని పెద్దవాడైన తండ్రియే నిరంకుశుడుగా అధికారం నిర్వహిస్తాడని చెబుతుంది. సమానత్వంకోసం పోరాడుతున్న మహిళా సమస్యల గురించి ప్రతి ఇంటిలోనూ,అందరిలోనూ ప్రపంచ వ్యాప్తంగా ఆలోచనలు మొదలయ్యాయి. మహిళలకు కావాల్సిన ఎజెండా కూడా మగవారు తయారు చేస్తారు. కానీ కుటుంబంలో సంబంధ బాంధవ్యాలు తండ్రిపరంగా కాక తల్లిపరంగాగుర్తించడం జరిగిందని అభిప్రాయపడ్డారు. కానీ స్త్రీల కలలు సాకారం అవుతున్నాయా? అంటే ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. స్త్రీలపై అఘాయిత్యాల పరంపర రోజురోజుకీ పేట్రేగిపోతున్నాయి. మహిళలను అందమైన ఆటబొమ్మలుగా మాత్రమే చూస్తున్నారు. దౌర్భాగ్యం ఏమిటంటే రాజకీయాలలో మహిళా రిజర్వేషన్ ఉన్నప్పటికీ కూడా వారు అనుభవించడం లేదంటే అతిశయోక్తికాదేమో? సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉంది. 1913లో రష్యన్ మహిళలు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు. మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగాయి. మార్చి 8, 1914 నుండే అన్నీ దేశాల్లోనూ మార్చి 8నే మహిళా దినోత్సవంగా తీర్మానించారు. ఆ రోజు ఆదివారం కావడం వలన అలా ప్రకటించినప్పటికీ గ్రెగేరియస్ కాలెండరు ప్రకారం ఆ తారీఖు మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మొదలయింది. భారత రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు ప్రసాదించింది. కానీ రిజర్వేషన్లు అయితే లేవు. మహిళలకు ప్రత్యేక సీట్లు అంతకు లేవు. విధాన నిర్ణయాలలో మహిళలు ఎక్కడా కనిపించరు. సాంప్రదాయాలు, కుల ఆచారాలు మూఢనమ్మకాలకు మాత్రం ఎంతో మంది స్త్రీలు బలైపోయిన సంగతి కూడా తెలుసు. సామాజిక సాంస్కృతిక అంశాలకు, మానవ విలువలకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా చేశారు. మహిళల నుండి వచ్చిన తీవ్రమైన నిరసనలకు కారణంగా 1974లో వీణ మజుందార్ కమిటీ వేశారు. 32మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ 1975లో ఒక నివేదిక పార్లమెంటుకు సమర్పించిన సందర్భంలో దేశంలోని మహిళలు ఎటువంటి గుర్తింపు పొందడం లేదు. మహిళలు తృతీయ, ద్వితీయ శ్రేణి పౌరులుగానే గుర్తింపబడుతున్నారు. ప్రధానకారణం మహిళలంటే చిన్నచూపు, నిరక్షరాస్యత కారణమయితే కుటుంబంలోని తల్లిదండ్రులు, కుటుంబ పెద్దల ప్రోత్సాహం లేక మగ బిడ్డ, ఆడ బిడ్డని విడదీసే ధోరణి, పద్ధతులకు చేయూతనిస్తూ రావడం జరుగుతుంది. రాజకీయాల విషయంలోకి వస్తే మహిళల్ని చిన్నచూపుతో, ఏమీ తెలియదు అన్న అహంభావంతో మహిళల పట్ల వివక్షఉందనే అభి



ప్రాయం కూడా లేకపోలేదు. రాజకీయాల్లో మహిళా నాయకురాళ్లు కూడా అరకొరగానే కనిపిస్తుంటారు. పాతిక సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న వారు సైతం వివిధ చట్టసభలలో గెలిచినప్పటికీ పురుషాధిక్యత సమాజంలో నిర్లక్ష్య ధోరణితో ఇంటా బయట గుర్తింపుకోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి దాపురించింది. సమాజంలో మహిళ అనగానే ఆటవస్తువుగా ఉపయోగపడుతుందనే చులకనభావం ఉంది. రాజకీయాల్ని ఒక వృత్తిగా స్వీకరించి సేవా దృక్పథంతో వస్తే గౌరవం దొరకడం లేదు. రాజకీయాల్లో కొన్ని దశాబ్దాల కాలం నుండి నిలబడిన మహిళల శాతం ఎంతమంది ఉన్నారు? నిత్యం విమర్శలతో, ఒడిదుడుకులను మింగి, తిమింగలాలను తట్టుకొని నిలబడిన వారు కూడా అతి కొద్ది మంది మాత్రమే. నామినేటెడ్ పదవుల్లో ఆయా రాజకీయ పార్టీల హోదాలలో సైతం మహిళలు కానరావడం లేదు. సమాజంలో మేము సగం మాకు సగం అని గొంతు చించుకుని గోడు చెప్పుకుంటున్నా పాలక పక్షాలు పట్టించుకోవడం లేదు. పార్లమెంటులో బిల్లు పెట్టుతున్నా బిల్లు పాస్ అయిన దాఖలాలు లేవు. ఈ ప్రయత్నంలో ఏ విధమైన కుట్ర ఉందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్థిక, రాజకీయ స్వావలంబన కల్పించేలా అడుగులు వేస్తోంది. కెసిఆర్ సర్కార్ మహిళల చేయూతకోసం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, వితంతు పింఛన్, మానవీయకోణంలో జీవనభృతిగా ఒంటరి మహిళకు పెన్షన్ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధువుగా పేరొందింది. తల్లి బాగుంటే ఇల్లు బాగుంటుంది. పిల్లలు బాగుంటే భావిభారతం బాగుంటుందన్న ఆకాంక్షతో తల్లీబిడ్డ సంరక్షణ కోసం సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడ లేనివిధంగా మనరాష్ట్రంలో పథకాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్నారు. బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్, తల్లిసంరక్షణ కోసం న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారు. షీటీమ్స్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకు రక్షణ కల్పించారు.అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు, రాష్ట్రప్రభుత్వం వేతనాలను కూడా ప్రభుత్వం పెంచింది. మహిళా ఆధారిత అనేక పథకాలు, కార్యక్రమాలతో, తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పురుషులు, మహిళల నిష్పత్తిని సమతుల్యం చేయడంతో మంచిఫలితాలను పొందింది. స్థానిక సంస్థల్లో యాభైశాతం రిజర్వేషన్లు కల్పించింది. స్వయంశక్తితో ఎదగాలని మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి సర్కార్ విహబ్‌ను ఏర్పాటు చేసింది. వ్యాపార అభివృద్ధికి ఎలాంటి తనఖాలు లేకుండా స్త్రీనిధి ద్వారా ఒక లక్షకుపైగా రుణాలు ఇచ్చి ఆర్థిక స్వావలంబనతోపాటు మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి భావించారు. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు, వారి హక్కులను పరిరక్షించేందుకు గడచిన దశాబ్ద కాలంగా భారీ సంఖ్యలో చట్టాలు రూపుదిద్దుకున్నాయి. అయితే ఈ చట్టాలు సక్రమంగా అమలుకు నోచుకుని ఉన్నట్లయితే భారతదేశంలో మహిళల పట్ల వివక్ష, అత్యాచారాలు ఇప్పటికే ముగిసిపోయి ఉండేవి.కానీ పురుషాధ్యికత విశృంఖలమైన పరిస్థితులు ఈ అద్భుతం ఆవిష్కరణకు అడ్డుపడుతున్నాయి. అయితే ప్రస్తుతం పూర్తిస్థాయిలో కాకపోయినా కొంత మేరకు ఈ చట్టాలు అమలుకు నోచుకుంటున్నాయి. భారతీయ సంవిధానంలో ప్రతి అంశం కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ రూపుదిద్దుకుంది. ఈ విషయమై మహిళలు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం 7 మార్చి 2023


# కన్నుల పండుగ తోటోత్సవం

- తరలివచ్చిన భక్తులు


వార్త 7లో





## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజుకు మద్దతుగా పలువురు ప్రతినిధులు

- విపిఇజెడ్, ఫార్మసిటీ కంపెనీ ప్రతినిధులు-86వ వార్డు ఇన్‌చార్జి దామా సుబ్బారావు



విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా 86వ వార్డు కూర్మన్నపాలెంలో విపిఇజెడ్, ఫార్మసీ కంపెనీ ప్రతినిధులు, ఎంప్లాయిస్‌తో రాష్ట్ర అదనపు కార్యదర్శి 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, విశాఖ సిటీ ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్‌బాబు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజు, గాజువాక ఇంచార్జి తిప ్పల దేవన్‌రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ మెడికల్ బాబు, జెసిఎస్ మండల కనీ ్వనర్ రామచంద్రరాజు, చేగొండి శ్రీనివాసరావు, శ్రీనివాస్‌పట్నాయక్, బాలకృష్ణ, జీవన్, కాసిం సాయి, భాస్కరరావు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న బూడి



విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ జలశక్తి, తాగునీరు పారిశుధ్య మంత్రిత్వ శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో దేశంలోని సంబంధిత అన్ని రాష్ట్రాల మంత్రుల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముత్యాలనాయుడు మాట్లాడుతూ సుస్థిర సమర్ధవంతమైన ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ పరిశు భ్రత ఏర్పాటుకై 4,729 గ్రామాలను ప్రకటించామని చెత్త నుంచి సంపద కేంద్రాలలో భాగంగా గ్రామాల్లో 10,499 షెడ్లు నుంచి 81.1 శాతం ఘనవ్యర్థాల నిర్వహణ చెత్త సేకరణ వాహనాల ద్వారా జరుగుతుందని అదేవిధంగా మరుగు నీటి శుద్ధి కోసం తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అవలంబించడానికి గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని 607 ప్రాంతాల్లో మురుగు నీటి శుద్ధి యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం 83.62 కోట్లు మంజూరు చేయగా త్వరలోనే వావటి పనులు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

ఏప్రిల్ 2022 నుంచి ఇప్పటివరకు ఎస్ఎన్ఏ ఖధాతా నుంచి 123.99 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా 83.34 కోట్లు బ్యాలెన్స్ అందుబాటులో ఉందని వెల్లడి చేశారు. గ్రామీణ పారిశుద్ధ్యం కోసం 15వ ఆర్థిక సంఘం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం 116.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయగా అందులో 80శాతం నిధులు వినియోగించామని స్పష్టం చేశారు. జిల్లా మండల పరిషత్, గ్రామ పంచాయితీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తెరిచి వాటిని పిఎఫ్ఎమ్మెస్ విధానం ద్వారా నిధులు చెల్లింపులు జరిగేలా చూస్తున్నామని అన్నారు.

## టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా మాజీ మంత్రి గంటా విస్తృత ప్రచారం





విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం విశాఖలోని నార్ ్తలో ఉన్న కొన్ని కళాశాలలకు వెళ్ళి ఓటర్లను కలిసి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ అధ్యక్షులు భరత్ ఎమ్మెల్సీ రామారావు, లాలం భవాని భాస్కర్‌రావు, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విజయ్‌బాబు, మాడుగుల నియోజకవర్గం పైలా ప్రసాదరావు, ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ వైపే ప్రపంచ దృష్టి

-జీఐఎస్ విజయంతో సరికొత్త ఇమేజ్ సొంతం చేసుకున్న విశాఖ

-ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్-2023 సూపర్ సక్సెస్‌తో విశాఖ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తోందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా సోమవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. విశాఖ నగరం ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక దిగ్గజాల దృష్టిని ఆకర్షిస్తోందని పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని అన్నారు. పరిపాలనా రాజధాని కాబోతున్న నేపథ్యంలో విశాఖ నగరం జీఐఎస్ సమ్మిట్ విజయవంతంతో బ్రాండ్ సిటీగా గుర్ ్తంపు పొంది సరికొత్త ఇమేజ్ సొంతం చేసుకుందని అన్నారు.

### పరిశ్రమలకు ప్రభుత్వ మద్దతు భేష్

పరిశ్రమల ప్రభుత్వం మద్దతు అమోఘమని అందుకే తమ పెట్టబడులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీగా విస్తరిస్తున్నామని సదస్సులో పలువురు పారిశ్రామిక దిగ్గజాలు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశంసాలతో ముంచేత్తిన విషయాన్ని విజయసాయిరెడ్డి అన్నారు. పెట్టుబడులకు ఏపీ అత్యంత కీలకమైన రాష్ట్రామని అందుకే తాము అదనంగా 50వేల కోట్లు పెట్టుడడి పెడుతున్నామని రిలియన్ ్స సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తెలిపారని అన్నారు. అలాగే తాము ఇప ్పటికే 20000కోట్లు పెట్టుబడులు పెట్టామని ఇంకా విస్తరిస్తామని కిరణ్ ఆదానీ స్పష్టం చేశారని అన్నారు. కేవలం 14నెలల్లోనే యూనిట్ పూర్తి ఒప్పదం కుదుర్చుకున్నామని నోవా ఎయిర్ వెల్లడించారని అన్నారు. జీఐఎస్ వేదికగా పలువరు పారిశ్రామిక దిగ్గజాలు ఏపీలో పెట్టుడబడి పెడుతున్నట్లు వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఏపీలో పరిశ్రమలు నెలకొల్పిన సంస్థలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నది ఆయా సంస్థల అధినేతలు వివరించారని అన్నారు.

## వస్తూత్పత్తి, తయారీ రంగ అభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగు

: ఎంపీ విజయసాయిరెడ్డి




విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

నిరుద్యోగ ప్రభావంతో విదేశాలకు ఉద్యోగం కోసం పరుగులు తీసు ్తన్న భారత యువతీ యువకులు వస్తూత్పత్తి తయారీ రంగం పుంజుకుంటే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల వేదికగా సోమవారం ఈ అంశాన్ని తనదైన శైలిలో వివరించారు. భారతదేశం నుంచి గత పదేళ్లకు పైగా విదేశాలకు ఉపాధి, విద్యావకాశాల కోసం వెళ్లిపోతున్న యువతీయువకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని అన్నారు.

140 కోట్లకు పైగా జనాభా ఉన్న ఇండియాకు ఈ వలసల వల్ల భారతీయులు తాము పనిచేస్తూ జీవిసు ్తన్న దేశాల నుంచి పంపే డబ్బు కూడా విపరీతంగా పెరుగుతున్న మాట వాస్తవమే మాతృదేశంలో తగినన్ని ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చదువుకున్న నైపుణ్యత కల్గిన యువతీ యువకులు పశ్చిమాసియా ఐరోపా ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా ఐరోపా, ఉత్తర అమెరికా ఆస్ట్రేలియా న్యూజీలాండ్ తదితర దేశాలకు వలసపోతున్నారు. ప్రపంచంలో స్వదేశం నుంచి ఇతర దేశాలకు వెళ్లి పనిచేస్తున ్న వారిలో ఎక్కువ మంది భారతీయులే అందుకే ఈ రంగంలో ఇండియా ప్రథమ స్థానం ఆక్రమించింది. ఐక్యరాజ్య సమితి సంస్థల అంచానాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో ఒక కోటీ 80 లక్షల మంది భారతీయులు జీవిస్తున్నారు. 2022లో ఈ ప్రవాస భారతీయులు దాదాపు 100 మిలియన్ డాలర్ల సొమ్ము స్వదేశానికి పంపి ఉంటారని అంచనా ప్రవాసులు స్వదేశానికి భారీ మొత్తంలో డబ్బు పంపడంలో కూడా భారతీయులే అగ్రస్థానంలో ఉన్నారు. ఇలా విదేశాల్లో లభించే అవకాశాలను భారతీయులు ఉపయోగించుకో వడంలో తప్పులేదు అలాగే మాతృదేశానికి విలువైన విదేశీ మారకద్రవ్యం పంపడం కూడా మంచిదే కాని ఇండియాలో తగినన్ని ఉపాధి అవకాశాలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ)లో పై స్థాయిలో ఉద్యోగాల సంఖ్య ఆశించినంతగా లేకపోవడం వల్లనే విదేశాలకు భారత యువత వలసలు పెరిగిపోతున్నాయి. సంపద టెక్నాలజీ వనరులు, విషయంలో అగ్రరాజ్యమైన అమెరికాలో నిరుద్యోగం చాలా తక్కువ ఇప్పుడు ప్రపంచానికి ఫ్యాక్టరీగా మారిన చైనాలోనూ నిరుద్యోగం తక్కువే చైనాలో ఉపాధి అవకాశాలు అంతా పెద్ద జనాభాకు తగినన్ని ఉండడానికి కారణం అక్కడ వస్తూత్పత్తి తయారీ రంగాల్లో నిరంతరం పెట్టుబడులు వచ్చిపడుతూ ఉండడమే అక్కడ ఉత్పాదక కార్యకలాపాలు భారీస్థాయిలో సాగుతున్నాయి. ఇండియాలో కూడా మాన్యుఫ్యాక్చరింగ్ రంగం బలోపేతం కావాలి. భారతదేశంలో నుంచి వలసలకు అడ్డకట్టవేయాల్సిన అవసరం లేదు. గాని చదువుకున్న శిక్షితులైన యువతకు దేశంలోనే ఉద్యోగాలు సృష్టించాల్సిన అవసరం ఉందని ఎందరో ఆర్థికవేత్తలు ఎప్పటి నుంచో సూచిస్తున్నారు. సేవారంగం దేశంలో కొన్ని నగరాలకే పరిమితం కావడం అందులో బాగా నైపుణ్యం ఉన్నవారికే ఉపాధికి అవకాశాలు ఉండడం వల్ల ఈ రంగంలో ఉద్యోగాలు పెద్ద సంఖ్యలో సృష్టించడం అంత తేలికకాదు. అందుకే వస్తూత్పత్తి తయారీ రంగంలో ఉపాధి అవకాశాలు పెంచడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని రిజ్వర్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వారి సుబ్బారావు వంటి ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ పరిణామాల వల్ల పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో భారతదేశం ఎలాంటి పరిస్థితుల్లోనూ శ్రీలంక, పాకిస్తాన్ వంటి చిన్న దేశాల మాదిరగా సంక్షోభాలు ఎదుర్కొనే అవకాశాలు లేవని వారు భావిస్తున్నారు. కాని వ్యవసాయరంగంలో పైకి కనిపించని నిరుద్యోగం ఉందని సాగురంగం నుంచి గ్రామీణ యువతను బయటకు తీసుకురావడానికి ఇండియాలో మాన్యుఫ్యాక్చరింగ్ రంగాన్ని వస్తరించడమే ఏకైక మార్గమని వారు గట్టిగా నమ్ముతున్నారు. కోవిడ్ 19 మహమ్మారి ప్రభావం నుంచి పూర్తిగా కోలుకున్నాక దేశంలో ఆర్థికాభివృద్ధి కనిపిస్తోందిగాని ఉపాధి అవకాశాలు అవసరమైన స్థాయిలో పెరగడం లేదని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. అందుకోసమే పెట్టుబడి వ్యయం హెచ్చించి, యువతకు ఉద్యోగావకాశాలు పెంచే ప్రయత్నం చేయాలని నిపుణులు సూచిస్తున్నారని అన్నారు. ఇండియాలో తమకు భవిష్యత్తు లేదనే భావన ఉన్నత విద్యావంతుల్లో లేకుండా చేయాలి. ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోందని ఈ కృషి త్వరలోనే సత్ఫలితాలు ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు.

## ఆర్ఐఎన్ఎల్ ద్వారా వినికిడి వికలాంగులకు సహాయ పరికరాలు అందజేత

- రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ విశాఖ స్టీల్‌ప్లాంట్



విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

ఆర్ఐఎన్ఎల్ ద్వారా మరొక మహోన్నత చర్య వినికిడి వికలాంగులకు సహాయ పరికరాలను అందించడానికి కార్పొరేటర్ పర్యావరణ బాధ్యత (సిఇఆర్) చొరవ కింద ఆర్థిక సహాయాన్ని అందించిన రినిల్ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (రినిల్) ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ (ఏఎంటిజెడ్) విశాఖ (ఎఎంటిజెడ్) ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్ మెడివాలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్‌ల ద్వారా వినికిడి సహాయ పరికరాలను అందించడానికి కార్పొరేట్ పర్యవరణ బాధ్యత (సిఈఆర్) చొరవ కింద రూ. 10.57 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ ఎంవీఎస్ఎస్ స్కూల్ అరుణోదయ స్పెషల్ స్కూల్ సన్ ఫ్లవర్ స్పెషల్ స్కూల్ సన్ ఫ్లవర్ స్పెషల్ స్కూల్‌లకు చెందిన నాలుగు స్థానిక విద్యాసంస్థల్లో వినికిడి లోపం ఉన్న 118 మంది పిల్లలకు వినికిడి సాయం పరికరాలను అందించారు. విశాఖపట్నంలోని మెడ్‌టెక్ జోన్‌లో సోమవారం 118 మంది పిల్లలకు హియరింగ్ ఎయిడ్ స్రీ ్కనింగ్, ఫిక్సే షన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిజిఎం (హెచ్ఆర్) జి గాంధీ, ఎగ్జిక్యూటివ్‌లతో పాటు డా.జితేంద్ర శర్మ, మేనేజింగ్ డైరెక్టర్ వ్యవస్థాపక సిఈవో అంధ్రప్రదేశ్ మెడ్ టెక్‌జోన్ కు చెందిన డివిజనల్ హెడ్‌లు, శాస్త్రవేత్తలు వైద్య బృందం నాలుగు విద్యాశాఖల అధిపతులు, సంస్థలు శిబిరానికి హాజరై పిల్లలు, తల్లిదండ్రులతో సంభాసించారు.

## శ్రీపవన్ ఆక్వాటెక్ అధినేత గోగుల రామారావు జన్మదిన వేడుకలు

-ఘనంగా సత్కరించిన ప్రముఖులు




విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

నగరంలోని ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక ప్రతిభాశీలుడు, శ్రీ పవన్ ఆక్వాటెక్ అధినేత, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, సౌత్ వైఎస్ఆర్‌సీపీ నాయకులు గోగుల రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో పవన్ గ్రూప్ అధినేతలు దాసరి శ్రీనివాస్, మిగతా11లో

## 13న పోలింగ్ నిర్వహణకు సిద్ధంకండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


వార్త 8లో

## 14న మాడుగుల మోదమ్మ తీర్థ మహోత్సవం

వార్త 7లో



## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటా ప్రచారం

పాయకరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి మద్దతుతో పోటీచేస్తున్న చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో ప్రతిపాఠశాలకు వెళ్ళి పట్టభద్రులను కలిసిటిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావుకు ఓటువేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికివచ్చిన తర్వాత యువతభవిష్యత్ అంధకారమైందని తిరిగి పట్టభద్రులు ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగెలిపిస్తే యువతకు తమ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత మంచి ఉద్యోగ ఉపాధిఅవకాశాలుకల్పిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో చింతకాయలరాంబాబు, లెక్కలగోవిందుబొందు కాశీవిశ్వనాథం, జూరెడ్డిప్రసాద్, గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, కశింకోటసత్తిబాబు, మలిపెద్ది వెంకటరమణ, ఆది తదితరులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దగ్గుపల్లి సాయిబాబా

పాయకరావుపేట, మార్చి 6 ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి ఉత్తరాంధ్రా రీజనల్ కోఆర్డినేటర్ అలాగే టిటిడి బోర్డు చైర్మన్ వైవిసుబ్బారెడ్డినిఅనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచారకమిటీ పబ్లిక్‌వింగ్ విభాగం అధ్యక్షులుగా నియమితులైనదగ్గుపల్లి సాయిబాబా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ 2024లో పార్టీగెలుపునకు సైనికుడిలా పనిచేస్తానని వైవి సుబ్బారెడ్డితోసాయిబాబా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలు, నవరత్నాలు అమలు అలాగే ఇంకా అనేక ప్రజాఅభివృద్ధి కార్యక్రమాల పటప్రజలకు అవగాహన కలుగుచేస్తున్నట్లు సాయిబాబా తెలియచేసారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహామండలి అభివృద్ధికమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, నక్కపల్లిమండలం అధ్యక్షులు శీరంనరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థికి మద్దతుగా పేటలో నాయకులు ఇంటింటా ప్రచారం

పాయకరావుపేట మార్చి 6 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచారకమిటీ పబ్లిక్‌వింగ్ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులుగుటూరు శ్రీనివాస్ తదితర వైసీపీ నాయకులు సోమ వారం పాయకరావుపేట పట్టణంలోఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టభద్రుల ఓటర్లను కలిసి కరపత్రాలఅందచేసారు. మొదటిప్రాధాన్యత ఓటు వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు వేస అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగతాశ్రీను, ధనిశెట్టిబుజ్జి,నెలపర్తినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితయువకుడు నాగేంద్ర హత్యపై స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు

**హత్యచేసిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలంటూ**

**జిల్లాకలెక్టర్‌కు రవిసుభాష్‌కు దళితసంఘాల వినతి**

పాయకరావుపేట రూరల్, మార్చి 6 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పడాలవానిలక్ష్మీపురం గ్రామంలో దళితయువకుడి హత్యజరిగి 6రోజులు కావస్తున్నా ఇంకా నిందితులను అరెస్టుచేయలేదంటూ సోమవారం నిర్వహించినస్పందన కార్యక్రమంలో హత్యచేయబడిన యువకుడు నాగేంద్ర తల్లి మరియమ్మతో పాటుగాఅనకాపల్లిజిల్లా దళితసంఘాలు జాయింట్‌యాక్షన్ కమిటీ జిల్లాకలెక్టర్‌కు రవిసుభాష్‌కుఅందచేసిన వినతిపత్రం ద్వారా తెలియజేశారు. దళితయువకుడు వడ్లమూరి నాగేంద్రనుగతఫిబ్రవరి 28వ తేదీన కాళ్ళుచేతులు తాళ్ళతో కట్టి హత్యచేసి బావిలో పడవేసినటుకలెక్టర్‌కు తెలిపారు. హత్యజరిగి ఆరు రోజులు కావస్తున్నా అనుమానితులు పేర్లు పోలీసులదృష్టిలో ఉంచినా అలాగే అనేకమార్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళినా క్లూస్‌టీమ్‌లు వచ్చినాఎలాంటి పురోగతి లేదన్నారు. దళితులు గ్రామంలో ఇంకా భయాందోళనలతో జీవిస్తున్నారనిప్రభుత్వం అలాగే ప్రజాప్రతినిధుల నుండి గాని స్థానిక నాయకులనుండి బాధిత కుటుంబానికుటువంటి ఓదార్పు భరోసా లేదన్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించి నిందుతులనువెంటనే అరెస్టుచేసేందుకు తగిన ఆదేశాలు జారీచేసి తక్షణచర్యలు తీసుకోవాలనిదళితసంఘాలజిల్లాకలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రం ద్వారా వీరంతా విజ్ఞప్తి చేశారు. హత్య చేయబడినదళితయువకుడు నాగేంద్ర హత్యచేసిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలనిబాధిత కుటుంబానికి 5 ఎకరాల భూమి, 50 లక్షల నష్టపరిహారంతో పాటుగా కుటుంబంలో ఒకరికిప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్న తమ డిమాండ్లను తెలియజేశారు. ఇందుకు సంబంధించిపోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, హోంశాఖామంత్రులు తానేటివనిత, ఐజిఐజిలకు అనకాపల్లి జిల్లా ఎస్పికి నిర్భయచట్టం డిఎస్పిలకు అందజేసినట్టు దళితసంఘాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు చెందిన దళితనాయకులు, దళితసంఘాలు. పిఎల్‌పురం దళితగ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బికెపల్లిగ్రామంలో టీడీపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



బికెపల్లిగ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అనకాపల్లి జిల్లా టీడీపీ పార్టీప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అలాగే సర్పంచ్ కోట పుల్లల మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లలిం గర్స్ నాయుడు. పెట్ల నరేష్, పికెట్లపల్లి ఎంపీటీసీ శ్రీను, బికెపల్లిగ్రామంలో ఉన్నటువంటిసుమారు 70 మంది ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించినటువంటి పట్టభద్రులు ఓటర్ అభ్యర్థులుకలుసుకొంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు తమ మొదటిప్రాధాన్యతఓటును నెంబర్(1) ఒకటిగా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీడిపిక్కల వేలంపాట

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం గునుపూడి శివారు బంగారమ్మపేట గ్రామ సర్వేనెంబర్ 195, 196 అలాగే 197 లలోవిస్తీర్ణం ఎ70.00 సెంట్లు పరిధిలో గల జీడితోటలో ఉన్న జీడిపిక్కలను 2023 సంవత్సరానికి తీసుకునుకునేను వేలంపాటను నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయమునందు ఈనెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించబడును ప్రకటన జారీచేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ గెలుపుకోసం పాకలపాటి విస్తృత ప్రచారం

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ గెలుపుకోసం ఎలమంచిలిలో సోమవారం బీజేపీ కిసాన్‌మోర్చా జోనల్ ఇంచార్జ్ పాకలపాటి రాజు విస్తృతప్రచారం గావించారు. పట్టభద్రులు ఆలాగే అర్హులగు ఓటర్ అభ్యర్థుల ఇళ్ళ వద్దకు వెళ్ళి బీజేపీ ఎమ్మెల్సీఅభ్యర్థి మాధవ్‌కు తమ మొదటిప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలనివిజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశానికి చేస్తున్న సేవలు అలాగే సంక్షేమ అభివృద్ధికార్యక్రమాల పట్ల తెలియజేశారు. ఈ ప్రచారకార్యక్రమంలో రవిరాజుతో పాటూ పిట్ట దానుబాబు,జిల్లా జనరల్‌సెక్రటరి బిబివివర్రావు, పవ్వు ఈశ్వరరావు, సూర్యనారాయణరాజు తదితరులుపాల్గొన్నారు.

## సైకిల్ తొక్కడం ద్వారా అనారోగ్య సమస్యలకు చెక్

పాయకరావుపేట రూరల్, మార్చి 6 ప్రభాతవార్త



సైకిల్ తొక్కడం ద్వారా బిపి, మధుమేహం, అధికబరువు, గుండజబ్బులు, క్యాన్సర్ వంటిఅనారోగ్య సమస్యలకు చెక్‌పెట్టవచ్చునని మంగవరం పిహెచ్‌సి వైద్యులు ఎంకెరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండ లంలోని పెంటకోట గ్రామంలో గల ప్రభుత్వహైస్కూలులో సైకిల్‌థాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ మండలి సలహాకమిటీచైర్మన్ చిక్కాల రామారావు హాజరైసైకిల్‌థాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంకెరెడ్డిమాట్లాడుతూ చిన్నపిల్లల దగ్గరనుంచి పెద్దవాళ్ళవరకూ సైకిల్ తొక్కడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజూ కొంతసమయం సైకిల్ తొక్కడం ద్వారా చక్కటి ఆరోగ్యం పొందడంతోపాటు అనేక మానసిక శారీరక సమస్యలు దూరమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలోస్కూల్‌కమిటీ చైర్మన్ గేదెలచిన్న అప్పలరాజు, ఇంచార్జుహెచ్ఎం వేణుగోపాల్, ఎలిమెంటరీస్కూల్‌హెచ్ఎం క్రాంతికుమార్, కెఎస్ఆరెకెరాజు, అడపాప్రకాష్, హారిక, పిఈటి లోవకృష్ణ, గోవింద్, ఫణికుమార్ విద్యార్ధులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలి

**98వ వార్డులో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారం**

సింహాచలం, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలి అంటూ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అడవివరంలో ప్రచారం చేశారు. వార్డులో పలు ప్రాంతాలలో తిరిగి ఓటర్లను మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలతో పాటు అన్ని రంగాలల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, మేధావులు మద్దతు ఇవ్వాలని ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో కోలుసు ఈశ్వరరావు, యర్ర.వరహానరసింహాం, పీతల. అప్పలరాజు, లంక సత్తిబాబు దోంతల సంతోష్, ధర్మ నాగరాజు, ఆదిరెడ్డి, దమ్ము ఎర్రజీరావు, సింహాద్రి తదితరలు పాల్గొన్నారు

## సీఎం దృష్టికి పంచగ్రామాల భూసమస్య

సింహాచలం, ప్రభాతవార్త



పంచగ్రామాల భూసమస్యను మాజీ మంత్రివర్యులు గౌరవ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ద్వారా సీఎం దృష్టికి తీసుకువెళ్లిన 98వ వార్డు ఇన్‌చార్జ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎర్ర.వరహానరసింహం దశాబ్దాల కాలం నుంచి సింహాచలం దేవస్థానం పరిధిలో ఉన్న పంచగ్రామాలు సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎర్ర.వరహానరసింహం అన్నారు. విశాఖ జిల్లాలో సుమారు ఐదు నియోజకవర్గాలు ప్రజలు దేవస్థానం భూసమస్య వల్ల ఇబ్బందులు గురవుతున్నారని సీఎం దృష్టికి ఎర్ర.వరహానరసింహం తీసుకువెళ్ళారు. అవసరమైతే సింహచల దేవస్థానానికి ఎంత అయితే భూమి పోయిందో దానికి రెండింతలు భూమి ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. భూమి క్రమబద్ధీకరణ ద్వారా వచ్చే నగదు మంచి రేటు ఇచ్చి సింహచలం దేవస్దానానికి లబ్ధి చేకూరేట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## బ్రెయిన్ స్ట్రోక్‌తో ఉపాధ్యాయుడు మృతి


రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ బట్టావారివీధి గ్రామంలో ఉన్న జిపియస్ పాఠశాలలో ప్రధానోపాద్యాయుడుగా పనిచేస్తున్న బీరబోయిన సుబ్బారావు బ్రెయిన్ స్ట్రోక్‌తో వైద్యసేవలు పొందుతూ సోమవారం కాకినాడలో ఓ ప్రైవేటు హాస్పటల్‌లో మృతి చెందారు. ఆదివారం కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో నివాసంలో ఉండగా అస్వస్థతకు గురికావడంతో కుటుంబీకులు అక్కడ ఉన్న ప్రైవేటు హాస్పటల్‌కు తరలించారు. అక్కడ కాకినాడలో ఓ ప్రైవేటు హాస్పటల్‌లో బ్రెయిన్‌కు సర్జరీ చేసి పర్యవేక్షణలో ఉంచగా చనిపోయినట్లు వెంట వెళ్ళిన ఉపాద్యాయులు తెలిపారు. ఉపాధ్యాయుడు మృతదేహాన్ని రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం స్వగ్రామానికి తీసుకుని వచ్చారు. భార్య, ఇద్ధరు సంతానం ఉన్నారు. అంత్యక్రియలు మంగళవారం జరుగనున్నట్టు కుటుంబీకులు తెలిపారు. ఉపాద్యాయుడు మృతి పట్ల అమీనాబాద్ కాంప్లెక్సు ప్రధానోపాద్యాయురాలు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, బొడారపు విజయకుమారి, మండల యుటిఎఫ్ నేతలు దాసరి పైడిమల్లు, పొట్టబోయిన రమణ, సొర్లం రాజబాబు, మిరియాల రమేష్‌బాబు, తాడే సత్యనారాయణ, పడాల రాజబాబు, చదల మల్లేశ్వరరావు, చదల సత్యనారాయణ పలువురు సంతాపం తెలిపారు.

## 60వేల ఉపాధిహామీ పనిదినాల లక్ష్యం పూర్తి అవ్వాలి : ఎంపిడిఓ కోసు బాపన్నదొర

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



ఈనెలాఖరుకి రాజవొమ్మంగి మండలంలో 60 వేల ఉపాధిహామీ పనిదినాల కల్పన లక్ష్యం పూర్తి చేయాలని యంపిడిఓ కొసు బాపన్నదొర ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఏపిఓ సురేష్ కుమార్ అద్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ ప్రతీ రోజూ 5వేల పనిదినాల కల్పించాలన్నారు. ఆధార్ సీడింగ్‌పై దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, పెంటన్నదొర, దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, తులసి తేజస్విని, కంప్యూటర్ సిబ్బంది శ్రీనివాస్, జి.డి.యం,ఆర్.ప్రసాద్, వీర్రెడ్డి, సత్యనారాయణ, సిబ్బంది భవాని పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు గురికాకుండా జాగ్రత్తలను పాటించాలి : సిఐ షేక్ బాజీలాల్


రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త




రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ప్రతీ ఒక్కరూ వాహనాలను నడిపేటప్పుడు తగు జాగ్రత్తలను పాటించాలని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ బాజీలాల్ అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఎస్ఐ షరీఫ్ ఆద్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సి న జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ద్విచక్రవాహనాలను నడిపేటప్పుడు హెల్మట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. మైనర్లుకు వాహనాలను ఇవ్వరాదన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని సిఐ వివరించారు. వాహనదారులు రికార్డులను వెంట ఉండాలన్నారు.. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. ఈకార్యక్రమంలో సిఐ బాజీలాల్, ఎస్ఐ షరీఫ్, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, ఎపియస్‌పి పోలీసులు పాల్గొన్నారు.

## వేటగాళ్ళ ఉచ్చులో పడి వన్యప్రాణికి ప్రాణాపాయం : వైద్యసేవలను అందించిన అటవీ సిబ్బంది

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త






వేటగాళ్ళు వైర్లు ఉచ్చులో పడి నడుమ ప్రాంతంలో తీవ్రంగా కోసుకుని పోయి నడవలేని స్థితిలో ఉన్న వన్యప్రాణి (దుప్పి)ని జెడ్డంగి పశువైద్యశాలకు అటవీసిబ్బంది తరలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాల ఎదురుగా 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన తీవ్రగాయాలుతో నడవలేని స్థితిలో ఉన్న దుప్పిని సోమవారం మద్యాహ్నం స్థానికులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారని రాజవొమ్మంగి రేంజర్ అబ్బాయిదొర తెలిపారు. సెక్షన్ ఆఫీసరు బాలాజీ, ప్రొడక్షన్ సిబ్బంది జెడ్డంగి పశువైద్యశాలకు తరలించారు. జెడ్డంగి, చెరుకుంపాలెం సచివాలయాల వెటర్నరీ సహాయకులు జి. రమణ, పి.సుబ్బరాజు, సిబ్బంది చిన్న వైద్యసేవలను చేసి కట్టును వేసారు. నడుమ ప్రాంతంలో తీవ్రంగా వైరు కోసుకుని పోవడంతో దుర్వాసన వచ్చి వన్యప్రాణి విలవిలాడుతుంది. వైద్యసేవలు అనంతరం అటవీ అధికారులు సంరక్షణలో ఉంచినట్లు రేంజర్ మడకం అబ్బాయిదొర తెలిపారు. వన్యప్రాణి దొరికిన ప్రాంతంలో పంచనామాను కూడా సెక్షన్ ఆఫీసరు బాలాజీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసరు బాలాజీ, ప్రొడక్షన్ సిబ్బంది చిట్టిబోయిన కుమార్, వీరంరెడ్డి కాశీ, మిరియాల శ్రీను, బోనెం కృష్ణ సహాయ సేవలను అందించారు.

## రుతుస్రావ సంబందిత ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం


రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాద్యాయులు నాగరాజు అద్యక్షతన ఆరో తరగతి నుండి పదోతరగతి వరకూ ఉన్న 64 మంది విద్యార్థినులకు ఋుతుస్రావ సమయంలో పాటించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలుపై కాకినాడ పడాల చారిటబుల్ ట్రస్టు, దిపాశర్లపూడి రామగంగ ట్రస్టు సంయుక్తంగా సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్యవివాహాలు వల్ల జరిగే నష్టాలు, పౌష్టికాహారం వలన ఉపయోగం, ఆడపిల్లలు పుట్టడంతో తల్లికి ఏవిధమైన సంబందం లేదని, శాస్త్రపర ప్రక్రియలో సంతానం కలుగుతుందని ట్రస్టు సభ్యులు మహాలక్ష్మి విద్యార్థినులకు వివరించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్.ఎం చిన్నారావు, ట్రస్టు సభ్యులు మహాలక్ష్మి, వెంకటప్రసాద్, ఆర్స, సహాయక ప్రతినిధులు పి.సాయిఫణి, వి.నాగేశ్వరరావు, 64 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## రుణవసూలులో 30 శాతం కంటే తక్కువ ఉంటే జీతాలు నిలుపుదల : ఏపిఎం ఆదినారాయణ

రాజవొమ్మంగి, మార్చి 6, ప్రభాతవార్త



మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు వసూలులో 30శాతం కంటే తక్కువ ఉంటే విఓఏల జీతాలను నిలుపుదల చేయడం జరుగుతుందని రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ సూచించారు. సోమ వారం రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో మండల సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన విఓఏల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఏపియం మాట్లాడుతూ విఓఏలు ప్రతీ రోజూ చేయవలసిన పనులు ఆరోజు చేసి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండా లన్నారు. వన్‌ధన్ వాటాధనం ఇంతవరకూ చెల్లించని వారి నుండి తీసుకుని బ్యాంక్ ఖాతాలో జమచేసి ఆవివరాలను మండల కార్యాలయానికి అందించాలన్నారు. గ్రామసంఘ ఆఫీసు నందు సంఘపేరు, రిజిస్ట్రే షన్, సంఘ ప్రారంబపుతేదీ అన్నీ నమోదు చేసి ప్లెక్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పుస్తకాల నిర్వహణలపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కొనకం వరలక్ష్మి,ఏపియం ఆదినారాయణ, సిసిలు పూర్ణిమ, గౌరమ్మ, నిర్మల, నానిబాబు, సింహాచలం, సూర్యనారాయణ, సిబ్బంది అనూష, రాజశేఖర్, విఓఏలు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలు తేదీలు ఖరారుకు 8న అమ్మవారి ఆలయంలో సమావేశం


పాడేరు,మార్చి 6,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం,రాష్ట్ర గిరిజనజాతర తేదీలను ఖరారు చేయడానికి ఈనెల 8వ తేదీన పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన అమ్మవారి ఆలయంలో అత్యవసర సమావేశం నిర్వహించనున్నామని అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహచలంనాయుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉత్సవాలు తేదీలు ఖరారు చేయడానికి నిర్వహించే సమావేశానికి గ్రామ పెద్దలు, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల నేతలు,రాజకీయ పార్టీల నాయకులు,వర్తక వ్యాపారులు విధిగా హాజరుకావాలని ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహచలంనాయుడు విజ్ఞప్తి చేసారు.

## ఎమ్మెల్సీ మాదవ్‌ను గెలిపించండి : ఎంపీ జీవీఎల్

గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త



గాజువాక 74వ వార్డు బీసీ రోడ్డులో పలు విద్యా సంస్థల పట్టభద్రులను కలిసి మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు పీవీఎన్ మాదవ్‌కి ఒకటో నంబరు వేసి గెలిపించాలని రాజ్యసభ సభ్యులు దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు కోరారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కేవలం బీజెపి వలనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు, వార్డు అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ పేర్ల సత్యారావు, అడపా శోభారాణి, నల్లా పవన్, గూటూరు శంకర్‌రావు, రంజిత్, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ పెద్దఎత్తున విజయవంతం

**పాడేరులో వైసిపి శ్రేణులు సంబరాలు**

**కేకుకట్ చేసి సంబరాలు జరుపుకున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపి మాధవి**





పాడేరు,మార్చి 6,ప్రభాతవార్త:

విశాఖపట్నం నగరంలో ఈనెల 3,4వ తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 పెట్టుబడుల సదస్సు అనుకున్న దానికంటే పెద్ద ఎత్తున విజయం సాధించడంపట్ల పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా 352 ఎంఒయూలు,13 లక్షల కోట్లు పెట్టుబడులు,6లక్షల ఉద్యోగాలు ఉపాధి అవకాశాలతో ఉన్న కరపత్రంతో అలాగే పెద్ద కేకును ఏర్పాటు చేసారు.ఈ కేకును పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,అరకు ఎంపి గొడ్డేటి మాధవిలు కలిసి పార్టీ శ్రేణుల మధ్య కట్ చేసి ఒకరి కొకరి తినిపించుకున్నారు.అలాగే పార్టీ శ్రేణులకు తినిపిస్తూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 విజయవంతంతో పాడేరులో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విశాఖలో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించి ప్రపంచవ్యాప్తంగి వివిద దేశాలకు సంబందించిన పారిశ్రామిక దిగ్గజాలను విశాఖనగరానికి రప్పించి 352 ఎంఒయూలు,13 లక్షల కోట్లు పెట్టుబడులు,6లక్షల ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించేలా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న చొరవ చరిత్రలో మిగిలిపోతుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.ఇలాంటి పెట్టుబడుల సమ్మిట్‌ను ఎన్నడూ జరగలేదన్నారు.ఈ సమ్మిట్ పెద్ద ఎత్తున విజయవంతం కావడంతో వైసిపి శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు.అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సిఎం వైఎస్ జగన్ పంక్షేమం,అభివృద్ధి దిశగా తీసుకువెళుతూ అన్ని కార్యక్రమాలు ప్రజలకు అందెలా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.కరోనా కష్టకాలంలో కూడా అన్ని అధిగ మించి సమర్ధవంతంగా ఎదుర్కొంటూ విశాఖనగరంలో ఇంత పెద్ద ఎత్తున గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను ఏర్పాటు చేసి 352 ఎంఒయూలు,13 లక్షల కోట్లు పెట్టుబడులు,6లక్షల ఉద్యోగాలు ఉపాధి కల్పిస్తున్న సిఎం వైఎస్‌జగనో మ్మహన్‌రెడ్డి ని ప్రశంసించాల్సిందేనని అంతేకాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్న సిఎం వైఎస్ జగన్‌కు గిరిజన ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలియజేసారు.ఈ సంబరాల్లో పాల్గోన్న అరకు ఎంపి గొడ్డేటి మాధవి మాట్లాడుతూ విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సు అనుకున్న దానికంటే ఎక్కువ విజయం సాధించిందని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక దిక్సూచి అంటూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఎంపి కొనియాడారు.దావోస్‌కు జగన్మోహన్‌రెడ్డి వెళ్లడం కాదని దావోస్‌నే ఇక్కడకు తీసుకురావడం సిఎం వైఎస్ జగన్ పనితీరుకు నిదర్శనం అని ఎంపి మాధవి పేర్కొన్నారు.వైసిపి సంబరాల్లో పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్నదొర,ఎంపిటిసిలు గిడ్డి విజయలక్ష్మి,చిట్టెమ్మ,లకే రామకృష్ణ,జిల్లా ఎస్టీసెల్ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గొడ్డేటి మహేష్,మీడియా సెల్ జిల్లా కన్వీనర్ తెడబారిక సురేష్‌కుమార్,సోషల్‌మీడియా కన్వీనర్ అల్లాడ నాగేష్,ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ, మినుములు కన్నాపాత్రుడు,పసుపుల సత్యనారాయణ,లకే సత్యవతి,దన్నేటిపలాసి రాంబాబు, సుశీల,సర్పంచులు బసవన్నదొర,వంతాల సీతమ్మ,థశమూర్తి,కోటిబాబు వైసిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వారణాసి దినేష్‌రాజ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకుల ప్రచారం

**ముఖ్యఅతిథిగా టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి**






గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త

సింహాచలం ట్రస్టు బోర్డు మెంబర్ వారణాసి దినేష్‌రాజ్ ఆధ్వర్యంలో సోమవారం గాజువాక ఉడాకాలనీలో ఉన్న ఓక్‌వ్యాలీ స్కూల్‌లో, చలపతి స్కూల్‌లో పనిచేస్తున్న టీచర్లకు వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలంటూ ప్రచారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ సీరియల్ నెం-3కి మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ బాలారెడ్డి పాల్గొన్నారు.

## గంగవరం ధనంత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ జీవీఎల్

గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త



గంగవరం నివాసి ఇటీవల మలేషియా దేశం శిబు ప్రాంతం షిప్‌లో ప్రమాదవశాత్తు మరణించారు. వారి కుటుంబ సభ్యులను రాజ్యసభ ఎంపీ దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు సోమవారం ఉదయం గంగవరం వీరి ఇంటికి వెళ్లి మృతుడు ధనంత్ తండ్రి కోరి కొండయ్య, తల్లి లక్ష్మీ, తమ్ముడు భార్గవ్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 13వ తేదీన మలేషియా శిబు ప్రాంతం షిప్‌లో పనిచేస్తున్న సీమెన్ ధనంత్ ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై అతి చిన్న వయసులో చనిపోవడం భాదాకరమన్నారు. కుటుంభ సభ్యులను ఓదార్చారు. గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ మలేషియా హైకమిషనర్‌తో, కేంద్ర మంత్రితో రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడి ధనంత్ మృతదేహాన్ని త్వరగా గంగవరం చేరడానికి విశేష కృషి చేసినందుకు గంగవరం ప్రజలు తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్దానిక నాయకులు పెంటయ్య, పేర్ల వెంకటేశ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మూర్తికి ఘననివాళులు





గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ఇంటక్ కాంట్రాక్టు కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు మంత్రి మూర్తి సోమవారం మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ మృతిచెందారు. స్టీల్‌ప్లాంట్ ఇంటక్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షునిగా 20ఏళ్ల పాటు పనిచేశారు. జాతీయ కార్యవర్గంలో సభ్యునిగా కూడా ఉన్నారు. ఆయన మృతదేహానికి వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ప్లాంట్ సీజీఎం హెచ్ఆర్ కల్లూరి శ్రీనివాసరావు, సీజీఎం కె.సంజీవరావు, క్యూఏటీడీ విభాగాధిపతి శ్రీనివాస్, బీసీ కమిషన్ సభ్యులు ఫక్కీ దివాకర్, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, గుర్తింపు ప్రధానకార్యదర్శి డి.ఆదినారాయణ, పలువురు కార్పొరేటర్లు, రాజకీయ నాయకుల, అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, శిష్టకర్ణాల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎన్ఎన్‌కె మహంతి, బేనర్జీలు నివాళులు అర్పించారు.

## జోరుగా వైసీపీ ప్రచారం





గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త

గాజువాక జీవీఎంసీ 67వ వార్డు శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల ప్రచారం జెడ్పీహెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, స్ప్రింగ్‌డల్స్ పాఠశాలలో, జిర్ గ్రౌండ్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి పాఠశాల ఉపాధ్యాలందరూ అలాగే వాకర్స్ ని తమ ఓటును వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్ధించారు. గ్లోబల్ ఇన్వెస్టర్ల సమిట్ యొక్క మార్పు ప్రభావాన్ని ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, ఎస్ఎండీ గౌస్, రాజేష్, చిత్రాడ అప్పారావు, పల్లా పెంటారావు, అన్నపూర్ణ, లక్ష్మి, సాహిద్, కార్పొరేటర్లు గుడివాడ అనూష, ఇమ్రాన్, బీఎన్ పాత్రుడు, మార్టుపూడి పరదేశి, అండిబోయిన లక్ష్మి, మద్దాల అప్పారావు, గొందేశి రమణరెడ్డి, వెంపాడ అప్పారావు, ములకలపల్లి వెంకటేశ్, ఎస్ఎండీ గౌస్, పిట్టారెడ్డి, లోకనాథం, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, అండిబోయిన అప్పారావు, సుందరరావు, వెంపాడ పెంటయ్యరెడ్డి, ధనరెడ్డి, ఓలేటి నూకరాజు, వంగలపూడి ఈశ్వరరావు, చిన్నారావు, గండి అప్పలరాజు, మణికంఠ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వేడుకగా పంచముఖ ఆంజనేయ ఆలయ వార్షికోత్సవం

గాజువాక, మార్చి 6, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్ లోవలో వేంచేసియున్న శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ 20వ వార్షికోత్సవం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు, పుణాహవాచనం, మంత్రపుష్పం, పంచ గవ్యం, హోమాలు తదితర పూజలు చేశారు. తొలిపూజలో వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభి నందనీయమన్నారు. వంశీరెడ్డి చేతుల మీదుగా పంచామృతాభిషేకాలు జరిపించారు. దయాల్‌నగర్, పైడిమాంబ కాలనీ, నెహ్రూనగర్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సత్యనారాయణ, పి.లోకేష్, బి.కనకరాజు, జగ్గారావు, కూర్మారావు, ఎస్.నాయుడు, డి.నాయుడు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# గవర్ల న్యాయపరమైన డిమాండ్లను తీరుస్తాం

## -టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి -విశాఖలో ఆడారి విగ్రహం ఏర్పాటు చేయాలి -బుద్ధా శివాజీ

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త




గౌరీయుల న్యాయపరమైన డిమాండ్లను నెవవేరుస్తామని టీటీడీ చైర్మన్ ఉమ్మడి విశాఖ జిల్లాల వైసీపీ ఇన్‌చార్జి వై వి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు నగరంలోని ఓ హోటల్ నిర్వహించిన గవర్ల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ నాయ్యపరమైన డిమాడ్లును సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టి కి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వైసీపీ బలపర్చిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర గౌరీ సంఘం అధ్యక్షులు బుద్దా శివాజీ మాట్లాడుతూ పాల సేకరణకు ఆద్యుడు ఆంధ్రా కురియన్ వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన విశాఖ డైయిరీ చైర్మన్ దివంగత ఆడారి తులసీరావు విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయం మార్కెట తదితర రంగాల్లో కూలి పనులు చేసుకుంటూ అట్టడుగున ఉన్న తమ వర్గాన్ని రాజకీయంగా కూడా ఆదుకోవాలని కోరారు. తిరుపతి లో గవర్ల కోసం ప్రత్యేక సత్రం నిర్మించాలని సుబ్బారెడ్డిని శివాజీ కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఇన్‌చార్జి పంచకర్ల రమేష్‌బాబు, పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడారి ఆనంద్‌కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గవర కార్పొరేషన్ చైర్మన్ బోడ్డేటి ప్రసాద్, వైసీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఆళ్ళ శివగణేష్, పలువురు కార్పొరేటర్లు, గవర వర్గానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు విజెఎఫ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన ఉదయం 9 గంటల నుంచి డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు విజెఎఫ్ కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విశాఖ నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి, జిల్లాపరిషత్ చైర్మన్ విశాఖపట్నం జల్లిపల్లి సుభద్ర, విశిష్ట అతిధులుగా ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, జిసిసి చైర్మన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థచైర్మన్ కొండారమాదేవి, ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం బి.కె.రామేశ్వరీ (రమక్క) పాల్గొంటారని ప్రోగ్రాం చైర్మన్ గంట్లశ్రీనుబాబు,ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజుపట్నాయక్, కార్యదర్శి దాడి రవికుమార్‌లు తెలిపారు. విజెఎఫ్ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఫిర్యాదుదారులకు న్యాయంచేయండి

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యాలయంలోసోమవారం జిల్లా ఎస్పీ గౌతమిశాలి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వారిసమస్యలను తెల్స కుని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, వారిసమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని,ఫిర్యాదుదారులకు న్యాయంచేయాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, తదితర ఫిర్యాదులు అందాయి.

# మేధావి వర్గాన్ని గెలిపించుకుందాం- ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించుకుందాం: బుద్దా నాగజగదీష్

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడచిరంజీవిరావుకు మద్దతుగా సోమవారం ఉదయం తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదరిశ కోట్ని రామకృష్ణ, కోట్నిరాంబాబు భాస్యం స్కూల్, ఆంధ్రాబ్యాంక్ మెయిన్ రోడ్డుస్టాఫ్, ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశానికి తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుమాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరావు పాల్గొని ఉపాధ్యాఉలకు, విద్యావంతుడు ప్రతిభ గల వ్యక్తి ఎంతోమంది విద్యావంతులను చేసినేకనామిక్ చిరంజీవిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయ ఉద్యోగ నిరుద్యోగ సమస్యలనుపెద్దల సభలో మాట్లాడి పరిష్కరించడానికిఅవకాశం ఉంటుందని మీ అమూల్యమైన ఓట్లు బ్యాలెట్ పేపర్లో 1 సంఖ్య వేసి గెలిపించాల్సిందిగా నాగజగదీశ్ అబ్యర్థించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో చిరంజీవిరావును గెలిపించి వైసిపిప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని కోరారు. ఈ కార్యమ్రంలో కుప్పిలి జగన్‌మల్ల శివన్నారాయణ, టెల్లాల శ్రీనివాసరావు, దూలం ప్రసాద్, బుద్ధ భువనేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించాలి

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



ఏప్రిల్ నెల 3వతేదీ నుండి 18వరకు జరగనున్న 10వతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లను చేయాలని జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఛాంబర్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 111 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు 22232 మంది రెగ్యులర్ అభ్యర్థులు, 1,681 ప్రైవేటు అభ్యర్థులు మొత్తం 23,913 మంది హాజరుకానున్నారని తెలిపారు. 18వతేదీవరకు 9.30 గంటల నుండి 12.45 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని కేంద్రాల్లో సిసిటీవీలు అమర్చి ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చూడాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, రెవెన్యూ, పోలీస్ , విద్యాశాఖ అధ్వర్యంలో వేయాలని తెలిపారు. పోలీస్‌శాఖ ద్వారా జరగాల్సిన బందోబస్త్ ఏర్పాట్లను పటిష్టంగా ఉండేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలెర్ట్‌గాఉండాలని తెలిపారు. స్టాట్యుటరీవెరిఫికేషన్ పూర్తి అయ్యేవరకు స్ట్రాంగ్‌రూమ్ అయిన బిఆర్ అంబేద్కర్ జీవిఎంసి హైస్కూల్ వద్దపోలీస్ బందోబస్త ఉండాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, అదనపు ఎస్పీవిజయభాస్కర్, డిఎంహెచ్‌ఓ హేమంత్ ,డిఎస్‌పి ,విద్యుత్‌శాఖ ఎస్ఇ రమణమూర్తి, ఆర్టీసి ఆర్ఎం పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



దేవాదాయధర్మాదాయ శాఖ ఆనకాపల్లి పట్నం దేవుని గుమ్మంలో శ్రీసయంభువెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఫాల్గుణశుద్ధ ఏకాదశి శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా సోమవారం ఆలయం వద్ద గురుగోత్సవం, వాహనసేవ ఊరేగింపునంగా జరిగింది. శ్రీవెంకటేశ్వరస్వామివారిని సభ్యులుభక్తితో స్వామివారి ఊరేగింపునిర్వహిస్తారు. కడిమిశెట్టి ప్రకాష్ ఇంటి వద్ద పోలి సంవాదం కార్యక్రమం జరుగుతుందన్నారు. అన్నమాచార్య వాగ్గేయ వేదికపై బృందం సభ్యులచే సంకీర్తనలు ,కోలాటాలు, కాగడాలు, డిజితలు, తప్పెటగుళ్ళు, మంగళ వాయిద్యాలతో భక్తిగాను సంకీర్తనలతో స్వామివారి ఊరేగింపునేపథ్యంగా జరుగుతుందన్నారు. పట్టణ పురవీధులగుండా పై నుండిఆలయానికి చేరుకుంటుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఆదినారాయణ, జివి రమణాయు, ఆలయ అర్చకులు పులకుంద గిరిబాబు,పులకుంద విజయబాబు,ప్రసాద్ బాబు, రాజేష్‌బాబు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సందడి చేసిన దాస్ కా ధమ్కీ చిత్రయూనిట్

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త



దాస్ కా ధమ్కీ చిత్రంతోటిన కెరీర్‌తోపాటు తనసత్తాచాటిందంటూ తెలుగువిందని వచ్చామనుకుటుం, దర్శకుడు విశ్వక్సేన్ అన్నారు. చిత్రప్రమోషన్‌లో భాగంగాచిత్రయూనిట్ నగరంలోని జగదాం థియేటర్లోసందడిచేసింది. ఈ సందర్భంగా చిత్రహీరోదర్శకుడు విశ్వక్సేన్ మాట్లాడుతూతన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం అన్నివర్గాలవారిని అలరించనుందన్నారు.విభిన్న అంశాలతో అద్భుతమైన కథకావడంతో తానే దర్శకత్వ బాధ్యతలు చేపట్టానని చెప్పారు. సినీ రంగంలో దాస్ కా ధమ్కీ చిత్రం సరికొత్త రికార్డులను సృష్టిస్తుందనివిశ్వక్సేన్ అన్నారు.ఈ చిత్రాన్ని ఊహించినదానికంటే ఈనెల 22న ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. చిత్రానికి సంగీతాన్నిలియోజేమ్స్ చేకూర్చారన్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించి రిలీజ్ చేసిన రెండు పాటలుయూట్యూబ్‌లో షేక్ చేస్తున్నాయన్నారు. ప్రేక్షకుల తమ చిత్రాన్నిఆదరించాలని కోరారు. కదానియగా నివేదా పేతురాజ్,రావు రమేష్,రోహిణి, హైపర్ ఆదిఅజయ్ తరుణ్‌భాస్కర్ అస్సార్ గౌడ్ కీలక పాత్రలు పోషించారని విశ్వక్సేన్ తెలిపారు.మరో హీరోయిన్ ప్రతిభ మాట్లాడుతూ చిత్రం ఊహించని రీతిలోఅద్భుత విజయాన్నిసాధిస్తుందని అన్నారు.చిత్రంలో పాత్ర తనకు లభించడందైవదత్తంతో చిత్రంలో తనకు మంచి అవకాశాలువస్తాయని ఆశాభావంవ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జగదాంబ అధినేత జగదీష్‌బాబు,పూర్ణపిక్చర్స్ ఆర్గనైజర్లు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవిరావుకు మద్దతుగా టిడిపి ప్రచారం

గొలుగొండ మార్చి 6, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు మద్దతు ఇవ్వాలని కోరుతూ మండల నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలుస్తూ మద్దతు కోరుతున్నారు. రాబోయే ఎన్నికలలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే తొలిమెట్టుగా నిలవాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలోచన చేసి ఓటుతో మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న వైసిపి పాలనను అంతం చేసేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఓ అవకాశంగా భావించి రాష్ట్రంలో మంచి రోజులు కోరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు బిబిలేటి సాంబమూర్తి, చిటికల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ కొల్లు రాంబాబు, మార్కెట్ మాజీ డైరెక్టర్ కొల్లు సత్యనారాయణ, గొర్లె సత్యనారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు కర్రి నాయుడు, పాకలపాడు మాజీ సర్పంచ్ రామిరెడ్డి రామన్న ,బొద్దు సత్యనారాయణ, యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాటు తుపాకితో భార్యను కాల్చి చంపిన భర్త అరెస్ట్

## గిరిజన ప్రాంతంలో సంచలనం సృష్టించిన కేసును ఛేదించిన పోలీసులను అభినందిస్తున్న మండల వాసులు

గూడెంకొత్తవీధి మార్చి 6 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో మొండిగడ్డ పంచాయితీ పరిధిలో గాలిమాను వీధి గ్రామంలో మద్యానికి డబ్బులు ఇవ్వలేదని నెపంతో భార్య గబులంగి విజయలక్ష్మిని భర్త గబులంగి రామచంద్రరావు సన్‌ఆఫ్ కృష్ణారావు మార్చి 2న అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో నాటు తుపాకితో కాల్చి హతమార్చిన ఉదాంతం గిరిజన ప్రాంతంలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఏఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ నేతృత్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టగా నిందితుడు 2009వ సంవత్సరంలో ఒరిస్సా ప్రాంతానికి చెందిన బత్తర గ్రామానికి చెందిన విజయలక్ష్మితో వివాహం జరిగింది. వారికి ప్రస్తుతం ముగ్గురు మగ సంతానం కలిగి ఉన్నారు. కుటుంబ పోషణలో బాధ్యత లేకపోవడంతో భార్య విజయలక్ష్మికి భర్త గబులంగి రామచంద్రరావుకు మధ్య తరచూ వివాదాలు జరుగుతుండేవి. అయితే ఈ మధ్యకాలంలో కాపీలు అమ్మిన డబ్బులు భర్తకు ఇవ్వకుండా కుటుంబ పోషణకు అవసరమవుతాయని భార్య విజయలక్ష్మి కొంత నగదును తన వద్దనే పెట్టుకుంది. మద్యానికి డబ్బులు లేకపోవడంతో డబ్బులు ఇవ్వమని భార్యను వేధించి అడిగాడు. పిల్లల ఖర్చుల నిమిత్తం దాచిన డబ్బును తనకు ఇవ్వనని భార్య విజయలక్ష్మి మొండికేసింది. డబ్బులు ఇవ్వలేదనే కోపంతో భార్యను చంపేస్తే పెత్తనం అంత తన చేతిలో వస్తుందని డబ్బు విచ్చలవిడిగా ఖర్చు చేయవచ్చనే దురుద్దేశంతో కర్కశంగా వ్యవహరించి ఇంట్లో నిద్రిస్తున్న భార్యను నాటు తుపాకితో తొడ భాగంపై కాల్చాడు. తుపాకీ శబ్దంను గమనించిన స్థానికులు హుటాహుటిన ఆ ఇంటికి చేరుకుని చూడగా ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఆమెను ఆసుపత్రికి చేర్పించే ప్రయత్నంలో ఆమె ప్రాణాలు విడిచింది. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నాటు తుపాకిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టుకొని అరెస్టు చేశారు. కేసులను చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో జీకేవీధి పోలీసులు పాత్ర ఎంతో కీలకంగా ఉందని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పల సూరి, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఆరు నెలలుగా జీతాల్లేవ్.. పనులు చేసేదెలా?

## పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు అధికారులకు అంతుపట్టవా? -అధికారులకు ప్రశ్నిస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్

గూడెంకొత్తవీధి మార్చి 6 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులకు గత ఆరు నెలలుగా జీతభత్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జీతాలు లేకుండా లేకుండా పారిశుద్ధ్య పనులు ఎలా చేయించుకుంటున్నారని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అధికారులకు ప్రశ్నించారు. సోమవారం జీకేవీధి మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలలో చెత్త మురుగుని తొలగిస్తున్న పంచాయితీ కార్మికుల వద్దకు వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పంచాయితీ కేంద్రంలో ఆరుగురు పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారని చాలీచాలని జీతాలతో పని చేస్తుంటే గత ఆరు నెలలగా జీతాలు ఇవ్వకుండా ఎలా పనిచేయించుకుంటారని నిలదీశారు. కార్మికుల కష్టాలు అధికారులకు అంతు పట్టావా అంటూ ప్రశ్నించారు. తక్షణమే బకాయి పడ్డ ఆరు నెలల వేతనాలు మంజూరు చేయకపోతే మండల కార్యాలయాల ఎదురుగా నిరాహార దీక్షకు కుటుంబాలతో సహా సిద్ధమవుతామని హెచ్చరించారు. సిఐటియు నాయకుడు గాలికొండ వైస్ సర్పంచ్ ముర్ల చంటిబాబు కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించి జగనన్నకు కానుకగా ఇద్దాం

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరస వెంకటలక్ష్మి

గూడెంకొత్తవీధి మార్చి 6 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో దామనపల్లి పంచాయితీ పరిధిలో దామనపల్లి పాఠశాల, మాడెం గ్రామాలలో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు జి. మాడుగుల జడ్పిటిసి మత్స్యరస వెంకటలక్ష్మి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలంటే వైఎస్ఆర్సిపి పార్టీకి మాత్రమే సాధ్యమని అన్నారు. సీతంరాజు సుధాకర్‌ని గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇచ్చి గిరిజన ప్రాంత అభివృద్ధిని సాధించుకునేలాగా కృషి చేయాలని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రాలు పన్నిన ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలలో రాబోయే రాష్ట్ర ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి పెట్టుబడులు రాష్ట్రంలో తీసుకురావడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్టీ సెల్ ఈ కార్యక్రమంలో జరెల మాజీ సర్పంచ్ అడప విజయ కుమారి, జి మాడుగుల మండల మాజీ ఎంపీపీ మత్స్యరస వెంకట గంగరాజు, వైసీపీ సీనియర్ నాయకులు గబ్బడి శేఖర్, గ్రామ వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన టిఎన్ఎస్ఎఫ్



గూడెంకొత్తవీధి మార్చి 6 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కీర్తిశేషుల జ్ఞాపకార్థంగా యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని జీకేవీధి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు పట్టభద్రులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# వేపాడ చిరంజీవిరావుకి ఓటు వేసి గెలిపించాలి

జి.మాడుగుల, మార్చి 6 ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సోమవారం పాడేరు మండలం తలరిసింగి కేంద్రకృత గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో 800మంది ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారితో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని పట్టభద్రుల అమూల్యమైన ఓటు ముద్రణ ఒకటో నెంబర్ కి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగ పూజారి శివకుమార్, పాడేరు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్, నియోజకవర్గ ఐటిడిపి ఇన్‌చార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్, జి మాడుగుల మండల అధ్యక్షులు వంతల కొండలరావు క్లస్టర్ ఇన్‌చార్జి వంజరి చిరంజీవి నాయుడు, నియోజకవర్గ రైతు సంఘ అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



యలమంచిలి, మార్చి 6 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో రజక సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త పాల్గొన్నారు. రజక సంఘంలోని మహిళలు పురుషులకు చేదోడు ద్వారా జగన్మోహన్ రెడ్డి చేసిన సహాయానికి కృతజ్ఞతలు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ ఎర్రయ్య దొర కౌన్సిలర్లు రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైనిక స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన హరిణిశ్రీ



మాడుగుల, మార్చి 6 ప్రభాతవార్త

ఇటీవల జాతీయస్థాయిలో నిర్వహించిన సైనిక పాఠశాల పరీక్ష ఫలితాలలో చోడవరం మండలం ఖండేపల్లికి చెందిన హరిణిశ్రీ సత్తా చాటింది. గండేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఈమె ఎన్‌టిఏ నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 332 ర్యాంకు సాధించి 300కి 273 మార్కులు పొందినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.అప్పలనాయుడు సోమవారం తెలిపారు. అలాగే బాలికల విభాగంలో జాతియ స్థాయిలో 28వ ర్యాంకు సాధించగా ఏపీలో పదోస్థానం పొందిందని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల బాలికల విభాగంలో మొదటి ర్యాంక్ సాధించిందని పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ దాడి మహాలక్ష్మి నాయుడు గ్రామ సర్పంచ్ సేనాపతి రాజశేఖర్, అభినందనలు తెలిపారు.

# 14న మాడుగుల మోదమ్మ తీర్థ మహోత్సవం

మాడుగుల మార్చి 6 ప్రభాతవార్త

ఈ ప్రాంత ఇలవేల్పు మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి తీర్థ మహోత్సవం 14న నిర్వహించినట్టు ఆలయ కమిటీ చైర్మన్ పిజఅప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కాగా సోమవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నూతన కమిటీ ఎంపిక జరిగిందని, సుమారు 300 మంది 16వవార్డుల నుంచి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, నిర్వహించిన డ్రలో 16 మంది సభ్యులు ఎన్నికైనట్టు ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు ఈ కమిటీ పదవులు ఉంటాదని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీవీ రామధర్మజ, గ్రామ సర్పంచి ఎడ్ల కళావతి, వార్డు సభ్యురాలు జ్యోతి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పూప్పాల అప్పలరాజు, సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, బిహెచ్ పైడయ్య నాయుడు, డి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలి : ఎంపీపీ

యలమంచిలి, మార్చి 6 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో నెహ్రూ నగర్ ద్వారకా నగర్‌లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ ఉత్తరాంధ్ర అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ మద్దతుగా సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోదుపు గోవింద్ పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షుడు దొర పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును సీతంరాజు సుధాకర్‌కు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కిరణ్, గణేష్, కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8న జాతీయ మహిళా న్యాయ సహాయ వారోత్సవాలు

యలమంచిలి, మార్చి 6 ప్రభాతవార్త



ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యలమంచిలి పట్టణంలో జాతీయ మహిళా న్యాయ సహాయ వారోత్సవాల్లో భాగంగా బిసి మహిళ కళాశాల వసతి గృహంలో సోమ వారం సీనియర్ సివిల్ జడ్జ్ ఏ సాయి కుమారి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి భవాని ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి స్వాతి భవాని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలని ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవచ్చునని తెలిపారు. చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయవాదులు వెంకటరావు పీవీ రమణ బార్ కౌన్సిల్ సభ్యులు వార్డెన్ ఈ శైలజ పాల్గొన్నారు.

# శులాల సంబరం మహోత్సవం



యలమంచిలి, మార్చి 6 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ భావన ఋషి స్వామి దేవాలయంలో శులాల సంబరం మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భావనా రుషిస్వామికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం పట్టణంలోని మెయిన్ రోడ్, ధర్మవరం వీధిలో ఊరేగించారు. అనంతరం సాయంత్రం గుడి వద్ద శులాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గుడి సమీపంలో భారీ లైటింగ్‌లతో మందు గుడి సామాగ్రి తప్పిడుగులు కోలాటంలతో అనేక రకమైన నేలవేషాలతో శూలాల సంబరం ఘనంగా నిర్వహించారు.

# కన్నుల పండుగగా తోటోత్సవం...తరలి వచ్చిన భక్తులు

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి తోట ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉభయ దేవేరులతో కూడిన కళ్యాణ వేంకటేశ్వరుడిని రాజాధిరాజ వాహనంలో అలంకరించారు. ఉపమాక ఆలయానికి మూడు కిలోమీటర్లు దూరంలో వున్న సీహెచ్ ఎల్పురం గ్రామంలో వున్న తోటలోకి స్వామివారిని తీసుకెళ్లారు. అక్కడ వున్న రాతి కళ్యాణమండపంలో ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మాడవీధుల్లో స్వామివారు రాజాధిరాజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం వద్దకు చేరుకోగానే వందలాది మంది భక్తులు సమక్షంలో కోలాట ప్రదర్శనలు, భక్తుల గోవిందనామస్మరణతో ఆలయం మార్మోగిపోయింది.

# సీతంరాజుకే ప్రాధాన్యతనివ్వండి, ప్రభుత్వానికి ఊతమివ్వండి

కొయ్యూరు, మార్చి 6, ప్రభాతవార్త



జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి మద్ధతుతో బరిలో ఉన్న సీతంరాజు సుధాకర్‌కే మొదటిప్రాధాన్యతనివ్వడం ద్వారా వైసిపిప్రభుత్వానికి ఊతమిచ్చినట్టవుతుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. సోమవారం మండలకేంద్రమైన రాజేంద్రపాలెం అల్లూరి కళామందిరంవద్ద పాడేరు నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు పర్యవేక్షణలో, రాష్ట్రఎస్టీకమిషన్ సభ్యుడు, కొయ్యూరుమండల ఎమ్మెల్సీఎన్నికల ఇన్‌ఛార్జి మత్యరాస విశ్వేర్రాజు నేతృత్వంలో మండలంలోని పలుశాఖలకుచెందిన పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంయొక్క దిశ, దిశను మార్చకలిగేది ఒక్క వైసిపిప్రభుత్వమేనన్నారు. అధికారంలోనికి వచ్చినతరువాత అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సిఎం జగన్ చేస్తున్న పాలన అందరికీ తెలిసిందేనన్నారు. ముఖ్యంగా గిరిజనప్రాంత అభివృద్ధికి సిఎంచేస్తున్న కృషికి మనమంతా అతనికి రుణపడిఉంటామన్నారు. గిరిజనపక్షపాతి సిఎం జగన్ అని ఆమె కొనియాడారు. వైసిపి మద్దతిచ్చిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించడం ద్వారా ప్రభుత్వంచేస్తున్న అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రోత్సహించినట్టంవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, వైసిపిమండల అధ్యక్షులు జల్లిబాబులు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటి నూకాలమ్మ, ఎస్టీసెల్ మండలాధ్యక్షులు గంగాధర్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధికి, సమర్ధతకు తొలిప్రాధాన్యతనివ్వండి



కొయ్యూరు, మార్చి 6, ప్రభాతవార్త

చేసే అభివృద్ధిపనుల్లో చిత్తశుద్ధిని, సమర్ధతను ప్రదర్శించేవారికే ప్రాధాన్యతనివ్వాలంటూ, ఇందులోభాగంగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి బలపర్చిన పివిఎన్‌మాధవ్‌కే మొదటిప్రాధాన్యత నివ్వాలంటూ బిజెపినేతలు ముమ్మరప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా సోమవారం మండలంలో మాధవ్‌కు మద్ధతుగా బిజెపి గిరిజనమోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కెకెవివి సత్యనారాయణరెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఆధ్వర్యంలో మండలంలోని అన్నిప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లోని పట్టభద్రులైన ఉద్యోగులను కలిసి ఎమ్మెల్సీగా మాధవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపిజిల్లా కార్యదర్శి స్వప్నకుమారి, గిరిజనమోర్చా జిల్లాకార్యదర్శి అరిమెలరాజు, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కాకరాపల్లి సుబ్రమణ్యం, మహిళామోర్చా మండలాధ్యక్షురాలు మచ్చల మంగతల్లి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అగనంపూడి ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ విద్యుత్ సామర్ధ్యం పెంచినందుకు హార్షం వ్యకం చేసిన అంగనంపూడి ప్రజలు

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



అగనంపూడి ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌దగ్గర 5ఎంవిఎ నుండి 10 ఎంవిఎ సామర్ధ్యం పెంచుతూ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ నిర్మాణంచేయడంతో ఎడిసి చెర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో అఖిలపక్షం నాయకులు అక్కడికి వెళ్లిఎపిడిసిఎల్, ఆర్ఇసిఎస్ అధికారులకు సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టి హార్షం వ్యక్తపరిచారు. అనంతరం ఎపిఇపిడిసిఎల్ డిఇ కె.రాజశేఖర్‌ని ట్రాన్షర్‌స ఎడిఇ పి.వేణుగోపాల్‌ని దశ్శాలువతో సన్మానించారు. డిఇ కె.రాజశేఖర్ మాట్లాడుతూ అగనంపూడిప్రాంతం శరవేగంతో అపార్ట్మెంట్స్ గృహ నిర్మాణాలు అభివృద్ధిచెందడంతో విద్యుత్‌వాడకం ఎక్కువ అయినందున సరిగా విద్యుత్ సరఫరాలేక స్థానిక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు, స్థానిక ఇండోర్ సబ్‌స్టేషన్ 65 లక్షల వ్యయంతో 5ఎంవిఎ నుండి 10 ఎంవిఎ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచుతూ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుచేయడం జరిగింది. మరో 6నెలల అగనంపూడి పునరావాస కాలనీలో మరో అత్యంత ఆధునికంగా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అగనంపూడిప్రాంత పురప్రజలు తరుపున ఎడిసిచైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణరాజకీయాలకు అతీతంగా అఖిలపక్షం కలుపుకొని మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డికి అగనంపూడిప్రజలు విద్యుత్‌కొరతతో ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికీతీసుకెళ్ళిన మీదట వారు ఎపిఇపిడిసిఎల్ సూపరింటెండెంట ఇంజనీర్‌కు చెప్పడంతో వారి ఆదేశాల మేరకుసదరు పనులునిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇకపై అగనంపూడి ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులు ఇబ్బందిపడ అవసరం లేదని తెలిపారు. ఎడిఇ పి.వేణుగోపాలరావు మాట్లాడుతూ ఆర్ఇసిఎస్ ఇన్‌చార్జి కె.రాజశేఖర్ అగనంపూడిప్రాంత విద్యుత్ వినియోగదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెపడంతో వేరే ప్రాంతంలో వేయాల్సిన ట్రాన్స్‌ఫార్మర్‌ని అగనంపూడి విద్యుత సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ కనస్ట్రక్షన చేయాల్సి వచ్చిందని అన్నారు.అగనంపూడి అఖిలపక్షాల నాయకులకు అభినందనలు తెలిపారు. ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ జివిఎంసి 79,85. 88 వార్డులకు అనుసంధానంగా ఉన్న అగనంపూడి , దువ్వాడ మంగలిపాలెం ప్రాంతాల్లో విద్యుత్ వినియోగం ఎక్కువ విద్యుత్ సామర్థ్యం ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్కువ వలన విద్యుత్ కోతలకు సాథనిక ప్రజలు ప్రభుత్వఆసుపత్రి, నెట్‌సాపులు,పాఠశాలలో,సచివాలయాలు, వర్తకుల, 16 గ్రామాల్లో 26 వేల జనాభా ఉన అగనంపూడి పునరావాస కాలనీ ఉక్కు నిర్వాసితులు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఐటిపరిశ్రమలశాఖమంత్రి గుడివాడ అమర్నాధ్‌కి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిరి విన్నవించుకోగా వారు ఎపిఇపిడిసిఎల్ సూపరింటెండెంట ఇంజనీర్ అగనంపూడి ప్రాంత ప్రజలు విద్యుత్‌కి ఇబ్బంది లేకుండా వచ్చేది వేసవికాలం కావున విద్యుత్ సామర్థ్యం పెంచాలని అగనంపూడి పునరావాస కాలనిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించాలని చెప్పడంతో సదరు పనులు ప్రారంభించడం జరిగింది. అగనంపూడి ఆర్ఇసిఎస్ సెక్షన్ కార్యాలయం ఎడిఇ దాసరి శివశంకరప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ఇసిఎస్ ఎడిఇలు బి.కనకారావు, ఎన్.సురేష్, ఎఇ జె లక్ష్మణరావు, అగనంపూడి ఆర్టికల్చర్ సొసైటీ అధ్యక్షులు నెల్లిశ్రీనివాసరావు, విశాఖజిల్లాలైన్స్‌క్లబ్‌చైర్‌పర్సన్ కడిమి హనుమంతరావు, విశాఖ నగరవైఎస్సార్‌సిపి నాయకులు బలిరెడ్డి శ్రీను, తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకులు దానబాల పైడికొండ, కసిపల్లిశ్రీనివాసరావు,జనసేనపార్టీ నాయకులు బుదరెడ్డి అప్పారావు, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు దానబోయిన అప్పలనాయుడు, విశాఖజిల్లా ఒబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తోకాడ రాము, ఎపిఇపిడిసిఎల్ ,ఆర్ఇసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

అనకాపల్లి, మార్చి 6, ప్రభాతవార్త

ఆయుష్మాన్ భారత్, టిబి పడావో, లింగ వివక్ష నిర్మూలన, జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థాఇక ఎన్టీఆర్ అసుపత్రి నుండి సైకిల్‌ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాక అధికారి డాక్టర్ ఏ.హేమంత్ ప్రారంభించారు. పాఠశాలల విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, స్వచ్ఛంద సేవా సంస్థల వారు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య అవగాహన ర్యాలీ

ఏటపాక, మార్చి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని చోడవరం గ్రామంలో నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డా.ప్రత్యూష్ ఆధ్వర్యంలో హెల్తీ వుమెన్ హెల్తీ ఇండియా ఆరోగ్య అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళా అక్షరాస్యత ఎంత ముఖ్యమో మహిళా ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని మహిళా ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యాన్ని, తద్వారా సమాజ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందని అందుకే సమాజ ఆరోగ్యం మహిళల ఆరోగ్య అవగాహనతోనే సాధ్యమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీటీసీ పెనుబల్లి కృష్ణ కుమారి, సర్పంచ్ పొడియం మణి వైద్యాసిబ్బంది సీతమ్మ సందేశ్, రమణ, సీత్తయ్య ఆశాలు, సచివాల య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళ పంపిణీ

విఆర్ పురం, మార్చి 6, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లిలోని ఎఎస్‌డిఎస్ కార్యాలయంలో సోమవారం సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు కంటి పరీక్షలు చేయించుకున్న రోగులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఫిబ్రవరి 17న అలోక విజన్ ప్రోగ్రాం, ఎఎస్ డిఎస్ సంస్థల ఆధ్వర్యంలో బెంగుళూరుకు చెందిన కంటి వైద్య నిపుణులతో ఉచిత కంటివైద్య శిబిరం ఏర్పాటు చేసిన సంగతి విధితమే. వైద్య శిబిరంలో 600పై చిలుకు రోగులు వైద్య పరీక్షలు చేపించుకోగా వారిలో 162 మందికి కళ్ళజోళ్ళు అవసరం అయ్యాయని, వారందరికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందిస్తున్నామన్నారు. శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకొని, కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించబడ్డవారు ఎఎస్‌డిఎస్ కార్యాలయానికి వచ్చి కళ్ళజోళ్ళ తీసుకొని వెళ్ళాలని గాంధీబాబు సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇంకా చాలామంది కంటి సమస్యలతో బాధపడుతున్నారని, అట్టి వారందరికి చికిత్స అందించేందుకు త్వరలో మరిన్ని ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించతలపెడుతున్నామన్నారు.

## వైసిపి నాయకుడు మామిడిరాజుకు ఎంఎల్ఏ ధనలక్ష్మి పరామర్శ



వి.ఆర్.పురం, మార్చి 6,ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మామిడి రాజును, రంప చోడవరం ఎంఎల్ఏ నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించారు. మండల పర్యటనకు వచ్చిన ఆమె కార్యక్రమాల అనంతరం, ఇటీవల వెన్నుపూసకు శాస్త్ర చికిత్స చేపించుకొని ఇంటి వద్ద ఉన్న మామిడి రాజు ఇంటికి వెళ్ళారు. రాజుతో మాట్లాడి ఆయన యోగకేమాలు తెలుసుకున్నారు. రాజు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంఎల్ఏ వెంట ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ డివిజన్ సభ్యులు చిక్కాల బాలు, జిల్లా వ్యవసాయ బోర్డు సలహా మండలి సభ్యులు ముత్యాల శ్రీనివాస్‌రావు, వైసిపి సీనియర్ నాయకులు బొడ్డు సత్యనారాయణ, వైసిపి మండల కన్వినర్ పొడియం గోపాల్, ఆ పార్టీ మండల నాయకులు మామిడి వెంకటరమణ, మామిడి బాలాజీ, మోడెంనరేష్, చీమల కాంతారావు, మాచర్ల వెంగళరావు పాల్గొన్నారు.

### సీతం ఇంజనీరింగ్ కళాశాలలో

## గైనకాలజిస్ట్ డా.సుధాకుమారిచే అవగాహన కార్యక్రమం

మాధవధార, మార్చి 6 ప్రభాతవార్త



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాయి పి.వి.ఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సుధకుమారిచే బాలికలకు ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యవ్వన దశ ప్రారంభం, జాగ్రత్తలపై విద్యార్థినులకు వివరించారు. నేటి విద్యార్థులు సోషల్ మీడియా వాడకం తగ్గించుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. మహిళలు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మహిళలు సమతుల్య ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు పీసిఓస్, అనీమియా, అధిక ఒత్తిడి, ఈటింగ్ డిజార్డర్ వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటి నుండి బయటపడడానికి కావాల్సిన సమతుల ఆహారం, ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు. సీతం యాజమాన్యం ఆమెను సత్కరించారు. కళాశాల సంచాలకులు డా.మజ్జి శశిభూషణ్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామూర్తి, వైస్ ప్రిన్సిపల్ వెంకటలక్ష్మీ మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## దళిత యువకుడును హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలి



నర్సీపట్నం మార్చి 6 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పిఎల్.పురం గ్రామానికి చెందిన దళిత యువకుడు వడ్లమూరి వీరనాగేంద్రను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ సోమవారం నర్సీపట్నం డివిజన్ దళిత సంఘాల జేఏసీ నాయకులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అబీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసి కన్వీనర్ చిట్ల చలపతిరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 28న నాగేంద్రను కాళ్లు, చేతులు కట్టి వేసి హత్య చేసి బావిలో పడేసిన దోషులను అరెస్టు చేయాలన్నారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ నాగేంద్ర కుటుంబానికి ఐదు ఎకరాల భూమి, ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. సంఘటన జరిగి వారం గడుస్తున్నా దోషులను అరెస్టు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వానికి, పోలీస్ అధికారులకు దళితుల ప్రాణాలు అంటే నిర్లక్ష్యం ఏంటని ప్రశ్నించారు. ఇదే కొనసాగితే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.అప్పలరాజు, ఆరుగొల్లు రాజుబాబు జి.సహదేవుడు, కిడారి మల్లేష్, అర్జున్, యాదగిరి దాను. లావరాజు, నాగేశ్వరరావు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం మార్చి 6 ప్రభాతవార్త



వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కోరారు. సోమవారం నర్సీపట్నంలోని వివిధ ప్రైవేటు కళాశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. పారదర్శకంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న వైసిపి ప్రభుత్వానికి పట్టభద్రులందరూ అండగా ఉండి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బలపర్చిన సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, మాకిరెడ్డి బుల్లిదొర, నాయకులు యాదగిరి శేషు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల్లో అలసత్వం వద్దు : ఆర్డీవో జయరాం




నర్సీపట్నం మార్చి 6 ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదుల్లో అలసత్వం వద్దని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి. జయరాం అధికారులకు సూచించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం ద్వారా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదుల్లో ఖచ్చితత్వం ఉండాలని, గతంలో దరఖాస్తులు చేసిన వారు తిరిగి అదే సమస్యపై దరఖాస్తులు చేయరాదన్నారు. స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డులో షూటింగ్‌ను క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, పాల్గుణ

పాడేరు, మార్చి6,ప్రభాతవార్త



యూట్యూబ్ స్టార్ వైవా హర్ష హీరోగా, నాయక్ దర్శకత్వంలో నిర్మిస్తున్న నూతన చిత్రానికి అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు, అరకు ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ ముఖ్య అతిథులుగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. ఈ షూటింగ్ పాడేరు ఘాట్లో దల్లాపల్లి పరిసరాల్లో 40 రోజుల పాటు ఈ నూతన చిత్రం షూటింగ్ జరుప నున్నట్లు చిత్ర బృందం తెలిపారు. గిరిజన ప్రాంతం ప్రధానాంశంగా చిత్ర కథ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎంపి మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాల్గుణ మాట్లాడుతూ ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని పేర్కొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ బాబు, గిరి, రూఢకోట పంచాయితీ సర్పంచ్ సురేష్, సుర్ల లోవరాజు, చిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



పాడేరు, మార్చి6,ప్రభాతవార్త

అధికార పార్టీ అభ్యర్థి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలంలోని తలారిసింగ్ సిహెచ్ఎస్ పాఠశాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని కోరుతూ అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు సీఎం జగన్ బలపరిచిన వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు ఎమ్మెల్సీ ఎన్నికల పాడేరు ఇన్‌చార్జ్ సతక బుల్లిబాబు సంయుక్తంగా ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఉద్దేశించి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మద్దతు తెలపాలని కోరారు. అధికార పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే అభివృద్ధికి మరింత చేయూతనిచ్చిన వాళ్ళు అవుతారని ఆమె అన్నారు. సంక్షేమ సారధి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మూడున్నరేళ్ల కాలంలో పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి సవివరంగా వివరించారు. జగన్మోహన్ రెడ్డి ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చెప్పారు. పాడేరులో రూ.500కోట్లతో మంజూరైన మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి కాబోయే దశకు చేరుకుందని ఎమ్మెల్యే చెప్పారు. వైద్య కళాశాల నిర్మాణం పూర్తయితే గిరిజన ప్రాంతంలో బిడ్డలంతా వైద్య విద్యను నేర్చుకొని ఎక్కడ వారికి విస్తృతంగా వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి గ్రామానికి మౌళిక సదుపాయాలు కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని దానికి మీ అందరి మద్దతు కావాలని కోరారు. అరకు ఎంపీ గొడ్డేటి మాధవి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు పట్టభద్రులంతా 1వ ప్రాధాన్యత ఓటు సుధాకర్‌కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఉత్తరాంధ్ర జిల్లాల, గిరిజన ప్రాంతం అభివృద్ధి సహకరించాలని ఎంపీ మాధవి కోరారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్సీ అయితే చట్టసభల్లో సమస్యలను పరిష్కరిస్తారని ఎంపీ మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిపి సోనారి రత్నకుమారి, వైసిపి మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఎంపీటీసీ చిట్టెమ్మ, గిడ్డి విజయలక్ష్మి, జిల్లా ఎస్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గొట్టేటి మహేష్, యువజన అధ్యక్షులు కొట్టగుల్లి కొండాజీ, సోషల్ మీడియా కన్వీనర్ అల్లాడ నాగేష్, ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి నాగేంద్ర, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్నదొర, మినుముల కన్నపాత్రుడు, లకే సత్యవతి, దన్నేటి పలాసీ రాంబాబు, సుశీల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలిపించండి : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, మార్చి6,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో 3వ రోజు ఉపాధ్యాయుల శిక్షణ తరగతిలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పోలవరం ఇన్‌చార్జి బోరాగం శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల గొంతు వినిపించడానికి గెలిపించండి, వేపాడ చిరంజీవిరావు గెలిపిద్దామంటూ ఉపాధ్యాయులకు పట్టభద్రులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పులుపు నిచ్చారు. టీడీపీ నాయకులతో కలిసి ప్రచారం చేయడం జరిగింది. వేపాడ చిరంజీవి రావు ప్రజల గొంతు ప్రభుత్వానికి వినిపించడానికి తెలుగు దేశం అభ్యర్దిని అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలించాలని గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవం ఉందని గిరిజన ప్రాంతంలో సమస్యలు కళ్ళారా చూశారని గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలు పైకి వినిపించడానికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ గ్రామాలలో ఓటుపై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఆరు మండలాల ఓటర్స్‌ను ఏకం చేయాలని గ్రామస్థాయిలో ఉన్న పట్టభద్రులను గుర్తించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసే విధంగా అవగాహన కల్పించి అత్యధిక మెజారిటీతో విజయం సాధించే విధంగా ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గిరిజన ప్రాంతంలో అత్యధిక మెజారిటీతో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటర్ 13న ఓట్లు వేసి వేపాడ చిరంజీవిరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పట్టభద్రులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం సర్పంచులు వెంకట రమణ రాజు సత్యనారాయణ పాండురంగ స్వామి ఎంపీటీసీ మహేశ్వరరావు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు మాజీ సర్పంచ్ వాసుదేవ్ యూనిట్ ఇన్‌చార్జి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పరిశ్రమలను స్వార్థప్రయోజనాలు కోసం ప్రైవేటీకణ చేయటం తగదు



### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కిమిడి దేవి

పాడేరు, మార్చి6,ప్రభాతవార్త

ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ స్థాయి పరిశ్రమలను స్వార్థప్రయోజనాలు కోసం ప్రైవేటీకరణ చేయటం తగదని కాంగ్రెస్ పార్టీ ఎపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కిమిడి దేవి తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడారు. ఆనాడు దేశ ప్రజల భవిషత్ కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి పరిశ్రమలను, ప్రభుత్వ రంగ సంస్థలను తీసుకొస్తే నేడు ఈ చేతకాని ప్రభుత్వం కేంద్రంలో పరిపాలనలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాను రాను చేస్తున్న దాష్టీకం అంతా ఇంతా కాదు అని అర్థమవుతుందన్నారు. నిన్నటికి నిన్న ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకానికి పెట్టింది. అదాని లాంటి కార్పొరేట్ దిగ్గజాలు ప్రభుత్వ రంగ సంస్థలు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేశంలోనే అత్యధిక లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి సంస్థ ద్వారా అప్పులు ఇప్పించి చివరకు బ్యాంక్ బాకీ ఎగ్గొట్టి తద్వారా సంస్థలకు నష్టం వాటిల్లిందని చెప్పి చివరకు వాటిని కూడా అమ్మకానికి పెట్టిందని ఇది చాలా దారుణం అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇకనైన కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కళ్ళు తెరిచి వాస్తవాలను గ్రహించి ఇప్పుడు చేసే ప్రయత్నం విరమించు కోవాలని ఏపీసీసీ తరుపున అధికార ప్రతినిధి కిమిడి దేవి హితవు పలికారు. రానున్న కాలంలో జరిగే ఎన్నికల్లో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ మళ్లీ కేంద్రంలో అధికారం చేపడుతుందని రాష్ట్రంలో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని కిమిడి దేవి స్పష్టం చేశారు.

## ఆర్గానిక్ చెరుకు రసంతో ఆరోగ్యం.. ఉపాధి

అరకులోయ, మార్చి 6, ప్రభాతవార్త



ఆర్గానిక్ చెరుకు రసం మానవుని ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే చెరుకు రసం అమ్మకాలు తో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తోందని అల్లూరి జిల్లా ఆదివాసి పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్, సుంకరి దశరథ్ అన్నారు. సోమవారం అరకులోయ జిసిసి సూపర్ బజార్ పక్కన (మ్యూజియం గేట్ ఎదురుగా) మురళి అనే నిరుద్యోగ యువకుడు నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఆర్గానిక్ చెరుకురసం, వెజిటబుల్స్ జ్యూస్ సెంటర్ వ్యాపారాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్గానిక్ చెరుకురసంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మనిషికి ఆరోగ్యాన్ని అందిస్తుందని, అలాగే నిరుద్యోగులకు ఉపాధిని అందిస్తుందని చెప్పారు. చెరుకు రసం మూత్ర విసర్జనకారిగా, నిర్జలీకరణ నివారణగా, పచ్చకామెర్ల మందుగా, క్యాన్సర్ నివారిణిగా పనిచేస్తుందని చెప్పారు. మనిషికి ఆరోగ్యాన్నిచ్చే ఆర్గానిక్ చరకు రసం వ్యాపారాన్ని అరకలోయలో ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ చెరుకు రసం వ్యాపారాన్ని ప్రోత్సహించి నిరుద్యోగ యువకుడికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మొస్య, విజయ్ దానియెల్ మోడి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తుల అరెస్టు ..

### రిమాండ్‌కు తరలింపు : ఎస్సై అరుణ్ కిరణ్

చింతపల్లి మార్చి 6 ప్రభాతవార్త



మన్యం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా 25 కేజీల గంజాయిని తరలిస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులతో పాటు చింతపల్లి మండలం పెద బరడ పంచాయతీ పరిధిలోని వంగసార గ్రామానికి చెం దిన వ్యక్తిని పెద్దగడ్డ జంక్షన్ వద్ద పట్టుకొన్నామన్నారు. తరలిస్తున్న 25 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకు న్నామని స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సిబ్బందితో పెద్ద గడ్డ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అటుగా వస్తున్న అయిదుగురు అనుమానంతో కనిపించారని వారిని పట్టుకుని విచారించగా వారి వద్ద 25 కేజీల గంజాయి ఉన్నట్టు తెలిసిందన్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి వారికి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ ఐ.దేవదాసు, శ్రీనివాసు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు 7 అర్జీలు

భీమునిపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 7 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-4, ఇంజనీరింగ్ విభాగానికి-1, రెవెన్యూ విభాగం-2 వినతులు వచ్చాయి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

## 13న పోలింగ్ నిర్వహణకు సిద్ధంకండి

### పోలింగ్ సిబ్బంది అవగాహనతో విధులు నిర్వర్తించండి -మొత్తం ఓటర్లు 11,528, పోలింగ్ కేంద్రాలు 15 -ఐదు రూట్లు, ఐదు జోన్లగా విభజన -మైక్రో అబ్జర్వర్లు 18, వెబ్ కేస్టింగ్ 15 -పిఓ, ఎపిఓలు 36, ఓపిఓలు 36 -డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలుగా తలారిసింగి పాఠశాల తలారిసింగి పాఠశాలలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ -మొత్తం పట్టభద్రుల ఓటర్లు -11,525 కాగా పురుషులు 7861, మహిళా ఓటర్లు 3661 టిజి3 ఓట్లు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి 6,ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీన జరగనున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో సంబంధిత అధికారులు సిబ్బంది పోలింగ్ నిర్వహణకు సంసిద్ధులు కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో ఎన్నికల జోనల్, రూట్, నోడల్, ప్రిసైడింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ 11 మండలాలలో 14 పోలింగ్ కేంద్రాల (అరకులో 2, పాడేరులో 2, సీలేరులో 2)తో పాటు హుకుంపేట మండలంలో అనుబంధ పోలింగ్ కేంద్రంతో కలిపి 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఐదు జోన్లు, ఐదు రూట్లుగా విభజించటం జరిగిందన్నారు. డిస్ట్రిబ్యుషన్, రిసెప్షన్ కేంద్రాలుగా తలారిసింగి పాటశాలలో ఏర్పాటు చేయటం జరిగిందని, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ కూడా అక్కడే ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పిఒ, ఎపిఒ, ఒపిఒలు 12వ తేదీ ఉదయం 8గంటలకే అక్కడికి చేరుకొని వారికి సంబంధించిన ఎన్నికల సామగ్రి, మూడు బ్యాలెట్ బాక్స్‌లతో సహా తీసుకుని వారికి కేటాయించిన బస్సులలో వారి జోనల్, రూట్ అధికారి పర్యవేక్షణలో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో స్వంత వాహనంలో ఎన్నికల సామగ్రి తీసుకువెళ్ల టం లేదా స్వయంగా ప్రయాణించటం చేయరాదని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వస్తే కలవవచ్చు కానీ వారి నుండి ఎటువంటి హామీలు పొందరాదని, వారికి ఎటు వంటి సామగ్రి అందజేయరాదని హెచ్చరించారు. ప్రతి అంశానికి సంబంధించి ఎన్నికల నిభందనలు పక్కాగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తహాశీల్దార్లు, ఎంపిడిఓలు, స్టేషన్ హౌస్ అధికారులు వారి వారి పోలింగ్ కేంద్రాల బయట గుంపుగా వ్యక్తులు లేకుండా చూడాలని ఆదేశించారు. సమస్య ఎదురైతే వారి ప్రత్యేక అధికారుల ద్వారా ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బంది ఉంటారని తెలిపారు. నోడల్, జోనల్, రూట్ అధికారులు పరస్పర సహా య సహకారాలతో ఎన్నికల పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి చేరే విధంగా నోడల్, జోనల్, రూట్ అధికారులు భాద్యత వహించాలన్నారు. పోలింగ్ ముందు రోజే ఆయా పోలింగ్ కేంద్రాలలో మంచి నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిసి కేమారాలు ఏర్పాటు లో ఓటింగ్ సీక్రసి బయట పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిసి కెమేరాల ఇన్‌చార్జ్ హౌసింగ్ పిడిని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జోనల్ అధికారులు ఎప్పటికప్పుడు పోల్ వివరాలను కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు అందించాలన్నారు. రూట్ అధికారులు వారికి కేటాయించిన రూట్లలో సిబ్బందిని చేరవేయాలన్నారు. పోలింగ్ పూర్తైన తరువాత ఒక్క పనికిరాని కాగితం కూడా విడిచి పెట్టరాదని, డస్ట్ బిన్ కూడా ఖాళీ చేసి వాటికోసం అందించిన కవర్లలో భద్రపరిచి రిసెప్షన్ కౌంటర్‌లో అందజేయాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ అత్యంత కీలకమని డైరీని అన్ని వివరాలతో పూరించి సీల్డ్ కవర్లో పెట్టి ప్రత్యేక కౌంటర్‌లో అందజేయాలన్నారు. బ్యాలట్ పేపర్, పేపర్ సీల్ అకౌంట్లని జాగ్రత్తగా నమోదు చేసి అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి పిఓ తప్ప ఎవ్వరికీ మొబైల్ అనుమతి లేదని, మీడియా వ్యక్తులకు పోలింగ్ కేంద్రంలోనికి అనుమతి లేదని కలక్టర్ స్పష్టం చేశారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ మూడంచెల రక్షణ విధానంలో పోలీసులు విధులు నిర్వర్తిస్తారని, ఎన్నికల సిబ్బంది ఎటువంటి భయానికి లోను కాకుండా సురక్షితంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద యునిఫారంలో విధులు నిర్వర్తిస్తారని, మిగిలిన ప్రాంతాలలో సివిల్ డ్రస్‌లో కూడా విధులు నిర్వర్తిస్తారని, పోలీసులు లేరనే అపోహ పడవద్దని తెలిపారు. వారం రోజుల ముందునుంచే అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని, ప్రతి రూట్లో ఆయా స్టేషన్ హౌస్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారని తెలిపారు. ఇది కాకుండా స్ట్రైకింగ్ ఫోర్సు కూడా పని చేస్తుందన్నారు. సమస్యలుంటే స్పెసల్ బ్రాంచ్ సిఐ అన్ని శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తారని, అవసరమైతే స్థానిక పోలీసులకు తెలియజేస్తారని వివరించారు. అనుమానితులను బైండ్ ఓవర్ చేతామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంయుక్త కలక్టర్ జే.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్, ఎన్నికల ప్రత్యేక అధికారులు, జోనల్, రూట్, నోడల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, పిఓలు ఎపిఒలు, తహాశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## జోరందుకున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ముంచంగిపుట్టు, మార్చి 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల పలు పంచాయితీలు గ్రామాలు, వనబసింగి, ఏనుగురాయి, పెదగుడా, వనుగుమ్మ పంచాయితీ, గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామ సచివాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉద్యోగ మిత్రులకు వైఎస్సార్ సిపి మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున ఆధ్వర్యంలో మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరబీరు జగబంధు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయ ఉద్యోగ మిత్రులు సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా (1) ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉద్యోగస్తులకు, నిరుద్యోగ యువతకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని జగనన్న పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నించే వ్యక్తి సీతంరాజు సుధాకర్ తెలియజేశారు. సర్పంచుల పోరం అధ్యక్షులు రమేష్, నర్సింగరావు, గంగాధర్ స్వామి, నీలకంతం, నాయకులు, జయదేవ్, దేవా, శివ, తిరుపతి, గ్రామ సచివాలయ కన్వీనర్లు రాంప్రసాద్, దాసు, ప్రసాద్, రాంప్రసాద్, జగన్నాథం పడాల్, రామరాజు, గృహసారథులు, ఉపాధ్యాయ మిత్రులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



ముంచంగిపుట్టు, మార్చి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోగల సుజనకోట పంచాయితీ బీట గ్రామంలో గంపరై బాబురావు ఇంటి ఎదుటరంధ్రం ఏర్పడి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం. దీంతో భయం గుప్పెట్లో ఇంటి నుండి వరండాకు రాకపోకలు సాగిస్తున్న పరిస్థితి నెలకొంది. వివరాల ప్రకారం బాబురావు ఇంటి ముంగిట గతంలో ఇనుము విద్యుత్ స్తంభం రంధ్రం ఏర్పడి కూలిపోతే ఎవరి మీద పడుతుందోనని భయోందులను చెందుతున్నారు. గతంలో అనేకమార్లు విద్యుత్ శాఖ సిబ్బందిని ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యంగానే వ్యవరిస్తున్నారు తప్ప రంధ్రం ఏర్పడి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న స్తంభం స్థానంలో మరో స్తంభం వేయడానికి విద్యుత్ శాఖ ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొందని వారు విచారణ వ్యక్తం చేస్తున్నారు. జరగరాని ప్రమాదం జరిగితే విద్యుత్ శాఖ వారు హడావిడి చేస్తారే తప్ప ముందు చూపు లేకపోవడం విద్యుత్ శాఖ అధికారులకు సిబ్బందికి తగదని ఇంటి యజమానితో పాటు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత నెలలో హుకుంపేట మండలంలో విద్యుత్ స్తంభం కూలిపోయి చిన్నారి మృతి చెందిన సంఘటన పునరుత్తం కాకుండా ఉండాలంటే బీట గ్రామంలో రంధ్రం ఏర్పడిన విద్యుత్ స్తంభానికి తక్షణమే మార్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేసి గెలిపిద్దాం..



### సంక్షేమ సారథికి మద్దతుగా నిలుద్దాం

ముంచంగిపుట్టు, మార్చి 6 ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు జగబంధు వైస్ ఎంపీపీ భాగ్యవతి, మాకవరం సర్పంచ్ గంగాధర్, జోలాపుట్ సర్పంచ్, పనసపుట్ సూపర్ సర్పంచ్ తిరుపతి, జోలాపుట్ సూపర్ ఎంపీటీసీ భగత్రామ్, మాకవరం పంచాయితీ మాజీ సర్పంచ్, దేవా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ/ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ముంచంగిపుట్టు మండలంలోని వనగుమ్మ సచివాలయం పరిధిలో గల గ్రామాలలో పట్టభద్రుల ఓటర్లను కలుస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు సచివాలయం పరిధి వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, సచివాలయం కన్వీనర్‌లు, గృహసారధులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య తీర్చెందుకు చర్యలు తీసుకుంటున్నాం : సర్పంచ్ దురియా పుష్పలత

చింతపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



చింతపల్లి మండల కేంద్రంలో త్రాగునీటి సమస్యను తీర్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మంచినీటి సరఫరా అందించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామస్తులకు త్వరలోనే మంచినీటి సదుపాయం కల్పిస్తామన్నారు. ఇప్పటికే మరామ్మత్తులకు గురయిన మోటారు స్థానంలో నూతన మోటార్లను ఏర్పాటు చేయడం జరిగిందని పైపుల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. గ్రామస్తులకు త్వరితగతిన మంచినీటి సదుపాయం కల్పిస్తామని సర్పంచ్ తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 07 మార్చి 2023

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలి : కోలగట్ల



**విజయనగరం, మార్చి06 (ప్రభాత వార్త) :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పట్టభద్రులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కోరారు. ఈమేరకు సోమవారం 21వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటును ఆయనకు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమ పాలన సాగుతుందన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు వైసీపీ బలపరిచిన అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ ఎన్నికల బరిలో ఉన్నారన్నారు. పట్టభద్రులు ప్రభుత్వ పాలనా తీరును చూసి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పాలన నేపథ్యంలో ఓటు అడిగే నైతిక హక్కు తమకే ఉందన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ, నిరంతరం పర్యటనలు చేస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో ముందుంటున్నామన్నారు. ప్రజాభిమానంతో, ప్రజల మద్దతుతో సీతంరాజు సుధాకర్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశానుసారం ఎమ్మెల్యే స్థాయి నుండి దిగువ స్థాయి కేడర్ వరకు నిరంతరం శ్రమిస్తూ అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి సహాయకులుగా ఉంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కనకల నాగవల్లి, జోనల్ ఇంచార్జ్ కాళ్ల సూరిబాబు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు, రెడ్డి సంక్షేమ సంఘం డైరెక్టర్ రౌతు భాస్కర్ రెడ్డి, కనకల గిరి, తాలాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం

### – నెరవేరనున్న పేదవాడి సొంతంటి కల



**శృంగవరపుకోట, మార్చి 6 ప్రభాతవార్త :** ప్రతీ పేదవాడికి సొంతంటికల నెరవేర్చాలని ప్రభుత్వ ఆశయం. అందుకు అనుగుణంగా వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర మొత్తం మీద భూసేకరణ చేసి అదేవిధంగా వైఎస్సార్ జగనన్న కాలనీ అనే నామకరణతో పెద్దఎత్తున లేఅవుట్‌లను ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలాలను మంజూరు చేసారు. అలాగే ఇళ్లు కట్టుకుంటామని ముందు కొచ్చిన వారికి గృహాలను మంజూరు చేశారు.ఇక సొంత స్థలాలు కలిగిన వారికి కూడా ఇళ్లను మంజూరు చేశారు.మరి జగనన్న లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అన్ని రకాలుగా మౌళిక సదుపాయాలు కల్పించారు. లేఅవుట్‌లలో లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలకు కావలసిన ఉచితంగా ఇసుక, రాయితీపై సిమెంట్, ఐరన్ అందిస్తున్నారు.అలాగే ఇళ్ల నిర్మాణాలలో లబ్ధిదారులు ఏమేరకు నిర్మాణాలు చేపట్టారో దాని ఆధారంగా బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయి. లేఅవుట్‌లలో రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించారు.దీంతో ప్రస్తుతం ఏప్రాంతంలో జగనన్న లేఅవుట్‌లలో చూసినా ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. పెద్ద పట్టణాలు తలపించేలా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇక జిల్లాలో ఎస్ కోట మండలంలోని జగనన్న లేఅవుట్‌లకు సంబంధించి 3,376 మందికి ఇళ్లు మంజూరు చేశారు. ప్రస్తుతం1250 ఇళ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో జరిగాయి. మరో150 ఇళ్ల నిర్మాణాలు కొద్ది రోజులలో పూర్తి కానున్నాయి. ఉగాది నాటికి జగనన్న లేఅవుట్ లలో సామూహిక గృహప్రవేశాలు సిద్ధం చేసేందుకు నిర్ధేశించిన లక్ష్యం మేరకు గృహనిర్మాణాలను పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేస్తున్నామని,ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఇసుక, సిమెంట్, ఐరన్ సరఫరా అలాగే బిల్లులు చెల్లింపులలో కూడా ఎటువంటి జాప్యం లేకుండా చూస్తున్నామని గృహనిర్మాణ శాఖాధికారులు తెలిపారు.మొత్తం మీద సీఎం జగన్ ఆశయం మేరకు పేదవాడి సొంతంటికళ నెరవేరనుంది.

## కారులో తరలిస్తున్న మద్యం స్వాధీనం



**సాలూరు, మార్చి 6 ప్రభాతవార్త :** సాలూరు మండలం చంద్రంపేట సమీపంలో కారులో అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేశామని రూరల్ ఎస్.ఐ.ప్రయోగమూర్తి స్థానిక విలేకరులకు తెలిపారు. సోమ వారం ఆయన తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. గత సాయంత్రం చంద్రం పేట జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా కారులో మద్యం సీసాలు ఉన్నట్టు గుర్తించా రు. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని కారును సీజ్ చేశామ న్నారు. మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న దేవ్ బుచ్చంపేటకు చెందిన కె. తిరుపతిరావును అరెస్టు చేశామని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నామని తెలియజేశారు. మద్యం అక్రమంగా రవాణా చేసినా బెల్ట్‌షాపుల్లో విక్రయించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

### – అరకు పార్లమెంట్ బి.సి.సెల్ అధ్యక్షులు ద్వారపురెడ్డి సత్యన్నారాయణ



**గరుగుబిల్లి, మార్చి 6 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా గరుగుబిల్లి మండలం వల్లరిగుడబ, గ్రామంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల నిమిత్తం మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్ర బాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చెంనాయుడు ఆదేశాలు మేరకు మన తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలపించవలసిందిగా ఓటర్లను తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంట్ బి.సి.సెల్ అధ్యక్షులు ద్వారపు రెడ్డి సత్యన్నారాయణ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ రమణ, యూత్ ప్రెసిడెంట్ బూసాలగంగునాయుడు,వైస్ ప్రెసిడెంట్ రాము,బూత్ కన్వీనర్ గోపి,గోవిందా నాయుడు, శ్రీను,రౌతు నాగరాజు, రౌతు జయకుమారి, పొట్నూరు గంగ రాజు, యూ.సతీష్ మొదలగువారు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు వితరణ



**బాడంగి, మార్చి 6 ప్రభాతవార్త :** బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు కొమరాడ మండలం కొదులగుంప గ్రామానికి చెందిన బెల్లాన గుంపస్వామి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు గౌరీశంకరరావు, గీతాంజలి 30 మంది దివ్యాంగ విద్యార్థులకు బ్లాంకెట్స్, ప్లేట్, గ్లాసు, గిన్నె సెట్, పాఠశాలకు కూలింగ్ వాటర్ క్యాన్ బొంగు స్వామినాయుడు చేతుల మీదుగా అందజేశారు.స్వామినాయుడు కూడా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ చాలామంది వద్ద సంపద ఉన్నా అందులో కొందరికే ఇతరులకు సాయపడాలి అనే మనసు ఉంటుందని వీరిలానే దివ్యాంగులు,పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి తోడ్పాటును అందివ్వాలని కోరారు ఇంచార్జ్ హెచ్ఎం రమేష్ వితరణ చేసిన దాతలకు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు త్రినాధ్, రమేష్, ఈశ్వరరావు, శ్రీదేవి, శారద, నారెమ్మ, మోహన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధికి బాల్య వివాహాలు అవరోధం



**నెల్లిమర్ల, మార్చి 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధికి బాల్య వివాహాలు అవరోధంగా ఉన్నా యని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల్లిమర్లలోని బిఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాలలో సోమవారం పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన, లింగవివక్ష, రక్తహీనత, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బాల్య వివాహాలు, రక్తహీనతలను నియంత్రిస్తేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని అన్నారు. బాల్యంలోనే గర్భం దాల్చిన వారిలో 59 శాతం మంది మహిళలు కేవలం రక్తహీనతతోనే మరణిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 112 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. ప్రతి రోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి,ఉపాధ్యాయినిలు రోహిణి సీతమ్మ, శైలజారాణి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్‌తో ఆరోగ్యం మెరుగు : కలెక్టర్



**పార్వతీపురం, మార్చి 6 ప్రభాతవార్త :** ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సోమవారం స్థానిక ఆర్‌సిఎం స్కూల్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైక్లింగ్ మారథాన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్‌సిఎం స్కూల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్, సైక్లింగ్ చేయడంతో ఆరోగ్యం మెరుగుపరుచు కోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రస్తుత ఉరకులు, పరుగుల జీవితంలో ఆరోగ్యం మెరుగుపడేందుకు వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. సైక్లింగ్ చేయడం వల్ల శారీరక శ్రమతో పాటు శరీరంలోని సక్రమంగా రక్త ప్రసరణ వ్యవస్థ పనిచేయుట ఉపకరిస్తుందని అన్నారు. మానసిక ఒత్తిడి, దీర్ఘకాలిక జబ్బులకు దూరంగా ఉండేందుకు జీవనశైలిలో మార్పు, మంచి ఆహార నియమాలను అలవరుచుకోవాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.జగన్నాథ రావు మాట్లాడుతూ హెల్త్ ఇండియాలో భాగంగా సైక్లింగ్ అనేది ఏరోబిక్ వ్యాయామని శారీరకశ్రమ వల్ల హైపర్ టెన్షన్, మధుమేహం, కేన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక జబ్బులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద గుర్తింపు కార్డులు కల్పించి ఎన్‌సిడి కేసులను ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి.వాగ్దేవి, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.డి.వి.రమణ, డిఐఓ టి.జగన్మోహన్‌రావు, ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్, వైద్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ మంచుపల్లి శ్రీరాములు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, రెడ్‌క్రాస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శంభలనగరిని సందర్శించిన సినీ డైరెక్టర్



**శృంగవరపుకోట, మార్చి 6 ప్రభాతవార్త :** మండలంలోని రాజీపేటలో శంభల నగరి(నాన్న గారి ఆశ్రమం)ని సినీ యువ డైరెక్టర్ సుకుపూర్వజ్,టీవీ సీరియల్ నటి జ్యోతి రాయ్‌లు సోమ వారం సందర్శించారు. డైరెక్టర్ సుకు పూర్వజ్ మాటరానిమౌనమిది, శుక్ర సినిమాలకు దర్శకత్వం వహించారు. అలాగే టీవీ సీరియల్ నటి జ్యోతి రాయ్ "గుప్పెడంతమనసు" సీరియల్‌లో నటించారు. డైరెక్టర్ సుకు,నటి జ్యోతి రాయ్‌లు శంభలనగరిలో గాయత్రీ మాత అమ్మవారిని దర్శించుకుని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈమేరకు ఆశ్రమం ప్రత్యేకతలను గురించి ఆశ్రమంలోని నాన్న గారి శిష్యులు రమేష్ వారికి వివరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికకు ముమ్మర ప్రచారం



**బొబ్బిలి, మార్చి 6 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికలలో బాగంగా పార్టీ వర్గాలు ముమ్మర ప్రచారం గావిస్తున్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు ఆధ్వర్యంలో సీతంరాజు సుధాకర్ తరపున విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో గొల్లపల్లితో పాటు ప్రతీ వార్డుకు, ప్రతీ విద్యాసంస్థకు వెల్లి మొదటి ప్రాధాన్యత ఓటును సీతంరాజు సుధాకర్‌కు వేయాలని కోరారు. తెలుగుదేశం తరుపున నియోజకర్గం ఇన్‌ఛార్జి బేబినాయన, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాద్, డాక్టర్ గుల్ల రామనరేష్‌లతో పాటు 200 మంది ఓటర్లను కలిసి తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఇలా ఎవరికి వారు తమ కార్యకర్తలతో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

## అన్ని వర్గాల సమస్యలు తెలిసిన వ్యక్తి వేపాడ చిరంజీవి

### – ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరంటౌన్, మార్చి06 (ప్రభాత వార్త) :** విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, న్యాయవాదులు, పింఛనర్ల సమస్యలు తెలిసిన వ్యక్తి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం తెదేపా బలపరిచిన అభ్యర్థి డాక్టర్ చిరంజీవిరావు అని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. సోమవారం ఆమె విజయనగరం జిల్లా కోర్టులో న్యాయవాదులతో సమావేశమై వేపాడ చిరంజీవి రావుని గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణతో కలిసి మాట్లాడుతూ.. చిరంజీవి రావును పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసన మండలిలో మన గొంతుకై వినిపిస్తారన్నారు. విద్యావంతుడిగా సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి పోరాడుతారని తెలిపారు. బరిలో ఉన్న అందరిలోను చిరంజీవిరావు ఖచ్చితంగా మెరుగైన అభ్యర్థి అవుతారని వివరించారు. కనుక బ్యాలెట్ పేపర్లోని రెండోదైన చిరంజీవిరావు పేరు ఎదురుగా నెంబర్-1 వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సైలాడ త్రినాథ్, దాట్ల రవిరాజ్, మాజీ కౌన్సిలర్ సుంకరి విజయలక్ష్మి, సుంకరి శ్రీను, అంబళ్ల సూర్యప్రకాశ్, మాడుగుల భాను ప్రకాష్, చిప్పడ మణికంఠ స్వామి, గోగుల రమేష్, ప్రణయి, బలరాం నాయుడు, రవి, రాజు, రమేష్ తదతరులు పాల్గొన్నారు.

## జగనన్న అందిస్తున్న సేవలు సీతం రాజుకు విజయసోపానాలు

### – డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన విక్రమ్



**విజయనగరం, మార్చి06 (ప్రభాత వార్త) :** అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు అహోర్నిశలు కృషి చేస్తున్న అలుపెరగని పోరాటయోధులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సేవలు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయసోపానాలుగా నిలుస్తాయని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. సోమవారం విజయనగరంలోని బ్యాంకు కాలనీ, అలకానంద కాలనీలలో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డా.అవనాపు భావన, వైకాపా నాయకులు అవనాపు విక్రమ్‌లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఉత్తరాంధ్ర గ్యాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బాలాజీ వాకర్స్ క్లబ్, తోప్పివాలా వాకర్స్ క్లబ్ సభ్యులను కలసి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వాకర్స్ క్లబ్, తోప్పివాలా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యంతోనే కుటుంబ ఆరోగ్యం



**విజయనగరం, మార్చి06 (ప్రభాత వార్త) :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో సైక్లింగ్ ఫర్ హెల్త్ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ ఎస్.వి.రమణ కుమారి జెండా ఊపి ప్రారంబించారు. ఈ కార్యక్రమం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా నిర్వహించడం జరిగిందన్నారు. మహిళా ఆరోగ్యంతోనే కుటుంబ ఆరోగ్యం ముడిపడి ఉందని, సైక్లింగ్ వలన గుండె ఆరోగ్యం, ఇతర అవాయువాల పనితీరు మెరుగుపడుతుందన్నారు. రక్తపోటు, స్థూలకాయం, మధుమేహం నియంత్రిస్తుందన్నారు. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించుటకు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా కాపాడు కోవచ్చునని వివరించారు. ప్రతి ఒక్కరికీ శారీరక శ్రమని తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని తెలియజేశారు. సైక్లింగ్ చేయడం వలన పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కపడుకోగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖఅధికారి డా.ఎన్.సూర్యనారాయణ, ఎన్‌సిడి పీఓ డాక్టర్ పి.రవికుమార్, డెమో వి.చిన్నతల్లి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మెరకముడిదాం, మార్చి 06 (ప్రభాత వార్త) :** ఆటోను ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని ఊటపల్లి సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. బుధరాయవలస ఎస్ఐ నవీన్ పడాల్ తెలిపిన వివరాలు ప్రకారం.. ఊటపల్లి నుంచి ట్రాక్టర్ వస్తుండగా అదే సమయంలో మెరకముడిదాం నుండి ఊటపల్లి వెళుతున్న ఆటోకు ట్రాక్టర్ చివరి భాగం తగలింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఊటపల్లికి చెందిన మండలం గౌరినాయుడు (55) రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## పిహెచ్‌సిని సందర్శించిన నాకో బృందం



**గజపతినగరం, మార్చి 6 ప్రభాతవార్త :** మండలంలోని మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజషన్ (ఎన్‌ఏసిఓ) బృందం సందర్శించింది. జిల్లా కోఆర్డినేటర్ అప్పలనాయుడు, లింక్ వర్కర్ శ్రీదేవి, సుమన్, రాజబాబులతో కూడిన ఈ బృందం వైద్యాదికారి డాక్టర్ ఎం. సాయికృష్ణారెడ్డి టిబి, హెచ్ఐవి పాజిటివ్ కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇఒ శ్రీనివాసరావు, హెచ్.ఎస్.రమణ, ఆరోగ్యకార్యకర్తలు కృష్ణవేణి,వాసు, గెద్ద కృష్ణారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించండి

### – ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్



**పార్వతీపురం రూరల్, మార్చి 6 ప్రభాతవార్త :** వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీతానగరం మండలం, కామందరవలస, బూర్జ గ్రామ పెద్దలు వాకాడ నాగేశ్వరరావు, బుర్జ ఎంపిటిసిని మర్యాదపూర్వకంగా కలిసి వారితో గ్రాడ్యుయేట్ ఓటర్లకు నిర్వహించిన అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేయబడిన అనేక సంక్షేమ పథకాలు వివరించారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని, సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి తోడ్పాటును గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరించారు. విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతంరాజు సుధాకర్‌ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్జ మండలం ఎంపిటిసి చిన్నంనాయుడు, బలరాం, ఇతర గ్రామ పెద్దలు, కామందొర వలస మాజీ సర్పంచ్ బుడితి గౌరినాయుడు, ముకుంద, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపులో శాంతిభద్రతలు : ఎస్పీ ఎం.దీపిక పాటిల్



**వంగర, మార్చి 6 ప్రభాతవార్త :** మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పీ ఎం.దీపికపాటిల్ సోమవారం సందర్శించారు. ముందుగా ఆమెకు పోలీసులు గౌరవందనం సమర్పించారు. అనంతరం ఆమె వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె సచివాలయ మహిళా పోలీసులతో మమేకమై గ్రామాల్లో శాంతిభద్రతల పట్ల చేపడుతున్న కార్యక్రమాలపై వారిని అడిగి తెలుసుకుని వారికి మరికొన్ని సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని, క్రైం రేట్ గణనీయంగా తగ్గిందని, అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టడంతో పాటు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాయన్నారు. రేపు జిల్లా కేంద్రంలో 50 వేలు మంది మహిళలతో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి మానవహారం నిర్వహిస్తామని తెలిపారు.

విలేకరులు కావలెను
వార్త
తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో పని చేయుటకు మండలాల వారీగా విలేకరులు కావలెను.
డెంకాడ, ఎల్.కోట, జామి, మెంటాడ, దత్తిరాజేరు, తెర్లాం, సీతానగరం, బలిజిపేట, జియ్యమ్మవలస, జి.ఎల్.పురం
9849424141, 9494777678

# రమాప్రభ విజయానికి 250 ప్రజా సంఘాలు మద్దతు



సాలూరు, మార్చి 6 ప్రభాతవార్త : ఈనెల 13వ తేదీ జరగబోవు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న కోరడ్ల రమాప్రభకు మొదట ప్రాధాన్యత ఇచ్చి పట్టభద్రులు అంత ఓట్లు వేసి గెలిపించాలని ఏఐటియు జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్రరావు కోరారు. సోమవారం ఉదయం ఆయన ఆధ్వర్యంలో ప్రజాసంఘ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార గోడపత్రిక విడుదల చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు,పెన్షనర్లు, నిరుద్యోగుల హక్కులను రోజురోజుకీ కోల్పోతున్నారని ఆవేదన చెందారు. అంతేకాకుండా హక్కులను అణచివేసే ధోరణిలో ప్రభుత్వాలు ఉండడం సరికాదన్నారు. ఇలాంటి సమయంలో 250 ప్రజాసంఘాల మద్దతు తెలిపే రమాప్రభను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పండు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ చిరంజీవి గెలుపునకు కృషి చేయాలి

## – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, మార్చి 6 ప్రభాతవార్త : టీడీపీ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి గెలుపునకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు. సోమవారం జామి మండలంలోని అలమండ గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అవినీతి పాలనను అంతమొందించాలని అందువలన ఓటు వేసేముందు పట్టభద్రులు ఒక్కసారి ఆలోచించుకోవాలని విద్యావంతుడు, మేధావులు అయిన వేపాడ చిరంజీవి గెలుపుకు సహకరించాలని ఆమె కోరారు. ఈసందర్భంగా పట్టభద్రులుకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభ్యుదయ శారదకు ఇన్‌స్పైర్స్ ఆవార్డు




బొబ్బిలి, మార్చి 6 ప్రభాతవార్త : అభ్యుదయ పాఠశాల ప్రిన్సిపాల్ చింతా శారదకు ఇన్‌స్పైర్ అవార్డు ప్రధానం చేశారు. ఇంటర్‌నేషనల్ ఉమెన్స్‌డే సందర్భంగా దిఫౌండేషన్ లావణ్య సంస్థ ఆధ్వర్యంలో అవార్డులు ప్రకటించగా 480 నామినేషన్లు రాగా 85 మందికే బహూకరించారని సంస్థ డైరక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ మంత్రి కృష్ణ భవనంలో నిర్వహించారు. ఈ ఆవార్డు సిఒఒ స్రవంతి ఆసుపత్రుల యజమాని ఇండియన్ సిజ్లింగ్‌దివా చేతులు మీదుగా ఈ ఆవార్డు అందుకున్నామన్నారు. ఈ సందర్భంగా వారికి బొబ్బిలి ఆభ్యుదయ పాఠశాల తరపున బహూకరించారని ఆమె తెలియజేశారు.

# రేషన్ బియ్యం పట్టివేత



రాజాం, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలోని రామానుజలపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.43 వేల రూపాయలు విలువ చేసే 11 క్వింటాళ్ళ పిడిఎఫ్ బియ్యాన్ని విజిలెన్స్ ఎస్.ఐ రామారావు, అశోక్‌చక్రవర్తి సోమవారం దాడి చేసి పట్టుకున్నారు. రామానుజలపేట గ్రామానికి చెందిన కందుల శ్రీనివాసరావు గ్రామంలో తిరుగుతూ ప్రజల నుంచి పిడిఎఫ్ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్ముతుంటారు. ఇలా సేకరించిన బియ్యాన్ని అదే గ్రామంలో ఒక ఇంట్లో నిల్వ చేశాడు. ఈ విషయం తెలుసుకున్న సివిల్ సప్లయి డి.టి నిల్వ చేసిన ఇంటిపై దాడులు చేసి ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితే లక్ష్యాలను చేరుకోవచ్చు



బొండపల్లి, మార్చి 6 ప్రభాతవార్త : పరీక్షలు సమయంలో ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని కెజిహెచ్‌లోని ఆంధ్ర మెడికల్ కళాశాల సహాయప్రొఫెసటర్ జి.హిమజ పేర్కొన్నారు. మండలంలోని గొట్లాం గ్రామంలో గల శ్రీ గాయత్రి విద్యా సంస్థల్లో సోమవారం సాయంత్రం ఫేర్‌వెల్‌డే వేడుకలను నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రతీ విద్యార్థి పోటీతత్వం అలవరుచుకుని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ జి.ఎరుకునాయుడు, జి.జగద్వీరి, జి.రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులవాడి భూసారాన్ని పెంచాలి



వేపాడ, మార్చి 6 ప్రభాతవార్త : రైతులందరూ భూసార పరిరక్షణకు సేంద్రీయ ఎరువులను వాడుకుని రసాయనిక ఎరువులను విడనాడాలని స్థానిక సర్పంచ్ గోటివాడ దేవి కోరారు. సోమవారం నీలకంఠరాజపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా సిబ్బంది ఇచ్చే సూచనలు సలహాలు పాటించి నవధాన్యాల పంటలను సాగు చేసుకోవాలని తద్వారా వ్యవసాయ రంగంలో అధిక దిగుబుడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేపాడ మంబల పిఏసిఎస్ అధ్యక్షుడు వి.రామమూర్తినాయుడు, అగ్రికల్చరల్ అసిస్టెంట్ వి.అప్పలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



వీరఘట్టం, మార్చి 6 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లాలో 100 దేవాలయాల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా వీటిలో 98 దేవాలయాలు పాలకొండ నియోజకవర్గానికి కేటాయించడం విశేషం. అంతే కాకుండా ఒక్కో దేవాలయానికి రూ.10లక్షల వంతున రూ.10కోట్లు నిధులను తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేసినట్లు జిల్లా దేవాదాయశాఖ కమిషనర్ కె.ఎల్.సుధారాణి తెలిపారు. పాలకొండ నియోజకవర్గానికి మంజూరైన దేవాలయాల నిర్మాణాలపై దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు మరియు డిప్యూటీ సిఎం కొట్టు సత్యన్నారాయణ ఆదేశాల మేరకు సోమవారం ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతితో జిల్లా దేవాదాయశాఖ కమిషనర్ కె.ఎల్.సుధారాణి మండలంలోని వండువ క్యాంపు కార్యాలయంలో సంప్రదింపులు జరిపారు. ఏప్రిల్ నెల నుంచి దేవాలయాల నిర్మాణాలకు శ్రీకారం చుడతామని వీరు ఎమ్మెల్యే కళావతికి వివరించారు. జిల్లాలోని ఒక్క పాలకొండ నియోజకవర్గానికి ఇంత పెద్ద సంఖ్యలో దేవాలయాల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం వెనుక ఎమ్మెల్యే కళావతి కృషి ఎంతో ఉందని కమిషనర్ అన్నారు. రాష్ట్రంలోనే రికార్డుస్థాయిలో ఒక ఎమ్మెల్యే ప్రతిపాదించిన 138 దేవాలయాలకు గాను మొదటి విడతలో 98 దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు టీటీడీ ముందుకు రావడం ఎమ్మెల్యే కళావతి కృషి, పట్టుదలకు నిదర్శనమని కమిషనర్ సుధారాణి కొనియాడారు. ఇంకా పాలకొండ నియోజకవర్గంలో ఎక్కడైనా ఏదైనా దేవాలయం అభివృద్ధి చేయాలంటే స్థానిక ప్రతినిధుల సహకారంతో ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి ధరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. కమిషనర్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్‌వి రమణ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావతి మాట్లాడుతూ ఇటీవల కొందరు దళారులు దేవాలయాలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, ఎమ్మెల్యేల ద్వారా దేవాలయాల అభివృద్ధికి టీటీడీ నిధులు మంజూరు చేస్తుంటే ఈ విషయాన్ని తప్పుత్రోవ పట్టించి తామే దేవాలయాలకు నిధులు మంజూరు చేయిస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇటువంటి వారి మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే కళావతి ప్రజలను కోరారు. వచ్చే నెల నుంచి మంజూరైన దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు శ్రీకారం చుడతామని ప్రజలందరూ సహకరించాలని ఎమ్మెల్యే కళావతి కోరారు.

# ఇదేం ఖర్మ.. రాజాం బస్ స్టాండ్‌కి?



రాజాం, మార్చి 6 ప్రభాతవార్త : రాజాం పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చేది జి.ఎం.ఆర్ సంస్థలు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా, వ్యాపార పరంగా చూసుకుంటే బాగా అభివృద్ధి చెందిందని చెప్పుకోవచ్చు. కానీ అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. ఎన్నో ఏళ్ల నాటి నుంచి రాజాం ప్రాంతం నగరపంచాయతీ పాలనలో ఉండేది. ఈ మధ్యకాలంలోనే మున్సి పాలిటీగా మార్పు చెందింది. జనసాంద్రత కూడా ఎక్కువగానే ఉంది. ఈ మధ్యకాలంలోనే రహ దారులు కూడా అభివృద్ధికి నోచుకుంటున్నాయి. ఇన్ని అభివృద్ధి చెందుతున్నాయి కానీ రాజాం బస్టాండ్ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. వర్షం పడితే చాలు ఆర్టీసీ కాంప్లెక్స్ అంతా బురద మాయం, గోతులు మాయం నరకయాతన పడాల్సి వస్తోంది. కాంప్లెక్స్ వేరే ప్రాంతానికి తరలిస్తారని, బస్ డిపో కూడా ఏర్పాటు చేస్తామని ఇదివరలో ఆర్టీసీ అధికారులు తెలియజేశారు. కానీ ఇప్పటికీ ఎటువంటి ఏర్పాట్లు జరగట్లేదు. రాజాం నుంచి వివిధ ప్రాంతాలకు రోజుకు సుమారు వందలాది ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు. ఆదాయం కూడా బాగా వస్తుందంటూ అధికారులు చెబుతున్నారు. కానీ ప్రయాణికులకు మాత్రం మంచినీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయలేని దీనస్థితిలో బస్టాండ్ ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఎందరో పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, ఉండి కూడా బస్టాండ్‌ను పట్టించుకోక పోవడంతో అలాగే ఉండిపోయింది. ఇప్పటికైనా అధికారులు, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, కాంప్లెక్స్ అభివృద్ధికి కృషి చేస్తారని ప్రయాణికులు కోరుతున్నారు.

# లోవరకండిలో చేతిపంపుల మరమ్మతు



మక్కువ, మార్చి 6 ప్రభాతవార్త : డి.శిర్లాం గ్రామపంచాయతీ పరిధిలో గల గిరిజన గ్రామమైన లోవరకండిలో సోమవారం చేతిపంపులకు మరమ్మత్తులు చేశారు. సోమవారం నాడు వార్తా పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి ఎంపీడీవో దేవకుమార్ సిబ్బందిని వెంటనే మరమ్మతులకు మెకానిక్ పంపించాల్సిందిగా ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ జోగారావునాయుడుకు ఆదేశాలు జారీ చేశారు. మరి ఏ గ్రామంలోనైనా నీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొవస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీవో దేవకుమార్ తెలియజేశారు.

**20వ తేదీ నుండి క్రాస్ ప్రోగ్రాం :**

మండలంలో మొత్తం 429 చేతిపంపులు ఉండగా అన్ని చేతిపంపుల మరమ్మతులుగాను 8.75000 లక్షల రూపాయల మెటీరియల్ తీసుకున్నామని తెలియజేశారు. రానున్న వేసవిలో ఏ ఒక్కరు నీటి కోసం ఇబ్బందులు కలగకుండా ఉండాలని దానికి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

**కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రాలు :**

మండలంలో మొత్తం 21 పంచాయతీల్లో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీలు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు.

## గణపతి, సుబ్రహ్మణ్యం, శ్రీరామదర్బార్

# ఆలయం ప్రతిష్ట మహోత్సవం



గుర్ల, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలో గుజ్జంగివలస గ్రామంలో గణపతి, సుబ్రహ్మణ్యం, శ్రీరామ దర్బార్ ఆలయం ప్రతిష్ట మహోత్సవం జరగనుంది. నేటి నుండి మూడు రోజులు పాటు నిర్వహించే పలు దైవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త దంపతులు అట్టాడ చిన్నం నాయుడు, ఆదిలక్ష్మిలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మకర్త మూడు రోజులు పాటు ఆలయ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.ఏడో తేదీన గణపతి పూజ, పున్యాహవచరణ, ఋత్విక్, వరుణ, యాగశాల ప్రవేశం, ఆకండ దీపారాధన, నవగ్రహ, యోగిని,వాస్తు, ఉత్సవ విగ్రహాలను గ్రామ ప్రదర్శనతదితర కార్యక్రమాలు, నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎనిమిదో తేదీన మంటప దేవతలకు పునః పూజా, క్షీరాధి వాసం, కళా హోమం, అంగ, స్పర్శ, కళా హోమంలు నిర్వహిస్తారు, రాత్రికి విజయనగరం ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థులతో నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తారు. 9న సర్వ దేవతా యంత్ర స్థాపన, విగ్రహ స్థిర ప్రతిష్ఠ, పూర్ణ కలశ ప్రతిష్ఠ, శాంతి కల్యాణం, మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. మూడు రోజులు పాటు జరుగు కార్యక్రమం లో వచ్చిన భక్తులకు అన్న సమారాధనఏర్పాటు చేశారు. ప్రతిష్టా మహోత్సవం శ్రీ సమర్ధ సాయి సుందర మహారాజ్ దివ్య ఆశీసులతో జరుగుతుందని తెలిపారు, అలాగే శ్రీను సిద్ధాంతి,గ్రామ పురోహితులు పుల్లే మోహనరావు శర్మ అధ్వర్యంలో పలు దైవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు పలువురు పెద్దలు, భక్తులు పాల్గొన్నారని ఆలయ కమిటీ గ్రామ పెద్దలు తెలిపారు.

# పైథాన్ లాంగ్వేజ్‌పై పట్టుసాధించి ఉద్యోగాలు పొందాలి




గరివిడి, మార్చి 6 ప్రభాతవార్త : కంప్యూటర్ లాంగ్వేజ్‌లో పైథాన్ లాంగ్వేజ్ ప్రొగ్రామింగ్ ప్రదాన భూమిక పోషిస్తుందని, ప్రతీ విద్యార్థి పైథాన్ లాంగ్వేజ్ అప్లికేషన్స్‌పై పట్టుసాధించాలని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. మూడు రోజులు పాటు కళాశాలలో జరిగిన వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. డేట్రాప్రో సంస్థ ప్రతినిధి ప్రవాష్‌రంజ్ సాహూ రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన వర్క్‌షాపులో బీటెక్ ఫైనల్ ఇయర్ సి.ఎస్.సి విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే పలు అంశాలు వివరించారు. ముగింపు సదస్సులో ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్ ఉపన్యసిస్తూ విద్యార్థుల సాంకేతికత అందిపుచ్చుకుని అధునాతన ఆవిష్కరణలతో ముందుకు పోవాలన్నారు. కంప్యూటర్ లాంగ్వేజ్‌లో పైథాన్ ప్రొగ్రామింగ్‌లో నిరంతర సాధన చేయాలన్నారు. ఎం.ఎన్.సి కంపెనీలో ఈ లాంగ్వేజ్‌ని ఎక్కువగా వినియోగిస్తున్న నేపథ్యంలో ఉద్యోగావకాశాలు పొందేందుకు లాంగ్వేజ్ అభ్యసించాలన్నారు. పైథాన్ లాంగ్వేజ్ ద్వారా స్వల్ప కాలంలో ఒక ప్రాజెక్టుని అభివృద్ధి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగాలకు ప్రతీ విద్యార్థి నిరంతర సాధన చేయాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. సదస్సులో ముగింపులో వైస ప్రిన్సిపాల్ బి.రమణ, పరిపాలనాధికారి జి.సునీల్‌కుమార్, సిఎస్‌ఈ విబాగాధిపతి ఎం.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బలక్ష్మి చారిటీబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



కొత్తవలస, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలో సుబ్బలక్ష్మి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తవలస శ్రీనివాస కల్యాణ మండపంలో జరిగిన రక్తదాన శిబిరం, ట్రస్ట్ వ్యవ స్థాక అధ్యక్షుడు కనకాల శివ ఆధ్వ ర్యంలో జరిగిన రక్తదానం జరిగింది. ఈ కార్యక్రమంలో 38 మంది రక్తదాతలు హాజరు కాగా 25 మంది రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఎస్.కోట ఇన్‌ఛార్జి కోళ్ల లలితకుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోళ్ల అప్పల రాంప్రసాద్, కోళ్ల శ్రీను, రత్నాజీ, కొరుపోలు అప్పారావు, బంగారు రమేష్, కర్రి చిన్నా, చింతలపాలెం సర్పంచ్ ఎం.సీతారామపాత్రుడు, నవీన్, ఇమంది దేముడుబాబు, ట్రస్ట్ సభ్యుడు మీసాల దుర్గా ప్రసాద్.బోళ్ళప్రగాఢ గిరిధర్, దుడ్డు రాంబాబు, సీతారామరాజు,కొత్తవలస గ్రామ యువకులు, ఏ. ఎస్.రాజా, బ్లడ్ బ్యాంక్ డాక్టర్ దివ్యవాణి, కో ఆర్డినేటర్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరంజీవిరావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## – నియోజక వర్గ పరిశీలకుడు రామకృష్ణారెడ్డి



నెల్లిమర్ల, మార్చి 6 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని పార్టీ నియోజక వర్గ పరిశీలకుడు, అనపర్తి మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. నెల్లిమర్ల నియోజక వర్గంలో జరుగుతున్న ప్రచార కార్యక్రమం తీరును సమీక్ష చేసేందుకు ఆయన సోమవారం నెల్లిమర్ల వచ్చారు. పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుతో పాటు పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ నాయకులు గేదెల రాజారావులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఎంఎల్‌సి ఓటర్లు ఎందరు? వారిలో ఎంత మంది టిడిపి అభ్యర్థికి ఓటు వేసే అవకాశం ఉంది? ఎన్నిసార్లు పార్టీ నాయకులు ఇంత వరకు ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. ఎంఎల్‌సి ఎన్నికలను పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ప్రచారం గడువు మరో ఆరు రోజుల మాత్రమే ఉందని, ఈ విషయాన్ని పార్టీ నాయకులు తెలుసుకోవాలని రామకృష్ణారెడ్డి సూచించారు. సమావేశంలో కర్రోతు బంగార్రాజుతో పాటు కడగల ఆనంద్‌కుమార్, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అదికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, రైతు విభాగం ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ, నగర పంచాయితీ కమిటి ప్రదాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, మొయిద సీతం నాయుడు,పార్టీ నాయకురాలు కాళ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధిపై గళం విప్పేందుకే ఈ పోటీ

## – ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభ



పాలకొండ, మార్చి 6 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర అభివృద్ధిపై గళం విప్పి ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కుల సాధనకై ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థి కోరాడ్ల రమాప్రభ తెలిపారు. సోమవారం ఆమె పాలకొండలో విలేకర్లతో కాసేపు మాట్లాడారు. 250 ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ ప్రజాసంఘాలు కలిపి అభ్యర్థిగా తనను ప్రకటించారన్నారు. ఉత్తరాంధ్ర విద్య, ఉపాధి, వ్యవసాయం, వైద్య రంగాల్లో వెనుబడి వుందన్నారు. గిరిజన యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీ, రైల్వేజోన్ వంటి సాధనకు తనవంతు కృషిచేసేందుకు సిద్దంగా వున్నానని, ఎంఎల్‌సి ఎన్నికల్లో తనను గెలిపించి అవకాశమిస్తే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తిరుపతిరావు, ప్రభాకర్, రమణారావు తదితరులున్నారు.

# 11.6 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



బాడంగి,మార్చి 06 (ప్రభాత వార్త) : అక్రమంగా తరలిస్తున్న 11,630 కిలోల రేషన్ బియ్యాన్ని సోమవారం తెల్లవారుజామున విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. బొబ్బిలి మండలం పిరిడి, గొల్లపల్లి గ్రామాల నుంచి నాలుగు వాహనాల్లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. ముందస్తు సమాచారంతో బాడంగి మండలం ఆకులకట్ట జంక్షన్‌లో విజిలెన్స్ ఎస్‌ఐలు అశోక్, రామారావు మాటువేసి ఉన్నారు. ఆ జంక్షన్‌కు వాహనాలు రాగానే పట్టుకున్నారు. ఆ వాహనాల్లోని 11,630 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు.

# ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎపిటిఎఫ్ ధర్నా




పాలకొండ, మార్చి 6 ప్రభాతవార్త దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న డిఎలు ఇవ్వాలని, 11వ పిఆర్సీలో వున్న అసంబద్దాలను తొలగించాలని, 12వ పిఆర్‌సిని వెంటనే కమిషన్ వేయాలని, మూడు, నాలుగు, ఐదు తరగతుల విలీనాన్ని రద్దుచేయాలని, ఉపాధ్యాయు లపై పని ఒత్తిడి భారం తగ్గించి బోధనకు పరిమితం చేయాలని తదితర ఎదుర్కొంటున్న సమస్యలపై ఎపిటిఎఫ్ ధర్నా చేసింది. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపిటిఎస్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శాసపు వాసుదేవరావు, మరడాన సంపత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కనీసం చిన్నారులకు పాఠాలు కూడా సక్రమంగా చేయలేని నిబంధనలు పెట్టి పనిభారం పెంచుతున్నారని వాపోయారు. ప్రభుత్వం ఇటువంటి చర్యలు మానుకోకుంటే తాము భవిష్యత్ కార్యాచరణకు వెళ్లాల్సి వుంటుందని వారు హచ్చరించారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ పూర్వపు అధ్యక్షులు అచ్యుతరావు, జిల్లా ఉపాధ్యక్షులు బివిరమణ, కార్యదర్శి ఉమామహేశ్వరరావు, రాష్టట కౌన్సిలర్ గోగుల సూర్యనారాయణ, శ్రీరాములునాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు, వీరఘట్టం మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు, గౌరి, కెడికె మోహన్, జయప్రదం, చంద్రకళ, షర్మిల, శశిరేఖ, సన్యాశినాయుడు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేలకు నవధాన్యాలు మానవాళికి చిరుధాన్యాలు



పాచిపెంట, మార్చి 6 ప్రభాతవార్త : నేలల ఆరోగ్యానికి నవధాన్యాలు సాగు ఎంత అవసరమో మానవుల ఆరోగ్యానికి చిరుధాన్యాలు అంతే అవసరమని వ్యవసాయ అధికారి కె. తిరుపతిరావు అన్నారు. మండలంలో సోమవారం పాంచాలి గ్రామంలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకపంట విధానంతో నిస్సారమవుతున్న భూములను సారవంతం చేయాలంటే నవధాన్యాలు సాగు చేసి కలియదున్నడం ఒక్కటే మార్గమని ఆయన అన్నారు. భూమిలో సేంద్రియ కార్బన్ లేకపోతే పంటల దిగుబడి గణనీయంగా తగ్గి నేలలు నిస్సారమై ఎడారులుగా మారే ప్రమాదం ఉందని, కాబట్టి తొలకరి వర్షాలకు 15 నుండి 20 రకాల విత్తనాలను కలిపి 15 కేజీలు ఒక ఎకరానికి చల్లుకుని 40 రోజులలో కలియదునుకోవాలని సూచించారు. ఈ విధంగా నవధాన్యాలు సాగు చేస్తే రసాయన ఎరువుల మీద ఆధారపడడం పూర్తిగా తగ్గుతుందని రైతులకు తెలిపారు.

మానవుల ఆరోగ్యానికి చిరుధాన్యాలు సాగు ఎంతో అవసరమని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 సందర్భంగా రైతులు సాంప్రదాయ వరి సాగును తగ్గించుకుని చిరుధాన్యాల పంటల అదిక విస్తీర్ణంలోసాగు చేసుకోవాలని రైతులకు ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం వరి పంట లాగే చిరుధాన్యాలకు సరైన మద్దతు ధరను నిర్ణయించి పండించిన చిరుధాన్యాలను పూర్తిగా కొనుగోలు చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. దీనివలన రైతులకు ఖర్చు తగ్గి అధిక ఆదాయం రావడమే కాకుండా నీటి వినియోగం కూడా పూర్తిగా తగ్గుతుందని ఒక ఎకరా వరి పంటకు కావలసిన నీటితో మూడు ఎకరాల చిరుధాన్యాలను పండించవచ్చని అంతేకాకుండా చిరుధాన్యాల కాలవ్యవధి తక్కువగా ఉండడం వల్ల ఒక సంవత్సరంలో మూడు పంటలు పండించే పంటల సరళికి అనువైనదని తెలిపారు . చిరుధాన్యాలు అత్యంత పోషక విలువలతో కూడుకున్నవని వీటిని తినడం వలన కార్బోహైడ్రేట్లతో పాటుగా పీచు పదార్థం మరియు ప్రోటీన్లు శరీరానికి అందడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి మనుషులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ, బాలకృష్ణ ఐసిఆర్‌పి రమణ, వీఏఏ శ్రీను ఆధ్వర్యంలో నవధాన్యాలు చిరుధాన్యాల ఆవశ్యకతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## పశ్చిమ నియోజకవర్గంలో జోరుగా సాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం, మార్చి 6 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మద్దతుగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌బాబు ప్రచారం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం 59వ వార్డు ఎక్స్ సర్వీస్ మెన్‌కాలనీలో 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్ సూచన మేరకు వార్డు పార్టీ ఇన్‌చార్జి రేవల్ల సత్యనారాయణతో కలిసి నిర్వహించారు. మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి రేవల్ల సత్యనారాయణ 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, 89వ వార్డు నాయకులు ఐతుమ్‌శెట్టి గోపి నియోజకవర్గం సోషల్ మీడియా కోకన్వీనర్ టి సంపత్ సచివాలయ కన్వీనర్లు ఖాన్ గాలి, సన్యాసిరావు, అమరావతి, అప్పలరాజు, రాజు భూపతి, గిరి ఎడ్ల సత్యనారాయణ బుల్లబ్బాయి, ఖాలీషా, ఉప్పిలి లక్ష్మి, వెంకటలక్ష్మీ, కుంచారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ

### వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం



విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ 2023 రాష్ట్ర డైరీని సోమవారం రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి గుడివాడ అమర్నాధ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సీతమ్మధారలోని ఒక ప్రైవేట్ భవన్‌లో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో మంత్రి తన చేతుల మీదుగా ఈ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల ప్రభుత్వం పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ప్రపంచ పెట్టుబడులు సదస్సును విజయవంతం చేసిన జర్నలిస్టులకు మంత్రి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులు సంక్షేమానికి ఫెడరేషన్ అందిస్తున్న సేవలను మంత్రి కొనియాడారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారంలో తమ యూనియన్ ముందు వరుసలో ఉందన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ కార్యవర్గం సభ్యులు నిరంతరం సభ్యుల సమస్యల పరిష్కారానికి పోరాటం సాగిస్తుందన్నారు. మంత్రితో పాటు వైసీపీ నేతలు కె కె రాజు, రవిరెడ్డి, సతీష్‌వర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి నారాయణ అధ్యక్షత వహించగా కార్యదర్శి అనురాధ, బ్రాడ్ కాస్ట్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, రామకృష్ణ, డి రవికుమార్, జీ శ్రీనివాసరావు, కోశాధికారి సీతారామ మూర్తి సాంబశివరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ సామగ్రి పంపిణీ

ఆరిలోవ, మార్చి 6, ప్రభాతవార్త



మహిళా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక 10వ వార్డు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏరియా 9 లేడిస్ సర్కిల్, ఇండియా వారు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సామాగ్రిని పంపిణీ చేసే కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.కె.డి భవాని ముఖ్యఅతిధిగా హాజరై ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు వాలీబాల్, ఫుట్బాల్, బాస్కెట్‌బాల్, పటిల్ టెన్నికాయిట్ స్కిప్పింగ్ రోప్స్ మొదలగు స్పోర్ట్స్ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్వేత జోషి, శుభ, హైమ, ఆస్తాబజార్ చైర్‌పర్సన్, నిషా, కుష్బు, భావన, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



ఆరిలోవ, మార్చి 6, ప్రభాతవార్త

విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం అన్నారు. ఈమేరకు సోమవారం రూరల ఎంఆర్‌ఓ కార్యాలయం పక్కన గల బాలికల సంరక్షణ కేంద్రాన్ని జిల్లా బాలల సంక్షేమ సమితి ప్రతినిదులతో కలిసి సందర్శించి వారికి అందుతున్న సేవలు మరియు మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే బాలికలు చదువు ఆరోగ్య విషయంలో సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాలకు వెళ్ళి రావడానికి ప్రత్యేక రవాణా సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలుకు, దురలవాట్లుకు, మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలుకు దూరంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షోమ సమితి చైర్మన్ ఎం.ఆర్.ఎల్, రాధ, సభ్యులు సూర్యనారాయణ, లక్ష్మి, రజని, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ సంఘం నేవల్ డాక్‌యార్డ్ అండ్ ఎస్‌బిసి నూతన కార్యవర్గం



జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

నేవల్ డాక్‌యార్డ్, ఎస్‌బిసి ఎంప్లాయిస్ వెలమ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం మాధవధారలో జరిగింది. ఈ సమావేశంలో నూతన కార వ్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా గౌరవాధ్యక్షుడిగా ఎస్.వి.రమణ, అద్యక్షుడు ఆర్‌పి నాయుడు, కార్యదర్శివై.రామునాయుడు, కోశాధికారి ఎల్ దేముడునాయుడు, వైస్ ప్రెసిడెంట్లుగా 1.ఆర్.శంకరరావు, 2,ఆర్.వెంకటరావు, జాయింట్ సెక్రటరీలుగా 1.కె.శ్రీనివాసరావు, 2.అల్లూ కిరణ్‌కుమార్,3 సిహెచ్.జనార్ధనరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా 1.జి.వెంకటరమణ, 2.రెడ్డి శ్రీనివాస్,3.ఆర్.లోవరాజు, అసిస్టెంట్ సెక్రటరీలుగా 1.పి.రామునాయుడు, 2.బి.వరహాలబాబు, 3.సబ్బవరపు సతీష్, 4.ఎం.రామారావు ఎన్నికయ్యారు. ఈ సర్వసభ్య సమావేశానికి మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, వైఎస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్ బొడ్డు నరసింహాపాత్రుడు, కార్పొరేటర్ ముర్రువాణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొణతాల శ్రీనివాస్‌ను గెలిపించాలని అభ్యర్థన

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిల్చిన కొణతాల శ్రీనివాస్ తన ప్రచారాని ్న ఉదృతం చేసారు. ప్రచారంలో భాగంగా సోమవారం అనకాపల్లి, చోడవరం కోర్టులో పలువురు న్యాయవాదులను మర్యాదపూర్వకంగా కలిసి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ తనను బలపరిచిందని, న్యాయవాదిగా, విద్యావేత్తగా తాను చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరిస్తు తనను గెలిపించాలని కొణతాల శ్రీనివాస్ అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. స్పందించిన న్యాయవాదులు, బార్ అసోసియేషన్ నాయులు కొణతాల శ్రీనివాస్‌కు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లూ పంజా !

### దేశవ్యాప్తంగా పెరుగుతున్న బాధితులు -హైదరాబాద్‌లోనూ భారీగా రోగులు -ప్రతి నలుగురిలో ఒకరికి లక్షణాలు

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



దేశవాప్తంగా పెరుగుతున్న ఫ్లూ జర్వం, హైదరాబాద్‌లోనూ భారీగా రోగులు పెరిగిపోతున్నారు. ప్రతి నలుగురిలో ఒకరికి లక్షణాలు నిరంతరం దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. హెచ్3 ఎన్ 2, వైరస్ కారణమని గుర్తింపు చేతులు కడగండి, మాస్క్‌లు ధరించండి అని సూచనలు, కరచాలనాలు ఆలింగనాలు ఆపివేయండి అని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఓ పట్టాన తగ్గని జ్వరం, అదే పనిగా దగ్గు, తోడుగా శ్వాసకోశ సమస్యలు కోలుకునేందుకు సాధారణం కంటే అధిక సమయం పడుతోంది. దేశవ్యాప్తంగా ఇన్‌ఫ్లుయోంజా పంజా విసురుతోంది. అధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. కోవిడ్ వైరస్‌తో సుదీర్ఘ పోరాటం జరిపి ఇప్పుడిప్పుడే ఊపిర పీల్చుకుంటుండగా... దాదాపు అదే లక్షణాలతో మరోసారి ఇబ్బంది ఎదురవుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజా కేసులకు చాలావరకు ఇన్‌ఫ్లుయోంజా-ఏ ఉపరకం హెచ్3 ఎన్ 2 వైరస్ కారణమని గుర్తించినట్టు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) తెలిపింది. ఇతర ఉపరకాలతో పోలిస్తే ఈ వైరస్ ప్రభావం ఎక్కువని దీంతో పోలిస్తే ఈ వైరస్ ప్రభావం ఎక్కువని దీంతో ఆసుపత్రులల్లో చేరికలు పెరుగుతున్నాయని పేర్కొంది. రెండు మూడు నెలలుగా హెచ్ 3 ఎన్ 2 దేశమంతటా విస్తృతంగా వ్యాప్తం చెందుతుందని తెలిపారు.

## క్యాంపస్ సెలక్షన్స్‌లో అవంతి ఫార్మశీ విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా మార్చి 1న క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 22మంది అవంతీ ఫార్మశీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్ బి వి రాజు తెలిపారు. బుధవారం అవంతి ఫార్మశీ కళాశాలలో మెడిసిన్స్ టీపీప ఇండియా సంస్థ క్యాంపస్ ఇంటర్యూలు నిర్వహించగా మొత్తం 60మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వీరిలో 22మందిని కంపెనీ ఎంపిక చేసినట్టు సమాచారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందించారు. డైరెక్టర్ ఏ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్, వి ఉమాశంకర్, ఏ ఓ ఎమ్ సంతోష్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## గీతంలో జాతీయ భద్రతా దినోత్సవం

రుషికొండ, మార్చి 6, ప్రభాతవార్త




పని చేసే ప్రదేశంలో భద్రతను పెంపొందించడానికి ఉద్యోగస్తులు తమ జీవన విధానంలో భద్రత ఆరోగ్య రక్షణ ఒక భాగంగా మలచుకునేలా అవగాహన కలిగించడానికి జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా గీతం డీమ్డ విశ్వవిద్యాలయంలో సోమవారం భద్రత దినోత్స వాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని గీతం కేంపస్ లైఫ్ ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంబించారు. బహుళ అంతస్తులు, టెక్నాలజీ విభాగాలు విద్యుత్ సరూ బ్యుట్‌ల విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచంచార. ఈ సందర్భంగా గీతం సేఫ్టి విభాగం అధికారి కె పి చక్రధర్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై నమూనా ప్రదర్శన చేశారు. ప్రమాదాల నివారణకు అంకిత భావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్, గీతం సెక్యూరిటి డైరెక్టర్ రమణకుమార్, గీతం సెక్యూరిటీ విభాగం అధిపతి రామాంజనేయులు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ భద్రత వారోత్స వాలలో భాగంగా ఈనెల 9వ తేదీన రహదారి భద్రత పై ర్యాలీని 10వ తేదీన ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రధమ చికిత్స పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## మెడెటెక్ జోన్ బృందం గీతం సందర్శన




రుషికొండ, మార్చి 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ (ఎపి మెడ్‌టెక్) అధికారుల బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సోమవారం సందర్శించింది. మెడ్‌టెక్ జోన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్స్ ఫర్ ఎడిటీవ్ మేన్‌ఫ్యాక్చరింగ్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి సంతోష్‌కుమార్, మానవ వనరుల విభాగం అధిపతి ఈ గీతా వరలక్ష్మీ ఐటి విభాగం అధిపతి ఛేతన్‌పాయ్ గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ సందర్శన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇన్నోవేషన్ హబ్ కలిగిన ఎపి మెడ్‌టెక్ జోన్‌లో నూతన ఆవిష్కరణలకు గల అవకాశాలను వారు వివరించారు. అధ్యాపకులకు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లతో పాటు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను తెలియజేశారు. ఐటి రంగంలో సహితం నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు అవసరం ఉందన్నారు. ఆధునిక వైద్య పరికరాలు తయారీలో 8రకాల టెక్నాలజీలను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు భిన్నంగా ఆలోచించడం ద్వారా కొత్త మార్గాలను అన్వేషించి వచ్చునని అలాంటి వారికి తాము మార్గదర్శకం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిసిజిసి డైరెక్టర్ వంశీకిరణ్ మాట్లాడుతూ ఇటీవలె ఎపి మెడ్‌టెక్ జోన్‌తో గీతం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని తెలిపారు. కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ డైరెక్టర్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## 8న సినీ నేపథ్య గాయనీమణులు పి.సుశీల, ఉషా ఉత్తప్‌లకు అవార్డుల ప్రదానం



జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

8న యాక్మి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ప్రముఖ గాయనీ, లు పి.సుశీల, ఉషా ఉత్తప్‌లకు 'ఔట్‌స్టాండింగ్ మోస్ట్ ఇన్‌స్పైరింగ్ వుమన్-2023 అవార్డులతో గౌరవ పురస్కారాలను అందజేయనున్నట్టు యాక్మీ సంస్థ వ్యవస్థాపకుడు ప్రతాప్‌కుమార్ తెలిపారు. 8వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి సుమారు మూడున్నర గంటల పాటు, ప్రముఖ గాయకులు డాక్టర్ లతామంగేష్కర్, వాణిజయరాం, సుశీలమ్మగార్ల గాత్రంతలో జాలువారిని పాటలతో సినీ సంగీత విభావరిని నిర్వహిస్తామని తెలిపారు. జాన్ మ్యూజిక్ అకాడమి సారధ్యంలో ప్రముఖ గాయకులు రాము (చెన్నై), గుల్‌సక్సేన (ముంబై), నాదప్రియా, (ఈటివి స్వరాభిషేకం,హైదరాబాద్) పాల్గొని విశాఖ నగర సంగీత అభిమానులను అలరించనున్నారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్రరావు,హెచ్‌ఎస్‌ఎల్ సిఎండి హేమంత్‌కత్రి,అనకపాల్లి డైట్ ఇంజనీరింగ్‌కాలెజి అధినేత దాడిరత్నాకర్,గైల్‌ఇండియా సిజిఎం యల్‌ఎస్‌రావు, ఆకుల చంద్రశేఖర్, వభవ్ మల్లికా, లీడర్ పత్రికా సంపాదకుడు వి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## రైల్వే శ్రామిక్ యూనియన్ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు ఇవ్వాలని వినతి

జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటవేసి గెలిపించాల్సిందిగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే యూనియన్ నాయకులను కోరామని ఆంధ్రపదేశ్ కలింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా.సనపల రవీంద్రభరత్ తెలిపారు. సోమవారం శ్రామిక్ యూనియన్ డివిజన్ ఆఫీసులో జోనల్‌ప్రెసిడెంట్ ఆర్‌వీఎస్‌ఎస్‌రావు, డివిజనల్ కోఆర్డినేటర్ పివిజె రాజు, డిప్యూటీ డివిజనల్ కో ఆర్డినేటర్ పి.రామ్మోహన్‌రావు ఇతర కార్మిక నాయకులను వారి కార్యాలయంలో కలిసి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీతరుపున పోటీ చేస్తున్న సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా సనపల రవీంద్రభరత్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రామిక యూనియన్ నాయకులంతా మద్దతు తెలిపేందుకు అంగీకరించారని సనపల రవీంద్రభరత్ తెలిపారు.

## శ్రీపవన్ ఆక్వాటెక్ అధినేత గోగుల రామారావు జన్మదిన వేడుకలు

5వ పేజీ తరువాయి



వేచలపు దొరబాబు, డాక్టర్ షేక్ హాజి మస్తాన్, బిక్కిన శ్రీనివాస్, కాకాని ప్రదీప్‌నాయుడు బాబు, సూర్య నారాయణ, శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మింది వాస్తవ్యులు సలీం, సింహాద్రి ప్రసాద్ సిఎం రమణ, రమేష్ తదితరులు పాల్గొని గోగుల రామారావును బొకేలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు.







## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీని గెలిపించండి

### వైసీపీ సీనియర్ నాయకులు డా. ఎస్.ఎ.రెహ్మాన్

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



ఈనెల 13వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజక వర్గం ఎన్నికల్లో వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని మరింతగా పటిష్టం చేసినట్లువుతుందని వుడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ ఎస్ఎ రెహ్మాన్ పిలుపునిచ్చారు. సోమవారం వీజేఎఫ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు మునుపెన్నడు ఏ ముఖ్యమంత్రి అమలుచేయలేదని తెలిపారు. భూముల కుంభకోణానికి సంబంధించి బీచ్ రోడ్డులో కొండలన్నింటినీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలోనే ధారాదత్తం చేశారని చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని పూర్తిగా బ్రస్టు పట్టించారని విమర్శించారు. ఎన్టీఆర్ నుంచి అధికారం లాక్కున చంద్రబాబు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది, అధికారులు ఎంతగా ఒత్తిడికి లోనయ్యారో అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమాన్ని ఆయన ఏనాడు ఆలోచించలేదని తన సొంత ప్రయోజనం చూసుకొన్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ బలపరచాలని పిలుపునిచ్చారు. కరోనా సమయంలో జగన్మోహన్‌రెడ్డి పాలన అందరి చేత శభాష్ అనిపించిందని తెలిపారు. రాష్ట్ర బాగోగులు ఉత్తరాంధ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో ముస్లిం సోదరులు గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు సాధిక్, కోఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, వక్ఫ్ డైరెక్టర్ శబ్నం అఫ్రోజ్ లతీఫ్, షేక్ బాబ్జి, రహంతుల్లా బేగ్, ఏఆర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులను మోసం చేస్తున్న జగన్‌రెడ్డి



జగదాంబ, మార్చి 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రైస్తవుల మనోభావాలు దెబ్బ తీస్తున్నట్టు వ్యవహారించడంతో పాటు పథకాలను నీరుగార్చారని అందులో భాగంగా గత ప్రభుత్వం చేపట్టిన పథకాలను మైనార్టీ విదేశీవిద్యా క్రిస్టియన్ మైనార్టీ ఉపాధి కోసం సబ్సిడీల రూపంలో అనేక నిరుపేదలకు సహాయం చేసే విధంగాను, ప్రతి ఏడాది క్రిస్మస్‌కానుకగా ఇచ్చే క్రిస్మస్ తోఫా, క్రిస్టియన్ మైనార్టీ పెళ్ళికానుక వీటిలో ఏఒక్కటైనా ఆచరణలో పెట్టకపోగా, చర్చిలు నిర్మాణంకోసం, నియోజకవర్గానికి కోటి రూపాయలు అని చెప్పి క్రైసత్వ సంఘాలను మోసం చేస్తు పాస్టర్లకు జీవనభతి అని చెప్పి అనేక షరతులతో మోసం చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఉత్తరాంధ్రకు ఏ అభివృద్ధిచేయకపోగా సిబిసిఎన్‌సి భూములు దోచుకుంటు, ఇటీవలు ఆర్‌సిఎం సంస్థలకు సంబంధించినస్కూళ్ళు కాలేజీల స్థలాలను కాజేస్తు క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసేటట్టుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి బుద్ది వచ్చేవిధంగా టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును బలపరచి గెలిపించడానికి నిర్ణయం తీసుకున్నామని ఉరుకూటి దేవిడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ జిల్లా వైస్‌ప్రెసిడెంట్ రవిబాబు, నార్త్ అధ్యక్షులు జివి ఆంటోనీ, ఈస్ట్ అధ్యక్షులు సాల్మన్‌రాజు, ఎస్‌కోట అధ్యక్షలు ఫ్రాన్స్‌జోసఫ్, భీమిలి అధ్యక్షులు ప్రభాకర్, వెస్ట్ అధ్యక్షులు శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డస్సాల్ట్ సిస్టమ్స్ 3డీ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్‌ను ఐఆర్ఎస్ ఎంపిక

విశాఖపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

డస్సాల్ట్ సిస్టమ్స్ తమ 3డీ ఎక్స్‌పిరియన్స్ ఫ్లాట్‌ఫామ్‌ను ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ ఎంచుకున్నట్లు వెల్లడించింది. తద్వారా ఐఆర్ఎస్ అత్యంత క్లిష్టమైన మెరైన్, ఆఫ్‌షోర్ ప్రాజెక్టుల సామర్థ్యం పనితీరు మెరుగుపరుచుకోగలదని ఈఆర్ఎస్ అధినేత అరుణ్‌శర్మ వెల్లడించార ఈ ఫ్లాట్‌ఫామ్ అంతర్జాతీయ షిప్ క్లాసిఫికేషన్ సొసైటీ ఐఆర్ఎస్ సముద్రయాన పరిశ్రమకు సాంకేతిక తనిఖీ సేవలు సర్టిఫికేషన్‌ను అందించడంతో పాటుగా డాటా ఆధారిత నిర్ణయాలను అమలుచేయడం కాన్సెప్ట్ డిజైన్ ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ ్స నిర్వహణ ప్రక్రియలను అమలు చేయడానికి అనుమతిస్తుంది. ఇది గణనీయంగా తమ కార్యకలాపాల నిర్వమణ మెరుగుపరచడంతో పాటుగా ఓడ జీవిత కాలం పెంచడం మెరుగైన వ్యయం, సమయ నిర్వహణ, షిప్పింగ్ పరిశ్రమలో భద్రతను పెంచడం సాధ్యం చేస్తుందన్నారు.

**పబ్లిక్ నోటీసు**

**పర్యావరణ అనుమతులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, తర్లువాడ గ్రామంలోని సర్వే నెం.211లోని గ్రావెల్ మరియు బిల్డింగ్ స్టోన్ క్వారీకి పర్యావరణ అనుమతులు ఆర్డర్ నెం. EC23B001AP138986 తేదీ. 02.03.2023న మంజూరు చేసినారు. సదరు ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కాపీ ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ environmentclearance.nic.inలో అందుబాటులో ఉంది.

**పబ్లిక్ నోటీసు**

**పర్యావరణ అనుమతులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, తర్లువాడ గ్రామంలోని సర్వే నెం.212లోని గ్రావెల్ మరియు బిల్డింగ్ స్టోన్ క్వారీకి పర్యావరణ అనుమతులు ఆర్డర్ నెం. EC23B001AP187954 తేదీ. 02.03.2023న మంజూరు చేసినారు. సదరు ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కాపీ ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ environmentclearance.nic.inలో అందుబాటులో ఉంది.

## 10న చింతపల్లిలో ధర్నా
### గిరిజన సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి అప్పలనరసయ్య

చింతపల్లి మార్చి 6 ప్రభాతవార్త



హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు వ్యతిరేకంగా ఈ నెల 10న చింతపల్లిలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు గిరిజన సంఘం ఆల్ ఇండియా జాతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి అప్పల నరసయ్య చెప్పారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణాలు అల్లూరి జిల్లాలోని చింతపల్లి, అనంతగిరి ప్రాంతాల్లో నాలుగు ప్రాజెక్టులను నిర్మించ తలపెట్టడం జరిగిందని ఈ నాలుగు యూనిట్లకు సంబంధించి ఎనిమిది ఎగువ దిగువ డ్యాముల నిర్మించి సుమారు 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేసేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో ఏపీ ప్రభుత్వం ప్రపంచ పెట్టుబడిదారులను ఆంధ్రరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఇప్పటికే హైడ్రోపవర్ ప్రాజెక్టును రద్దు చేయాలని అల్లూరి జిల్లా గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిగా అటవీ సంపదను తీసుకుని వెళ్లి ఆదాని కంపెనీకి అప్పగించేందుకు పెద్ద ఎత్తున కుట్ర చేస్తుందని ఆరోపించారు. గిరిజనుల మనోభావాల్ని గౌరవిస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి జీవో నెంబర్ 91ని రద్దు చేస్తున్న అని చెప్పి ఈనాడు అదే ప్రాంతంలో గిరిజనులు హైడ్రోవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డికి కనబడటం లేదని విమర్శించారు. ఈ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సంబంధించి నిర్మాణం చేపట్టడం చట్ట రీత్యా నేరమని అన్నారు పీసా కమిటీ, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఆమోదం గాని ఎజెండా గాని లేదన్నారు. అలాగే క్షేత్రస్థాయి ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా ప్రభుత్వం సహజ సంపదను అమ్మేస్తామన్న పద్ధతిలో ప్రభుత్వ వైఖరి ఉందన్నారు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి 18 వేల కోట్లు ఇటీవల బడ్జెట్లో కేటాయించడం జరిగిందన్నారు ఇప్పటికే గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలు ఇస్తామని అంటున్నప్పటికీ గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికి ఉద్యోగాలు లేవన్నారు సుప్రీంకోర్టు గత 2020లో జీవో నెంబర్ 3ని రద్దు చేసిందని దీనికోసం పెద్దఎత్తున పోరాటాలు చేసినప్పటికీ ఏ విధమైన చర్యలు చేపట్టలేదు అన్నారు. గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో గిరిజన సంక్షేమ శాఖలో కనీసం ఒక్క ఉద్యోగం గాని ప్రమోషన్ గాని ఇవ్వలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గుర్తించాలని లేకుంటే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని అప్పల నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ పాల్గొన్నారు.

## అడవి మార్గంలో బిడ్డకు జన్మనిచ్చిన గర్భిణి

చింతపల్లి మార్చి 6 ప్రభాతవార్త



నిండు గర్భిణి అడవి మార్గంలో ప్రసవించిన హృదయ విదారక ఘటన మండలంలోని అంజలి శనివారం పంచాయితీ పరిధిలోని పాలమామిడి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ పాలమామిడి గ్రామానికి చెందిన సిందేరి దేవి గర్భిణీ నెలలు నిండి పురిటి నొప్పులు మొదలయ్యాయి. అయితే ఆ గ్రామానికి రహదారి సౌకర్యం లేక గ్రామస్తుల సహకారంతో ఆమెను కాలినడకన ప్రభుత్వ ఆసుపత్రి తరలించేందుకు తరలిస్తుండగా అడవిలో మార్గమధ్యన శిశువుకు జన్మనిచ్చింది. ఆప్రాంతం నుంచి గ్రామస్తులు తల్లి, శిశువును హుటాహుటిన తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారుమూల గ్రామాలకు రహదారి రవాణా కల్పించడమే లక్ష్యమని చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వాలు ఈ హృదయ విదారక ఘటనతో రహదారులు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత గిరివాసులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవం

భీమునిపట్నం, మార్చి 6 ప్రభాతవార్త



శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సుప్రభాత సేవ, ప్రభాత హోమం, నిత్య ఆరాధన సౌభాగ్యం కొరకే అష్టలక్ష్మి సామూహిక కుంకుమార్చన, శ్రీ రామచంద్ర విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట సంకల్పం కుంభ ప్రొక్షణ అనంతరం సీతారామ చంద్రమూర్తికి కళ్యాణ కార్యక్రమం ముఖ్యదాతలు కోట మల్లికార్జున రావు, పద్మారాణి దంపతులు, సంకురుభక్త సూరిబాబు, కృష్ణవేణి దంపతులు భీమిలి వాస్తవ్యులచే సాయంత్రం పండిత సదస్యం, తులాభారం, మధ్యాహ్నం మహా నారాయణ సేవ జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి డి.ఎస్. ఎస్.ఆర్.చంద్ర మూర్తి, కోశాధికారి ముమ్మిడిశెట్టి సత్యానందం, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఆదిమూలం నాగరాజు, కె.ముత్యాల రావు, గాడు సన్యాసి నాయుడు, గాడు ఆనంద్, మొకర శంకర్, రేలంగి అప్పల నరసయ్య, బొండా బాలాజీ, జి.సన్యాసిరావు, మార్గాన్ కుమార్, సంకురు బోతు కొండబాబు తదితరు పాల్గొన్నారు. అనంతరం కోట మల్లికార్జునరావు దంపతులను కమిటీ సభ్యులు సన్మానించారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ


ఆనందపురం, మార్చి, 6, ప్రభాతవార్త



ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామంలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, భీమిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు బుద్ద వెంకన్న, రావి వెంకటేశ్వరరావు సోమవారం భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం వెల్లంకి పంచాయితీ ఎంపీటీసీ పరిధిలో అప్పలనాయుడు అధ్యక్షతన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు బుద్ద వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉద్యోగులను కలిసి వారి మొదటి ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు ఒకటో నెంబర్ వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందించి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బుద్దపు శ్రీనివాసరావు, వెల్లంకి పార్టీ ప్రెసిడెంట్ సాది ముత్యాల రెడ్డి, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మీసాల సత్యనారాయణ, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నా రాజు, మాజీ ఎంపీటీసీ లోడగల వెంకటరమణ, ఆనందపురం మజ్జి రాజు, ఎల్చి పాలెం వైస్ ప్రెసిడెంట్ లోడగల శ్రీను, తాటిచెట్ల దొరబాబు, చిల్లరాపు రామిశెట్టి శ్రీనివాసరావు, పైల రమేష్, కొర్రాయి సాయి తదితర నాయకులు అందరూ పాల్గొన్నారు.

## సాయి గణపతి ప్రాంగణ నియమకాల్లో 108 మంది ఎంపిక

ఆనందపురం మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని గిడిజాల సాయి గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియమకాలలో 108 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ మహేశ్వర రావు తెలిపారు. బెంగళూరుకి చెందిన సీటీ ట్రస్ కంపెనీ హెచ్ఆర్ విభాగం నిర్వహించిన ఈ క్యాంపస్ నియామకాలలో డిప్లమా, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ రౌండ్లలో నిర్వహించిన పరీక్షలలో అంతిమంగా 108 మంది అర్హత సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ మహేశ్వర రావు నియామక పత్రాలు అందజేసి విద్యార్థులను అభినందించారు.

## జీవీఎంసీ 1వ వార్డులో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
### పాల్గొన్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ, ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల భీమిలి నియోజకవర్గం పరిశీలకులు మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు

భీమునిపట్నం, మార్చి, 6, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ 1వ వార్డులో క్లస్టర్ ఇన్‌చార్జ్ పిట్ట సూరి బాబు అధ్యక్షతన భీమిలి నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ భీమిలి నియోజకవర్గం పర్యవేక్షకులు రావి వెంకటేశ్వరరావు ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటర్లను వారి ఇంటికి వెళ్లి వారి మొదటి ప్రాధాన్యత ఓటు తెలుగుదేశం పార్టీ నియమించిన అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావుకి ఒకటో నెంబర్ మీద వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచార నిర్వహించి కరపత్రాలను అందించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రావి వెంకటేశ్వరరావు చిలక నర్సింగరావు జగ్గారావు గణేష్ రెడ్డి సర్పంచులు నరవరామారావు తాటిపూడి అప్పలరాజు గొల్లివల్లి ఎంపీటీసీ దొంతల కనకరాజు లోడగల వెంకటరావు ఎర్ర బంగారునాయుడు (బన్నీ) తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఆరోగ్య శిబిరం

ఆనందపురం మార్చి 6 ప్రభాతవార్త



సీఐఐ యంగ్ ఇండియన్స్ విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో ఆనందపురంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలికల మాధ్యమిక పాఠశాల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కెజిబివి)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. నోటి, వ్యక్తిగత, బహిష్టు పరిశుభ్రత, పిల్లల లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. చాప్టర్ చైర్ దివ్య జమ్ముల, కో–చైర్, రూరల్ ఇనిషి యేటివ్స్ డా.కోపాల్ అగర్వాల్, చాప్టర్ చైర్ జగపతిరాయ్ కొడాలి, చాప్టర్ కో–చైర్ హర్షనందన్, ఇతర యంగ్ ఇండియా వైజాగ్ సభ్యులు పాల్గొన్నారు. హార్మోనీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎస్ఆర్ యాక్టివిటీ కింద ఈ శిబిరాన్ని నిర్వహించారు. సీనియర్ గైనకాలజిస్టులు, డెర్మటాలజిస్టులు, దంతవైద్యులు పాల్గొని నూటయాభై మంది బాలికలకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా రూరల్ చైర్ దివ్య జమ్ముల మాట్లాడుతూ సమిష్టి చైతన్యంతోనే సమాజ మార్పు సాధ్యమవుతుందన్నారు. గ్రామీణ బాలికలకు ఆరోగ్య సంరక్షణ అందించడమే తమ ధ్యేయమని చెప్పారు.

## ఎగువపేటలో సీతంరాజు సుధాకర్ ప్రచారం

భీమునిపట్నం, మార్చి 6, ప్రభాతవార్త



జీవీఎంసీ 3వ వార్డు ఎగువపేట పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఇంటింటికి తిరిగి పట్టభద్రులను కలిసి సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేయమని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, నూకాలమ్మవారి ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్ష్మణరావు, కంటుభుక్త ముత్యాలరావు, వాసుపల్లి ఎల్లాజీరావు, కొండ్రు రామసూరప్పుడు, అనపర్తి సూర్య ప్రకాష్, బోని సంజీవ రావు, డింగి దుర్గారెడ్డి, చెల్లూరి గౌరినాయుడు, ఆర్.ప్రభాకర్ నాయుడు, ముక్కి కృష్ణ, వాడు మొదల జగ్గారావు, ప్రగడ చంటి, పాసి మధు, అల్లిపిల్లి అశోక్, మేరుగు హరీష్, అల్లిపిల్లి అనిల్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెహందీ పోటీలు

అరకులోయ, మార్చి 6 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెహందీ పోటీలు, రంగోలి పోటీలను వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ కె.పద్మలత ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న విదార్థులను అభినందించారు. ఐక్యూఏసి కో–ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అకడమిక్ కో–ఆర్డినేటర్ పి. నాగబాబు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. వుమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ సభ్యులు జి.సుజాత, పి.సుందరిరాణి, వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, పి.విజయలక్ష్మి, జి.సంధ్య, ఎస్.అన్నపూర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్టివలస జ్యూట్ కార్మికుల సమస్యలపై వినతి

భీమునిపట్నం, మార్చి 6, ప్రభాతవార్త

విశాఖపట్నం జేసీఎల్ రామారావుకి చిట్టివలస జ్యూట్ కార్మికుల సమస్యలపై సోమవారం వినతిపత్రం అందజేశారు. చిట్టివలస జూట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, సిజెఎమ్ యాజమాన్యం వారు ఆఖరి కార్మికుల వరకు చెల్లించవలసిందేనని చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం 28 ఫిబ్రవరి లోగా కార్మికుల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని చెప్పి చెల్లించక పోవడం అన్యాయమని యాజమాన్యం వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, చొరవతో జ్యూట్ యాజమాన్యం వారి నుండి సుమారుగా రూ.32 కోట్లను చెల్లించారు. ఇంకా కొద్దిమంది కార్మికులకు పెండింగ్ బకాయిలను చెల్లించకుండా యాజమాన్యం వారు నాటకాలు ఆడుతున్నారని దీనికి యాజమాన్యం వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, జూట్ మిల్ యాజమాన్యం వారిని హెచ్చరిస్తున్నామన్నారు. జేసీఎల్ ఎం.రామారావు యాజమాన్యానికి నోటీసులు పంపిస్తామని తెలిపారు. జేసీఎల్‌ని చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు జె.వి.కైలాస్ రెడ్డి, ఎం.ఆదినారాయణ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, సిహెచ్. గణేష్ రెడ్డి, బోర రామారావు తదితరులు కలిశారు.

## పద్మనాభం కేజీబీవీని సందర్శించిన ఇస్రో శాస్త్రవేత్త

పద్మనాభం మార్చి 6 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను సోమవారం ఇస్రో శాస్త్రవేత్త ఎస్ రామచంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రామ చంద్రరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి జీవితంలో విశ్వాసం ఏకాగ్రత, నిబద్ధత అనేవి మూడు ముఖ్యమైనవని ప్రతి ఒక్కరి జీవితంలో ఈ మూడు విజయానికి దారి తీస్తాయని కష్టపడకుండా విజయానికి షార్ట్ కట్ లేదని విజయాన్ని పొందడానికి సమయాన్ని తెలివిగా వినియోగించుకోవాలని చెప్పారు. విద్యార్థులకు ఉపగ్రహ ప్రయోగం, దాని పనితీరు గురించి తెలియపరిచారు. ప్రతి ఒక్కరి జీవితంలో దూరదృష్టి అవసరమని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే సమయంలో ప్రస్తుత సంఘటనను వివరించాలని తెలియపరిచారు. ఏపీసి శ్రీనివాసరావు జిసిడిఓ డాక్టర్ కలిసా బేగం కేజీబీవీ ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలలో చెత్తను తొలగించిన పారిశుద్ధ్య కార్మికులు
### మండల కేంద్రాలలో శానిటైజేషన్ తప్పనిసరి, పరిశుభ్రత ఆరోగ్యానికి రక్షణ : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి మార్చి 6 ప్రభాతవార్త

వార్త ప్రభావం



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలలో చెత్త పేరుకుపోవడంతో వార్తాపత్రికలో నిన్నటి రోజున ప్రచురితమైన మురికివాడల్లా మండల కేంద్రాలు పేరుకుపోతున్న చెత్త పట్టించుకోని పంచాయితీ కార్యదర్శులు శీర్షికకు స్పందించిన అధికారులు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులచే డ్రైనేజీ కాలువలలో చెత్తను తొలగించారు. మండలంలో పరిశుభ్రత చాలా అవసరమని అపరిశుభ్రంగా ఉండడంవల్ల దోమల బెడద ఎక్కువయ్యి అనారోగ్యాల బారిన పడడానికి అవకాశం ఉంటుందని మండల కేంద్రంలో ఎక్కడ అపరిశుభ్రతకు అవకాశం లేకుండా ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేయించి శుభ్రం చేయించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.

## బోధనా వ్యూహాలతో పక్కాగా బోధించాలి
### మండల విద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



తరగతి గదిలో పాఠ్యాంశానికి అనుగుణంగా తగిన వ్యూహాలతో చక్కగా బోధించాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్ అన్నారు. సోమవారం నక్కపల్లి హైస్కూల్‌లో జరిగిన తెలుగు అభ్యసనాభివృద్ధి శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. పిల్లలలో కనీస సామర్థ్యాలు చదవడం, వ్రాయడంపై దృష్టి సారించాలన్నారు. హెచ్.ఎమ్ రాణీలలిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ తరగతులలో రిసోర్స్ పర్సన్ కె.సత్తిబాబు లిప్‌పై అవగాహన కల్పించారు. సి.ఆర్.పి.అప్పారావు ఉపాధ్యాయులు టి.వి.రమణ, నక్కపల్లి పాయకరావుపేట మండలాల భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుధాకర్‌ని గెలిపిద్దాం...జగనన్నకి పేరు చేద్దాం : ఎమ్మెల్యే గొల్ల బాబురావు





నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైకాపా అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పోటీలో ఉన్న విద్యావంతుడు సీతంరాజు సుధాకర్‌ను గెలిపించే విషయంలో ప్రతి ఒక్కరు వైఎస్ఆర్ ప్రభుత్వానికి సహక రించాలని పాయకరావుపేట శాసనసభ్యులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు వివిధ చోట్ల ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించిన విన్నవించుకున్నారు. సోమ వారం మండలంలోని ఏపీ రెసిడెన్షియల్ వేంపాడు ఉన్నత పాఠశాల బాయ్స్ హైస్కూల్ తదితరచోట్ల పర్యటించి ఎన్నికల విషయంలో సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు అందజేస్తూ కోరారు. ఆయనతోపాటు సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితు రాలు జనపరెడ్డి శేషారత్నం మండల వైకాపా నాయకులు బొల్లం బాబ్జి, లొడగల చందర్రావు, యల మంచిలి తాతబాబు, సీరం నరసింహమూర్తి, సురకాసుల గోవిందు, రెడ్డి వరహాలు, పోతంశెట్టి రాజేష్, ముసలయ్య, చొప్ప శ్రీను, అమరపల్లి శ్రీహరి పెద్దలు ఉన్నారు.

## నక్కపల్లి ఆసుపత్రిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన..?





నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆస్పత్రిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో వుండగా, సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆస్పత్రిలో వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం జరిపారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ సహా ఆ సమయంలో ఆస్పత్రిలో వున్న సుమారు ఆరుగురు వైద్యాధికారులు, వైద్యసిబ్బందితో ఆస్పత్రి మీటింగ్ హాలులో ఎమ్మెల్యే బాబూరావు సమావేశ పరచి సమీక్ష జరపడం విశేషం. గత నెలలో ఆస్పత్రి సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే బాబూరావు వెళ్లినప్పుడు వైద్యాధికారులెవరూ లేకపోవడంతో ఆయన అసహనంతో వెనుదిరిగిన విషయం తెలిసిందే. దీంతో సోమవారం రోగులకు మధ్యాహ్న భోజనం పంపిణీని పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జనార్దన్ ఎమ్మెల్యేకు ఫోన్ చేశారు. దీంతో ఆయన ఆస్పత్రికి వచ్చి రోగులకు భోజనం పంపిణీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున ప్రజాప్రతినిధులు ఎటువంటి పంపిణీలు చేపట్టకూడదు. అటువంటిది రోగులకు భోజనాన్ని ఎమ్మెల్యేతో ప్రారంభించారు. ఆ తరువాత వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నేరుగా ఆస్పత్రిలో జరిగిన పలు అభివృద్ధి పనులు, కొన్ని ఖర్చులకు సంబంధిం చిన రిజిస్టర్ కూడా ఎమ్మెల్యే బాబూరావు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో సంతకాలు కూడా చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మానవీయత కనబర్చి, వారితో అభిమానంగా మాట్లాడాలని ఆయన సిబ్బందికి సూచించారు. త్వరలో ట్రామా సెంటర్ను కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బాబూరావు చెప్పినట్లు తెలిసింది.

## అసమ్మతిపై ఎమ్మెల్యేతో మాట్లాడుతా...
### వినకపోతే అధిష్టానానికి తెలియజేస్తా.... ఎన్నికల పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య సీతంరాజు సుధాకర్‌ను గెలిపిద్దాం... కష్టపడండి...





ఎస్.రాయవరం, మార్చి 6 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో కొంతమంది పార్టీ నాయకులకు ఎమ్మెల్యే మధ్య ఉన్న అసమ్మతిని సరిచేసుకునే విధంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో మాట్లాడుతానని అప్పటికి వినకపోతే రాష్ట్ర పార్టీ అధినాయకత్వానికి తెలియజేస్తానని మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య తెలిపారు. సోమవారం మండలంలోని పార్టీ కార్యకర్తలతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల పరిస్థితుల పైన ఓట్లు వేసే పట్టభద్రులను ఏ విధంగా కలవాలని విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబురావు పైన ఆయన పార్టీ కార్యకర్తలను నాయకులను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆ విషయంపై ఫిర్యాదు చేశారు. స్పందించి ఆయన అన్ని అధిష్టానం చూసుకుంటాదని సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందరూ కలిసికట్టుగా ఎన్నికల్లో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ మాట్లాడుతూ ఎస్.రాయవరం మండలంలో ఉన్న పట్టభద్రులను ప్రతి ఒక్కరిని కలిసి గెలిపించే విషయంలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు, ఎంపీపీ లోవ కుమారి, జడ్పిటిసి కాకర దేవి, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీను, సర్పంచులు, ఎంపిటిసిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిని గెలిపిద్దాం... సహకరించండి...

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిరావును గెలిపించే విషయంలో సహకరించాలని పట్టభద్రులను కలిసి విన్నవించారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వేంపాడు, రాజయ్యపేట గ్రామంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఐనంపూడి అప్పలరాజు, పల్ల రాంబాబు, నాగరాజు తదితరులు కలసి విజ్ఞప్తి చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటును చిరంజీవి రావుకు వేసి గెలిపించాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాల ముసాయిదా విడుదల

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని ఒక ఎంపీటీసీ రెండు వార్డు మెంబర్లకు సంబంధించిన పోలింగ్ బూతుల ముసాయిదాను ఆ పంచాయతీల్లో నోటీస్ బోర్డ్‌లో సోమవారం విడుదల చేశారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పి ఆర్ డి వెంకటనారాయణలు కలసి దేవవరం ఎంపీటీసీ. చిన్న దొడ్డుగల్లు ఒకటో వార్డు, రేబాకాలోని ఐదో వార్డుకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూతులు వివరాలను సచివాలయాల్లో ఉంచారు. అభ్యంతరాలు ఎవరైనా ఉంటే తెలియచేయాలని ఓ ప్రకటనలో తెలిపారు.



## చిరంజీవిరావు మద్దతుగా ప్రచారం

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా. వేపాడ చిరంజీవి రావు గెలిపించాలని కోరుతూ తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్క పల్లి మండలం గోడిచెర్ల గ్రామంలో ఎమ్మెల్సీ చిరంజీవి రావు మద్దతుగా సోమవారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకట రమణ పార్టీ నాయకులతో ప్రచారం నిర్వ హించారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు నల్ల దొరబాబు, బొట్ట రమణ, గొర్ల బాబ్జి, బొడ్డపు నూకరాజు, సోమిశెట్టి ఆనందరావులు ఉన్నారు.


## పద్మనాభం మండలం ప్రథమ మాజీ ఎంపీపీ అలమండ ఉమామహేశ్వరరావు మృతి

పద్మనాభం మార్చి 6 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం ప్రప్రద మాజీ ఎంపీపీ అలమండ ఉమామహేశ్వర రావు అనారోగ్యంతో గత కొంతకాలంగా కేజీహెచ్‌లో వైద్య చికిత్స పొంది సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఇతని స్వగ్రామం పద్మనాభం మండలం పెంట గ్రామపంచాయితీ అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో మండల పరిషత్తులు ఏర్పాటు అయిన అనంతరం జరిగిన ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్లులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిలిచి ఎంపీపీగా గెలిచుట జరిగిందని ఈయన చాలా కాలం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఇతని మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు నెలకొల్నాయి ఈయన మృతి పట్ల పెంట పంచాయితీ సర్పంచ్ బోధన పావని గౌరీ శంకర్ ఉప సర్పంచ్ అనుమాలి శెట్టి తాతాజీ తెలుగు యువత అధ్యక్షుడు కరిమిరెడ్డి సంతోష్ కుమార్ అలమండ ఉమా మహేశ్వరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## తృటిలో తప్పిన ప్రమాదం... ఊపిరి పీల్చుకున్న వ్యాపారులు

నక్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి సమీ పంలో ఉన్న తోటలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో పక్కన ఉన్న తోటలో ఉన్న చెత్త తాటిచెట్లు కాలిబూడిద అయ్యాయి. ఉపమాక స్వామివారి పుష్ప తోట అతి దగ్గరలో ప్రమాదవశాత్తు ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంటలు చేలరేగడంతో అక్కడ ఉన్న చెత్త, తాటి చెట్టు కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే కొబ్బరి తోటతో పాటు, తీర్థంలో ఏర్పాటు చేసిన షాపులు కూడా కాలి తగలబడి ఉండేవి మంట అదుపు చేయడంతో అందరూ పీల్చుకున్నారు.



వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్.రాయవరంలో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబురావు (ఎస్ రాయవరం ప్రభాతవార్త)

07-03Pg5:Layout 1 3/7/23 12:43 AM Page 1



# రబ్రీ దేవి ఇంటికి సిబిఐ అధికారులు



**పాట్నా, మార్చి 6:** బీహార్ రాజకీయాల్లో సోమవారం ఒక్కసారిగా అలజడి రేగింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బృందం ఒకటి లాలూ ప్రసద్ యాదవ్ సతీమణి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి అయిన రబ్రీ దేవి ఇంటికి వెళ్లింది. సోమవారం పాట్నాలోని ఆమె నివాసానికి చేరుకున్న సిబిఐ అధికారులు, ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంలో ఆమెను ప్రశ్నించినట్లు తెలిసింది. ఆ సమయంలో తనయులు ఇద్దరూ ఇంట్లోన్నే ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ కుంభకోణానికి సంబంధించి కేవలం ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకే వెళ్లినట్లు సిబిఐ వర్గాలు వెల్లడించాయి. అంతకాకుండా తనిఖీలు, సోదాలు నిర్వహించేందుకు కాదని స్పష్టత ఇచ్చాయి. మరోవైపు ముందు తీసుకున్న అపాయింట్‌మెంట్ ప్రకారమే అధికారులు ఇంటికి వచ్చారని రబ్రీ దేవి అనుచరులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, రాజకీయ ఉద్దేశ్యాలతో దర్యాప్తు సంస్థలను తప్పుడు దోవలో కేంద్రం ప్రతిపక్షాలపై ప్రయోగిస్తోందని ఆరోపిస్తూ, ఎనిమిది ప్రతిపక్ష పార్టీలు తాజాగా ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశాయి. ఈ లేఖలో రబ్రీ దేవి తనయుడు, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వి యాదవ్ కూడా సంతకం చేశారు. అంతేకాకుండా దర్యాప్తు సంస్థలు లక్ష్యంగా చేసుకున్న నేతల్లో ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ్ కూడా ఉన్నారంటూ ఆ లేఖలో ప్రస్తావించారు. సిబిఐ ప్రకారం ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం లాలూ కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగింది. 2004-09 మధ్య రైల్వే ఉద్యోగాలు కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా లాలూ కుటుంబం కారుచౌక ధరలను చెల్లించి భూముల్ని కొనుగోలు చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి మే 2022లో కేసు నమోదు అయింది. ఈ కేసులో లాలూతో పాటు ఆయన భార్య రబ్రీ దేవి, కూతుళ్లు మీసా, హేమలతో పాటు మరికొందరి పేర్లను చేర్చింది. ఆపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది. మరోవైపు భూములు అప్పజెప్పి ప్రభుత్వ ఉద్యోగాలు దక్కించుకున్న 12 మంది పేర్లను కూడా ఎఫ్‌ఐఆర్‌లో సిబిఐ చేర్చింది. అంతేకాకుండా గతంలో లాలూకు ఓఎస్‌డిగా పినచేసిన భోళా యాదవ్‌ను సిబిఐ అరెస్ట్ కూడా చేసింది. ఇప్పటికే లాలూ కుటుంబాన్ని ప్రశ్నించేందుకు కోర్టు అనుమతి పొందింది సిబిఐ.

# విదేశాల్లో భారత్ పరువు తీసింది మోడీయే..నేను కాదు: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 6:** భారత్ గురించి ప్రపంచమంతా కీర్తిస్తుంటే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించేలా మాట్లాడుతున్నారంటూ బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలం నేతల నుంచి వచ్చిన ఈ విమర్శలను రాహుల్ తిప్పికొట్టారు. 'నాకు గుర్తున్నాయ్' అంటూ ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన 60 నుంచి 70యేళ్లలో ఏ అభివృద్ధి జరగలేదని విదేశాల్లో ప్రధాని మోడీ ప్రకటించడం నాకు గుర్తుంది. ఆ కాలంలో అపరిమిత స్థాయిలో అవినీతి జరిగిందని ఆయన చెప్పడం నాకు గుర్తుంది. నేనెప్పుడు నా దేశం పరువు తీయలేదు. అలా చేయాలన్న ఆసక్తి కూడా నాకు లేదు. నా మాటలను వక్రీకరించడం బిజెపికి ఇష్టం. ఫర్వాలేదులే? కానీ విదేశాలకు వెళ్లినప్పుడు భారత్ పరువు తీసే వ్యక్తి ప్రధాని అనేది మాత్రం వాస్తవం. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరి నుంచి దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ ఆయన చేసిన ప్రసంగం మీరు వినలేదా? ఆ మాటలతో ఆయన భారతీయులను అవమానించారు అంటూ రాహుల్ గాంధీ స్పందించారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోని గత ప్రభుత్వం నుంచి వచ్చిన సమస్యలున్నాయంటూ 2015లో దుబాయ్‌లో మోడీ చేసిన వ్యాఖ్యలను అప్పట్లో కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. 'గతంలో భారతీయులు ఇక్కడ జన్మించినందుకు చింతిస్తూ, దేశం విడిచివెళ్లిపోయే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం మాత్రం ఇతర ప్రాంతాలో పోలిస్తే ఆదాయం తక్కువైనా తిరిగి స్వదేశానికి రావడానికే మొగ్గుచూపుతున్నారు. ప్రజల ఆలోచన మారింది' అంటూ అదే యేడాది విదేశీ గడ్డపై మోడీ వ్యాఖ్యలు చేశారు. కాగా భారత్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలపై బిజెపి మండిపడింది. బ్రిటన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆక్షేపించింది. పొరుగు దేశం పాక్ కూడా ఎప్పుడూ ఆ సాహసం చేయలేదని పేర్కొంది.





## యుపిలో ప్రాంతాలకతీతంగా పెట్టుబడులు

### అపోహలు తొలగించామన్న యోగి ఆదిత్యనాథ్

**లక్నో, మార్చి 6:** యుపిలో సుపరిపాలన, అభివృద్ధి మంత్రాలతో వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం, ఈ సారి పెట్టుబడులపై దృష్టిసారించింది. అంతేకాకుండా ఈ పెట్టుబడులు కూడా రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాంతంలో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలకూ ఆహ్వానిస్తోంది. తాజాగా వెనకబడిన హర్దోయ్ జిల్లాలోని శాండిలాలో బర్గర్ పెయింట్స్ ప్లాంట్‌ను ప్రారంభించిన సిఎం యోగి ఆదిత్యనాథ్, తాజాగా ఒప్పందాలు జరిగిన వాటిలో వెయ్యి కోట్ల పెట్టుబడులు రావడంపై సంతోషం వ్యక్తంచేశారు. యుపిలో ప్రాంతాలకు అతీతంగా పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. తాజా పెట్టుబడుల సదస్సు నిర్వహణ ద్వారా భారీగా ఒప్పందాలు కుదుర్చుకున్న ఆయన, ఇప్పుడు వాటిలో వెయ్యి కోట్ల మేర పెట్టుబడులు రావడంపై స్పందించారు. బర్గర్ పెయింట్స్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన ఆదిత్యనాథ్, రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం మొదలైందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో యూనిట్లు ప్రారంభించాలని ఈ సందర్భంగా పెట్టుబడిదారుల్ని ఆయన కోరారు. రాష్ట్రంలోని యువతలో నైపుణ్యాల అభివృద్ధికి ఐటిఐల్లో ప్రత్యేక కోర్సులు అమలు చేస్తున్నట్లు యోగి తెలిపారు. వారికి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని పారిశ్రామిక వేత్తల్ని ఆయన కోరారు. దేశంలోనే యుపి అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్న రాష్ట్రంగా గుర్తింపు పొందనుందని యోగి వెల్లడించారు. రాష్ట్రంలోని 150 ఐటిఐలను అప్ గ్రేడ్ చేసేందుకు వీలుగా టాటా టెక్నాలజీస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన గుర్తుచేశారు. 2017కు ముందు పెట్టుబడులన్నీ జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సీఆర్)ను దృష్టిలో పెట్టుకుని వచ్చేవన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితి మార్చి అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు.

# యుపిలో 'సాక్షి హత్య' కేసు ప్రకంపనలు

## మరో నిందితుడి ఎన్‌కౌంటర్

**లక్నో, మార్చి 6:** ఉత్తరప్రదేశ్‌లో సంచలనం రేపిన ఉమేశ్ పాల్ హత్యకేసులో మరో నిందితుడిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. సోమవారం తెల్లవారుజామున ప్రయాగ్ రాజ్‌లోని కౌంధియారా పోలీస్ స్టేషన్‌లో నిందితుడు విజయ్ అలియాస్ ఉస్మాన్‌ను ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపినట్లు పోలీసులు వెల్లడించారు. ఉమేశ్ పాల్‌పై కాల్పులు జరిపిన ఆరుగురు షార్ప్ షూటర్లలో ఉస్మాన్ ఒకడు. ఇతడే నేరుగా ఉమేశ్‌ను కాల్చాడని పోలీసులు వ్లెలడించారు. కాగా ఈ కేసులో మరో నిందితుడు అర్బాజ్‌ను ఫిబ్రవరి 27న పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన విషయం విదితమే. అతడు పారిపోవడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. 2005 నాటి బిఎస్‌పి శాసనసభ్యుడు రాజుపాల్ హత్యకేసులో ప్రధాన సాక్షిగా ఉన్న ఉమేశ్ పాల్‌ను గత వారం అతడి అంగరక్షకులతో పాటు నడిరోడ్డుపై కాల్చిచంపిన విషయం విదితమే. ఈ ఘటన యుపి సహా దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఉమేశ్ పాల్ హత్యకు సంబంధించిన సిసిటివి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉమేశ్ భార్య జయపాల్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మాజీ ఎంపీ, గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్, భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు అనుచరులు, మరో తొమ్మిది మందిపై కేసులు నమోదు చేశారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో రాజు పాల్ అలహాబాద్ నుంచి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో అతీక్ అహ్మద్ తమ్ముడు ఖలీద్ అజీమ్‌పై విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికలు జరిగిన కొన్ని నెలలకే రాజు పాల్ దారుణ హత్యకు గురయ్యారు. 2008లో పోలీసుల ఒత్తిడి కారణంగా అతీక్ అహ్మద్ పోలీసులకు లొంగిపోయాడు. ఆ తర్వాత సమాజ్‌వాదీ టిక్కెట్‌పై విజయం సాధించలేదు. ఆ తర్వాత నుంచి అఃలేష్ యాదవ్ కూడా అతడిని దూరం పెట్టడం మొదలుపెట్టారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ ప్రస్తుతం గుజరాత్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. రాజు పాల్ హత్య కేసులో ఉమేశ్ పాల్ ప్రధాన సాక్షిగా ఉన్నారు. అయితే గతంలో ఉమేశ్ పాల్ అతీక్ అహ్మద్ అనుచరులు ఓసారి కిడ్నాప్ చేశారు. ఆ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగానే ఇటీవల ఉమేశ్‌ను అతడి ఇంటి వద్దే దారుణంగా హత్య చేయడం రాష్ట్రంలో తీవ్ర దుమారం చూపింది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు ముప్పు ఉందని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యుపి ప్రభుత్వం, ఇటీవల అతీక్ అనుచరుడి ఇంటిని కూల్చేశారు. ఉమేశ్ పాల్ హత్య కేసులో పరారీలో ఉన్న నిందితులపై రివార్డు ప్రకటించారు.

2017లో అతీక్ అహ్మద్ ప్రయాగ్ రాజ్‌లోని ఓ అగ్రికల్చర్ యూనివర్శిటీలో సిబ్బందిపై దాడి చేశారు. ఈ కేసులో అతడిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి డియోరియా జైల్లో ఉండగా, ఓ వ్యాపార వేత్తను కిడ్నాప్ చేయించి, జైలుకు తీసుకొచ్చి దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో అతడిని బరేలీ జైలుకు, ఆ తర్వాత 2019లో అహ్మదాబాద్ జైలుకు తరలించారు. అతీక్ అహ్మద్‌పై పదుల సంఖ్యలో క్రిమినల్ కేసులున్నాయి. ఆయన 2019లో వారణాసి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇక్కడ ఆయనకు 855 ఓట్లు మాత్రమే వచ్చాయి. అతీక్ అహ్మద్‌పై మొత్తం 70 వరకు క్రిమినల్ కేసులు ఉన్నాయి.



# ఇడి, సిబిఐలను అల్‌ఖైదా, తాలిబన్లవలె ప్రతిపక్షాలపై ప్రయోగిస్తోంది

### కేంద్ర ప్రభుత్వంపై శివసేన(ఉద్ధవ్) ఎంపి రౌత్ మండిపాటు



**ముంబయి, మార్చి 6:** నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపైకి దర్యాప్తు సంస్థలు ఇడి,సిబిఐలను ఉసిగొలుపుతూ భయభ్రాంతులకు గురి చేస్తోందని శివసేన(ఉద్ధవ్ వర్గం) ఎంపి సంజయ్‌రౌత్ విమర్శించారు. అల్‌ఖైదా, తాలిబన్ సంస్థలు తమ ప్రత్యర్థులపైకి ఆయుధాల్ని ప్రయోగించినట్లే కేంద్రం తీరు ఉన్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారంటూ 8 ప్రతిపక్షాలకు చెందిన 9మంది నేతలు ప్రధాని మోడీకి లేఖ రాసిన మరుసటిరోజే రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇది ప్రజాస్వామ్యం కాదని, ఫాసిజానికన్నా అధికంగా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయని ఆయన దుయ్యబట్టారు. ప్రధాని మోడీకి ఇదే విషయమై 8 పార్టీల నేతలు రాసిన లేఖను ప్రస్తావించిన రౌత్..నిజానికి ఆ లేఖ అవసరం లేదని, ఆ విషయాలన్నీ ప్రధానికి తెలుసునని, ఆయన ఆదేశాలతోనే దర్యాప్తు సంస్థలు దాడులు జరుపుతున్నాయని ఆరోపించారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష నేతలు ప్రధానికి రాసిన లేఖలో సిబిఐ, ఇడి దాడులతోపాటు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరిస్తున్నతీరుపైనా పలు విమర్శలు చేశారు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజా స్వామ్యం నుంచి నిరంకుశత్వంవైపు వెళ్తున్నామా..? అనిపిస్తోందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు.

# జనాభా ఇలాగే తగ్గితే.. జపాన్ అదృశ్యం

### ఆ దేశ ప్రధాని సలహాదారు మసాకో మోరీ

**టోక్యో, మార్చి 5:** జననాల రేట్ క్షీణించడాన్ని నిరోధించకుంటే జపాన్ అదృశ్యమవుతుందని ఆ దేశ ప్రధాని సలహాదారు మసాకో మోరీ ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది జనన, మరణాలకు సంబంధించిన నివేదిక ఫిబ్రవరి 28న విడుదలైన నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జపాన్‌లో గతేడాది జననాల సంఖ్య కంటే మరణాల సంఖ్య దాదాపు రెట్టింపుగా నమోదైంది. ఆ యేడాది 8 లక్షల జననాలు రికార్డు కాగా, మరణాలు 15 లక్షల 80 వేలుగా నమోదయ్యాయి. 2008లో జపాన్ జనాభా 12.8 కోట్లు కాగా, ప్రస్తుతం 12.4 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో 65 యేళ్లు పైబడినవారి సంఖ్య 29 శాతానికి పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది. జనాభా క్షీణత ముందస్తు అంచనాల కంటే అధికంగా ఉండటం జపాన్ ప్రభుత్వాన్ని కలవరపెడుతోంది. తమ దేశ జనాభా కొంతకాలంగా క్రమంగా క్షీణించడం కాకుండా. .అత్యంత వేగంగా తగ్గడం ఆందోళన కలిగిస్తోందని మసాకో మోరీ అన్నారు. ఈ భారీ క్షీణత భవిష్యత్‌లో పుట్టే పిల్లలకు పలు సమస్యలకు కారణమవు తుందన్నారు. దీనిని అడ్డుకోకపోతే సామాజిక భద్రతా వ్యవస్థ కుప్ప కూలుతుందని, పారిశ్రామిక ప్రగతి దెబ్బతింటుందని ఆమె పేర్కొన్నారు. అంతేగాక దేశ భద్రతకు అవసరమైన సైనిక నియామకాలకూ తీవ్ర ఆటంకం కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జనాభా క్షీణతకు అడ్డుకట్ట వేసేందుకు జపాన్ ప్రభుత్వం నూతన విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.



## ఒక్కరోజులో కరోనా కేసులు 281

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,88,101

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చ్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 281 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,101కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,425 మంది కోలుకోగా 2901 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,870కి చేరగా,79,89,162 మంది వరకు కోలుకున్నారు.1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,083కి చేరింది.అందులో 67,58,072మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,199కి చేరింది.
అందులో 40,33,473 మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,002కి చేరింది.అందులో 35,56,807 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## పాక్‌లో పోలీసు వాహనంపై ఆత్మాహుతి దాడి

### 9 మంది పోలీసు అధికారుల మృతి, మరో 16 మందికి తీవ్రగాయాలు

**క్వెట్టా, మార్చి 6:** నైరుతి పాకిస్థాన్‌లో సోమవారం పోలీసు ట్రక్కుపై ఓ ఆత్మాహుతి బాంబర్ దాడి చేయగా తొమ్మిది మంది పోలీసు అధికారులు మృత్యువాత పడగా ఈ ఘటనలో మరో 16 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. విధినిర్వహణలో ఉన్న పోలీసు అధికారుల వాహనాన్ని మోటార్‌బైక్‌పై వచ్చిన ఆత్మాహుతి బాంబర్ వెనక నుంచి ఢీకొన్నాడని సీనియర్ పోలీసు అధికారి అబ్దుల్‌హై ఆమీర్ మీడియాకు తెలిపారు. కాగా, ఈ ఘటన బలుచిస్థాన్‌లోని క్వెట్టాకు ఆగ్నేయ దిశగా 120 కిమీ దూరంలో ఉన్న కచ్చి జిల్లాలోని ప్రధాన పట్టణమైన దాదర్ వద్ద జరిగింది. ఓ వారం రోజులపాటు నిర్వహించిన పశువుల ప్రదర్శనకు బందోబస్తు కోసం వెళ్లిన పోలీసు అధికారులు ట్రక్కులో తిరిగివస్తుండగా ఆత్మాహుతి బాంబర్ పోలీసు వాహనంపై దాడికి పాల్పడ్డాడని కచ్చి జిల్లా పోలీసు చీఫ్ మహమూద్ నొటేజాయి మీడియాకు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడికి తమదే బాధ్యత అని ఇంతవరకు ఎవరూ పేర్కొనలేదు. ఈ ఘటన గురించి తెలియగానే స్థానిక అధికార యంత్రాంగం, భద్రతా దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కాగా, ఆత్మాహుతి బాంబర్ బలుచిస్తాన్ పోలీసు సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టగానే ఆ పేలుడు తీవ్రతకు అది బోల్తా పడిందని దాంతో 9 మంది పోలీసు అధికారులు మృతి చెందగా మరో 16 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ ఘటన తర్వాత పోలీసు అధికారుల మృతదేహాలతోపాటు గాయపడిన వారిని సిబి జిల్లాలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. కాగా చికిత్స పొందుతున్న వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని వారు అన్నారు. ఏదైనా ముఖ్యమైన కార్యక్రమాలకు, సున్నిత ప్రాంతాల్లో, జైళ్లలో బలుచిస్థాన్ కానిస్టబులరీ సిబ్బంది భద్రత కల్పిస్తూ ఉంటుంది.



## ఏ క్షణమైనా మా భూభాగంలోకి చైనా సైన్యం చొరబడే ప్రమాదం

### తైవాన్ రక్షణమంత్రి చెంగ్

**తైపీ, మార్చి 6:** ఈ యేడాది చైనా సైన్యం ఏ క్షణమైనా తమ భూభాగంలోకి చొరబడే ప్రమాదమున్నదని తైవాన్ రక్షణమంత్రి చూకూ చెంగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరు దేశాల మధ్య తైవాన్ జలసంధి వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది. తైవాన్ చుట్టుపక్కల ఇటీవల చైనా సైన్యం కదలికలు బాగా పెరిగాయి. అంతేగాక దాదాపు ప్రతిరోజూ చైనా విమానాలు తైవాన్ సమీపంలోకి రావడం ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ పార్లమెంట్‌లో సోమవారం ఆ దేశ రక్షణమంత్రి చెంగ్ మాట్లాడ్తూ..తైవాన్ జలాలు, గగనతలంలోకి రావడానికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్ఎ(చైనా సైన్యం)) కారణాలు వెతుక్కుంటోందన్నారు. ఇటీవల తైవాన్..అమెరికా మధ్య సైనిక సహకారం పెరగడానికి ఇది కూడా కారణమని తెలిపారు. చైనా సైన్యం హఠాత్తుగా తైవాన్ భూభాగం సమీపానికి చేరవచ్చునన్నారు. చైనా సన్నాహాలు చేస్తున్నందునే తాను ఈ వ్యాఖ్యలు చేశానని చెంగ్ అన్నారు. వారు అవకాశం చూస్తున్నారనుకుంటే బలప్రయోగానికి దిగుతారని ఆయన అన్నారు. చైనా తమ భూభాగంలోకి చొరబడితే కచ్చితంగా ఎదురుదాడి చేస్తామని తైవాన్ ఇప్పటికే ప్రకటించింది. అంతకుముందే చైనా స్పందన మరో విధంగా ఉంది. చైనా ప్రధాని లీక్వికియాంగ్ ఆదివారం మాట్లాడ్తూ..తైవాన్‌తో సంబంధాలను తాము బలపరుస్తామని, శాంతియుత విలీనాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకిస్తామని కూడా ఆయన అన్నారు. చైనా ప్రకటనకు కౌంటర్‌గానే చెంగ్ స్పందించినట్లుగా అర్థమవుతోంది.

## వచ్చే నెల నుంచి టోల్ ఛార్జీల బాదుడు షురూ!

**న్యూఢిల్లీ, మార్చి 6:** దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్న టోల్ ప్లాజాల్లో ఛార్జీల మోత మోగబోతోంది. ఈ నెలలోనే ఛార్జీల్ని పెంచేందుకు జాతీయ రహదారుల ప్రాదికార సంస్థ ఎన్‌హెచ్ఎఐ సిద్ధమైంది. ఈ మేరకు త్వరలోనే ప్రకటన చేసేందుకు సిద్ధమవుతోంది. పెంచిన ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అంటే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో ఛార్జీలు కనీసం 5 నుంచి 10శాతం పెరగబోతున్నాయి. ఇప్పటికే పలు జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలు మోత మోగిస్తుండగా, ఇప్పుడు వాటిని మరింత పెంచేందుకు ఎన్‌హెచ్ఎఐ సిద్ధమవుతోంది. పలు రాష్ట్రాల్లో టోల్ గేట్ల నిర్వహణపై ఇప్పటికే తీవ్ర వివాదాలు నెలకొన్నాయి. పలు చోట్ల కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. టోల్ ప్లాజాలు గడువు దాటినా వసూళ్ల చేస్తు న్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినా ఎన్‌హెచ్ఎఐ ఇవేవీ పట్టించుకునేందుకు సిద్ధంగా లేదు. జాతీయ రహదారుల సంస్థ నిబంధనల ప్రకారం ప్రతీయేటా ఛార్జీల్ని సవరించే అధికారం ఉంది. ప్రస్తుత పరస్థితులు, టోల్ ప్లాజాల్ని దాటుతున్న వినియోగదారుల సంఖ్య, గతంలో వసూలు చేసిన టోల్ ఛార్జీల్ని సమీక్షించి ఈ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పుడు దాని ప్రకారమే 5 నుంచి 10 శాతం ఛార్జీల్ని పెంచేందుకు ఎన్‌హెచ్ఎఐ సిద్ధమవుతోంది. రెగ్యులర్ టోల్ ఛార్జీలతో పాటు టోల్ పాస్‌ల ఛార్జీలు కూడా ఈ మేరకు పెరగబోతున్నాయి.

## నాపై హత్యాయత్నం జరుగుతోంది

### భద్రత కల్పించండి:పాక్ చీఫ్‌జస్టిస్‌కు మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ లేఖ

### ఖాన్ ప్రసంగాలపై ప్రభుత్వ నిషేధం

**లాహోర్, మార్చి 6:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌నిపుడు ప్రాణభయం వెంటాడుతోంది. తనకు భద్రత కల్పించాలని కోరుతూ ఆ దేశ చీఫ్ జస్టిస్ ఉమర్ అట బండియల్‌కు ఖాన్ లేఖ రాశారు. పలు కేసుల్లో విచారణ కోసం కోర్టులకు హాజరయ్యే సమయంలో తనకు భద్రత అవసరమని ఆ లేఖలో పేర్కొన్నారు. తాను దేశంలో అతిపెద్ద రాజకీయపార్టీకి చైర్మన్‌నని, తనపై 74 కేసులు నమోదయ్యాయని ఖాన్ తెలిపారు. 'నా ప్రభుత్వాన్ని కూలదోసినప్పటి నుంచి పరిస్థితి చాలా దారుణంగా మారింది. నాపై కేసులు నమోదవుతున్నాయి. చివరికి నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నార్ను అని ఆ లేఖలో పేర్కొన్నారు.



## మేఘాలయలో నేడు కొలువుతీరనున్న సంగ్మా ప్రభుత్వం

### మరో రెండు ప్రాంతీయ పార్టీల మద్దతు

**షిల్లాంగ్, మార్చి 6:** మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ అధినేత కాన్రాడ్ సంగ్మా మంగళవారం మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రాంతీయ పార్టీలన్నీ సంగ్మాకు మద్దతు తెలిపాయి. దాంతో సంగ్మాకు మద్దతు ఇచ్చే ఎమ్మెల్యేల సంఖ్య 43కు చేరింది. మేఘాలయ అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 60 అన్నది గమనార్హం. ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత మేఘాలయ రాజకీయాలు అనూహ్య మలుపులు తిరిగాయి. విడిగా పోటీ చేసిన బిజెపి రెండు స్థానాల్లో గెలుపొందింది. ఫలితాల అనంతరం సంగ్మాకు మద్దతు ప్రకటించింది. మరో ఇద్దరు స్వతంత్రులు కూడా సంగ్మాకు మద్దతు ఇచ్చారు. సొంతంగా సంగ్మా పార్టీ ఎన్‌పిపి 26 స్థానాల్లో గెలుపొందింది. హెచ్ఎస్‌పిడిపికి ఇద్దరు సభ్యులు ఉండగా..మొదట మద్దతు తెలిపిన ఆ పార్టీ ఆ తర్వాత ఉపసంహరించుకుంది. శుక్రవారం గవర్నర్‌కు ఇచ్చిన లేఖలో మాత్రం హెచ్ఎస్‌పిడిపికి ఇద్దరు సభ్యులు కూడా సంగ్మాకు మద్దతుగా సంతకాలు చేయడం గమనార్హం. అయితే, ఆ తర్వాత ఆ పార్టీ తరఫున మద్దతును ఉపసంహరిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. ఈ తరుణంలో ప్రధాన ప్రాంతీయ పార్టీలైన యుడిపి, పిడిఎఫ్ సభ్యులు సంగ్మాకు మద్దతు ప్రకటించారు. యుడిపి 11 స్థానాల్లో, పిడిఎఫ్ 2 స్థానాల్లో గెలుపొందాయి. సంగ్మా నేతృత్వంలో ఏర్పాటైన కూటమికి మేఘాలయ డెమోక్రటిక్ అలయెన్స్(ఎండిఎ)గా నామకరణం చేశారు.



## మాజీ సిఎం యెడియూరప్పకు తప్పిన ప్రమాదం

**బెంగళూరు, మార్చి 6:** కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్పకు తృటిలో ముప్పు తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్‌కు అంతరాయం ఏర్పడింది. చివరకు పైలట్ సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారం, బిఎస్ యడియూరప్ప సోమవారం హెలికాప్టర్‌లో కలుబుర్గికి బయలుదేరారు. ఈ క్రమంలో జెవార్గిలో హెలికాప్టర్‌ను ల్యాండింగ్ చేసే సమయంలో హెలిప్యాడ్ పక్కనే ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, దుమ్ము, కాగితాలు ఒక్కసారిగా గాల్లోకి లేచాయి. దీంతో పైలట్‌కు హెలికాప్టర్ ల్యాండింగ్ ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో కొద్దిసేపు ల్యాండింగ్‌ను నిలిపివేసి ఆకాశంలోనే చక్కర్లు కొట్టారు.
ఇంతలో అక్కడికి చేరుకున్న పోలీసులు, హెలిప్యాడ్ అంతా క్లియర్ చేయడంతో హెలికాప్టర్ సురక్షితంగా ల్యాండ్ అయింది. కాగా దీనికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# యంగ్‌టైగర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కన్ఫర్మ్



ఆర్ఆర్ఆర్ వంటి పాన్ఇండియా సినిమాతో సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సాధించిన ఎన్టీఆర్ ఇపుడు ఆస్కార్ వేడుకలోల పాల్గొనటానికి అమెరికా వెళ్లారు. ఈయన నెక్ట్స్ మూవీ ఎన్టీఆర్30పై భారీ అంచనాలు న్నాయి. ఎన్టీఆర్‌హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొసరాజు హరికృష్ణ, సుధాకర్‌మిక్కిలినేని ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. దీనికి సంబంధించి మేకర్స్ మరో అప్‌డేట్ ఇచ్చారు. ఎన్టీఆర్ సరసన బాలీవుడ్‌బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సోమవారం జాన్వీకపూర్‌పుట్టినరోజు సందర్భంగా.. మేకర్స్ ఈవిషయాన్ని వెల్లడించారు.. ఈమేరకు పోస్టర్‌ను విడుదలచేశారు.. మార్చి నెలలోనే సినిమాను లాంఛనంగా ప్రారంభించి, షూటింగ్‌నుకూడ స్టార్ట్ చేయనునానరు. అభిమానులు, ప్రేక్షకులు మెచ్చేలాఅన్ని హంగులతో సినిమానురూపొందించి వచ్చే ఏడాది ఏప్రిల్5న విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు.. అనిరుధ్ ఈచిత్రానికి సంగీతమ అందిస్తున్నారు.

# శర్వానంద్ 35 మూవీ అనౌన్స్‌మెంట్



శర్వానంద్.. తనగత చిత్రం ఒకే ఒక జీవితం మూవీతో అందరికీ ఎమోషనల్ ట్రీట్ ఇచ్చారు.. ముందుగా అదనపు కేలరీలను కోల్పోవటానికి షార్ప్ ఫిజిక్ ని బిల్డ్ చేసుకోవటానికి కొంత విరామం తీసుకున్నారు. రెగ్యులర్ స్టఫ్ చేయకూడదని కూడ నిర్ణయించెకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేసిన శర్వానంద్ 35వ చిత్రం ఒక యూనిక్ పాయింట్‌తో ఫ్యూచరిస్టిక్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ శ్రీరామ్ ఆదిత్య స్టైలిష్ బెస్ట్ లుక్‌లో శర్వానంద్‌ను ప్రజెంట్ చేయనున్నారు. న్యూస్ పేపర్ యాడ లా రూపొందించబడిన పోస్టర్‌లో శర్వా ఫంకీ, స్లీక్ ఎలిగెంట్‌గా కన్పిస్తున్నారు.. ఇది చాలా ఇంట్రెస్టింగ్ కాంబినేషన్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వప్రసాద్ , శర్వా 35ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ప్రస్తుతం చిత్రీకరణ సాగుతోంది.. మరిన్ని వివరాలను మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు.

# 'కస్టడీ' డబ్బింగ్ ప్రారంభం

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లోరూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రసుత్తం యూనిట్‌పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది..



తాజాగా కస్టడీ డబ్బింగ్ పనులు స్టార్ట్ అయ్యాయి.. ఈసందర్భంగా నాగచైతన్య స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న ఫోటోను షేర్ చేశారు. నాగ చైతన్య డబ్బింగ్ మొదలుపెట్టారు. త్వరలోనే ఎక్స‌యిటింగ్ టీజర్ అప్‌డేట్..అంటూ మేకర్స్ రప్రకటించారు. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిసోత ంది. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. అరవింద్‌స్వామి ఇందులో విలన్‌గా కన్పించనున్నారు.. ప్రియమణి పవర్‌ఫుల్ లుక్‌లో కన్పించనున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. ఈఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.

# 'రావణాసుర' స్టైలిష్ టీజర్



మంచి క్రైమ్ థ్రిల్లర్‌ను చూడటం కోసం ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు ప్రేక్షకులు.. థ్రిల్లర్స్ మెదడుకు కూడ పదును పెడతాయి.. మాస్ మహా రాజా రవితేజ రావణాసుర మొదటి పూర్తి క్రైమ్ థ్రిల్లర్‌ని ప్రయత్నించారు.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్‌తోనే క్యూరియాసిటీని సృష్టించి హీరోలు లేరనే ట్యాగ్‌లైన్‌తో రవితేజ మంచివాడా, చెడ్డ వాడా? అనే ఆసక్తిని మరింత పెంచింది.. మేకర్స్ తాజాగా టీజర్‌తో ముందుకు వచ్చారు. టీజర్ రవితేజను మల్టీపేడెడ్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసింది.. ఒక నేరస్తుడు ఒక అమ్మాయిని వెంబడించ డంతో టీజర్ ప్రారంభమవుతుంది... తర్వాత ఫ్రేమ్‌లో ఒక అమ్మాయి శరీరం మొత్తం రక్తంతో విగతజీవిగా పడి ఉన్నట్టు చూపిస్తుంది... ప్రతి క్రిమినల్ వాడు చేసిన క్రైమ్ మీద వాడి సంతకం వదిలేసి వెళ్లిపోతాడు.. ఆ సంతకం కోసం వెతకండి.. అంటూ హత్య కేసును ఛేదించే అధికారిఆ పాత్రలో జయరామ్ చెప్పిన డైలాగ్ మరింత క్యూరియాసిటీని పెంచింది. రరవితేజ పాత్రలో చాలా షేడ్స్ ఉన్నాయి.. తన ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫామెన్స్‌తో అలరించారు. రవితేజ ఎనర్జీకి మారుపేరు.. రావాణాసురుడిగా నెక్ట్స్ లెవల్ పెర్ఫామెన్స్ ఇచ్చారు.. తెరపై రవితేజను అలా చూడటం కనువిందుగా ఉంది.. టీజర్‌లో సుశాంత్ లిమిటెడ్ స్క్రీన్ టైం పొందినప్పటికీ ఇంపాక్ట్ చూశాడు.. జయరామ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఆకట్టుకున్నారు. రవితేజ సరికొత్త గెటప్‌లోకన్పించారు. అభిషేక్ పిక్చర్ ్స, ఆర్టీ టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మించారు. నిర్మాణ ప్రమాణాలు ఫస్ట్‌క్లాస్‌గా ఉన్నాయి.. ఏప్రిల్ 7న థియేట్రికల్ విడుదలకు ముందు రాబోయే రోజుల్లో మరిన్ని ప్రమోషన్ మెటీరియల్‌ను అందించబోతున్నట్టు తెలిపారు.

# చిల్లర ప్రయత్నాలు మానుకోండి: 'బలగం' వివాదంపై వేణు



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింభిస్తూ రూపందిన చిత్రం 'బలగం'.. ప్రియదర్శి , కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్ రెడ్డి, జయరామ్, మురళీధర్ తదితరులు నటించారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత నిర్మించారు. ఈచిత్రం మార్చి3న థియేటర్లలో విడుదలైంది.. హిట్ టాక్ అందుకుంది.. కాగా ఈసినిమా కథ నాదంటూ పాత్రికేయుడు గడ్డం సతీష్‌అనే వ్యక్తి మీడియా ఎదుట ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై చిత్ర దర్శకుడు వేణు మాట్లాడారు.. తెలంగాణలో పెళ్లైనా, చావైనా పండుగే అన్నారు. చేదు నోరు అనే కాన్సెప్ట్ తెలంగాణలో ఉంటుందని, ఎందుకంటే బాధల్లో ఉన్నవాళ్లకు ఇంత మందుతాపించి వారి బాధను పంచుకుంటామనేది కాన్సెప్ట్ అన్నారు ఇది తెలంగాణ సంస్కృతిలో భాగం అన్నారు. తెలంగాణలో బుడగ జంగమలు అనేవాళ్లు మన పెద్దలు చనిపోయినపుడు పాట పాడుతుంటారని, చనిపోయిన వ్యక్తితోఉన్నఅనుబంధాన్ని జంగమలు చెప్పించి పాట పాడించుకున్నారన్నారు. ఇదొక గొప్పగా అన్పించే విషయం అన్నారు.దీన్ని నేనుచెప్పాలను కున్నానని అన్నారు . ఇపుడొవరో సతీష్‌గారని వచ్చారు. ఇపుడు బలగం కథ తనదని అంటున్నారని అన్నారు. ఆయనెవరో తెలియదని, ఇది తెలంగాణ సాంప్రదాయమన్నారు. ఇది చిరిత్ర మనకు ఇచ్చిందన్నారు. ఎవరి సొత్తూ కాదన్నారు.నా సినిమా కథను, సతీష్‌గారి రాసిన కథను చదివి మాట్లాడండి అని అన్నారు. ఈసినిమాను రాసింది, డైరెక్టర్‌ను నేనే అని చెబుతూ ఏదైనా ఉంటే నాతో మాట్లాడాలి కానీ, పెద్ద నిర్మాతను అబాసు పాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి చరిత్రను మనకు ఇచ్చిన అంశంపై ఎవరైనా సినిమాలు చేయవచ్చని, కానీ చిల్లర బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఈవ్యవహారంపై తానే చట్టపరంగా వెళ్దామని నిర్ణయించుకున్నానని, దిల్‌రాజుగారిని మధ్యలోతీసుకొస్తే ఊరుకోనని అన్నారు.



న్యూ ఈవెంట్ లుక్ మహేష్‌బాబు, నమ్రత శిరోద్కర్

# సిఎస్ఐ సనాతన్ .. అద్భుతమైన థ్రిల్లర్ :

మాచాగంటి ప్రొడక్షన్ బ్యానర్‌లోమొదటి ప్రాజెక్టుగా వస్తున్న చిత్రం సిఎస్ఐ సనాతన్. ఇది ఓ థ్రిల్లర్ మూవీ అని మేకర్స్ తెలిపారు.. ప్రస్తుతం థ్రిల్లర్ సినిమాల ట్రెండ్ బాగా నడుస్తోందన్నారు.. ఈచిత్రంలో ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ వాల్లు ఎలా నేర నిర్ధారణ చేస్తారు. వారి ఇన్వేస్టిగేషన్ ఎంత క్షుణ్ణంగా ఉంటుందనే పాయింట్‌ను దర్శకుడు శివశంకర్ దేవ్ చెప్పినపుడు నాకు చాలా బాగా నచ్చిందని నిర్మాత అజయ్ శ్రీనివాస్ అన్నారు.. ఇలాంటి సినిమాకు ఆది సాయికుమార్ లాంటినటుడైతే బాగుంటుందని భావించి ఆయన కోసం చాలా కాలం వెయిట్ చేయటం జరిగిందన్నారు.. ఆది సాయి కుమార్‌కు ఈ మూవీ చాలా పెద్ద విజయం ఇస్తుందని కచ్చితంగా చెప్పగలను అని అన్నారు. ప్రతిపాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. సంగీత దర్శకుడుగా అనీష్‌సోలోమాన్‌ను తీసుకోవటం జరిగిందన్నారు.. కేవలం ఇన్వెస్టిగేషన్ మాత్రమే కాదని ప్రస్తుతం ఇండియాలో చాలామందిని సర్‌ప్రైజ్ చేసిన ఓ



పెద్ద స్కామ్‌కు సంబంధించిన ఇష్యూ కూడ ఉంటుందనానరు.. ఈచిత్రాన్ని మార్చి 10న విడుదల చేస్తున్నామని తెలిపారు.. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు.. ఈ మూవీ తర్వాత దీనికి సీక్వేల్‌ను కూడ ప్లాన్ చేస్తున్నామని అన్నారు.

# 'ట్రెండ్ మారినా ఫ్రెండ్ మారడు'

యు.మేఘనాద్, ఎం. లోకేష్‌కుమార్ సమర్పణలో ఎల్ఓఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఇంద్ర, కోమల్ నాయర్,దీపు, స్వాతి శర్మ, ఇమ్రాన్, సీతల్ బట్ నటీనటులుగా లక్ష్మణ్ జెల్ల దర్శకత్వంలో చంద్రాస్ చంద్ర, డాక్టర్ విజయ రమేష్‌రెడ్డి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ట్రెండ్‌మారినా ఫ్రెండ్ మారడు... మోషన్ లోగోను లాంచ్ చేశారు. ఎపి అడిషినల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి , తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, డైరెక్టర్ రాజుయాదవ్, సీనియర్ నటి జయలక్ష్మి తదితరులు ముఖ్య



అతిథులుగా పాల్గొన్నారు. అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ, సినిమా చూస్తూ పెరిగానని, నాకు ఎఫ్‌డిసి చైర్మన్ పదవిరావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈసినిమా ప్రేక్షకలకు మంచి మెసేజ్ ఇస్తుందన్నారు. చంద్ర చేస్తున్న ఈ మూవీ హిట్‌అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమలో నిర్మాత చంద్రశేఖర్, మరో నిర్మాత డాక్టర్ రమేష్‌రెడ్డి, చిత్ర దర్శకుడు లక్ష్మణ్ జెల్ల, హీరో ఇంద్ర, హీరో ఇమ్రాన్, హీరోయిన్ కోమల్ నాయర్ మాట్లాడారు.

# 'పరారీ' మూవీ పోస్టర్

శ్రీ శంకర్‌ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రం పరారీ.. ఈచిత్రం పోస్టర్, సెకండ్ టీజర్‌ను ఘనంగా విడుదల చేశారు.. పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి ఆవిష్కరించారు. టీజర్‌ను ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు దామోదర ప్రసాద్ ఆవిష్కరించారు. శ్రీ శంకర ఆర్ట్స్ పతాకంపై గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిథి జంటగా సాయి శివాజీ దర్శకత్వంలో జివివి గిరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది.. ఈసందర్భంగా ఫిలిం ఛాంబర్‌లోజరిగిన కార్యక్రమలో నిర్మాత మాట్లాడారు.. ఒక లక్ష్యంతో ఈసినిమాను



తీయటం జరిగిందన్నారు. చక్రి తమ్ముడు మహిత్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈ సినిమాలో సుమన్ మంచి క్యారెక్టర్ చేశారన్నారు. ఆలీ, షియాజీ షిండే, మకరంద్‌దేశ్‌ముఖ్ కీలకపాత్రల్లో నటిం చారని, మంచి కథ, కథనాలతో తెరకెక్కిన ఈచిత్రం అందరినీ మెప్పిస్తుందని అన్నారు. సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, ప్రముఖ దర్శకుడు జెజె ప్రకాష్, నిర్మాత ఓలి, డిస్ట్రిబ్యూటర్ శక్తి రమేష్ మాట్లాడారు.

# విశ్వక్‌సేన్ 'దాస్ కా ధమ్కీ'

డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియామూవీ దాస్ కా ధమ్కీ. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. విశ్వక్ ఈచిత్రానికి కథనాయకుడు, దర్శకుడు,నిర్మాత కూడ.. ఈచిత్రంలో ఆయనకు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటి వరకు ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ట్రైలర్ జాతీయస్థాయిలో ట్రెండ్ అయ్యింది. తాజాగా ఈచిత్రం నుంచి ఓ



డాలరు పిలగా.. పాటను విడుదల చేశారు.. లియోస్ జేమ్స్ మంచి సంగీతంఅందించారు.. మంగ్లీ తన వాయిస్‌తోప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు.. విశ్వక్ లుక్స్ స్టన్నింగ్‌గా ఉన్నాయి.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్స్ సినిమాస్ బ్యానర్లపై కరాటేరాజునిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషలోల విడుదల కానున్న ఈచిత్రంలో రావురమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ నటిస్తున్నారు.

# 'పులి' విజువల్ వండర్...

సిజు విల్సన్ ప్రధానపాత్రలో కాయాదు లోహర్ హీరోయిన్‌గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియడ్ డ్రామా సోధోన్‌పథం నూతట్టందు.. వినయన్ దర్శకత ్వం వహించారు. ఈచిత్రం అక్కడ బ్లాక్‌బస్టర్ హిట్‌అ ందుకుంది.. ఆల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యారన్‌పై ప్రముఖ నిర్మాత సిహెచ్ సుధాకర్‌బాబు ఈచిత్రాన్ని పులి పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.. ఎస్‌కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి



స్పందన వచ్చింది.. మార్చి 10న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదరప్రసాద్ పులి ట్రైలర్‌ను విడుదల చేశారు. అభినవ్ సర్దార్, సురేష్ కొండేటి తదితరులుపాల్గొన్నారు. నిర్మాత సుధాకర్‌బాబు మాట్లాడుతూ, ఈసినిమాను కొనటానికి చాలా కష్టపడ్డానని అన్నారు. ఈసినిమా చూసి ప్రసాద్ నాయక్ తండ్రిగారిపేరుతో సహనిర్మాతగా చేరారని అన్నారు.. పులి కొత్త అనుభూతి నిచ్చే చిత్రమన్నారు. కార్యక్రమంలో కెఎల్ దామోదరప్రసాద్, సురేష్ కొండేటి, అభినవ్ సర్దార్, ఎస్‌కె రామచంద్రనాయక్, ప్రసాద్ నాయక్ మాట్లాడారు.

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ ఫిల్మ్ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఫీల్‌గుడ్‌రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , దాసరి ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నాయి.. టీజీ విశ్వప్రాసద్ ,పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



ఈ చిత్రానికి వివేక్ కూచి భొట్ల సహనిర్మాత.. మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటి స్తోంది.. మార్చి 17న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఈచిత్రం నుంచి రెండో పాట టైటిల్ సాంగ్ ఆకట్టుకుం టోంది.. నాయికా నాయకుల మధ్య పరిచయం ఎలా ఏర్పడింది.. వారి ప్రయాణం ఎలా సాంగింది.. అనే విషయాలను తెలుపుతూ సాగే పాట ఇది.. వీరిద్దరి కెమిస్ట్రీ చాలా బాగా కుదరింది.. కార్యక్రమంలో గీత రచయిత భాస్కర భట్ల మాట్లాడుతూ, నాయిక, నాయకులమధ్య పరిచయగీతంగా రాయటం జరిగిందన్నారు. వారిద్దరూ అసలు ఎవరు? ఒకరికొకరు పరిచయం ఎలా ? దాని పరిణామ క్రమం ఏంటి అనేది తెలిపేలా సాగుతుందనానరు. ఈ పాట రాయటం చాలా సంతోషంగా ఉందన్నారు.

## నర్తు,సీతంరాజుల విజయమే లక్ష్యం కావాలి



కవిటి,మార్చి6(ప్రభాతవార్త):

స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థిగా నర్తు రామారావును అలానే పట్టబద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా సీతంరాజు సుదాకర్‌ను గెలిపించే విషయంలో మనమంతా విజయమే లక్ష్యంగా కృషిచేయాలంటూ జెడ్‌పి చైర్మన్ విజయసాయి రాజుతోపాటు పలువురు వైసిపి నేతలు స్థానిక ఎంపిపి కడియల పద్మప్రకాష్‌లు అలానే ఇతరత్రా పదవుల్లో వ్యక్తులు ఘంటాపథంగా తెతియజేసారు.ఈమేరకు సోమవారంనాడు మండలంలో జగతి తదితర గ్రామాల్లోగల పాఠశాలల్లోను అలానే స్థానిక ప్రజాప్రతినిధులును కలిసి నర్తు రామారావు,సీతారాం సుదాకర విజయమే మన లక్ష్యంగా ముందుకు సాగాలంటూ కోరారు.ప్రతి ఒక్కరు సిఎం జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలను గుర్తించి వైసిపి అభ్యర్థులుగా బరిలో ఉన్న నర్తు రామారావును అలానే సీతారాం సుదాకర్‌లను అత్యదిక మెజార్టీతో గెలిపించాలంటూ కోరారు.ఈ కార్యకమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,కర్రి గోపయ్య,కవిటి సర్పంచ్ పూగి లక్ష్మణరావు,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు,ఎఎంసి వైస్‌చైర్మన్ ఎలమంచి నీలయ్య,వైసిపి నేతలు జల్లు యుగంధర్, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,ఎంపిటిసి పూడి నీలాచలం,పిన్నింటి జైరామ్‌లతోపాటు పలువురు పట్టబద్రులు, అబిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీచక్రపెరుమాళ్ళస్వామి డోలోత్సవాలు



కవిటి,మార్చి6(ప్రభాతవార్త):

మండలం బెజ్జిపుట్టుగ గ్రామములో వెలిసియున్న శ్రీచక్రపెరుమాళ్ళస్వామి డోలోత్సవాలు అంగరంగ వైభోగంగా ఘనంగా జరుగుతున్నాయి.అందులో బాగంగా సోమవారంనాడు జిల్లాపరిషత్ చైర్మన్ పిరియా విజయసాయిరాజు,మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,కర్రి గోపయ్య,స్థానిక సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి,ఎంపిటిసి పూడి నీలాచలం,అలానే మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్‌లతోపాటు పలువురు వైసిపి నేతలు శ్రీచక్రపెరుమాళ్ళ స్వామిని దర్శించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్బముగా ఆలయ ధర్మకర్తలు పొందల క్రిష్టారావు జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులకు ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమములో వైసిపి నేతలు ఎస్‌పి ప్రవీణ్,నల్లాన శ్రీనులతోపాటు పలువురు అబిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరంజీవి విజయమే అబివృద్దికి సోపానం



కవిటి,మార్చి6(ప్రభాతవార్త):

పట్టబద్రుల ఎంఎల్‌సిగాబరిలో ఉన్న వేపాడ చిరంజీవి విజయం అభివృద్ధికి సోపానం కావాలంటూ మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్ అన్నారు.ఈమేరకు సోమవారంనాడు కవిటిపంచాయితీలో వివిద గ్రామాల్లో పర్య టించి పట్టబద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా బరిలో ఉన్న చిరంజీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఉత్తరాంధ్ర అభివృద్ధికి సహకరించాలంటూ కోరారు.చిరంజీవి ఎందరో నిరుద్యోగులకు దికూచిగా ఉంటూ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంతోపాటు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి ఆయనకు గెలిపిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధికి నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం లబిస్తుందని ఘంటాపథంగా తెలియజేసారు.ఈ కార్యక్రమములో మండలపార్టీ అధ్యక్షులు మణిచంద్రప్రకాష్,బిసి సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కొర్రాయి వాసుదేవరావు,లోళ్ళ శ్రీనివాసరావులతోపాటు పలువురు దేశంనేతలు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం



మందస, మార్చి 6 ప్రభాతవార్త

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి అభ్యర్థిగా ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో సీతంరాజు సుధాకర్ మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్నారు. కావునా మనందరం సీతంరాజు సుధాకర్ పేరు ఎదురుగా 1 అని రాసి మీ అమూల్యమైన ఓటును వేసి మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అఖండమైన మెజార్టీతో గెలిపించాలని మంత్రి డాక్టర్ అప్పలరాజు ఆదేశాలు మేరకు భేతాళపురం గ్రామంలో భారతీయ విద్యానికేతన్ డైరెక్టర్ పూజారి కామయ్య, గ్రాడ్యుయేట్ యువకులకి వ్యక్తిగతంగా కలవడం జరిగిందని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ తెలిపారు.

## డాక్టర్ దుర్గారావు పరామర్శ



మందస, మార్చి 6 ప్రభాతవార్త

మందస మండలం పొత్తంగి గ్రామానికి చెందిన బోర శేషగిరి కుటుంబాన్ని పలాస నియోజకవర్గపు జనసేన సమన్వయకర్త డాక్టర్ దుర్గారావు పరామర్శించారు. ఆదివారం నాడు రోడ్డు ప్రమాదంలో మరణించిన శేషగిరి జనసేన పార్టీకి ఎనలేని సేవలు చేశారని దుర్గారావు పరామర్శించారు. ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించిన శేషగిరి జనసేన పార్టీకి ఎనలేని సేవలు చేశారని దుర్గారావు గుర్తు చేసుకున్నారు. రోడ్డుప్రమాదంలో శేషగిరి మరణం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శేషగిరి కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, త్వరలో వారి కుటుంబం కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అన్నారు. దుర్గారావుతో పాటు జనసైనికులు శేషగిరికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఘనంగా కామ దహనం

గార, మార్చి 6 ప్రభాతవార్త

శ్రీకూర్మంలోని డోలోత్సవంలో భాగంగా సోమవారం కామ దహన కార్యక్రమం ఘనంగా జరిగింది. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి డోలో మండపం వద్ద కామ దహన కార్యక్రమం ఆలయ ప్రధానార్చకులు సీతారామ నృసింహాచార్యులు జరిపించారు. ఆలయ ఇఒ జి.గురునాధరావు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ధాన్యం కొనుగోలు చేయాలి

గార, మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని రైతులు పండించిన వరి పంటను రైతులు అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు ఆపడంతో రైతులు వద్ద నున్న ధాన్యం తక్కువ ధరకు కొనడంతో కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహిస్తున్నారు.

## మహిళల భద్రత మా బాధ్యత



ఆమదాలవలస, మార్చి 6 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా పోలీస్ యంత్రాంగం పాఠశాలలు, కళాశాలలు గ్రామాలలో కలియతిరిగి ప్రదర్శించడమే కాకుండా విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నారు. మహిళ భద్రత మా బాధ్యత అనే నినాదంతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగా ఎంపిక చేసిన మహిళ, పురుష కానిస్టేబుళ్లు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సోమవారం తొగరాం ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్ బాలికపై దాడికి దిగిన వారి ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆ వ్యక్తికి 5 నుంచి 10ఏళ్ల జైలు శిక్ష విధించడం జరుగుతుంది. అమ్మాయిలపై ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠినమైన శిక్ష ఉంటుందని చెప్పారు. ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగించరాదు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ వేధింపులకు పాల్పడిన వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలి. 100, 112 నంబర్లకు తెలియజేయాలి. మనసు, మాపు కంట్రోల్‌లో ఉంచుకుని చదువులపై దృష్టిసారించాలి. వేధింపులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఫోక్సో చట్టం కింద శిక్షించబడతారు.


## ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ని గెలిపించాలని వైకాపా ప్రచారం



సంతబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిధిలోని నౌపడ1, నౌపడ 2, సంతబొమ్మాళి 1, సంతబొమ్మాళి 2, నరసాపురం సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో సోమవారం వైసిపి తరపున పోటీ చేస్తున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని మండల వైకాపా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను ఓటర్లను కలిసి రాష్ట్ర భవిష్యత్తు కోసం సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కళ్లి గోవింద్, మండల వైకాపా కన్వీనర్ కర్రి సతీష్, వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు పిలక రవికుమార్‌రెడ్డి, వీరుపల్లి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



వీరఘట్టం, మార్చి 6 ప్రభాతవార్త

ఎస్సీ టీచర్స్ ఫెడరేషన్, దళిత పరిరక్షణ సమితి పే బ్యాక్ సొసైటీ క్యాలెండర్, డైరీలను సోమవారం మండల విద్యాశాఖాధికారి పట్నీ కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండాలని సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాలన యంత్రాంగంలో ఒక భాగమేనని, కొన్ని అనుకూల పరిస్థితులు వల్ల ఉపాధ్యాయులపై పని భారం, ఒత్తిడి పెరిగి ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఎపిజిఎలిఐ, పిఎఫ్ రుణాలు సకాలంలో అందివ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో వీరఘట్టం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంపోలు సూర్యనారాయణ, బుడ్డ ప్రసాదరావులతో పాటు ఆ సంఘ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీరాములు, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ, ఎస్టీ టిఎఫ్ అధ్యక్షులు అన్నా వెంకటరావు, ప్రధాన కార్యదర్శి శైల రమేష్‌బాబు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## నాకు మరో అవకాశం ఇవ్వండి : పివిఎన్.మాధవ్

ఆమదాలవలస, మార్చి 6 ప్రభాతవార్త

బిజెపి చేసిన అభివృద్ధిని చూసి నాకు మరొక్కసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండని ఎమ్మెల్సీ అభ్యర్థి పివిఎన్ మాధవ్ అన్నారు. సోమవారం ఆమదాలవలస కొర్లు హాల్, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పట్టభద్రులను కలిసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన రంగాల్లో అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించిందని అన్నారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధి జరగాలంటే నాకు మరోసారి అవకాశం ఇవ్వాలని మాధవ్ కోరారు. ప్రత్యేక రైల్వేజోన్ బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పైడి వేణుగోపాల్, శ్యాంల ఉమామహేశ్వరి, సూరపునాయుడు, గురుగుబెల్లి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## కరకవలస డీలర్‌పై 6ఎ కేసు



జలుమూరు, మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని కరకవలస డీలరు సనపల కృష్ణారావు రేషన్‌షాపులో గ్రౌండ్‌లెవల్‌కు ఈపాస్ మిషన్‌కు మధ్య రేషన్ సరుకులు తేడా ఉన్నందున సనపల కృష్ణారావుపూ 6ఎ కేసును విజిలెన్స్ అధికారి ఆర్.అప్పలనాయుడు నమోదు చేసినట్లు సిఎస్‌డిటి గణేష్ తెలిపారు. గ్రౌండ్ లెవల్‌లో రేషన్ సరుకులు తేడా ఉన్నందున ఈ కేసును నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో సింహాచలం, విజయబాబు పాల్గొన్నారు.

## జలుమూరులో గాలికుంటు వ్యాధికి టీకాలు



జలుమూరు, మార్చి 6 ప్రభాతవార్త

స్థానిక పశువుల ఆసుపత్రి పరిధిలో పశువులకు గాలికుంటు వ్యాధిని నివారించుటకు అవగాహన కల్పించినట్లు టెక్కలి డిడి వి.జయరాజ్ తెలిపారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంను ఈ నెల 1 నుంచి 31 వరకు (నెల రోజులు) జరుగుతున్నట్లు ఎడి ఎం.లోకనాథం తెలిపారు. మండలంలో 5,150 పశువులు ఉన్నట్లు పశువైద్యాధికారి ఎం.దీప్తి తెలిపారు. టెక్కలి డివిజన్‌లో 16 మండలాల్లో తెలుపు, నలుపు పశువులు 2లక్షల 26వేలుపశువులు ఉన్నాయని ఈ కార్యక్రమంలో 261 మంది సిబ్బంది నియమించినట్లు ఈ ఆసుపత్రి పరిధిలో 8 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎహెచ్‌ఎలు, ఎల్.అరుణ్, పి.సురేష్‌కుమార్, ఓఎస్ శాంతారావు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి జాబ్‌కార్డులతో పనిలోకి రావాలి



మెళియాపుట్టి, మార్చి 6 ప్రభాతవార్త

ఉపాధిహామీ పనులు చేసే వేతనదారులు ప్రతి ఒక్కరు కూడా జాబ్‌కార్డులు పట్టుకుని ఉపాధిహామీ పనులకు హాజరు కావాలని ఎపిఓ రవి అన్నారు. ఆయన సోమవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో జరుగుతున్న వరదకట్ట పనులను పరిశీలించారు. ఉపాధి వేతనదారులకు పలు సలహాలు, సూచనలు అందిచారు. సమయపాలన పాటిస్తూ కొలతల ప్రకారం పనులు చేయాలని అన్నారు. శ్రీకాకుళం జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకుల ఆదేశాల మేరకు ప్రతిరోజు నిర్ధిష్ట వేతనానికి పని చేసే విధంగా సిబ్బంది చూడాలని అన్నారు. ఆయనతో పాటు పలువురు ఉపాధిమేట్లు, వేతనదారులు ఉన్నారు.

## పట్టభద్రులు సైతం వైసీపీకి పట్టం కడతారు



మెళియాపుట్టి, మార్చి 6 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అనూహ్య మెజార్టీతో విజయ ఢంకా మోగించడం ఖాయమని మెళి యాపుట్టి వైసీపీ నాయకులు పలువురు అన్నారు. సోమవారం మండలంలోని భరణికోట, కరజాడ, మర్రి పాడుకే తదితర గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో ఉన్న పట్టభద్రులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జనరంజక పాలనకు పట్టభద్రులు సైతం పట్టం కడతారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అంతా ఏకతాటిపై నివాలని తెలియజేశారు. పార్టీపై అసత్య ప్రచారాలు విపక్షాలు చేసే అవకాశం ఉందని, జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని వర్గాలకు సమన్యాయం చేశారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటిసి గోడ ఎండయ్య, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్‌కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, ఉప కన్వీనర్ తేజారావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటిసిలు తదితర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



కోటబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త

జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ పథకంలో భాగంగా మార్చి 1 నుంచి 31 వరకు టీకాలు వేసే కార్యక్రమం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం జరుగనున్నదని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని కన్నేవలస గ్రామంలో 94 ఆవులకు టీకాలు వేశారు. అలాగే ఐఎన్‌ఎపిహెచ్ టాగ్స్‌ని నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విస్తృతంగా ప్రచారం నిర్వహించి 31 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈయనతోపాటు పశువైద్య సహాయకుడు కె.ముకుందరావు ఉన్నారు. అలాగే నిమ్మాడ పశువైద్య కేంద్రం పరిధిలోని చిన్న హరిశ్చంద్రపురం, పెద్దహరిశ్చంద్రపురం గ్రామాల్లో 186, గురువెల్లిపేటలో 61 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ తెలిపారు. గాలికుంటు వ్యాధి బారిన పడిన పశువుల్లో అధిక జ్వరం, నోటినుంచి చొంగ కారడం, గిట్టల మధ్య పుండ్లు అవ్వడం, వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే పశువులు చనిపోయే ప్రమాదం ఉందని, అందువలన తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని ఆయన కోరారు. ఈయనతోపాటు లైవ్‌స్టాక్ అసిస్టెంట్ కె.లక్ష్మినర్సమ్మ, పశువైద్య సహాయకులు ఎం.బలరాం, గోపాలమిత్ర, కనకరాజు, సంతోష్‌లు ఉన్నారు.

## ఎమ్మెల్సీ సీతంరాజును గెలిపించండి



బూర్జ, మార్చి 6 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, ఉద్యోగ కల్పన కావాలన్నా ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాల్సిందేనని మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు యువతకు పిలుపునిచ్చారు. బూర్జ మండలం, కొరగాం సచివాలయం పరిధిలో ఉన్న కొరగాం, బోరగవలస, వైకుంఠపురం పంచాయతీలో వున్న వైకుంఠపురం, బొడ్డపాడు, ఉప్పినివలస సచివాల యంపరిధిలో గల ఉప్పినివలస, జంగాలపేట గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లును కలిసి వైఎస్సార్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరపున ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, ఎంపిపి ప్రతినిధి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, స్థానిక సర్పంచ్‌లు వెంకట సత్యం, బొడ్డేపల్లి శ్రీరామ్మూర్తి, ఎంపిటిసి నరసింగరావు, కార్యకర్తలు, పది మంది బూర్జ గ్రాడ్యుయేట్ ఎలక్షన్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## సేట్‌లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆదేశాలతో కెజిబివిలో న్యాయవిజ్ఞాన సదస్సు



కొత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు ఎస్.మణి (జూనియర్ సివిల్‌జడ్జి) ఆమదాలవలస, ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్, మండల న్యాయసేవా సంఘం కొత్తూరు వారి ఆదేశాల మేరకు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉద్దేశించి న్యాయ విజ్ఞాన సదస్సును మండలంలోని వసప గ్రామంలోని కెజిబివిలో నిర్వహించారు. ఈ మేరకు న్యాయవాదులు ఎం.అప్పారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు యందు గౌరవంగా ఉండాలని, చక్కగా చదువుకోవాలని, అలాగే లక్ష్య సాధన పట్ల అంకితభావంతో, చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని సూచించారు. అలాగే చిన్న పిల్లలు పట్ల లైంగిక వేధింపుల చట్టం, ర్యాగింగ్, గృహహింస, విద్యార్థి హక్కులు బాధ్యతలు మరియు బాల్య వివాహాల నిరోధక చట్టంమరియు వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాడ రాజు, ఎ.ధర్మారావు, సిహెచ్.రవికుమార్, సిహెచ్.ప్రసాద్ ఫల్గుణరావు, టి.నూకరాజు, సూపరింటెండెంట్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కొత్తూరు స్కూల్ అధ్యాపక సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## వేపాడ గెలుపునకు పట్టబద్రులు కృషి చేయాలి



కోటబొమ్మాళి, మార్చి 6 ప్రభాతవార్త

ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపుకు పట్టభద్రులు కృషి చేయాలని సీనియర్ టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్‌లు అన్నారు. సోమవారం మండలంలోని లకందిడ్డి, కెజిబివి పాఠశాల, కోటబొమ్మాళి గ్రామ సచివాలయం, నీలంపేట, కిష్టపురం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి ప్రాధాన్యత ఓటు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, టీడీపీ నాయకులు కర్రి అప్పారావు, గుండ లక్ష్మణరావు, సిమ్మ సింహాచలం, పల్లి రాంబాబు, కర్రి చల్లయ్య, వెలమల రాము, తదితరులు ఉన్నారు.

## బ్రెడ్స్ ఏరియా గిరిజన గ్రామాల్లో హెచ్ఎస్‌బిసి కన్సల్టెంట్ క్షేత్ర పర్యవేక్షణ

కొత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని బ్రెడ్స్ ఏరియా పరిధిలోని గిరిజన గ్రామాలైన మామిడిపల్లి పూతికగూడల్లోని పలువురు గిరిజన రైతులు జీడి, మామిడి తోటలు సోమవారం హెచ్ఎస్‌బిసి ప్రాజెక్ట్ కన్సల్టెంట్ నీరజా సుందర్ పర్యవేక్షణ చేపట్టారు. ఈ మేరకు ఆమె రెండు గ్రామాల్లో ఇదివరకు ప్రాజెక్ట్ సాయంతో బ్రెడ్స్ ద్వారా గిరిజన రైతులకు అందించిన ఇన్‌పుట్స్ గురించి నేరుగా రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ప్రాజెక్ట్ సాయంతో అందించిన జీడిమామిడి తోటలను ఏ విధంగా సంరక్షణ చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జీడిమామిడి తోటలకు తెగుళ్లు వస్తే ఎటువంటి నివారణా చర్యలు చేపడుతున్నారో గిరిజన రైతులకు అడిగి తెలుసుకున్నారు. అలాగే సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల గురించి రైతులను అడగగా అవలంభిస్తున్న సేంద్రీయ పద్ధతులను వివరించారు. గిరిజన రైతులు అవలంభిస్తున్న పద్ధతుల పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. అదేమాదిరిగా ప్రాజెక్ట్ పరిధిలో ఏర్పాటు చేసిన శ్రీఆకులమ్మతల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం గురించి ఎఫ్‌పిఓ బోర్డు డైరెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్‌పిఓ సభ్యుల సభ్యత్వం వాటాదనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎఫ్‌పిఓ ద్వారా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక గురించి నేరుగా బోర్డు డైరెక్టర్ల సభ్యులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆకులమ్మతల్లి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం పండిస్తున్న పంటల వివరాలతో పాటు రైతులు ఆదాయ మార్గాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు కుటుంబ బాధ్యతల్లో మహిళల పాత్ర ఏమేరకు ఉందో మహిళా రైతులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎస్‌బిఎసి ప్రాజెక్ట్ కన్సల్టెంట్ నీరజా సుందర్ బ్రెడ్స్ ప్రతినిధులు కోదండపాణి జగన్నాధ్ బెహరా, ఆర్.హేమలతలు శ్రీఆకులమ్మ తల్లి బోర్డు డైరెక్టర్లు ఎస్.రాజు, ఎస్.వెంకటరావులతో పాటు సభ్యులు, రైతులు ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు పక్కి సరస్వతి, సవర ఆనందరావు, బ్రెడ్స్ సిబ్బంది ఆర్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకంగా పని చేయాలి



కొత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు ప్రజల సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేసి పని చేయాలని సోమవారం కొత్తూరు ఎంపిడిఓ ఎం.పావని హితవు పలికారు. గ్రామసచివాలయాల సిబ్బంది స్పందన కార్యక్రమాల్లో ఫిర్యాదులు అందించేందుకు వచ్చిన ఫిర్యాదుదారుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు ఇటీవల చాలా అభియోగాలు ఉన్నాయని తెలిపారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన వారితో సచివాలయ సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సచివాలయ సిబ్బందిపై చర్యలు కోసమై పై అధికారులకు ఫిర్యాదుకు వెనుకాడేది లేదని ఎంపిడిఓ పావని అసహనం వ్యక్తం చేశారు. అలాగే ఆ సచివాలయ సిబ్బందిపై చర్యలకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. ఇదే విషయమై సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పర్యవేక్షణ చేపట్టాలని ఆమోదేశించారు. స్పందన కార్యక్రమానికి హాజరు కాని సిబ్బంది వివరాలు ఎప్పటికప్పుడు కార్యాలయానికి అందించాలన్నారు. ఎంతో ఖర్చుతో ప్రభుత్వం సచివాలయ సిబ్బందికి ఏకరూప దుస్తులు అందిస్తే ఇప్పటికీ సిబ్బంది తమ విధులకు హాజరయ్యే సమయంలో యూనిఫాం లేకుండా విధులు నిర్వహిస్తుండడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శత శాతం ఏకరూప దుస్తులతో హాజరు కాని సిబ్బంది పట్ల కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. కావున ప్రతి సచివాలయ సిబ్బంది విధిగా వారి వారి విధులకు ఏకరూప దుస్తులతో రావాలని ఈ సందర్భంగా సూచించారు

## వేపాడ చిరంజీవిని గెలిపించండి

ఇచ్ఛాపురం, మార్చి 6 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ కోరారు. మండలంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. డొంకూరు, బూర్జపాడు, ఈదుపురం, ధర్మపురం, లొద్దపుట్టి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, రత్తకన్న మున్సిపల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సత్యసాయి, ఆదిత్య విద్యాసంస్థలు, బాలుర ఉన్నత పాఠశాల, మున్సిపల్‌బాలికోన్నత పాఠశాల, బాలుర జూనియర్ కళాశాల రవీంద్రభారతి, పురుషోత్తపురం మోడల్‌స్కూల్, కస్తూర్బా స్కూళ్లలో ప్రచారం నిర్వహించారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి



ఇచ్ఛాపురం, మార్చి 6 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ కా ంగ్రెస్‌పార్టీ తరపున పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. 4, 5, 6 మరియు 11 వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్‌లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్య, సాలిన ఢిల్లీ, మధుమూర్తి, నీలాపు ఢిల్లీ, టెంక లోకేష్, ప్రకాశరావు పట్నాయక్, పరపటి కోటి, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధిపై గళం విప్పేందుకే ఈ పోటీ



పాలకొండ, మార్చి 6 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై గళం విప్పి ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కుల సాధనకై ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థి కోరాడ్ల రమాప్రభ తెలిపారు. సోమవారం ఆమె పాలకొండలో విలేకర్లతో కాసేపు మాట్లాడారు. 250 ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్ ప్రజాసంఘాలు కలిపి అభ్యర్థిగా తనను ప్రకటించారన్నారు. ఉత్తరాంధ్ర విద్య, ఉపాధి, వ్యవసాయం, వైద్య రంగాల్లో వెనుబడి వుందన్నారు. గిరిజన యూనివర్సిటీ, పెట్రోలియం యూనివర్సిటీ, రైల్వేజోన్ వంటి సాధనకు తనవంతు కృషిచేసేందుకు సిద్దంగా వున్నానని, ఎంఎల్‌సి ఎన్నికల్లో తనను గెలిపించి అవకాశమిస్తే సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తిరుపతిరావు, ప్రభాకర్, రమణారావు తదితరులున్నారు


## ఎమ్మెల్సీగా మరో అవకాశం ఇవ్వండి... ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తాను

పాతపట్నం, మార్చి 6 ప్రభాతవార్త





మాకు అన్ని వర్గాల వారిని కలిసినప్పుడు అభయం ఇస్తున్నారని ఎమ్మెల్సీగా గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి పి.వి.ఎన్.మాధవ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా సోమవారం పాతపట్నంలో ఉన్న స్కూళ్లు, కాలేజీలలో ఉన్న పట్టభద్రులను కలిసి ఓటు వేయమని కోరుతున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చేరువై ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నానని ప్రజా స్పందన బాగానే ఉందని తెలియజేశారు. ముఖ్యంగా ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారని, ముఖ్యంగా భారతీయ జనతాపార్టీ కేంద్రంలో అధికారంలో ఉందని, రాష్ట్రంలో బిజెపి తరపున ఒక ప్రజాప్రతినిధిగా ఉండటం వల్ల రాష్ట్రానికి మరియు మన ప్రాంతానికి చాలా ఉపయోగం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయగలిగే సత్తా సామర్థ్యం బిజెపి పార్టీకి ఉందని తెలియజేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించానని ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని తొలగించే ప్రయత్నంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేశామని ముఖ్యమంత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి జాతీయ రహదారులు అనుసంధానం చేస్తూ నేషనల్ హైవే 16 ఇచ్ఛాపురం నుంచి రాజమండ్రి వరకు ఎక్స్‌ప్రెస్ హైవే అనుంధానంతో ఈ ప్రాంతం ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామనేది కూడా మీ కళ్ల కట్టినట్లు కనిపిస్తుందని అలాగేమరో కొత్తగా 8 హైవేలు ప్రతిపాదించామని దానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ ఆమోదించారు. నేషనల్ హైవే 15 కూడా అనుసంధానం చేస్తున్నామని రాజమండ్రి నుంచి కొవ్వూరు, చింతపల్లి, పాడేరు, అరకు మీదుగా విజయనగరం హైవేకు అనుసంధానం చేస్తున్నామని అలాగే విశాఖపట్నం రాయపూర్ ఎక్స్‌ప్రెస్ హైవేగానే కాకుండా ఎకనామిక్ కారిడార్‌గా ప్రకటించడం ద్వారా మన ప్రాంతం యొక్క స్వరూపమే మారిపోతుందని త్వరలో వ్యాపార వాణిజ్య కేంద్రాలు కూడా రాబోతున్నాయని ఈ కారిడార్ వల్ల విజయనగరం పార్వతీపురంకు బాగా ఉపయోగపడుతుందని అలాగే శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస, పాతపట్నం మీదుగా రాయగడకు వెళ్లే ఇంకొక హైవేను అనుసంధానం చేస్తున్నావని దీని ద్వారా మన ప్రాంత స్వరూపమే మారిపోతుందని, అలాగే రామభద్రాపురం, పాలకొండ మీదుగా రాయగడ వరకు ఇంకో హైవే లైన్ ప్రతిపాదిసుతన్నామని అలాగే నిన్న విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో ఒక అద్భుతమైన హైవేను కూడా ప్రతిపాదించారని విశాఖపట్నం నుంచి భోగాపురంకు అనుసంధానం చేస్తూ ఎక్స్‌ప్రెస్ హైవేను 6వేల కోట్ల రూపాయలతో నిర్మాణం చేస్తామని చెప్పడం జరిగిందని మొత్తం మీద లక్ష కోట్ల పెట్టుబడుల్లో మన ప్రాంతం యొక్క స్వరూపం అద్భుతమైన గ్రోత్ ఇంజన్‌గా తయారు కానున్నదని మొత్తం మీద ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని నిర్మూలించి అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా ఒక భారతీయ జనతాపార్టీకే ఉందని అలాగేమూడు పోర్ట్‌లు గంగవరం, విశాఖపట్నం, భావనపాడు పోర్టులను కలుపుతూ హైవేలు అనుసంధానం చేస్తున్నామని ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సహకారంతో నితిన్ ఘట్కారి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమమని, అలాగే విశాఖకు రైల్వేజోన్ తీసుకొచ్చామని మన ప్రాంతంలో ఉన్న అన్ని రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేస్తున్నామని అలాగే ఆర్ఆర్‌బి సెంటర్ కూడా రానున్నదని, అలాగే మన ప్రాంతంలో 19 ఏకలవ్య పాఠశాలలు కూడా కేంద్ర ప్రభుత్వ సహకారంతో తీసుకొచ్చామని అలాగే ట్రైబల్ ఏరియాలో కూడా ప్రతి మండలానికి ఓ స్కూలు ఏర్పాటు చేస్తున్నామని గిరిజన విశ్వ విద్యాలయాలు గాని ఐఐటి సెంటర్లు గానీ అనేక సెంట్రల్ గవర్నమెంట్ స్కిల్ డెవలప్‌మెంట్ స్పాన్సర్ స్కీములు కూడా రానున్నాయని మన జిల్లాకు పేరు గాంచిన పొందూరు ఖద్దరుకు విశేష ప్రాధాన్యత ఇచ్చేందుకు నిర్మల సీతారామన్ కృషి చేస్తున్నారని విజయనగరానికి సంబంధించి మామిడి తాండ్ర విశాఖపట్నంకు సంబంధించిన ఏటికొప్పాక బొమ్మలు, శ్రీకాకుళం పొందూరు ఖద్దరుకు విశేషత ప్రపంచ మొత్తానికి తెలిసే విధంగా ప్రయత్నం జరుగుతుందని మళ్లీ నన్ను ఎమ్మెల్సీగా గెలిపించినట్లయితే శ్రీకాకుళం జిల్లాకి ఒక నేషనల్ ఇంపార్టెంట్ సెంటర్ ఇన్‌స్టిట్యూషన్ తీసుకు రావడానికి వాగ్దానం చేస్తున్నానని ఉత్తరాంధ్ర సృజల స్రవంతి పోలవరం పనులు శరవేగంగా పూర్తి చేసి శ్రీకాకుళం జిల్లా బాహుదా నది వరకు గోదావరి నీళ్ల ప్రవహించేటటువంటి ప్రయత్నం చేస్తున్నామని, మూడు జిల్లాల్లో ఉన్నటువంటి అనేక ప్రధానమైన నీటి ప్రాజెక్టులను సందర్శించడం చేస్తున్నానని అన్నారు. స్వదేశీ సందర్శన్ ప్రాజెక్టు ద్వారా అరకు, పాడేరుకు 120 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆ ప్రాతిపదికనే మహేంద్రగిరి పర్వతాన్ని కూడా డెవలప్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని మన ప్రాంతంలో తినుబండారాలకు విశేష ప్రాధాన్యత ఉందని, బందర్ లడ్డు, కాకినాడ కాజా, మాడుగుల హల్వా, మందస కోవా, సారవకోట చుప్పులు వీటికి విశేష గుర్తింపును తీసుకు రావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. అలాగే గూనచారు, ఉలవచారు అందరికి తెలిసినా గాని గూనచారు ఉన్న విషయం ఎవరికీ తెలియదని మరుగున పడిపోయిందని దాన్ని కూడా ప్రాచుర్యంలో తీసుకొస్తామని, మన ప్రాంతంలో రైల్వేస్టేషన్‌లు అభివృద్ధి చేస్తామని, గుణుపూర్ నుంచి నౌపడ వరకు రైల్వే డబల్ లైన్ ప్రతిపాదనలు ఉన్నాయని ఈ విధంగా ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకుని ఉన్నానని, పట్టభద్రులందరూ మీ అమూల్యమైన ఓటరు వేసి గెలిపించి మన ప్రాంత అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, పైడి వేణుగోపాలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వంజంగి రమేష్, శ్రీకాకుళం జిల్లా జనరల్ సెక్రటరీ సలాన రాఘవరావు, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రాజాన అప్పారావు, ప్రసాద్, వి.వెంకటరమణ, పైల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సౌతిండియా హీరోయిన్‌పై మనసు పారేసుకున్న శుభ్‌మన్ గిల్!

**న్యూఢిల్లీ:** టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తనకు ఇష్టమైన సెలబ్రిటీ ఎవరో చెప్పాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శుభ్‌మన్‌గిల్ చెప్పిన సమాధానం ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌బ్యూటీ సారాఅలీఖాన్ పేరు చెప్పకుండా సౌతిండియన్ స్టార్ హీరోయిన్ రష్మిక మంధన్న అంటే తనకు చాలా ఇష్టమని గిల్ పేర్కొన్నాడు. దాంతో ఫ్యాన్స్ రష్మిక, గిల్ ఫొటోలతో నెట్టింట వైరల్ చేస్తున్నారు. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్, రష్మిక పేర్లు ట్రెండింగ్‌లో నిలిచాయి. టాలీవుడ్ టాప్ హీరో విజయ్ దేవరకొండ లవర్‌పైనే శుభ్‌మన్‌గిల్ మనసు పారేసుకున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. ఓ చానెల్‌లోమాట్లాడిన శుభ్‌మన్‌గిల్ ఇష్టమైన నటిఎవరు? అని అడగ్గా ముందుగా సమాధానం దాటవేయడానికి ప్రయత్నించాడు. కానీ హోస్ట్ పట్టుబట్టడంతో ఓపెన్ అయ్యాడు. తనకు రష్మిక మంధన్న అంటే ఇష్టమని స్పష్టం చేశాడు. ఇక రష్మిక రియాక్షన్‌కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్‌తో శుభమన్‌గిల్ ప్రేమాయణం నడుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా ఒకరినొకరు ఫాలో అవడంతో పాటు ఒకే తరహా పోస్టులు పెట్టడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. అయితే కొద్ది రోజులకు ఈ ఇద్దరూ విడిపోయారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత గిల్ బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్‌అలీఖాన్ కూతురు సారా అలీఖాన్‌తో డేటింగ్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ రూమర్లను నిజం చేస్తూ ఈ ఇద్దరూ కలిసి కాఫీ షాపులకు వెళ్లడం, డిన్నర్లు చేయడం వంటి పనులు మీడియాకు చిక్కడంతో ఇద్దరిమధ్య ప్రేమ నిజమేననే ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలోనే శుభ్‌మన్‌గిల్ తన క్రష్ రష్మిక మందన్న అని తెలపడం మరో చర్చకు దారి తీసింది. అయితే సారా అలీఖాన్‌తో ఉన్న ప్రేమాయణాన్ని సైడ్ ట్రాక్ ఎక్కించడానికే గిల్ ఇలా రష్మిక పేరు చెప్పాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. కన్నడ సినిమా కిరాక్ పార్టీతో నటిగా ఆరంగేట్రం చేసిన రష్మిక తెలుగు సినిమాలతో పాపులర్ హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. గీతాగోవిందంతో పాటు పుష్ప సినిమా ఆమెను స్టార్ చేసింది. ఇక పుష్ప సినిమాలోని శ్రీవల్లి కారెక్టర్ ఆమెను ప్యాన్ ఇండియా స్టార్‌గా నిలబెట్టింది. బాలీవుడ్‌లో పలు సినిమాలు నటించినా సక్సెస్ కాలేకపోయింది. ఇక రష్మిక మందన్న విజయ్ దేవరకొండతో డేటింగ్ చేస్తున్నట్లు రూమర్లు ఉన్నాయి.

## సెలెక్టర్లు రాజీనామా చేయాలి: గవాస్కర్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా సెలెక్టర్లపై టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశాడు. జట్టు ఎంపిక సరిగ్గా చేయనందుకు బాధ్యత వహిస్తూ వారు రాజీనామా చేయాలని సూచించాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మొదటి రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియా ఘోరంగా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. పిచ్‌లను భారత్ తమకు అనుకూలంగా మార్చుకుందని, అందుకే విజయం సాధించిందని ఆసీస్ మాజీ ఆటగాళ్లు, ఆ దేశ మీడియా అక్కసు వెళ్లగక్కింది. అయితే ఇండౌర్‌లో జరిగిన మూడో టెస్టులో కంగారులు విజయం సాధించడంతో వారి నోళ్లకు తాళం పడింది. అయితే ఆస్ట్రేలియా సెలెక్టర్లను భారత మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఇటీవల తీవ్రంగా విమర్శించాడు. ఆస్ట్రేలియా మాజీ ఆటగాళ్లు, కొన్ని మీడియా సంస్థలు పిచ్‌ల గురించి ఆలోచించడం మానేసి సెలెక్టర్లు ఏం చేస్తున్నారో గమనించాలని సూచించాడు. చాలా మంది ఆసీస్ మాజీ ఆటగాళ్లు కొన్ని మీడియా సంస్థలు తమ ఆటగాళ్లను విమర్శిస్తున్నాయి. నిజానికి వాళ్లు టార్గెట్ చేయాల్సింది సెలెక్టర్లను మొదటి రెండు టెస్టులకు అందుబాటులో ఉంటారో లేదో తెలియనప్పుడు ఆ ముగ్గురు ఆటగాళ్లను ఎలా ఎంపిక చేస్తారు? అంటే సగం సిరీస్‌కు కేవలం 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారన్నమాట. అప్పటికప్పుడు హడావుడిగా స్పిన్నర్ మాథ్యూ కునెమన్‌ను రప్పించారు. అలాంటి స్పిన్నర్ అప్పటికే జట్టులో ఉన్నాడు. ఒకవేళ ఆ ఆటగాడు జట్టుకు అవసరం లేదనుకుంటే అతడిని ఎంపిక చేయడం ఎందుకు. తర్వాత అతడి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం ఎందుకు? అంటే టీమ్ మేనేజ్‌మెంట్ 12 మంది ఆటగాళ్ల నుంచి 11 మందిని ఎంపిక చేసుకుంటుందా? ఇది మరీ విచిత్రంగా ఉంది. సెలెక్టర్లకు నిజంగా చిత్తశుద్ధి, బాధ్యత ఉంటే వారు రాజీనామా చేయాలి అని సునీల్ గవాస్కర్ వ్యాఖ్యానించారు. మార్చి 9 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆసీస్ మధ్య నాలుగో టెస్ట్ ప్రారంభం కానుంది.

# ప్రధానుల రాకతో టిక్కెట్లు బ్లాక్ చేయలేదు

## అవన్నీ గాలి వార్తలే!: జిసిఎ




**అహ్మదాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అహ్మదాబాద్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్ తొలి రోజు టికెట్లు ఆన్‌లైన్ వేదికగా అందుబాటులో ఉన్నాయని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ టెస్ట్ మ్యాచ్ చూసేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లు ముఖ్య అతిథులుగా రానున్నారు. ఇక ప్రధానుల రాక నేపథ్యంలో తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లను జిసిఎ బ్లాక్ చేసిందని ప్రచారం జరుగుతోంది. భద్రత నేపథ్యంలో టికెట్లు బ్లాక్ చేశారని కొందరంటే బిజెపి బిజెపి కార్యకర్తల కోసమే టికెట్లు అమ్మడం లేదని మరికొందరు కామెంట్ చేశారు. అయితే ఈ ప్రచారాన్ని జిసిఎ ఖండించింది. ఇవన్నీ గాలి వార్తలేనని స్పష్టం చేసింది. ప్రేక్షకులు లేకుండా టెస్ట్ మ్యాచ్‌ను నిర్వహిస్తే తమకు ఏం వస్తుందని ప్రశ్నించింది. టికెట్ల విషయమై జిసిఎ సెక్రటరీ అనిల్ పాటిల్ మీడియాతో మాట్లాడారు. నాలుగో టెస్ట్ తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లు బ్లాక్ చేశారని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదు. ఈ మ్యాచ్ తొలిరోజు ఆటకు సంబంధించిన టికెట్లు బుక్‌మై షో యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే భద్రతా కారణాల వల్ల కొన్ని ఎంపిక చేసిన సీట్లలో మాత్రం ప్రేక్షకులను అనుమతించడం లేదు. మిగిలిన సీట్లు అభిమానులు యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు అని స్పష్టం చేశారు. మరోవైపు క్రికెట్ ఆస్ట్రేలియా సైతం అహ్మదాబాద్ టెస్ట్‌కు సంబంధించిన టికెట్లు బుక్‌మై షోలో అందుబాటులో ఉన్నాయని ట్వీట్ చేసింది. ఇరు దేశాల ప్రధానులు రానున్న నేపథ్యంలో అహ్మదాబాద్ టెస్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియం అయిన నరేంద్రమోడీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుండగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొంటారని జిసిఎ భావిస్తోంది. అంతేకాకుండా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఈ మ్యాచ్ ఫలితంతోనే సిరీస్ విజేత తేలనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు 2,1తో ఆధిక్యంలో ఉన్న భారత్, చివరి మ్యాచ్ గెలిస్తే సిరీస్‌తో పాటు వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోనుంది. ఇక ఇండోర్‌లో పూర్తిగా టర్నింగ్ ట్రాక్ తయారుచేసి ఐసిసిఆగ్రహానికి గురైన బిసిసిఐ చివరి టెస్ట్‌లో ఎలాంటి వికెట్ తయారు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వ్యక్తిగత కారణాలతో ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్వదేశం పయనం కాగా స్టీవ్ స్మిత్ తాత్కాలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. ఇండోర్ టెస్ట్‌లో తనదైన సారథ్యంతో జట్టుకు విజయాన్నందించాడు. నాలుగో టెస్ట్‌కు కూడా కమిన్స్ దూరమవడంతో స్మిత్ సారథ్యంలోనే ఆసీస్ బరిలోకి దిగనుంది.

## టెస్టుల్లో పూర్వపు ఫామ్ అందుకోని కోహ్లీ



**అతను త్వరలోనే భారీ స్కోర్లు చేస్తాడని నా నమ్మకం**

**మద్దతుగా నిలిచిన ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ రికీ పాంటింగ్**

**న్యూఢిల్లీ:** టీమిండియా సూపర్ స్టార్ విరాట్ కోహ్లి తన పూర్వపు ఫామ్ అందుకోలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మళ్లీ ఫామ్ అందుకున్నట్లే కనిపించినా కూడా టెస్టుల్లో మాత్రం అతని చెత్త ఫామ్ కంటిన్యూ అవుతూనే ఉంది. అయితే ఆస్ట్రేలియా మాజీ లెజెండ్ రికీ పాంటింగ్ మాత్రం కోహ్లికి మద్దతుగా నిలిచాడు. టెస్టుల్లో కూడా కోహ్లీ తన పూర్వపు ఫామ్ త్వరలోనే అందుకుంటాడని తేల్చి చెప్పాడు. గతంలో దాదాపు మూడేళ్లపాటు కోహ్లి ఫామ్‌లో లేడు. అప్పుడు కూడా పాంటింగ్ మాత్రం అతనికి మద్దతుగానే నిలిచాడు. కోహ్లి ఒక ఛాంపియన్ ప్లేయర్ అని, అలాంటి వాళ్లు కచ్చితంగా తిరిగి ఫామ్ అందుకుంటారని చెప్పాడు. ఇప్పుడు కూడా అతను అదే విషయం చెప్పాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కోహ్లి పెద్దగా రాణించని సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు మూడు టెస్టులు ఆడిన కోహ్లి మొత్తమ్మీద కేవలం 111 పరుగులు మాత్రమే చేశాడు. అంతేకాదు, అంతకుముందు 50పైగా ఉన్న అతని టెస్టు సగటు కూడా 48కి పడిపోయింది. దీంతో అతన్ని కూడా జట్టులో నుంచి తీసేయాలని కొందరు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే వీళ్లందరికి భిన్నంగా పాంటింగ్ మాత్రం కోహ్లికి అండగా నిలిచాడు. ఖచ్చితంగా అతను పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వచ్చినట్లే టెస్టుల్లోనూ ఫామ్ అందుకుంటాడని స్పష్టం చేశాడు. కోహ్లి విషయంలో నేను ఎప్పటి నుంచో ఒకటే మాట చెప్తున్నా. అతని వంటి ఛాంపియన్ ప్లేయర్లు ఎలాగోలా మళ్లీ గాడిలో పడతారు. ప్రస్తుతానికి కొంచెం కరువులో ఉండొచ్చు. అతను పరుగులు చేయాలని మనం అంతా అనుకుంటాం. కానీ అతను చెయ్యలేకపోవచ్చు. కానీ కోహ్లి కూడా రియలిస్ట్. ఒక బ్యాటర్ పరుగులు చేయలేకపోతుంటే అతనికి కూడా విషయం అర్థం అవుతుంది. అందుకే ప్రస్తుతం పరుగులు లేకపోవడం గురించి నేను పెద్దగా పట్టించుకోను. అతను త్వరలోనే భారీ స్కోర్లు చేస్తాడని నా నమ్మకం అని పాంటింగ్ తేల్చేశాడు. అలాగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇరు జట్లలోని బ్యాటర్లు అంత గొప్ప ఫామ్ చూపించడం లేదు. ఎవరూ భారీ స్కోర్లు చేయలేకపోతున్నారు. దీనిపై కూడా పాంటింగ్ మాట్లాడాడు. ఈ సిరీస్‌లో ఎవరి ఫామ్ గురించి నేను పట్టించుకోను. ఎందుకంటే ఈ పిచ్‌లు బ్యాటర్లకు పీడకలలు. మొదటి రెండు టెస్టుల్లో ఓడిన తర్వాత మూడోది గెలవడానికి ఆసీస్ అద్భుతంగా పుంజుకుంది. ఈ పిచ్‌లపై బ్యాటింగ్ ఎంత కష్టంగా ఉందో మనకు కనిపిస్తూనే ఉంది. ఇది జస్ట్ కొంచెం టర్న్ ఎక్కువ ఉండటం వల్ల వచ్చిన సమస్య కాదు. ఈ పిచ్‌లపై బౌన్స్ ఎలా ఉంటుందో ఎవరికీ తెలియడం లేదు. దీంతో ప్రతి బంతికీ బ్యాటర్లు గెస్ చేస్తూ ఉండాల్సి వస్తోంది. దీంతో పిచ్‌పై బ్యాటర్లకు నమ్మకం పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాటింగ్ చేయడం మామూలు విషయం కాదు అని పాంటింగ్ వివరించాడు.

## బులియన్ మార్కెట్ కళకళ




**ముంబై, మార్చి 6:** ప్రపంచ దేశాలలో బంగారాన్ని అమితంగా కొనుగోలు చేసే దేశంగా భారత దేశానికి ఒకప్రత్యేకమైన స్థానం ఉంది. అయితే ఇటీవల కాలంలో బంగారం ధరల దూకుడుతో బంగారం కొనుగోలు చేయాలంటే భయపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల కారణంగా బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. రెండేళ్ల గరిష్టానికి బంగారం ధరలు పెరిగి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక ఈ సంవత్సరం ప్రారంభం నుంచి విపరీతంగా పెరిగిన బంగారం ధరలు, మధ్యలో అప్పుడప్పుడు కాస్త తగ్గినట్లుగా అనిపించినా, ఆ సంతోషం ఎంతోకాలం నిలవడం లేదు. మళ్లీ బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,550గా ఉంది. విజయవాడలో 10గ్రాముల 22క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,550గా కొనసాగుతుంది. విశాఖ పట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,550గా ఉంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24క్యారెట్లు రూ.56,700లుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.51,850గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,550గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,900లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,600లుగా ఉంది. ఇక బంగారంతో పాటు వెండి ధరలు హైదరాబాద్‌లో కిలో వెండి రూ.70వేలుగా కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.69,900లుగా ఉండగా, ముంబైలో, బెంగళూరులో, చెన్నైలోనూ కేజీ వెండి ధర రూ.70వేలుగానే నమోదు అవుతోంది.

## టాప్-20 కంపెనీలపై ఆర్‌బిఐ నజర్!



**ముంబై, మార్చి 6:** అదానీ–హిండెన్‌బర్గ్ వివాదం తర్వాత రిస్క్‌లను ముందుగానే గుర్తించేందుకుబ్యాంకుల నుంచి అత్యధికంగా రుణాలు తీసుకున్న కంపెనీలపై ఫోకస్ పెట్టాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. దీంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అత్యధికంగా రుణాలు కలిగిన టాప్-20 వ్యాపార సంస్థలను నిశితంగా గమనిస్తోంది. వాటి లాభదాయకత, పనితీరు, ఆర్థిక లావాదేవీలపై ఎక్కువగా ఫోకస్ పెట్టింది. బ్యాంకుల నుంచి లేదా బయట ఇతర మార్గాల్లో రుణాలు, కంపెనీపై ఒత్తిడికి సంబంధించిన విషయాలను సెంట్రల్ బ్యాంకు గమనిస్తోంది. ప్రస్తుతం ఉన్న సాధారణ పర్యవేక్షణకు అదనంగా ప్రస్తుత పరిశీలనను రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేసింది. దీని వల్ల భారీ రుణాలకు సంబంధించిన సమాచారం రిపోజిటరీకి అందుతుంది. తాజా పర్యవేక్షణ విధానం ద్వారా వ్యాపారాలపై ఏదైనా ఒత్తిడి ఏర్పడుతున్నప్పుడు ముందుగా వాటిని కట్టడిచేసేందుకు ఉపయోగపడుతుందని రిజర్వ్ బ్యాంకు భావిస్తోంది. పైగా ఈ చర్యల వల్ల భవిష్యత్తులో బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లకు వాటి వల్ల నష్టం జరగకుండా కాపాడుకునేందుకు వీలుందని వారు అభిప్రాయపడుతున్నారు. కంపెనీలకు చెందిన వ్యాపార నమూనాతో పాటు వాటి పనితీరును వివిధ పారామితులను వినియోగించి లోన్ పోర్ట్‌ఫోలియోను అధ్యయనం చేయడానికి ఆర్‌బిఐ పర్యవేక్షణ తోడ్పడుతుందని తెలుస్తోంది. ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడానికి బ్యాంకింగ్ రంగం, వ్యక్తిగత బ్యాంకులపై నిరంతరనిఘా ఉంచుతున్నట్లు ఆర్‌బిఐ గత నెలలో ఒక ప్రకటన ద్వారా వెల్లడించిన విషయం విదితమే. దేశంలో వరుస బ్యాంకు మోసాలు నమోదు కావడం, ఐఎల్‌అండ్ ఎఫ్‌ఎస్ డిఫాల్ట్‌ల తర్వాత బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలపై నిఘాను రిజర్వ్ బ్యాంకు పెంచింది. ఇలాంటి వాటి పర్యవేక్షణ, నియంత్రణ కోసం సెంట్రల్ బ్యాంకు 2019లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆయా విభాగాలు ఇలాంటి మోసాలు పెరగకుండా చూసేందుకు వ్యవస్థలను అప్రమత్తం చేసేందుకు కృషి చేస్తుంటాయి.

## వాహన రిటైల్ విక్రయాల్లో వృద్ధి



**న్యూఢిల్లీ, మార్చి 6:** ఫిబ్రవరి వాహన రిటైల్ విక్రయాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. ద్విచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహన విభాగాల్లో గణనీయ అమ్మకాలు అందుకు దోహదం చేశాయని వాహన డీలర్ల సమాఖ్య ఫాడా వెల్లడించింది. అన్ని విభాగాల్లో కలిపి రిజిస్ట్రేషన్ల సంఖ్య 17,75,424 యూనిట్లకు చేరింది. 2022 ఫిబ్రవరిలో ఈ సంఖ్య 15,31,196గా ఉండగా, తాజాగా 16శాతం వృద్ధి నమోదైంది. ప్రయాణికుల వాహన రిటైల్ విక్ర యాలు 11శాతం పెరిగి 2,87,182 యూనిట్లకు చేరాయి. కొత్త మోడళ్ల విడుదల, సరఫరాలో వృద్ధి, బుకింగ్‌ల రద్దు తగ్గడం, పెళ్లిళ్ల సీజన్ ఆరంభం వంటి అంశాలు విక్రయాలు పెరగడానికి దోహదం చేసినట్లు ఫాడా అధ్యక్షుడు మనీశ్ రాజ్ సింఘానియా తెలిపారు. కొత్త ఉద్గార ప్రమాణాలు ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుండడం, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడం వల్ల ద్విచక్ర వాహనాలకు డిమాండ్ పెరిగినట్లు తెలిపారు. వాణిజ్య వాహన విక్రయాలు ఫిబ్రవరిలో 17శాతం పెరిగి 79,027 యూనిట్లకు చేరాయి. కొవిడ్‌కంటే ముందుతో పోలిస్తే మాత్రం ఇంకా 10శాతం పుంజుకోవాల్సి ఉంది. త్రిచక్ర వాహన విక్రయాలు 81శాతం పెరిగి 72,994గా నమోదయ్యాయి. ట్రాక్టర్ల విక్రయాలు కూడా 14శాతం పెరిగి 68,988 యూనిట్లకు పెరిగాయి.

## జీరో మోటార్స్‌తో హీరో మోటోకార్ప్ డీల్




**వాషింగ్టన్, మార్చి 6:** దేశీయ ద్విచక్రవాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ అమెరికాకు చెందిన జీరో మోటార్ సైకిల్స్‌తో జట్టు కట్టింది. ఈ రెండు సంస్థలూ కలిసి ప్రీమియం ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను ఉత్పత్తి చేయనున్నాయి. ఈ మేరకు హీరో మోటార్ కార్ప్, జీరో మోటార్ సైకిల్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ల తయారు చేయడంలో నైపుణ్యం ఉన్న హీరో మోటార్ సైకిల్స్ సంస్థ ఈ ఒప్పందం ద్వారా ప్రీమియం ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాల తయారీలో హీరో సంస్థకు సహకారం అందిస్తుంది. హీరో గతేడాది సెప్టెంబర్‌లో జీరో మోటార్ సైకిల్స్ సంస్థలో 60 మిలియన్ డాలర్ల మేరకు ఈక్విటీ పెట్టుబడి పెట్టింది. ఈ తాజా ఒప్పందం గురించి హీరోమోటోకార్ప్ చైర్మన్, సిఇఒ పవన్ ముంజాల్ మాట్లాడుతూ, జీరో మోటార్ సైకిల్స్‌తో తమ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన మైలు రాయి అని అభివర్ణించారు. ప్రపంచంలో అతిపెద్ద మోటార్‌సైకిల్ తయారీ సంస్థ అయిన హీరో మోటోకార్ప్‌ను తమ భాగస్వామిగా కలిగి ఉన్నందున సంతోషిస్తున్నామని జీరో మోటార్‌సైకిల్స్ సిఇఒ శామ్ పాస్చెల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో హీరో లక్ష్య సాధనకు మరింత దోహదం చేస్తుంది. హీరో సంస్థ ఇప్పటికే విడా వి1 పేరుతో ప్రీమియం ఎలక్ట్రానిక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, మార్చి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు అండగా నిలిచాయి. ఇన్ఫోసిస్, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి వంటి దిగ్గజ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 456.88 పాయింట్లు పుంజుకొని 60,265.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 124.65 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కేన్సర్ చికిత్సలో ఉపయోగించే ఓ ఔషధానికి అలెంబిక్ ఫార్మాకు అమెరికా వైద్య నియంత్రణా సంస్థ అనుమతినిచ్చింది. దీంతో కంపెనీ షేరు సోమవారం 4.57 శాతం పుంజుకొని 525.75 రూపాయల వద్ద నిలిచింది. అదానీ గ్రూప్ కంపెనీ షేర్లలో ర్యాలీ కూడా కొనసాగింది. ఎసిసి, అంబుజా సిమెంట్స్ తప్ప మిగిలిన కంపెనీల షేర్లన్నీ కూడా లాభపడ్డాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ విల్మార్, ఎన్‌డిటివి వంటి షేర్లు భారీగా లాభపడ్డాయి.

# వాణిజ్యం

## అదానీ వ్యవహారంలో సెబీ తీరుపై రాజన్ స్పందన

**న్యూఢిల్లీ, మార్చి 6:** అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా రీసెర్చ్ సంస్థ సంచలన రిపోర్ట్ విడుదల చేసిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆ విధ్వంసం నుంచి గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నాయి. ఈ క్రమంలో వ్యవహారం దేశంలోని అత్యున్నత న్యాయస్థానం గడపకు చేరుకుంది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ఈ వ్యవహారంలో జరుగుతున్న దర్యాప్తుపై ప్రశ్నలు లేవనెత్తాయి. మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. పన్నులను తప్పించుకునేందుకు చాలా మంది మారిషల్, కేమన్ ఐలాండ్ వంటి చోట్ల డమ్మీ కంపెనీలను ఏర్పాటు చేస్తుంటారని ఇప్పటికేచాలా సందర్భాల్లో ఈడీలాంటి సంస్థలు గుర్తించాయి. అయితే అదానీగ్రూప్‌కు సంబంధించిన



కేసులో మారిషస్‌కు చెందిన అనుమానాస్పద సంస్థల యాజమాన్యంపై ఇంకా విచారణ చేయకపోవడంపై మార్కెట్ రెగ్యులేటర్ సెబీని ఆర్‌బిఐమాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ ప్రశ్నించారు. నాలుగుమారిషస్ ఆధారిత ఫండ్స్ తమ మొత్తం 6.9 బిలియన్ డాలర్ల మూలధనంలో 90శాతం డబ్బును అదానీగ్రూప్ కంపెనీల్లోనే ఇన్వెస్ట్ చేసినట్లు తెలుస్తోందని ఈ విషయంలో ఎలాంటి విచారణ జరగనప్పుడు, దీనికి కూడా దర్యాప్తు సంస్థల సహాయం సెబీకి అవసరమా అని ప్రశ్నించారు. బూటకపు కంపెనీలకు డబ్బు మళ్లించి వాటిని తిరిగి దేశంలోకి తెచ్చారన్నది అమెరికా రీసెర్చ్ సంస్థ చేసిన అతిపెద్ద ఆరోపణల్లో ఒకటి. మారిషస్‌కుచెందిన ఎలారాఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, క్రెస్టా ఫండ్, అల్బులా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, ఎపిఎంఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ షెల్ కంపెనీలనీ ఆరోపణలు రావడంతో గత రెండేళ్లుగా స్కానర్‌లో ఉంది. అదానీ గ్రూప్ తన షేర్ల ధరను పెంచేందుకు షెల్ కంపెనీలను ఉపయోగించుకుందని హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపించడంతో గత యేడాది జనవరిలో ఈ కంపెనీలు మళ్లీ వార్తల్లోకి వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టి పారేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.